UNIVERSAL
LIBRARY

OU_204549

UNIVERSAL
LIBRARY

శ్రీ సిరంగు సత్తిరాజ దంపతులు.

శ్రీ సత్తిరాజ జమీందారుగారు
జననము 13-11-1877.

కీర్తిశేషురాలగు శ్రీమతి
రంగనాయకమ్మగారు.

శ్రీ సిరంగు సత్తిరాజుగారి వంశవృక్షము.



ఉపోద్ఘాతము.

మదాలసావిలాస మనునీప్రబంధమునకుఁ బరిచయవాక్యములు వ్రాయుభాగ్యము నాకుఁ గలిగినందులకు నెంతయు గర్వించుచున్నాను. ఈకావ్యము ధర్మవీరరసప్రధాన మగు మహాపతివ్రతాసౌశీల్యమునకును, నేకపత్నీవ్రతమహోన్నతికిని నాకరము. కృతిరచయిత, కవితాభూషణుఁడు, విద్వత్కవిశేఖరుఁడు. కృతిపతియో ధర్మపత్నీనిబద్ధచిత్తుఁడు, ఉదారుఁడు, జమీందారు. అఖండలక్ష్మీవిరాజితుఁడు, ఉత్తమచరిత్రుఁడు, అనిగ్రంథముచూచినయెల్లరకు స్పష్ట మగును. దానినే నే నించుక విపులీకరింతును.

ఇందలికథ మార్కండేయపురాణాంతర్గతము దానిని గ్రంథకర్త ధర్మప్రతిపాదకముగా రసమునకు లోపము రానటు ప్రాఁతపద్ధతిలో నూతనపద్ధతిని నడపెను. ఈకథనే యెత్తుకొనిఁ బ్రాచీనుఁ డగు ననగము నారాయణభూపతి "కువలయాశ్వచరిత్రము" అనుపేర శృంగారరసప్రధానముగా రచియించియుండెను. మూలమున లేని జయంత నలకూబరులకు రంభాతారలమూలమునఁ బెద్ద కలహముగూడఁ జేర్చి శృంగారము నెంతయుఁ బెంచెను. ఈగ్రంథకర్త యాంధ్రీకృత మార్కండేయపురాణమున విడువఁబడియో సంగ్రహముగాఁ జెప్పఁబడియో యున్న ధర్మములను సాధ్యమైనంత దనుకఁ బెంచి ధర్మప్రధాన మనిపించెను. అట్లు పోషించుట యీకావ్యమునకే కాక ప్రకృతమునకు నెంతయు నుచితముగా నున్నది. సాధ్వీ

శిరోరత్న మనం దగిన కీ. శే. శ్రీ సిరంగు రంగనాయికాంబ స్మారకముగా నీకావ్యము వెలువడినది. ఉదారుఁడును ధర్మశీలుఁ డగు శ్రీ సత్తిరాజ జమీందారు వాంఛకు ఫలముగ దా యీకృతి; అట్టియెడ నీకావ్యమున శృంగారముకంటె ధర్మవీరమే ప్రతిపాదింపఁబడి పరిపుష్టి మొనర్పఁబడుటకంటె నౌచిత్యము వేఱుండఁ బోదనుకొందును. కావ్యమువలన యశస్సు, పురుషార్థచతుష్టయము, లోకవ్యవహారవిచక్షణత్వము, మంగళప్రదనము సద్యస్కాలనిరతిశయానందము కలుగుట యెఱిఁగినవాఁడును బహుపురాణ నిరంతరశ్రవణము గలవాఁడును గావుననే శ్రీ సత్తిరాజ మహాశయుఁడు యీకావ్యకర్తను సగౌరవముగఁ బిలిచి సత్కరించి "మార్కండేయపురాణ మెల్ల బుధసమ్యగ్బోధనన్ వింటి, నాలకాంబాపద మా మదాలస కథాలాపంబు తాపాంధకారార్కద్యోతమునై పుమర్థఫలదంబై యుండుఁదోఁచెన్" అని పలుకఁ గలిగెను. దాని ననుసరించియే కృతికర్త యౌచిత్యము గొంచెమేయు దాఁటకుండ శృంగారరస మంగముగాఁ జేసి అవారితసత్కవికల్పనా విభూషావహపూర్వవృత్తములు సానలఁ దీఱినజాతిరత్నముల్" అనుసూక్తి లక్ష్యముగా నిడుకొని పఠితల కుత్కంఠ దీపించునట్లు వలయుచోట్ల మార్పు చేయుచుఁ బ్రధానకథకుఁ జేరికగాఁ గావ్య మంతయు ధర్మవీర రసమున నడిపెను. మదాలసాకువలయాశ్వుల ప్రథమసందర్శ ఘట్టమున మాటాడక మేడలోనికిఁ బోవుచుండలవెంబడినే కువలయాశ్వుఁడు దానును మేడలోనికిఁ బోవ మూర్ఛితయై మదాలస కనఁబడుటయు, నిట్లేల మూర్ఛిల్లెనని యాతఁ డడుగ నిన్నుఁ జూచి మోహించి, కామధేనువరమువలని ప్రాతికూల్య

ము దలంచి మూర్ఛిల్లె నని కుండల చెప్పుటయు స్థాయిభావమునకు దార్ఢ్యము స్ఫుటముగా లేదని అచట, ముందు పరస్పరము చూచుకొనుట, తరువాత నొండొరులఁ జేపట్టుటకై కలఁతనొందుట, తగుమాత్రము మాటలలోఁ బెంచి యౌచిత్యము సడల కుండ స్థూణానిఖననన్యాయమున స్థాయిభావమును దృఢపఱచి పిదప మూలానుసారము రచింపఁబడిన విశేష మరయఁ దగినది. ఇట్టిఘట్టములు ప్రతిసర్గమునను గలవు వాని నన్నిటి నెత్తి చూపఁ దొడఁగిన గ్రంథవిస్తర మగు నని యాభారము చదువరులకే విడిచి యీగ్రంథకర్తను గూర్చి కొంచెము ముచ్చటింతును. కవిసామర్థ్యము ననుసరించియే కదా కావ్యము యొక్క గుణాగుణము లుండుట? అట్లని యీవిద్వత్కవిశేఖరుని బరీక్షించి చెప్పుచుంటి ననుకొనకుఁడు. పరీక్షించి, యానందించిన పెద్దలహృదయము మనకుఁ బ్రమాణముగాకపోదు. కావున నింతకు మున్ను వీరు రచించిన 'మునిత్రయ చరిత్రము నకుఁ బీఠికవ్రాయుచు ఆంధ్రవిశ్వవిద్యాలయాంధ్రాధ్యాపకులును, సంస్కృతాంధ్ర భాషావిద్వాంసులు సుప్రసిద్ధవిమర్శకులు, నగు విద్వాన్ శ్రీ దువ్వూరి వేంకటరమణశాస్త్రిగారు వ్రాసిన వాక్యము లిందుఁ బొందుపఱుతును. దానఁ గవినిగూర్చి వ్రాయుభారము నాపయి నంతగానుండదు.

"వీరి కవితాస్రవంతి యతినిర్మలమై మనోజ్ఞముగ జాలు వాఱుచుండును. గ్రామ్యపద్య మొక్కటియుఁ గానరాదు. రచన మంతయుఁ బ్రసాదగుణభరితము. ఆవాసము కోనసీమ. ఆమీఁద వ్యాకరణపాండిత్యము. అయినను వీరికవిత నారికేళపాకమునకు దూర మైనది. మధురాతిమధుర మగు కోమలపాకము నాశ్రి

యించినది. 'నైవ వ్యాకరణజ్ఞ మేవ పితర'మ్మనుకొనుచుందుమే; నిత్యమును తక్కుటుక్కులతోను, ధుక్కుతుక్కులతోను దంటా లుపడుచుండు నీమనీషికి నింతగా ముద్దులొల్కు పద్దెము లల్లు పాటవ మెటు లబ్బినదాయని నాలో నే నబ్బురపడుచుందును. ఇట్టివే వాసనావిశేషములు పుణ్యవాసన లూరక పోవు టెట్లు? ....నాయెఱుక కందినంతలో ననితరసాధారణ మనఁ దగినవిశేష మొకటి యీవిద్వత్కవికిఁ గలదు. శాబ్దికముగఁ గాని యార్థికముగఁ గాని యేదే నొకజిజ్ఞాసాప్రసంగము కలిగి నపుడు ప్రస్తుతసందేహనివారకముగాఁ బ్రాచీనకవితల్లజులమత మెట్టిదో యనుప్రశ్న ముదయించుటయే తడవుగా నెన్నిటినో ప్రామాణికప్రయోగములను గుప్పతిప్పలుగా వీరు ప్రదర్శించు చుందురు. ఈశక్తి యద్భుతావహము. ప్రాచీనకృతులను సూక్ష్మమార్గమునఁ బరిశీలించుటయు, నం దెట్టి విశేష మగపడి నను నద్దానిని సరసముగా గ్రహించుటయు, గ్రహించిన దానిని ధారణ సేయుటయు, నట్టిది సమయమునకు స్ఫురించుటయు నొకేబుద్ధి కలవడుట యరుదు. కవితావిషయములం దెట్టిచర్చ యేర్పడినను నద్దానికి సాధకముగనో బాధకముగనో ప్రాచీన మతనిరూపక మగు ప్రయోగపరంపర వీరిబుద్ధికి స్ఫురించి తీఱ వలసినదే. ఒక్కొక్కమేధ యొక్కొక్కవిషయమున నిశితమై యుండుట ప్రకృతిలక్షణము" అని శ్రీ వేంకటరమణశాస్త్రిగారు వ్రాసిన ప్రత్యక్షరము సత్య మనియు విద్వత్కవిగారితోఁ బరిచ యము గల మాదృశులకుఁ దటుక్కున స్ఫురించును గావున నా భాగము విడువఁజాలక, యిందుఁ బొందుపఱచితిని. దానితోఁ గృతికర్త యొక్క శక్తిసామర్థ్యములు ప్రస్ఫుటములైనవి గదా !

మఱియు ఈభాగమునే వీరు రచించిన శంకరవిజయమునకుఁ బీఠిక వ్రాయుచుఁ దర్క-వేదాంతశాస్త్రసాగరులును, జగద్విఖ్యాతపండితులునగు బ్ర. శ్రీ బులుసు అప్పన్నశాస్త్రులవారును నుదాహరించి యుండుటచే మఱింత ధైర్యముగఁ జూపినాఁడను. అంతియకాదు. శంకరవిజయకృతిసమర్పణసభయందుమయాంధ్రదేశపండిత, కవి లోకసమ్మతిని, బ్రకృతమున చెన్నపురి దొరతనమువారి యాస్థానకవులును, భారత, రామాయణ, భాగవతాద్యనేకగ్రంథరచయితలును, కవిసార్వభౌమబిరుద మర్థవంత మొనర్చుకొనిన అభినవవ్యాసేత్యాద్యనేక బిరుదభూషితులగు మహామహోపాధ్యాయ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారిచే"విద్వత్కవిశేఖర" అను బిరుదము నందుట యొక్కటియే కాక, యిరువదిసంవత్సరములకుఁ బూర్వమే మహామహోపాధ్యాయ, శాస్త్రరత్నాకర శ్రీ తాతా సుబ్బారాయశాస్త్రిగారికి, (వ్యాకరణశాస్త్రమున వీరికిఁ బరమగురువులు) మునిత్రయచరిత్రము కృతియిచ్చు సందర్భమున శ్రీ జగద్గురు కళ్యానందభారతీమాంతాచార్యపరమహంసావతంసులవలన "కవితాభూషణ" బిరుదము నొందినవారగుటంజేసి యీవిద్వత్కవిని గూర్చి మాదృశులు వ్రాయుట సాహసమగును. కావున నది యటుండనిచ్చి ప్రకృతకావ్యమున వారు చూపిన ప్రతిభావిశేషమును గూర్చిముచ్చటించుకొందము.

అష్టాదశవర్ణనములు కావ్యమున నుండవలె ననునియమమును వీరు పాటించినట్లు కానఁబడదు. అట్లని యీవర్ణనలేవియును లే వని కాదు. సందర్భోచితముగా నాయాచోట్ల నావశ్యకము లైనవి విడువలేదు. ప్రకృతమునకుఁ గానివి స్వీక

రింపలేదు. కథ కుంటుపడ కుండఁ బ్రకృతకథకుఁ జేరువగా నా
వర్ణనము లుండవలసినదే కాని బలవంతముగాఁ జొనిపిన ట్లెచ్చ
టను దోఁపదు. 3 వ ఆశ్వాసములో అశ్వతరుఁడు శివుని జేసిన
స్తుతి యతిమాత్రమువలెఁ గనఁబడును. కాని యభూతపూర్వ
మగు వరమునొందవలె నన్న నెంత శ్రమపడవలెనో దానిఁ
దెలుప వర్ణితమై యుండును. సంగీతశాస్త్రకర్త యగు నశ్వ
తరుఁ డెట్లు వర్ణించునో దాని కనుగుణముగ క. "నిగమాగమ
ధని పాపా పగమాగమ! నిధానిపామాగధసామగ గరిమధారి
ధామా పదాప!" యని చూపిన సంగీతసాహిత్యముల శ్లేషము
వీరి ప్రతిభకు నికషము. ప్రకృతమునకు మిక్కిలి యుచితము.
సరస్వతీస్తవమున మూలానుసారము స్తుతియు శివునివరము
వేడి నప్పుడు నడపిన వాకోవాక్యములయందలి యుపజ్ఞయుఁ
బరికించి యానందింప వలసినదే కాని తెలుప నసాధ్య మనిపిం
చును. ఆఘట్టమున శివుని భక్తపరతంత్రత కనులకుఁ గట్టిన ట్లు
న్నది. ఆయశ్వతరుని యుక్తివాద మపూర్వ మనక తప్పదు.
మఱియును ప్రథమ సందర్శనమున మదాలస సిగ్గుచేఁ దెరచాటై
యుండఁ గుండల తమ యభీష్టము ప్రకారము దా వలచినవాఁ
డే భర్త యగుచుండెఁగదా! యని యువ్వెత్తుగాఁ దెర యెత్తి చ
ప్పుడెటు వోవ నవకాశము లేని మదాలసచేష్టల వర్ణించిన
భాగమున గ్రంథకర్త భావనామహిమము వాచాతీతము !

చ. అరయు ముఖంబు వంచియు కటాక్షనిరీక్షలఁ జల్లఁగామనో
హారు నొకవంక, నొక్కదరి హాస్య మొనర్చు వయస్య
యాస్యముఁ

జాఱిచుఱఁ జూచు, మాటువడఁ జూచు మృగాక్షి, దరిత్రిఁ బద్ద వా
శ్చర్యమటు మిట్టిమిట్టిపడుచంచలదృక్కుల నెల్లదిక్కులన్.

వ. ఆసమయమున నెదుట నున్న నాయకునిస్థితిమాత్రము

చ. కదలనిచూపులం దొకవికారపురాగము రేఁగి, యాఁగి నె
మ్మది నెవి యేని జిత్రముల మాటికి సృష్టి యొనర్పఁగా రసా
స్పద మయి లోక మంతయు నవంబుగఁ దోఁచె విలాసినీ శుభా
స్పద మగు రూపమున్ గనినపాటున రాజకుమారపాళికిన్

1–ఆ. పు 184

చూపులు కదలక తదేకలక్ష్యముగ నున్నవఁట గాని ఒకవికారముతోఁ గూడిన వలపు విజృంభించి, మనస్సున నాఁగి పోయి, యం దనేకము లగు చిత్తరువులను సృజించుచుండెనఁట జగమంతయు రసభరితమై క్రొత్తగాఁ దోఁచెనఁట ఆహా! యేమి యీ భావన; అనురాగ మంకురావస్థయం దెట్లుండునో ఆస్థితి భావించి బహుసూక్ష్మముగ నిట్లు నిరూపించుట సామాన్యమైన విషయము గాదుగదా! ఈపద్యమున గంభీరముగ నాంతరంగిక సౌందర్యవిలాసము చూసి తరువాత

ఉ. నవ్వుచుఁ జూచు కాంతరదనంబుల మల్లెలఁ జల్లఁ జల్లునన్,
జివ్వన నొక్కవడ్డ నునుఁజెక్కులు క్రొత్తగులాబిపువ్వులన్
రువ్వఁగ విప్పు వాఱినకనుంగవ యుత్పలపంక్తిఁ జిమ్మ, న
వ్వువ్విలుకాని ముద్దినుసు ముల్కులు గాఁడెఁ గుమారునాత్మలోన్

నాయకుని యనురాగవికారము రవంత పైకిఁ బ్రస్ఫురింప నాయికముఖమున లేనగ వంకురించినదట దానితో మదనుఁడు బాణములతో నాయకుని హృదయము చీల్చిన ట్లైనదఁట ? కచకుచాద్య వయవవర్ణనములవలన శృంగారము దెలుపుటకును భావవిశేషవర్ణనమునఁ బ్రస్ఫుటీకరించుటకుఁ గల తారతమ్యము రసజ్ఞులకుఁ దెలియని యంశము కాదు.

ఇట్టి నవీనరచనావిశేషము మదాలసకై కువలయాశ్వుఁడు తనలోఁ దాను బొగిలినఘట్టమునను, మదాలసను బాతాళమున నశ్వతరుఁడు చూపిన ఘట్టమునను బఠితల హృదయముల నాకాశగంగాతరంగముల నూఁగాడించి విడుచుననుట అతిశయోక్తి గానేరదు. వీరికవితయందు వర్ణనబాహుళ్యముకంటెఁ గథాచమత్కృతి హెచ్చు గథ మార్పులు చేసి పఠితలకు ముందేమి వచ్చునో యను తహతహ గలుగునట్లు రచన సాగించుటయందు వీ రందె వేసినచేయి. ఈవిషయము మునిత్రియచరిత్రమున స్పష్టము. దానికంటె నిందు మఱియు నాఫక్కి యతిశయించిన దని పాఠకులు గ్రహింపక మానరు. ఇకాఁవ్యమందలి పాత్రములనన్నిటిని బరిపూర్ణత నొందింపఁగల పాటవము గలవారగుటం జేసియే కదా! మార్కండేయ పురాణమున (సంస్కృతాంధ్రముల రెంటను) మదాలసను గపటిమై చంపిన తాళకేతు ప్రసంగము మఱెక్కడను లేదు. వాఁడు జీవించియే యున్న నూరకుండువాఁడు గాఁడు. అదియునుగాక తనప్రాణప్రదమైన మదాలస మరణింపఁ దాను జీవించియుండియు వైరశుద్ధికై యత్నింపకుండుట నాయకునకును నపకర్షాపాదక మగుననియు, నాగరాజకుమారుల మైత్రీలక్షణమున ననుగుణ

మగు లక్ష్య మగు ననియుఁ దాళకేతువధకథ స్వకపోలకల్పిత మైన, నట్లుగా నీరీతిఁ బ్రధానకథలో నదికి పాత్రముల కన్ని టికి నౌచిత్యము చక్కఁగాఁ బరిపుష్టమై కార్యమున కంతయుఁ దీప్తి గలుగఁదీర్చి దిద్దినారు. ఇట్లీయూవత్కథయు నికావ్య మున నేకాకార మగు రసభావముల పుష్టితో సహజమధుర మైన శైలితో నిష్టమగు పదరచనతోఁ గవితాలాస్యరంగ మైనదని నేను చెప్ప నక్కఱ లేకయే సహృదయులగు కవిపండి తులు మెచ్చుకొనక మాన రని నావిశ్వాసము.

ఇట్టి యుత్తమకావ్యసృష్టికిఁ బ్రథమమున సంకల్పించిన శ్రీ సిరంగు సత్తిరాజు జమీందారుగారి గుణగణములు కొంచె ముద్ఘాటింపక కలము దింపివేయుటకు మనసొప్పకున్నది. ఆయ నను గూర్చి యవతారికయందును నాశ్వాసాద్యంతలయందును గవిశేఖరులచేఁ జేర్కొనఁబడిన ప్రత్యక్షరమును వాస్తవము కాని, స్తవము గా దనియు నింకను గొన్ని సుగుణములు కొఱ వడిన వేమో యనిపించు ననియుఁ బ్రాజ్ఞులు దెలిసికొందురు గాక. ఆయన ఆగర్భశ్రీమంతుఁడు ఆజన్మపవిత్రచరిత్రుడు, ఆబా ల్యవివేకనిధి తనపూర్వు లెవ్వరికి లభింపని ప్రొప్రయిటరీ, జమీందారీలతో పాటు శ్రీకారముద్రచే నతిశయముగన్న మహా భాగ్యశాలి ఇంత యైశ్వర్యము గల్గియు గర్వము గాని కపటము గాని యసత్యముగాని, నిర్దయతగాని వంచన గాని కలలోఁగూడ నెఱుఁగనిసుమతి. అది యటుండ సువర్ణాక్షరములతో లిఖించి కొనవలసినది యాయన పరస్త్రీ సోదరత్వము, రెండవది దీనజన రక్షాదీక్ష ఈసుగుణము లానకలైశ్వర్యములకుఁ గారణమో? ఆసకలైశ్వర్యములను సిద్ధింపఁజేసిన మహాదృష్టమే యట్టి లోకో

త్తర సుగుణములకుఁ గారణమో? తెల్పజాలముగాని యీరెండు నేకమైననే సత్తిరాజ మహాశయుని రూపమగును. ఈయంశము శ్రీశాస్త్రిగారిచే నవతారిక 110 పద్యమునఁ బేర్కొనఁబడినది. ఇన్ని సుగుణములు గల్గిన, యీ యుత్తమున కీనాఁడే కవితాభిలాషము కలుగుటకు హేతు వరయగ

చ. శమనిధి సత్తిరాజనరసత్తము నుత్తమజీవిత ప్రిబంధమునకు
ముఖ్యనాయిక యనఁ దనరారిన రంగనాయకాప్రమద.

(అవతారిక. 112) కథావశేష యగుట ప్రధానకారణము. ఆమె పేరు భూమిపై శాశ్వతముగా నెలకొల్పఁ జేయుచున్న మహాకార్యములలో నొకటి యీకృతిస్వీకారము. శ్రీ రంగనాయికాంబపేర భీమనపల్లిలో సమస్త పదార్థపూర్ణగృహాని ర్మాణ మొనర్చి స్థాపించిన హైస్కూలు మఱి యొకటి. ఇంకను నామెపేర మహిళావైద్యాలయము స్థాపింపఁ దలంపు వున్నదఁట. అది యైనచో నది యొకటి. ఇంత గాఢానురాగము గల భర్తను బిడ్డలను, సకలసంపదను విడిచి యకాలమృతికి గుఱియైన శ్రీ రంగనాయకమ్మ యాత్మశాంతి కింతకంటె మార్గము లేవి గల వని సహజౌదార్యము, దైవాస్తిక్యము గల మహావ్యక్తి గావున నిట్టియుత్తమకావ్య నిర్మాణమున కాదికారణమై తనవంశమును గీర్తిశేషురా లగు శ్రీమతి రంగనాయికాంబను దన్నును యశస్స్వాధమున స్థిరచిత్రములుగాఁ జిత్రింపఁ జేయుఁ విద్వత్కవిశేఖర శ్రీ సూర్యనారాయణశాస్త్రిగారికి మాన్యము నొసంగి బహుమాన్యులగుటయేగాక, గ్రంథ ప్రకటనార్థము ధనమెంత వ్యయమగునని లెక్కింపక యొసఁగి శీఘ్రకాలమున

ముద్రింపఁజేసిన త్యాగశాలియగు శ్రీ సత్తిరాజ జమీందారుగా రభివందనీయులు.

ఈయన నలువురు పుత్రులు జనకుని యడుగులజాడ నడువ నేర్చినవా రగుటయే కాక 'పుత్రాదిచ్ఛేత్పరాజయ' మ్మనుసూక్తి కనుగుణముగ విద్యావంతు లగుటచేత దండ్రిని మించినవా రొక రిద్దరైనారు? తక్కినవారును గాఁగలరు! అగుటలో ఆశ్చర్య మే మున్నది? అట్టి యాదర్శదంపతుల గర్భమున జనించిన వా రంతకంటె నన్నివిధముల నుత్తములు కాకుండుట యెట్లు? వారి నలువురకుఁ బరమేశ్వరుఁడు పరిపూర్ణాయురైశ్వర్యము లొసంగి తండ్రిగా రొనరించిన ధర్మసంస్థలను బరిపాలించుటయే కాక తాము ధర్మకార్యనిర్వహణమునకుఁ బూనికొని శాశ్వతప్రతిష్ఠగాంతురుగాక యని యాశించుచు నింతతో విరమించుచున్నాను. శ్రీ రంగనాయికమ యాత్మకు శాంతి చేకూరుఁగాక. శ్రీ సత్తిరాజ జమీందారుగారింకను నట్టి యపూర్వకావ్యనిర్మాణమున కాధారభూతులై కవులకుఁ గల్పవృక్షమై యాంధ్రసరస్వతి నలంకరింతురుగాక! భగవంతుఁడు శ్రీ భాస్కర దేవుఁ డఖండాయురారోగ్యైశ్వర్యములఁ బ్రసాదించి ప్రోచుఁగాకయని ఆశించుచున్నాను.

ఇట్లు
బుధజనవిధేయుఁడు
కేసాప్రగడ వీరరాజు.

గాడిలంక,
10-6-52.

ని వే ద న ము.

శ్రీ సత్తిరాజు జమీందారుగారు 'ధర్మస్యత్వరితాగతి' యనుసూక్తి నెఱింగిన వివేకధనులు గావున నీకావ్యరచనలో నన్ను వేగిరపెట్టుట యొంతయు నుపకారకమైనది. లేకున్న నింత స్వల్ప కాలములోఁ బరతంత్రుఁడ నగునాకీరచన మసాధ్యమగునేమో! వారి సంకల్పబలముననుశ్రీ రంగనాయికానామ మహిమము నను, గావ్యరచనమే కాక ద్రవ్యమునకు లెక్కలేని వారిత్యాగ చేత నల్పకాలమున ముద్రణముకూడఁ బూర్తియైనది. "కృతార్థుఁడనైతినని మాత్ర మనుకొనుటకు జడియుచున్నాను. 'అపరి తోషాద్విదుషా' మ్మనుసూక్తికి లక్ష్యమైననాఁడుగదా! కృతార్థత? కావున నెందైనఁ గొఱంతలు గనఁబడినఁ బ్రేమరసైక హృదయులగు సహృదయులు నాకాదరపూర్వకముగాఁ దెలిపి నచో భావిముద్రణమున సవరించుకొందునని విన్నవించుకొను చున్నాను. ఈగ్రంథమున కుపోద్ఘాతము వ్రాసిపంపిన శ్రీ కేసా ప్రగడ వీరరాజు కవిగారి కాశీర్వాదపూర్వకముగా నాకృతజ్ఞతఁ దెలుపుచు, నత్యల్పకాలమున గ్రంథమునంతయుఁ దమజార్జిప్రెస్ నందుఁ జక్కగ ముద్రింపించి యొసంగిన పరమసాధుస్వభావులగు శ్రీ పట్టమట్ట శేషగిరిరావుగారికి నా ధన్యవాదము లర్పించు చున్నాను.

ఇట్లు,

అమలాపురం,
ది 14-6-52.

గ్రంథకర్త:
వెంపరాల సూర్యనారాయణశాస్త్రి.

మదాలసావిలాసము.

కథాసంగ్రహము.

ప్రథమాశ్వాసము.

భూలోకమున రత్నపుర మని యొకపురము గలదు. ఆ పట్టనమును రాజధానిగా నేర్పఱచుకొని 'శత్రుజిత్తు' అనుపేరు గలయొకానొకరాజు పరిపాలించుచుండెను. ఆతఁ డభిమానవంతుఁడు, శూరుఁడు, ధీరుఁడు, ఉదారుఁడు అంతియ కాదు. విద్వాంసుఁడై యనేక యజ్ఞములు చేసి దేవతలను దనిపి వారి దయవలనఁ గలిగినవర్షాదికములచే భూమి యంతయు సర్వసస్యాఢ్యముగా నొనర్చి ప్రజల యనురాగము చూఱగొన్నవాఁడు. ఆతనిపేరు విన్నమాత్రమున శత్రుభార్యలకు గర్భపాతము గలుగు నంతటి మహాప్రతాపశాలి. ఆతని నెదిరించి బ్రదికినప్రాణి యేదియు లేదు. అట్లనిశరణము గోరి యుపకారము పొందిన నరమాత్రుఁడు లేఁడు.

ఆమహారాజచంద్రుని పూర్వపుణ్యవశంబున చక్కని రూపము గలిగి దాతయు, ననాథరక్షకుఁడు నగునొకపుత్రుఁడు పుట్టెను. ఆతనిపేరు ఋతధ్వజుఁడు. ఆతఁడు శత్రుసంహారమున వెనుదీయనివాఁడు సకలవిద్యాపారంగతుఁడు వినయాదిసమస్తసద్గుణములు సహజముగాఁ గలవాఁడు. బుద్ధియందు బృహస్పతి

సముఁడు. రూపమున నశ్వినీకుమారులవంటివాఁడు. విక్రమమున దేవేంద్రుని మించినవాఁడు. వేదములందుఁ జతురాననుఁడు. శాస్త్రములందు షడాననుఁడు. (కుమారస్వామి) త్యాగమునఁ గల్పవృక్షము. కాని యారాజకుమారుఁడు రాజ్యముతోడను సంబంధులతోడను సంబంధము లేక పట్టనమునకు వెలుపల నుండునొకసుందర మగుపూలతోఁటలో నొకకొలనియొడ్డున నున్న యొకబంగరుమేడయందు మిత్రబృందముతో వినోదములఁ బొద్దు పుచ్చుచుండు. ఒకనాఁడు రతనపుబంతులయాట ఒక నాఁడు జూదము. ఒకనాఁడు వేదార్థవిచారము; ఒకనాఁడు శాస్త్రములందు వాదప్రతివాదములు. ఒకనాఁడు గుఱ్ఱము నెక్కి స్వారిచేయుట. ఒకనాఁడు రథగజాదివాహనముల నెక్కి విహారము. ఒకనాఁడు చిత్రలేఖనము. ఒకనాఁడు పుష్పమాల్య రచనాదిశిల్పవిశేషములు గలుగఁ దనయీడుమిత్రులతో వినోదించుచుండును.

ఇట్లుండఁ గొంతకాలమునకు 'అశ్వతరుఁ' డను పేరినాగ రాజు కొడుకు లిద్దఱు బ్రాహ్మణకుమారరూపము లొంది భూలోకమున విహరింప వచ్చి యాఋతధ్వజుని సకలవిద్యాపాండిత్యమును దెలిసికొని యాతనిమిత్రులలోఁ దాము గూడి యాతనితోఁ గ్రీడించుచుండ యువకులును, సుందరాకారులును, బ్రాహ్మణకుమారరూపులు నగునాసర్పరాజపుత్రులం గాంచి యారాకుమారుఁడు తనచెలికాండ్రగాఁ బరిగ్రహించి ఆహార మజ్జన విహారాదుల నాదరింపఁ జొచ్చెను. ఆదరించుమాత్రమే కాదు. వారిపాండిత్యము, వారికుశాగ్రబుద్ధి, వారివాక్చమ

త్కృతి, వారిసకలకళానైపుణ్యము, వారిస్వరమాధుర్యము, నెఱేఁగి యయ్యిరువురను విడనాడి యుండఁజాలకుండెను. నాగకుమారులును విప్రవేషమునఁ బగ లంతయు నాబుతధ్వజునితో విద్యావినోదములఁ బ్రొద్దుపుచ్చి రాత్రి యగుసరికి తమజన్మస్థాన మగుపాతాళలోకమునకుఁ బోవుచుందురు.

అట్లు వా రింటికి వచ్చుట, భుజించుట, నిద్రించుట, మరల భూలోకమునకువచ్చుట యెవ్వ రెఱుంగ కుండిరి. ఆ సంగతి విని తండ్రి యగుయశ్వతరుఁ డొకనాఁటిరాత్రి కొడుకులం బిలిచి కోపముతో బిడ్డలార ! మిమ్ము మనలోకమున నెన్నఁడు చూచి యుండ లేదు. చదువు మాని యెక్కడకుఁ బోవుచున్నారు? విద్యార్జనమున కుచిత మగు లేఁతవయస్సు వినోదములతోఁ గడపివైచిన నెట్లు విద్య లబ్బును? అని పలికి విద్యార్జనమునఁ గల క్లేశమును, దానివలని ప్రయోజనములను విపులముగా దెలియఁజెప్పి, మీరు నిత్యము నెవ్వరిస్నేహమునకు వశులై చదువు మానుకొని విహరించుచున్నారో తెలుపుఁ డనుటయుఁ దండ్రి యలుకకు భయపడి యిట్లు చెప్పం బూనిరి. నాయనా ! విద్యావిహారార్థమై మే మిరువురము నొకప్పుడు భూలోకమున కేఁగి యెన్నియో పట్టణముల నరసికొనుచు రత్నపుర మనునొక వీటికి వచ్చితిమి. వచ్చి చూతుముగదా! ఆకోటలు, ఆకందకములు, ఆరాజవీథులు, ఆవిపణివీథులు, కులక్రమాగతధర్మపాలకు లగుప్రజలు, మా కద్భుతముకలిగించిరి. లక్ష్మీసరస్వతులందుఁ దాండవించుచుండుట నిక్కువ మనిపించినది. అందు శత్రుజిత్తనురాజు గలఁడు. ఆతఁడు సార్థకనాముఁడై శత్రు

వనుపే రైనను లేకుండఁ జేసి వారిధనాదికములు కొల్లలాడి తెచ్చి దక్షిణలుగా సమర్పించి యనేకయాగము లొనర్చినవాఁడు. ఆతనిరాజనీతి నిరుపమము. మంత్రులు రాజలక్షణముగాఁ దోడ నుందు రే కాని స్వతంత్రి మగునాలోచనము గలవాఁడు. అట్లు వేదధర్మానుసారము రాజ్యపాలన చేయుచుండ నతనికి కొంత కాలమున కొకకొడుకు పుట్టెను. ఆకుమారుఁడు బాల్యముననే వేదవేదాంగాది సర్వవిద్యలను నేర్చి, కళల నన్నియు గ్రహిం చెను. శౌర్యధైర్య,గాంభీర్యౌదార్యాదిసకలసద్గుణంబుల కాతఁ డాధారయష్టి. దయాసత్యశౌచార్జవాదు లాతని సొమ్ములు. ఆతనితో మాకు మైత్రి కలిగినది. ఆతనిచెంత నెంతసే పుండి నను దనివి కలుగదు. పగలు రాత్రి విభాగమే తెలియదు. రాత్రులు మనరసాతలము నరకముపలె నుండును. ఏమన ఆతనిని విడిచి యుండుటయె కారణము. ఆతఁడు చెప్పునుపచార వాక్యములకు మామనస్సులు తద్వశములై పోవును. అని చెప్ప- నశ్వతరుఁ డంతకు మున్ను మనస్సునఁ గలుగుకోప మంతయు బోవుటయే కాక యమిత మగుసంతోషమును గౌతుకమును గలుఁగఁగాఁ గొడుకులం గవుఁగిలించుకొని 'నాయనలార ! మీరు ధన్యులు. అట్టిలోకోత్తరసుగుణవంతుఁ డగునారాజకుమా రుసౌజన్యము చూఁచుగొన్న మిమ్ములను గడుపునఁ గనుటచే నేను ధన్యుఁడను. దీని కేమి ! యాసుజనాగ్రణిని గన్నవా రెంతధన్యులో గదా! మీవంటిసుగుణులు పరోక్షమున నేపుణ్యా త్ముకొడుకును గొనియాడుదురో, యాయుత్తముఁ డగుసుతుఁడే కదా ధన్యుఁడు. శాస్త్రజ్ఞతయు సుశీలము నెవరికిఁ గలుగునో యాతఁడు ధన్యుఁడు మాత్రిమే కాదు. ధన్యతముఁ డనఁబడును.

ఎవనిస్నేహమును మిత్రులును; బలసంపదను, శత్రువులును మెచ్చుకొందురో యట్టిపుత్రునిచే నాతనితండ్రి పుత్రవంతుఁడై గణుతి కెక్కును గదా. అది యట్లుండ నిండు. ఇంతకాలముగా నాతనిమైత్రికై నిత్యము నేఁగి పెక్కుపకారము లాతనివలనఁ బొందుచు మీ రాతని కేదేని ప్రత్యుపకారము చేసియున్నారా? ఏల యనః-నర్థులఁ దృప్తిపఱచుటకును మిత్రుని కోర్కె తెలిసికొని నెఱవేర్చుటకును సంశయింపనివానిదే యుత్తమ జీవితము. వానిపుట్టుకయే సార్థకము. సంతత ముపకార మొనరించుమిత్రునకుఁ బ్రత్యుపకారము చేయనిపాపాత్ముఁడు జీవన్మృతుఁ డనఁగా నట్టిమిత్రున కపకారము దలపోయుమహాదుర్మతి నే మనవలయును? మిత్రుల కుపకారమును, శత్రుల కపకారమును దెలిసికొని చేయుసజ్జనుని యభ్యుదయమును బ్రాజ్ఞు లందఱు గోరుకొనుచుందురు." అని పలుకుటయుఁ గొడుకులు తండ్రి కి ట్లనిరి. తండ్రీ! ఆతనికి మే మేమి యుపకృతి చేయుదుము? అతఁ డన్నివిధములఁ గృతకృత్యుఁడు. ఎవ రేది యడిగినను వారి కది పూర్ణముగా నిచ్చి తృప్తిపఱుపక పంపఁడు. ఆతనిగృహమందుఁ గలసంపదలు మనలోకమందే కాదు. ఏ లోకమందును లే వనిన నతిశయోక్తి గాదు. ఇఁక విద్యావిషయమం దన్ననో యతనికిఁ గలనిష్కళంకజ్ఞాన మేపండితులయందును గనఁబడదు. అట్టివారి కేవేని సందేహములు కలిగెనేని వానిం దీర్చి పంపఁ గలజ్ఞానశాలి. కాని యాతని కొకదుర్లభమైనకోర్కె గలదు. దానిని హరి, హర, బ్రహ్మలం దెవ్వరేని దీర్పఁగలరేమో కాని యింక నెవ్వరును దానిని దీర్ప శక్తులు

కారు సుమా' అనిరి. అది విని నాగరాజు "అయిన నాకోర్కి యేదియో తెలుపుఁడు. శ్రద్ధాబుద్ధులు గలవాని కసాధ్య మని యొకటి యుండునా? మనుష్యులు దేవత్వము, దేవేంద్రత్వము దేవపూజ్యత్వమును బొంది యుండరా ? దృఢదీక్ష గలవాని కీలోకమునను బరలోకములను సర్వవాంఛలు నెఱవేఱితీరును. చీమ యైనను మెల్లగాఁ బ్రాఁకుచున్న యెడఁ వేయియామడఁ పోఁగలదు. కదలఁడేని గరుత్మంతుఁ డైన నచ్చటనే యుండును కావున దృఢోద్యముల కసాధ్య ముండఁబోదు. భూమి ఎక్కడ? ఆకాశ మెక్కడ? ధ్రువుఁడు భూమియందుండి ఆకాశమున సకలజ్యోతిర్మండలముపైకిఁబోయి స్థిరముగా వెలుఁగుచుండుట లేదా? కావున నరున కసాధ్య మేదియు నుండఁబోదు. అయి నను ఆతఁడు కోరు నాయసాధ్యపుఁగార్య మేదియో వివరింపుఁ డన నన్నాగేంద్రునకుఁ దనయు లిట్లు చెప్పిరి.

దేవా ! రత్నపురాధీశ్వరుఁడు శత్రుజి త్తనియు నతని కొడుకు కువలయాశ్వుఁ డనియుఁ జెప్పి యుంటిమి గదా! మహా ప్రతాపశాలియు, యాయజూకాగ్రణియు నైనయాశత్రుజిత్తు ధర్మప్రధానముగా రాజ్య మేలుచున్న కాలమున నొకపు డా మహారాజదర్శనార్థము గాలవమహర్షి యద్భుతాకారలక్షణ మగునొకగుఱ్ఱమును వెంటఁ బెట్టుకొని వచ్చెను. రా జాతని నర్ఘ్యపాద్యాదులచేఁ బూజించి మహానుభావా ! ఏలవచ్చితిరి? ఈగుఱ్ఱ మెక్కడిది" అని యడుగ నమ్ముని దనవృత్తాంతమును గుఱ్ఱమువృత్తాంతమును జెప్ప నారంభించెను.

మహారాజా ! పాతాళకేతుఁ డనునొకఘోరరాక్ష

సుఁడు వరాహరూపమున వచ్చి మునుల నందఱను నిత్యమును బాధించుచున్నాఁడు. వానిబాధల కోర్వలేక నేను దపంబు చేసి కొనుచున్న గౌతమీతీరస్థ మగునడవియం దుండుమును లందఱు తమతమయాశ్రమములు విడిచి యన్నిదెసలకుఁ బాఱిరి. నే నప్పటి కొకయాగదీక్షయం దుండుటచే నెటు వోవ నవకాశము లేక యందే యుండ, వాఁడు తాపసవేషధారియై వచ్చి నా శిష్యులను నన్నును గలవరపెట్ట, దిక్కు లేక వానిని జంపు నుపాయము దోఁపక సూర్యునివంకఁ దదేకదృష్టిగాఁ గన్ను లొలుకఁ జూచుచు దీర్ఘనిశ్వాస మొకటి ఆకాశమువంక విడిచి తిని. తోడనే యాదివ్యాశ్వ మాకాశమునుండి నాయగ్రభూమి కవతరించినది. తెల్లఁబోయి నేను జూచుచుండ 'మునివర్యా! ఈయశ్వమును సూర్యుఁడు నీకడ కంపినాఁడు. దీనిపేరు కువలయము. ఇయ్యది భూవలయము నంతయు నొక్కగడెకాలములోఁ జుట్టివచ్చును. కాన దీనిపేరు సార్థక మైనదే. ఆకాశమున, భూమియందు, నదులయందు, వనములయందు, సముద్రములయందుఁ, గొండలయందు మాత్రమే కాదు. సర్వదిక్కులయందు నడ్డు లేకుండ సంచరింపఁ గలపాటవ మీతురగమునకుఁ గలదు. దీనిచే నీదుఃఖము తొలఁగును. శత్రుజిన్మహారాజపుత్రుఁ డగుఋతధ్వజుఁ డనువానికి దీని నిచ్చినచో దీని నెక్కి వచ్చి యాతఁడు నిన్ను బాధించునాపాతాళకేతుని జంపును. దుఃఖింపకుము. నాఁటినుండి యాతనికిఁ గువలయాశ్వుఁ డని పేరు గూడఁ గలుగును. అని యాకాశవాణి యొకటి వినవచ్చినది. తోడనే ధైర్యము వహించి సూర్యునికి నమస్కరించి యాగుఱ్ఱమును గూడఁ బూజించి, దీనిం గొంచు వెంటనే మీ

పురంబునకు బయలు దేఱితిని. రాజా! యీయశ్వము నే మని వర్ణింపఁగలను? నామనమునఁ గలయభిప్రాయము గ్రహించి నది కాఁబోలును! ముందు తాను వెనుక నేను గా నూ టిగా నీపురమునకు నన్నుఁ దెచ్చినది. మాట లొక్కటిమా త్రినే కొదువ గాని సర్వము నెఱిఁగినది సుమా! యిది దీనిని నీకొడుకున కిచ్చి నావెంటఁ బంపుము. ఆతనికి శుభములు చేకూఱును. అని తనకథ నంతయుఁ జెప్పెను. తోడనే రాజేం ద్రుఁడు గురుకులవాసియై విద్యాభ్యాస మొనర్చుచున్నకొడు కగుఋతధ్వజుని దెప్పించి గాలవునివాంఛితమును హయవృత్తాం తమును జెప్పి మునిజనరక్షణమును రాక్షసశిక్షణమును జేసి ర మ్మని యాశీర్వదించి యంపఁగా నాఋతధ్వజుఁడును జన కాజ్ఞను దురగము నెక్కి మునితో వనమున కేఁగి ఋషుల కభయ మిచ్చి వారియాశ్రమముల నెల్లఁ గాపాడుచుండెను. గాలవుఁ డొనర్చనయాకృత్యము కర్ణాకర్ణికగా విని పాతాళ కేతుఁడు వరాహరూపమున వచ్చి యయ్యరణ్యమంతయు గగ్గో లుసేయఁ జొచ్చెను. అది యెఱిఁగి మునిశిష్యు లావార్త ఋత ధ్వజున కెఱిఁగింపఁ దత్క్షణమే సాయుధుఁడై కువలయాశ్వము నెక్కి పంది నెదుర్కొని యర్ధచంద్రబాణమును వరాహము ఱొమ్మున నాఁటుకొన విడిచెను. వెంటనే వరాహ మాబాణ ముతోడనే యడవిం బడి మెట్ట లనక, గుట్ట లనక, నదు లనక, వాగు లనక యొకటే పరుగునఁ బాఱఁజొచ్చుటయు రాజ పుత్రుఁడును విడువక యతివేగముతో వెంబడి నేఁగుచుండెను. అంత నావరాహము బహుయోజనములు పరుగెత్తి యెత్తి

యొక్కచో భూమిరంధ్రమునఁ దటాలున దిగఁబడెను. ఋతధ్వజుడును గుఱ్ఱముతో నావివరమునఁ గూలఁబడెను.

అంధకారబంధురం బగునాసొరంగమున పంది కనఁబడలేదు. దారి తెలియుటలేదు. కువలయాశ్వుఁడు కొంచెము కలవరపడిముందటికిఁ బోవఁబోవ వెలుగుకానరా ధైర్యము వహించి యెదుటఁ గానవచ్చు ననుపమశిల్పాభిరామ మగునొక మహాపట్టనములోఁ బ్రవేశించెను. కాని యది నిర్జనముగా నుండుటచే నదియేదియో తెలియక, క్లేశపడుచు, దూరమున మనఃఖేదముచే వివర్ణయై యేఁగు నొక స్త్రీని గాంచి క్షణములో నామెయొద్దకరిగి యింతీ! నీవెవ్వతవు? ఈపట్టన మెవ్వరిది? ఇట్లు నిర్జనముగా నున్నయీవీటఁ నీవు భయము లేక యొంటిగ నెట్లుంటివి? అని యెన్నియో ప్రశ్నములు వైచుచు వెంట నరుగుచున్నను, ఆమె యొక్క ప్రశ్నమునకు బదులు సెప్పక వెనుదిరిగి యైనఁ జూడక బిఱబిఱ పోయి యొక రమణీయ మైనబంగరుమేడలోపలఁ జొచ్చెను. రాజపుత్రుఁడు ప్రాకారద్వారమునొద్ద నశ్వము దిగి లోని కరుగవచ్చునో లేదో యని కొంచెము సందేహించి యొకటి రెండు కక్ష్య లతిక్రమించి సాహసింప లేక నాల్గవకక్ష్యయందుఁ గల వృక్షవాటిక నిలిచి, తలయెత్తి మేడవంకఁ గనుఁగొన దొలకరిమెఱుపువంటి యొకయువతి గనఁబడెను. ఆయువతివచూపులలో నేదియో భావమున్నట్లు గ్రహించి యాతఁడు కలఁగుచుండెను. ఆమగువయుఁ గొంచెము సేపు చూచి తటుక్కున గవాక్షమునొద్ద కేఁగి తనవంకఁ జూచుట యరసి తనయం దాసుందరికి వలపు గలదో లేదోయని యతఁడు

తత్తఱపడుచుండెను. తన యూహ తప్పేమో యని సంశయిం చెను. చెలియ గవాక్షమునొద్దను గానంబడకుండెను.

ఆసమయమునఁ దొలుతఁ దనతో మాటాడక పోయిన యాకాంత వేగముగా వచ్చి "యార్యా! యీమేడయం దున్న మానవయస్య కారణ మేమియు లేకయే మూర్ఛ పోయి నది. ఏదియే నుపాయముచే నామెమూర్ఛ తొలఁగించి రక్షింపు మని కోరుచు, అవ్వల మావృత్తాంతము దెలుపుదును. ముందు ర మ్మని తోడ్కొని చని శయ్యపై మూర్ఛిల్లి యున్న నెలఁతం జూపింప రాకుమారుండు చెంగటి కేఁగి "కాంతా! భయపడ కుము. కన్ను విచ్చి నన్నుఁ జూడు" మని పలుకరింప, నమ్మగువ కన్ను దెఱచి చూచి సిగ్గున శయ్య డిగ్గి దెరచాటున కరిగె. అంత మొదటియంగన నిట్టూర్పు విడిచి నారాజపుత్రునితో "అయ్యా! నీవెవ్వరవో మాకుఁ దెలియదు" ఈపురము పాతా ళకేతునిది. ఇం దితరు లెవ్వరు నడుగిడఁ జాలరు. ఈకన్యక విశ్వావసుఁడను గంధర్వరాజు కొమార్తె. ఈమెపేరు మదాలస. ఈమె పరిపూర్ణ యౌవనయై చెలికత్తెలతో నుద్యానంబున విహరించుచుండ నారాక్షసాధముఁడు చూచి వంచించి యెత్తు కొని వచ్చి యీమేడయం దుంచినాడు. నేఁటిరాత్రి పెండ్లా డుదు ననియున్నాఁడు. ఈవార్త నిన్ననే విని యీయమ సౌధా గ్రమునుండి క్రిందఁబడి మరణింప యత్నించుచున్నతఱి కామ ధేనువు ప్రత్యక్షమై "అమ్మా! నీవు చావవలదు. ఈరక్కసి నీ కెన్నఁడును భర్త కాఁడు. ఈపాతాళకేతుఁడు భూలోకమునకుఁ బోవ నెవ్వఁడు వీనిని బాణమునం గొట్టునో వాఁడు నీభర్త.

యగును. ఆశుభదిన మెప్పు డందువేమో యది రేపేసుమా ! యని యూరార్చి యెంతేని జనియెను. ఈమె చావ మానినది. ఇఁక నాచరిత్రము గూడ వినుము. నాపేరు కుండల. వింధ్యవంతుని పుత్రికను. నాభర్త వింధ్యవంతుఁడు శుంభుఁడను రాక్షసునితో యుద్ధముచేయుచు మరణించెను. ఆయనఘునకుఁ బుణ్యలోకములకై సర్వతీర్థములు తిరుగుచుందును. ఈయమ నాకు నెచ్చెలి యగుటచే ననుదినమును దివ్యగమనమునఁ దీర్థములన్నియుఁ దిరిగి యిటకు వచ్చుచుందును. ఈదినమున నట్లే వచ్చుచుండ "పందియై పాతాళకేతుఁడు మునులను జంప రాఁగా నొక మహావీరుఁడు బాణమునఁ గొట్టె"నని యొక యడవియందు విని యాశుభవార్త నీమెకుఁ దెలుప వేవేగ వచ్చుచుండ నీ వేదియో యడుగఁగా మాఱు పలుకక వచ్చి మేడఁ జొచ్చి, యం దీమెకై నలువలం కరయఁ గానరాక పోవుటచేఁ దత్తఱపడి, యటు నిటు చూచుచుండ గవాక్షమునొద్దఁ దదేకదృష్టిగా నిన్నుఁ జూచుచున్న యీ కాంతను జూచి సమీపించి, పలుకరింప నెట్టకేలకు నావంకఁ జూచి, అక్కా! అదిగో నాయెలమావి నీడ నిలిచియున్న యాసుందరమూర్తిం జూచితివా ? ఆతనియెడ నామనస్సు లగ్నమైనది. ఇంతటి మోహనాకారు విడిచి కామధేను వరప్రకారము రక్కసుని జంపిన శూరునకు భార్యనై యెట్లు కాఁపురము చేయుదు? నని తన పూర్వచరిత్రమంతయుఁ దలంచుకొని దుఃఖము పట్టఁజాలక మూర్ఛిల్ల నాకుపాయము తోఁపక నీకై పరువెత్తి వచ్చితిని. దేవునివలె నీవు వచ్చి మహాపదనుండి మమ్ము బ్రదికించితివి. నీవృత్తాంతమును

గూడఁ దెలిపి మమ్ముఁ గృతార్థులఁ జేయుదువే యన రాకుమారుఁడు వరాహరూపుఁ డైన పాతాళకేతుని దాను బాణము నఁగొట్టుటయుఁ దన నివాస, వంశ, నామధేయంబులును జెప్పఁ గామధేను వరానుసారము తన ప్రేమించిన యతఁడే భర్త యయెనని మదాలస సంతోషపారవశ్యము నొందెను. కుండలయు దైవఘటనమున కరుదందుచు నికుపురను బ్రియమునఁ బలికి యప్పుడ వివాహము గావింప నిశ్చయించి విశ్వావసుని పురోహితుం డగుతుంబురుని స్మరణమాత్రమున రావించి యథావిధిగ నాయనఘునిచే వారి నికుపురను గృహస్థులఁ జేయించెను. తుంబురుండు తపోవనమున కరిగిన యనంతరము కుండలయుఁ గువలయాశ్వునకును మదాలసకును గృహస్థధర్మములు చెప్పి తనభర్తం గలియుకోర్కె తత్క్షణంబ తీర్థయాత్రలకుం జనెను.

ద్వితీయాశ్వాసము.

అనంతరము ఋతధ్వజుండు మదాలసను గువలయాశ్వంబుపైఁ గూర్చుండఁ బెట్టుకొని బయలుదేఱుట రక్కసులు కొందఱు చూచి పాతాళకేతుని కెఱిఁగింప సేనల నెదుర్కొనఁ బంపెను. వా రుదాయుధులై మార్కొనిన కొంతసేపటికిఁ బాతాళకేతుండును నిలు, నిలు మని కేకలు వేయుచుఁ బ్రతిఘటించెను. అపుడు రాజపుత్రుఁడు శస్త్రాస్త్రముల సేనలను జించి చెండాడి పాతాళకేతునిపైఁ ద్వాష్ట్రాస్త్రము ప్రయో

గించి సపరివారంబుగాఁ భస్మము గావించి జయలక్ష్మిం గైకొని మదాలసతో సశ్వారూఢుఁడై భూవివరంబుననుండి మహీతలంబునకు వచ్చి గాలవుని దర్శించి యాయనయాశీస్సు లంది, రత్నపురంబుఁ జేరి తలిదండ్రులకుఁ బౌరులకును జరిగినవృత్తాంత మంతయు నెఱింగించి సుఖం బుండెను.

మదాలసాసమేతుఁడై ఋతుధ్వజుండు వివిధభోగంబులం దేలుచుఁ గొంతకాలము గడపినయనంతర మొకనాఁడు శత్రుజిన్మహారాజాతనిని బిలిచి నాయనా! ధర్మప్రతిష్ఠకె రాజైనవాఁడు మునుల రక్షించుకొనవలెఁగదా! సూర్యదత్తం బైనకువలయాశ్వము నెక్కి ప్రతిదినము మునులయాశ్రమములు పీడారహితములుగా నున్నవో లేవో పరిశీలించుచు వలయునేని వారికి సాయపడుచుండుము. అని యాజ్ఞాపింప నట్లే వేకువ నేఁగి భూవలయమంతయుఁ దిరిగి మధ్యాహ్నమునకు నావాసమునకు చేరుచుండును. అట్లు కొంతకాల మరుగ నొకనాఁడు భూవలయమంతయుఁ దిరిగి తిరిగి పిపాసితుఁడై యమునానదికి వచ్చి జలపాన మొనర్చి తత్తీరమునం దొకమునియాశ్రమ మగపడ నచ్చెరు వొందుచు నిత్యము నీయమునానదీతీరమునకు వచ్చుచుఁ బోవుచుందును. ఎన్నఁడు నీతాపసాశ్రమము గోచరింపదు. ఎంత ప్రమాదము! ఇందలిమునుల యోగక్షేమము లిన్నాళ్లు నరయ నైతినే? యనుకొనుచు నామునిజనాశ్రమము సొచ్చి యరయ, నం దొకముని యాగదీక్షితుఁడై కనఁబడెను. తోడనే భక్తి నాతనికి వందన మొనర్చ; నారాకుమారునకు మునియర్ఘ్యపాద్యమ్ము లిచ్చి కుశాసనసమాసీనుం జేసి, కన్నులు మూసి

క్షణకాలంబు ధ్యానించి "వత్సా! శత్రుజిత్పుత్రుఁడవా? ఆరాజునకు సేమమా? మునిజనరక్షకై ప్రతిదినము భూవలయ మంతయుఁ దిరిగి వచ్చుచుంటివా? అని ప్రశ్నించి నీవంటివాని కిల్లాలు గావలసినమదాలసను గ్రూరుఁడగుపాతాళకేతుఁడు వివాహమాడ యత్నించి యే మనుభవించెను? నీచే బూడిద యైనాఁడు గాని వానిపాపము వానినే కొట్టినది. అని యాతని వెనుకటివృత్తాంత మంతయు జూచినట్లు చెప్ప నింతటిమహాను భావుని నిన్నాళ్లు చూచి సేవింపకుండుట యెంత తప్పని రాచ పట్టి యనుకొనుచుండ 'వత్సా! మాపాపమునఁ బాతాళకేతు తమ్ముఁ డగుతాళకేతుని జంపక విడిచితివి గదా! ఆదుష్టుఁ డొన ర్చువిప్లవమునకు భయపడి యీవనమున రహస్యముగా నీ యజ్ఞము చేసికొనుచుంటిని." వాఁడు మున్మాఱు విఘ్నము గావించెను. దానం జేసియే యిచటికి వచ్చి యదరుగుండెతో యాగము పూర్తిచేసికొనుచున్నాను. వాఁ డెక్కడ వచ్చి పైఁ బడునో యని నిన్నరాత్రి కన్నుమూయ లేదు. నాదైవమే నిన్ను దెచ్చెను. ఈయొక్కదినము కాచితివా నాసంకల్పము పూర్తి యగును. ఆకొఱ్ఱరునియలజడిచే యజ్ఞదక్షిణ సంపాదించుకొన మఱచితిని. దక్షిణ లేని యజ్ఞము నిష్ఫలము గదా! నీమెడ యందలి హార మిచ్చెదో నది దక్షిణగా యాగము సమాప్తి చేసికొందు ననుటయుఁ గువలయాశ్వుండు "నీయాగమునకు రాక్షసబాధ రాకుండఁ గాపాడెదను. దక్షిణగా నిదిగో కొనుము" అని మెడ నున్నరత్నహారము నీయఁగా నమ్మౌని యు సంతసిం చుచు 'వత్సా! ప్రజాక్షేమమునకై యీయమునాపవిత్రాహ్రాం బున మునింగి వారుణము లగువేదమంత్రములచే వరుణుని

స్తుతించి వచ్చెదను. అంతదాఁక రాక్షసబాధ లేకుండ నాయాశ్రమమును రక్షించుచుండు'మని యాతనియనుమతి నొంది యారత్నహారముతో నదీప్రవాహమునఁ జొచ్చెను. కువలయాశ్వుండశ్వము నెక్కి యాశ్రమమును జాగరూకుఁడై కాపాడుచుండెను. రాక్షసునిజాడ యెచ్చటను లేమికి విసిగెను. గడియలో వచ్చెదనన్నఋషి రాలే దని యతఁడు కలఁగుచుండెను. పొద్దు పడమటికి వాలెను. ప్రతిదినము తా నింటి కేఁగుసమయము దాఁటుచున్న దని తత్తఱ మొందుచుఁ దనకై తలిదండ్రులును భార్యయు నిరీక్షించుచుందు రని తలంచుచుండెను. అంతలో నదినుండి ముని తటాలున బయటికి వచ్చి "నాపని యంతయు నెఱవేఱెను. నీ వరుగు" మనుటయే తడవుగా నాతనియొద్ద సెలవు గైకొని రాజపుత్త్రుఁడు గుఱ్ఱము నెక్కి సూర్యాస్తమయము కాకుండ నచ్చట బయలుదేరి చీఁకటిపడునప్పటికిఁ బట్టనము చేరుకొని నిశ్శబ్దముగా నిర్జనముగా నున్న కారణము దెలియక తహతహ పడుచు వెళ్లుచుండఁగా – నాతని నాశ్చర్యచకితచిత్తములఁ జూచి ప్రజలు పరుగిడసాగిరి. క్రమముగా నరుగుచున్న యాతనికి రాజును మంత్రులును బరివారము నెదురై 'యెటు బ్రతికితి' వని యడుగఁ జొచ్చుటయు నాతఁ డాందోళనమందుచు ని ట్లడుగుదు రేమి యనుకొనుచుండఁగా మంత్రు లయ్యందఱను గోటలోనికిఁ గొంపోయి కూర్చుండఁ బెట్టిరి "ఒకరిమాట లొకరి కర్థము గా కున్నవి. తరువాత నీ వెఱేఁగినది చెప్పవచ్చును. ఇచటివృత్తాంత మాలకింపు" మని వృద్ధమంత్రి యి ట్లనెను. రాజనందనా! నీ వట్లు యథాప్రకారము దివసారంభమున భూవలయయాత్ర కరిగితివి గదా!

మధ్యాహ్న మగునప్పటి కొక మునియొక చేత నీకంఠమాలఁ బూని యేమ్మో కొట్టుకొనుచు సూటిగాఁ గోటకు వచ్చి హా రాజపుత్రా! యని యేడ్చుచుఁ బ్రభువు కొలువున నుండఁగా నందుఁ జొచ్చి 'రాక్షసునిచేత మరణించితివా' యని విలపింపఁ జొచ్చెను. రా జాతని సమీపించి 'నాకొడు కే మయ్యెనో' చెప్పు మన నాముని కొంచెము స్వస్థపడి 'రాజా! ఏమి చెప్పుదును? నీకొడుకు నాయాశ్రమమునకు నేడు వచ్చెను. నాయాగమునకు ఘాతుకుఁ డైనతాళకేతునితో యుద్ధము చేసి మరణించెను. అతఁ డట్లు మరణింప నతని గుఱ్ఱమును రాక్షసుఁడు తోలుకొనిపోయెను. చచ్చిపోయినయాతనికళేబరమును వనస్థులైనమునులు కొందఱు దహనమొనర్చి రని చెప్పఁగా నిందలి వా రందఱును గొల్లు మనిరి. ఈవార్త యంతిపురమునఁ దెలియఁగా నందలిస్త్రీ లందఱు విలపించుచుండ నీభార్య మదాలస 'పాతాళకేతుని జంపిననాభర్త నెవఁడో చంపె ననిన నేను నమ్మను.' అని వారల నూరార్చుచుండ 'ముని యేల యసత్య మాడును? నీవే వచ్చియడుగు' మని సభలోనికి నేను దోడ్కొని వచ్చితిని. అంతనాసాధ్వి ముని వయ్యు నసృతము లాడె దేమయ్యా! నాభర్తయే మరణించిన నేను బ్రదుకుదునా? యను నంత ముని తత్తఱపడుచు "అమ్మా! నీవు కువలయాశ్వుని భార్యవా? నే నబద్ధము చెప్పుదునా? ఆతఁడు యుద్ధమున మరణించుచు నీ కిమ్మనిన రత్నహార మిదిగో" యని నీకంఠమాలను జూపెను. ఆయమహారము నట్లు కనులతోఁ జూచినదో లేదో వెంటనే మరణించెను. అది గాంచి యందఱును బెద్ద పెట్టుగా నేడ్చిరి. కొంతసేపటికి నీతండ్రియుఁ దల్లియు విరక్తి వహించి

యందఱకు ధైర్యము చెప్పఁగాఁ దేఱుకొనిరి. అనంతరము నీ తండ్రి యామె దేహమున కగ్ని సంస్కారము చేసెను. అంత దాఁక స్మశానమందే యుండి విలపించుచు నాముని వెడలిపో యెను. రాజుతో మేమును గృహమునకు వచ్చితిమి యని చెప్పఁగా 'హా ప్రియా! కనఁబడవా' యని యనేకవిధముల విలపించి చావ నెంచి న్యాయము గాదని పరిపరివిధములఁ దర్కించి తుదకు నాకై ప్రాణములను బాసినమదాలస గాక యీజన్మమున నా కెవ్వతెయు భార్య కారాదు. ఆమె బ్రదికి వచ్చిననే నాకు గార్హస్థ్యముకల్గునని కఠోరప్రతిజ్ఞ గావించియు న్నాఁడు. తండ్రీ! కావుననే యాతనివాంఛ యెవ్వరికి నసాధ్య మని యంటి మని కొడుకులు దెలుప, అశ్వతరుఁడు పౌరుషదైవ ముల బలాబలములఁ జర్చించి పౌరుషమును నమ్మి పనిచేయవలె నని నిశ్చయించుకొని తత్క్షణమే హిమవంతంబున కరిగి యందుఁ బ్లక్షావతరణం బనుతీర్థరాజంబున సరస్వతీదేవి నుద్దేశించి ఘోర ముగాఁ దపము సేసి యామెదయచే తనకును; దమ్ముఁడగుకంబ ళునకును శంకరుని గరంగింప నేర్చినసంగీతవిద్య వరంబుగాఁబడసి తమ్ముని దోడ్కొని కైలాసమున కరిగి పరమేశ్వరుని గానకళచే నుపాసింప మొదలిడెను. వారలభక్తికి మెచ్చుకొని పరమశివుఁ డల్పకాలముననే ప్రత్యక్షమయి వరంబు గోరుకొం డనిన నశ్వతరుఁడు మ్రొక్కుచు "దేవా! మాకై నీవేమియు నీయ నక్కఱలేదు. భూలోకమున ఋతధ్వజుం డనురాజు గలఁడు. ఆతనియర్ధాంగి మదాలస యనుసాధ్వి నొకానొక దుష్టుఁడు మాయచే వంచించి చంపివేసెను ఆయమ నాకుఁ గూఁతురై జనింపవలెను. జనించుటలో వెనుకటిరూపవయోలావణ్యవిజ్ఞా

నములు గలిగి యాయుమ యోగజ్ఞయై యోగిమాతయై జగద్వి శ్రుత కావలె నని కోర, నీశ్వరుఁ 'డోయీ! యిట్టివరం బపూర్వము. ఎట్లు కోరితి వన ఫణిపతి నిరుత్సాహుఁడై దీనముగా 'దేవా! ఈవర మెవ్వరు నీయఁజాల రనియే కదా! ని న్నాశ్రయింతుము? నీవు ప్రత్యక్ష మయ్యు నిట్లు నిరాశముగఁ బలుకుచుంటివి. ఎట కేఁగుదుము. సమానాధికరహితుని నీవు గాక వే ఱొక్కని జూపింపుము. వానినే సేవింతుము. అఘటనాఘటనాసమర్థుఁడ వని కాదా వచ్చితి' మనియ నేకవిధముల విన్నవించుకొనఁ బరమేశ్వరుఁ డలరి, 'పన్నగేంద్రా! పితృదేవతాప్రీతిగా శ్రాద్ధము చేసి, యందలిమధ్యమపిండము నారగించి మదాలసాజననమునకై ధ్యాన మొనర్చినచో నీనడిమిపడగ నుండి యామె నీకోరినప్రకారము పుట్టు'నని వరం బిచ్చి యంతర్ధానమయ్యెను.

తృతీయాశ్వాసము.

అనంతర మశ్వతరుఁడు దమ్మునితోఁ బాతాళమునకు వచ్చి యీశ్వరోక్తపద్ధతిని శ్రాద్ధము నెఱపి మధ్యపిండమును దిని పితృదేవతలను స్తుతించి, తనమొమపడగ లాకస మంతయుఁ గ్రమ్మునట్లు విచ్చి మదాలస తనకుఁ గూఁతురై జనింప ధ్యానించుచుండ నద్భుతరీతిని కురులు, నొసలు, కనుబొమలు, కనులు, చెక్కిళ్ళు, నాసిక, యధరము, కంఠము, చన్నుఁగవ నాని, ముకుళించిన కేలుదోయి, వళులు, నడుము, జఘనము, తొడలు

జంఘులు, పదము లొక్కొక్కటిగా వెలువడుచుండ హా! ప్రాణేశా! యనుచు నాతనిమధ్యమఫణమునుండి మదాలస యొంటి వయోరూపవిజ్ఞానములతోఁ బొడమి పుడమిఁ బడి డస్సి యుండ, నామెను దేర్చి, తనవృత్తాంతమంతయుఁ దెలియఁజెప్పి యమ్మా! నీపతి మరణింపలేదు. రేపు నీకుఁ దెచ్చిచూపెదను. ఊఱడు మని పలికి యంతర్గృహంబున నెవ్వరికిం దెలియకుండ డాఁచి తగునుపచారములకై దాసీనివహంబు నియోగించెను.

ఇంతటఁ గువలయాశ్వునొద్దనుండి వచ్చి తన్నుఁ జూడఁ గుతూహలపడుచున్నకుమారుల నరసి కువలయాశ్వునియోగ క్షేమము లడిగెను. అడుగుటయుఁ గొడుకులు "తండ్రీ! ఇన్నాళ్ళకు మిత్రుబుణంబుఁ దీర్చుకొనఁ గంటిమి. నీవట్లు తపంబునకై హిమవంతంబున కేఁగ మేము యథాపూర్వముగా మిత్రుని గాంచ నేఁగ, నాతనిచెంగట గాలవమహర్షి గూరుచుండి జ్ఞానోపదేశము చేయుచుండెను. మేము వినతి సల్పి యాయనయాశీర్వచనము లొంది కూరుచుండ, నాముని మాకుఁ గూడ సంసృతి విరక్తి గలుగు నట్లు "వత్సా! నీ వెచటఁ బుట్టితివి? ఆమె యెచటఁ బుట్టినది? ఎక్కడ మీ రిరువురు దంపతు లైతిరి? అట్టి విచిత్రఘటనమున కేయదృష్టము కారణమో, యాయదృష్టమే నేఁడు దూరము చేసినది. అయ్యది ఋణానుబంధ మని తెలిసి దుఃఖము విడువుము" అనుటయు, రాకుమారుఁడు "దేవా! మీకరుణచే లభించిన యాకాంతను మీకుఁ జూపలేకపోతి నని యాఁగనిదుఃఖమున మునింగితిని. ధైర్యము వహింపనేని మిత్రులతో నహర్నిశము విద్యామార్గికుఁడనై యెట్లు విహరింపఁ గలను? పరమసాధ్వి యగుమదాలస నాకై ప్రాణము విడిచిన

వార్త వినియు మరణింపని కృతఘ్నుఁడ నైనను, ఆయమసౌశీల్య
మున కుద్బోధకముగా మీయాగమనము మదికి సోఁకి య-
త్తైతిని. దేవా ! దాని కేమి గాని మును లట్టివంచన చేయు
దురా? అని యెంచి మ మ్మీరువుర దూరము సేసినయామునిం
జూడఁ గోరి పెక్కు-సారులు యమునాతటమున కరిగితిని. ఒక్క-
మాఱును ముని గాని యాయాశ్రమము గాని కనఁబడలేదు.
చాల వింతగాఁ గనఁబడును. ఆముని యెవఁడో యట్లేల చేసె-
నో దేవరకుఁ దెలియునా? యని యడుగ, నాగాలవముని కన్ను
లుమూసి యొక్క-ంతతడవు ధ్యానించి కన్దెఱచి వాఁడు పాతాళ
కేతుని తమ్ముఁడు తాళకేతుఁడు. కానిమునికాఁడు. నీవు
పాతాళకేతునిజంపి మదాలసనుబెండ్లాడి సుఖంబుగానుంటివన్న
వార్త విని యీర్ష్యనొంది, ఎవ్వతెకై మాయన్న నెవ్వఁడుచంపి-
యాయువతితో సుఖమనుభవించుచున్నాఁడో వానిని నాయువ
తిని రూపుమాపనేనిసోదరు ఋణమెట్లుతీరును ? యుద్ధమున
వానిని జంపుదమన్న శత్రువు సకలశస్త్రాస్త్రవిదుఁడు మహాబల
వంతుఁడు. కావున వంచనచేఁ జంపవలయునని తలఁచి యట్లు
చేసినాఁడు. నీమృతివిని యామెయు, నామె మృతి విని నీవును
మరణింతురుగదా యనుకొనెను గాని దైవవశమున నందు
సగమే ఫలించినది. అనెను. తోడనే మహాకోపముతో
"మునీంద్రా ! వాఁ డెచట దాఁగెనో చెప్పుఁడు. వాని
నిప్పుడే చంపి వాని నెత్తుటితో నా ప్రియురాలికిఁ దర్ప-
ణము చేసెదను. పంచమహాభూతములలో నెందు దాఁగి
నను నాబాణాగ్నులఁ గాల్చి వేసెదను. అట్లు చేయలేనియెడ
నేను మరణింతు నని ప్రతినఁ బూన దద్దరిల్లి మేమి ట్లనుకొం

టిమి. పట్టరాని దుఃఖముచే నీతఁడే మగునో యనుభయము
పోయినది. శోకము క్రోధముగా మాఱినది కావున నీతఁడు
దక్కినాఁడు. చిరకాలమునుండి మనము చేయవలె ననుకొనెడు
ప్రత్యుపకృతికి అవకాశము కలిగినదిగదా యని వానియాయువు
పట్టు తెలుప మునీందుఁ గోరఁగా నాయన యిట్లు చెప్పెను.
వాఁడు సురాసముద్రమధ్యస్థ మగునొకద్వీపమున నొకపట్టనము
కట్టుకొనియున్నవాఁడు. ఎవ్వరు నాతా వెఱుఁగ రనియు, నెఱిఁ
గినను శాపభీతిచే నచటికి రా రనియు వాని విశ్వాసము. రెండు
కాళ్లుగల యేపాణిచేతను జావు లేకుండ బ్రహ్మవలన వర
మొంది ముల్లోకములను మాయచే బాధించుచుండును. అని
ఋషి చెప్పుచుండఁగనే గుఱ్ఱము నెక్కి కత్తి చేఁబూని యప్పుడ
కువలయాశ్వుఁడు దుర్నిరీక్ష్యప్రతాపుఁడై వెడలుటయు, నదృ
శ్యరూపమున నాతనివెంబడినే మేము వెళ్లుచుంటిమి లవణేక్షు
సముద్రములుదాఁటి సురాసముద్రమధ్యస్థ మగు ద్వీపమునఁ
దాళకేతుపురంబు దూరముననే కానఁబడ నాసముద్రపుటొడ్డు
ననే గుఱ్ఱము డిగ్గి దాని మూఁపుపైఁ జేయిమోపినిలిచి యాతఁ
"డరరే! వైరి ద్విపాత్తుల కసాధ్యుఁ డగునుగదా? వానిం జంపు
టెట్లనుకొనుచుండఁగా మే మిరువురము గుఱ్ఱము కళ్లెమునను
బల్లమునను నదృశ్యరూపమున నావహించి ప్రేరింపఁ గువల
యాశ్వ మొక్కపరుగునఁ దాళకేతుపురంబునఁ జొచ్చి యెం
దఱు పట్టుకొన యత్నించినను జేఁజిక్కక తిన్నగాఁ దాళకేతు
నాస్థానద్వారమున నిలుచుటయు వాఁ డరు దందుచు సపరివా
రుఁడై వచ్చి మున్ను చూచి యుండుటచే 'నిది ఋతధ్వజుని
గుఱ్ఱము. ఏల యిట్లు కళ్లెము పల్లము దాల్చి రౌతు నెడసి

వచ్చెనో ? ఆతఁ డేయుద్ధమునసో గూల దిగ్భ్రమ మొంది యిందు చేరి యుండును. ఇది ప్రతిదినము జగమంతయు దిరిగి వచ్చునఁట! దీనిని బో నిత్తునా! యని కళ్లెము పట్టుకొని పల్లము ముడి బిగించుచుండ నం దావహించియున్న మేము సర్పాకారముల తో వానికాలుసేతులు బంధింప భయపడి వాఁడు సేవకులం బిలిచెను. వాండ్రును మమ్ము హింసింప సాధనములు గొని సమీపింప విషాగ్నిని వారలం గాల్చివైచి పడగలు విచ్చి తాళ కేతునితో "ఓరీ మూర్ఖా! పరమపతివ్రత యైన మదాలసను మాయచేఁ జంపి, బూది యగుదాఁకఁ జలపట్టి సాధించితివఁట. ఇప్పుడు ప్రాణములతో నెచటి కేఁగఁగలవురా! ఆపాపమే నిన్నుఁ జంపుచున్నది కాని మేము కా దెఱుంగుము. పరులకన్యను బలవంతమున నెత్తికొని వచ్చి నిర్బంధించుట న్యాయమును, అట్లు చేసిన దుష్టుని జంపుట యన్యాయము నఁటరా? అట్లయి నను నీయన్నం జంపిన వైరిఁ జంపక యతని సతిని నెందులకురా చంపితివి? నిన్నిప్పుడ చంప కున్నయెడల జగద్ద్రోహ మగును. దేవుని స్మరించుకొనుము. నీబ్రదుకు సమాప్త మైనది. ద్విపాత్రు లైన మిగులుదువేమో! గూఢపాత్రుల మగుమాకుఁ జిక్కి నీవు బ్రదుకు టెట్లు? అని వానికంఠమును గోఱల నొక్కి విషాగ్ను లచే స్వరూపనాశన మొనర్చి బ్రాహ్మణాకారములతోఁ గువ లయాశ్వము నెక్కి మిత్రుని గలసి చతుష్పాత్తు గావున నశ్వ ముచే రక్కసుం జంపించితి మని చెప్పి, మాగుట్టు తెలుపక, యాతనికోరికపై నతనితో గుఱ్ఱము నెక్కి మరల గాలవుం గాంచి రత్నపురమునకు వచ్చి యాతనిని స్వగృహమున దిగ విడిచి వచ్చితిమి అని చెప్పిరి.

అది విని సుతులకృత్యమును మెచ్చుకొని మీరు ఋణవిముక్తులైతిరి గాని బిడ్డలార! నేను గాలేను గదా! ఆతని నొక్కసారి చూడవలె నని చిరకాలమునుండి కోర్కెగలదు. వినోదమున కేని నాతని నొక్కమాఱు దోడ్కొని రా రేల? యనుటయు నప్పుడే కదలి కువలయాశ్వునిం గాంచి యాతనితో విహరించుచుఁ బ్రసంగవశంబున అన్నా! మే మిన్నాళ్లనుండి మీయింటికి వత్తుము గదా! మాయింటి కెన్నఁడు రా వైతివి" అనిరి. అందులకుఁ గువలయాశ్వుఁడు 'సోదరులారా! మీరిటు పల్కుట' ధర్మమా? నాగృహము మీది కాదా? న న్నన్యునిగాఁ దలంపఁదగునా? నాగృహమందుఁ గలవాహనధనవస్త్రాది పదార్థములం దేది యెవ్వని కీయవలె నని మీకుఁ దోఁచినను నీయవచ్చును గాదా? నేను దురదృష్టవంతుఁడను గాన నాయెడ మీకు మమత్వము గలుగక పోయెను. నాసర్వధనము మీది. మీసర్వము నాది. మిత్రుఁ డనఁగా బహిఃప్రాణము కదా! కావున మీ రిట్టిభేద మెంతు రేని యొట్టుసుఁడీ యని మైత్రితోఁ గూడినకొంచెము కోపముతోఁ బలుక, ముఖములు వికసితపద్మములు గాఁగ ఫణికుమారు లిట్లనిరి. అన్నా! నీవు చెప్పినదంతయు నిజమే! నీవు మాయింటికి ర మ్మని కోరుటకు హేతువు మాతండ్రియాజ్ఞ సుమా' యనునంతఁ దటాలునఁ బీఠమునుండి దిగి భూమిపైఁ బడి మ్రొక్కి "తండ్రియే రమ్మనెనా? అట్లయినధన్యుఁడను లెండు. ఇప్పుడ పోవుదము జనకాజ్ఞ కెన్నఁడు నాలసింప నేరను. మీతండ్రి యన నాతండ్రి కాఁడా? నన్నుఁ జూడవలె నన్న యాయనవాంఛ నిన్నాళ్లదాఁక నేల చెప్పరు? మన మెంత తప్పొనర్చితిమి. తండ్రి యుత్కంఠ

మీ రెన్నఁడును జెప్ప రైతిరి. ఆయనక్షేమము నేను నెన్నఁడు నడుగనైతిని; అని మనసున నెంతయు నొచ్చుకొనుచు వారి వెంట నప్పుడే పయన మయ్యెను. అట్లు వెడలి యమ్మువ్వురును గొంతదూర మేఁగినపిదప గౌతమీనది మార్గమున నడ్డు రా నందు స్నానాదికము నిర్వర్తించుకొని యన్నదీప్రవాహం బుత్త రించినయంతఁ గన్నులు మూసికొ మ్మని నాగకుమారులు రాకుమారుని రెండుచేతులు పట్టుకొని భూవివరమునుండి రసాత లంబునకుఁ గొనిపోయి స్వస్వరూపములతోఁ గానిపింప నాశ్చర్య పడుచుబుతధ్వజుఁడు "మీరు విప్రనందనులు కారా? ఏమి యీ చిత్ర" మనియడుగఁ దమ నిజవృత్తముదెలుపుచు వారు పాతాళ మునను్న భోగవతీపురంబునకుఁ దీసికొని పోయి యశ్వతరునకుఁ జూపిరి. ఆయహిచక్రవర్తియు నతని నత్యాదరమునఁ బూజించి నాగకన్యలనాట్య మేర్పఱచి, యాంతనిభోగవైముఖ్యమునకచ్చెరు వందుచు, నిష్టకథల సంతుష్టుఁ జేసి "బిడ్డా మా కతిథిగావచ్చిన నీకు నొకయపూర్వవస్తువు కానుకగా నిచ్చి పంప నెంచితిని. కాన సువర్ణవస్త్రధనవాహనాదులం దెది నీ కిష్టమో యది కోరుకొ మ్మన "దేవా! నాయింట సమస్తము గలవు. ఎట్టి దుర్లభవస్తు వైనను దెచ్చి యిచ్చుతండ్రి గలనాకు యాచనా దైన్యమేల? నా కేవాంఛయుఁ గూడ లేదు. నేనే యాచకు లేది కోరిన నది యిత్తును. అన నాఫణీంద్రుఁడు "మండనవస్త్ర ములందు నీకు వాంఛ లేనియెడ మఱి యొకవాంఛ నీమది నేది యున్నను దెలిపినచో నెట్లయినను దీర్చి యంపుదును. చెప్పు మన సకలసంపదలకు హేతు వగుధర్మమున నామనసు నిశ్చల ముగా నుండ వర మిమ్మన అట్లే యుండును గాని అతిథి వగు నీకు

నరలోకమున దుర్లభ మగున దేదియేని యిచ్చి పంప నెంచితిని. నిస్సంశయముగాఁ గోరుకొమ్మన నేమియు ననలేక నాగకుమారుల మొగములవంకఁ జూచుటయు, వారు మదాలస తక్క నన్యమీతఁడు కోరఁడు అని చెప్పిరి. ఆశ్చర్యము నభినయించుచు నశ్వతరుం డిట్టికోర్కె యుండునా? సకలవిద్యలు చదివితివి. సృష్టిరహస్యము లన్నియు నెఱిఁగినవాఁడవు. ఎచ్చట నైనను చచ్చినవారు మరల వచ్చుట కంటివా? వింటివా? కావలెనేని మాయచేతఁ గాని స్వప్నమునఁ గాని చూచుట మాత్రము కలుగవచ్చు ననఁగాఁ గువలయాశ్వుండు తండ్రీ! అట్లు మాయచే నైన నొక్కమాఱు మదాలసను జూపు మన నహిరాజట్లు నేను జూపెదను గాని నీకామెను స్పృశింపవలె ననియేపాటి కోర్కె గలిగిన నామె మాయ మగుటయే కాదు. నామంత్రము వికటించి హాని కలిగింపవచ్చును. కాన నీ కట్టిధైర్య మున్న నే చెప్పు' మనఁ 'గంటికిం జూచియైన తృప్తి పడుదును' చూపుమని రాకుమారుఁ డన 'నీరాత్రి చూపెద'నని సర్పరాజు మదాలసయొద్దకు రాఁగా నామె 'భర్తృవిరహాసహిష్ణువై మూర్ఛిల్లినదని చెలులు చెప్పఁగాఁ దత్తఱమున నామె నొడిఁ జేర్చుకొని 'అమ్మా నీభర్త వచ్చె' నని యశ్వతరుఁ డన్నాఁడో లేదో! "ఎచ్చట నుండెను" తండ్రీ! చూపవా? యనుచు మదాలస మూర్ఛనుండి తేఱుకొన నూరార్చుచు 'అమ్మా! యీ రాత్రి చూపెదను. నీవు నీనాథుఁడు కంటి కగపడఁగనే పరవశత నొందక యొక్కగడియసేపు ప్రతిమవలెఁ జలింపక యుండవలెను. అన మదాలస తండ్రీ! నాప్రాణప్రియుఁడు నాకంటఁ బడినచో నే నెట్లుందునో ఉండఁగలనో యిప్పు డేమి చెప్పఁగలను. అయి

సను యత్నింతును అనెను. 'అయినను నామాట మఱువకు' మని యశ్వతరుఁడు చెలికత్తెలఁ బిలిచి యీమె నలంకరింపుఁడని వెడలిపోయెను. వెంటనే సకియ లామెను జక్కఁగ నలంకరించి రాత్రి యగుదాఁకఁ బరిహాసములతోఁ గాలము గడపిరి. అశ్వతరుని యాజ్ఞచే సేవకులు సభారంగ మంతయు నలంకరించి, తెర నొకదాని నేర్పఱచిరి. సభకు నాగలోక మంతయు వచ్చి కూరుచుండెను. తరువాత ఫణిరాజకుమారులు కువలయాశ్వుని రెండు చేతులను బూని వచ్చి యుచితాసనములం దతని కిరు వంక నుండఁ గూర్చుండిరి. మాంత్రికవేషముతో అశ్వతరుఁడు తెరముందటికి వచ్చి నిలిచి మాయమంత్రముల నేవియో చదువుచు 'శ్రద్ధగాఁ జూడుఁ డని హెచ్చరించుచు రాకుమారా! నీమదాలస యగునో కాదో చూచుకొను' మని యట్టహాసము సేయుచు మెల్లగాఁ దెర యెల్లఁ దొలఁగించెను. లలితాతిలలిత మైనయాకారముతో మదాలస కంటఁ బడఁగనే కువలయాశ్వుఁడు దాను గూర్చున్నపీఠికనుండి రివ్వున 'హాప్రియా !' యనుచు లేవఁబోవ ఫణికుమారులు రెండుచేతులు పట్టుకొని 'మిత్రమా ! తండ్రి చెప్పినమాట మఱచితివా ? నీవు తాఁకిన యెడ వాయమ మాయ మగును' అనుచు బలవంతమునఁ గూరు చుండఁ బెట్టిరి. అంత మదాలస 'హా ! నాథా యనఁబోయి మాట రాక యెలుఁగు గ్రుటుకొనుచుండ నశ్వతరుఁడు మంత్రిం చినరీతి వల దని యదలింప విభ్రాంతయై యూరకుండెను. కువ లయాశ్వుండును వెఱ్ఱివోలెఁ జూచుచు వారి నిరువురను విదలిం చుకొని మహావేగమున రంగస్థలమునకు రాఁగా అశ్వతరుఁ డడ్డు కొని "నాయనా ! యిది మాయ సుమా ! సోఁకినఁ బ్రమాద

మగు నని యాఁప దీనముగాఁ మాయ మైనను సరే! ఒక్కసారి స్పృజించి యామెయడుగులయొద్దఁ బడి మరణింప ని' మ్మనుచు రాజపుత్రుఁడు మూర్ఛవోయి పుడమి నొఱఁగుచుండ నశ్వతరుఁడు రెండుచేతులతోఁ బట్టుకొని 'అయ్యో! యెంత కఠినుఁడ నైతి' నని తన్నుఁ దాఁ దూఱుకొనుచుఁ గొడుకులును దానును జందనాదిశీతలపదార్థములఁ దెచ్చి యుపచారములు చేయుచుండ మదాలస 'హా ప్రాణేశా!' యనుచు నాతనిపైఁ బడి విలపించుచు నశ్వతరు నొడినుండి తనయొడికి నాథుని దెచ్చికొని 'అయ్యో! నాకై విలపించుటచే నిట్లు కృశించితివా నాథా! యనుచు శరీరము నిమురుచు నాగరాజువంకఁ జూచి 'తండ్రీ! యిది యేమి వినోదము? నాకై భర్తయును, భర్తకై నేనును, విలపింపఁ జూడ ముచ్చట యైనదా? అనుటయు నశ్వతరుఁ 'డమ్మా! మీయనురాగము కనులారఁ జూడవలె నని యనుకొంటిని గాని యిట్లు పరిణమించు' నని యనుకొంటినా?' అని నొచ్చుకొనుచుండ మదాలస యొడియం దుండఁగనే మూర్ఛనుండి దేఱి కువలయాశ్వుఁడు 'ప్రియా! బ్రదికితివే' యని పెద్దగాఁ బలికి, 'తండ్రీ! నన్ను క్షమింపు' మని యశ్వతరునకు మ్రొక్కి, తత్పుత్రులను గారవించుచుండ సిగ్గుచే తటుక్కున లేచి నిలిచియున్న మదాలసను నాగేంద్రునిపట్టపురాణి కువలయాశ్వునితో సమముగానిలిపి నివాళులిచ్చి దీవించెను. అంత నశ్వతరుఁడు కువలయాశ్వునితో మదాలసామరణవార్త తనయులవలన విసినది మొద లాయమ తనపడగనుండి పుట్టెడుదాఁకఁ దా నొనరించినకార్యదీక్ష వివరముగాఁ దెల్ప నందఱును దెల్లఁబోయిరి. పిదప వారి యందఱిలోకోత్తరసుగుణ

ముల నొండొరు లుగ్గడించుకొన్నతరువాతఁ గువలయాశ్వుఁడు తలిదండ్రులఁ జూడ వేడ్కపడుచు, నశ్వతరుని బుత్రసహితముగాఁ బ్రార్థించి, తలఁచినతోడనే వచ్చినకువలయాశ్వముపై నెక్కి, యనర్ఘమణికనకాంబరాదుల సారెగా నొసఁగి యందల మునఁ బయనమైనయశ్వతరునితో, మదాలసతో, నాగరాజ పుత్రులతో, తనపురము చేరి తలిదండ్రులకును బరివారమునకు నానందాశ్చర్యములు గలిగించెను. శత్రుజిన్మహారాజును నాగేంద్రునిసమక్షమునఁ గువలయాశ్వునకుఁ బట్టాభిషేకము గావించి తపోర్థమై భార్యతో వనముల కరిగెను. అశ్వతరుఁడును మదాలసాకువలయాశ్వులను నాశీర్వదించి కొడుకులును దానును దనలోకమున కరిగెను. మదాలసాద్వితీయుఁడై కువలయాశ్వుఁడు ధర్మప్రధానముగా రాజ్య మేలుచుండెను. పాఁడి పంటలు గలిగి యీతిబాధలు లేక, యాతనియేలుబడియందు ధరణీచక్ర మంతయు సుఖసంపదలతో శుభోదర్కముగా నలరారెను.

స మా ప్త ము.

విషయసూచిక.

ప్రథమాశ్వాసము.

	పుట
అవతారిక	1
షష్ఠ్యంతములు	41
రత్నపురాధిపతియగు శత్రుజిన్మహారాజు వర్ణనము	43
ఋతధ్వజునియొద్దకు నాగకుమారులు వచ్చుట ...	45
అశ్వతరుఁడు విద్యాభ్యాసమునుగూర్చి కొడుకులకుఁ దెలుపుట	46
అశ్వతరునకుఁ గుమారులు ఋతధ్వజచరిత్రము చెప్ప నారంభించుట	49
గాలవమహర్షి కువలయాశ్వమును దెచ్చుట	53
గాలవమహర్షి పాతాళకేతుని దుండగములు తెలుపుట	56
వరాహరూపుఁడైన పాతాళకేతుని కువలయాశ్వుఁడు వెంబడించుట	65
ఋతధ్వజుఁడు కుండలతో మదాలసను సమీపించుట	74
కుండల మదాలసా వృత్తాంతమును కువలయాశ్వున కెఱిఁగించుట	77
మదాలసా కువలయాశ్వుల వివాహము	87

ద్వితీయాశ్వాసము.

కువలయాశ్వుఁడు పాతాళకేతుని చంపుట	92
మదాలసా సహితంబుగ గాలవుని యాశ్రమంబునకుఁ గువలయాశ్వుఁడు వచ్చుట	95

శత్రుజిత్తు కొడుకుం బ్రశంసించుట 99

మునుల యాశ్రమంబుల రక్షింపఁ గువలయాశ్వుని దండ్రి నియోగించుట 103

కువలయాశ్వుఁడు తనపురంబునకు వచ్చుట 111

మదాలసా మరణవార్త మంత్రులు కువలయాశ్వునకుఁ దెలుపుట 115

కువలయాశ్వుని తలిదండ్రుల వైరాగ్యము 123

మదాలసకై కువలయాశ్వుఁడు విలపించుట 126

కొడుకుల పలుకులువిని యశ్వతరుఁడు తపంబునకరుగుట 130

కంబళాశ్వతరులు శివుని గానముచే సేవించుట 136

శివుఁ డశ్వతరునకుఁ బ్రత్యక్షమగుట 139

తృ తీ యా శ్వా స ము.

మదాలస పూర్వపరూపములోఁ బుట్టుట 147

కొడుకు లశ్వతరునితోఁ దాళకేతుని జంపువార్తచెప్పుట 151

గాలవమహర్షి తాళకేతునికి బ్రహ్మయిచ్చిన వరమును దెలుపుట 153

కువలయాశ్వునికి గాలవమహర్షి హితోపదేశము 162

కువలయాశ్వుని నాగకుమారులు పాతాళమునకుఁ గొనిపోవుట 164

అశ్వతరుఁడు కువలయాశ్వుని గౌరవించుట 169

అశ్వతరుఁడు కువలయాశ్వుని మనస్సు పరీక్షించుట 174

అశ్వతరుఁడు మదాలసను బ్రతిమాకారమునఁ గూర్చుండఁగోరుట 179

నాగాంగనలు మదాలస నలంకరించుట	183
మాంత్రికవేషముదాల్చి యశ్వతరుఁడు మదాలసను గువలయాశ్వునకుఁ జూపుట	184
మదాలసంగాంచి కువలయాశ్వుఁడు తహతహపడుట	187
మదాలస మూర్ఛిలిన పతిని సమీపించి విలపించుట	189
మదాలసా కువలయాశ్వు లొండొరులం గలియుట	191
మదాలసా కువలయాశ్వులు నిజపురమునకుఁ జేరి పట్టాభిషిక్తులగుట	198

శ్రీమాత్రే నమః

మదాలసావిలాసము.

ప్రథమాశ్వాసము.

అవతారిక.

ఉ. శ్రీరమణుం డనామయవిశిష్టచిరాయు వుదీర్ణవైభవో
దారయశః కుటుంబవితతత్వము లొందఁగ రంగనాయికాం
బారమణున్ సుతాన్వితుని బంధుసముద్రుని సత్తిరాడ్జమీం
దారుసిరంగువంశమణి దాంతుఁబ్రశాంతునితాంత మేలుతన్.

శా. గంగన్ మౌళిధరించి, యద్రితనయన్ గాయార్ధమందూని, ని
స్సంగ బ్రహ్మఋషీంద్రలక్ష్య మగునీశానుండు రక్షించుతన్
రంగాంబాదయితున్ సిరంగుకులవారాశీందుఁ గీర్తిందిరా
సంగబ్రాజుని సత్తిరాజు సతతైశ్వర్యాంచితున్ జేయుచున్

సీ. తనపినతండ్రిచేతఁ బ్రతిష్ఠితుం డైన
చెయ్యేరు వేంకటేశితృని కృపయు
నాత్మనిర్మితమంటపాదుల హృష్టుం డ
యిన మురమళ్ల వీరేశుదయయు
నారాయణస్వామి కారాధ్యుఁడై ప్రద
త్తైశ్వర్యుఁడయి యేలునభవుఘృణయు
దనకు నిత్యోపాస్యదైవతం బయి యనా
మయదాత యానభోమణి కరుణయు

రంగనాయికావిరహాతీవ్రశుచితప్త
మానసంబుల కమృతంపుసోన గాఁగ
సత్త్రిరాజును దత్పుత్రసంతతులను
నేక మయి ప్రోచుఁగాక నూఱేండ్లదాఁక. 3

చ. కలుములఁ జల్లుచూపుల జగంబులకున్ సుఖమిచ్చు దేవి, పె
న్జలమున రంగనాయిక స్వసన్నిధిఁ జేరుచుకొన్న యన్న, శ్రీ
లలన మనంబునన్ దయ దలంచి సపుత్రుని సత్త్రిరాజు భూ
తలనగభేదిఁ బ్రోచు నిరతం బదసీయ నివాస వాసయై. 4

చ. ప్రణతిసహస్రపూర్వక ముపాస్తియొనర్చెద నాదిపూజ్యుఁడౌ
గణపతిదేవు విఘ్నమిహికామిహిరున్ శ్రితలోకవాంఛితా
ర్పణచణు మోదకప్రియు నభంగురమంగళమూర్తి, మత్కృతి
ప్రణయనపూర్తికై కృప నపాంగనిరీక్ష రవంతసేయఁగన్.

సీ. జలజాత జాతాస్యసౌధచతుష్టయి
 విడువ కేయమ తాండవించుచుండు
నుపనిషల్లలనలయుడిగంబు నేతల్లి
 యంగీకరించుఁ గటాక్షదృష్టిఁ
బుండరీకాసనంబున సమాసీనయై
 యే దేవి యేలు నీరేడుజగము
లేకొమ్మ వీణ వాయించు నాదబ్రహ్మ
 మగపడఁ బ్రతిపరమాణువందుఁ
గరుణ నేలేమ కవుల నాల్కల వసించి
సరససారస్వత ప్రపంచమ్ము నెఱపు

నట్టిజగదేకమాత బ్రహ్మాణి వాణి
నను సుకృతిసేయ ముపాసనం బొనర్తు. 6

క. అని సుకవిజనాచారం
బున దైవస్మరణపూర్వముగఁ గృతిపతిఁ దీ
నవలు పచరించి యీకృతి
వినిర్మితికిఁగారణంబు వినిచెదఁ బ్రీతిన్. 7

సీ. తనసచివుండు మేధావి యాపిండిప్రోల్
శేషగిరీంద్రు సంచితమనీష
తనన్యాయవాది యుత్తముఁ డైనగిడుగు శ్రీ
సూర్యనారాయణుసూక్తిపటిమ
తనకుఁ దోడల్లుఁడై తనరు సుయ్యూరు వం
శజ సుబ్బరావు ప్రోత్సాహమహిమ
తనకుఁ గల్గినకవిత్వప్రీతి గార్యరూ
పము నొంద వీక్షింపఁ బ్రబలుకాంక్ష
యన్నిటిని మించి ధాత్రి నర్ధాంగి పేరుఁ
నిల్పఁ బుట్టినయాత్మసంకల్పబలము
సత్తిరాజు జమీందారుచిత్తమత్తు
కొనఁగ నెదియేని సత్కృతిఁ గొనఁ దలంచి. 8

క. నను వెంపరాలకులజ
న్మనిరూఢుఁ గవీంద్రు సూర్యనారాయణశా
స్త్రిని శంకరవిజయాదిర
చనాచణుని బిలువఁ బనిచి సాదరమతియై. 9

క. ఖరవత్సర విజయదశమి
గురువాసరమందు హితులుఁ గొమరులు బంధూ
త్కరము గొలువ నిజసౌధాం
తరమందు వసించి యిటు ముదంబునఁబలికెన్. 10

క. కవితాభూషణ ! విద్వ
త్కవిశేఖర ! నాసపర్య గైకొని మద్వం
శవిభవవిస్తరయుతిఁ గృతిఁ.
బ్రవిమలమతిఁ జెప్పుఁడ తరతరంబులు వెలుగన్. 11

శా. మార్కండేయపురాణ మెల్ల బుధసమ్యగ్బోధనన్ వింటి నా
లర్కాంబాపద మామదాలస కథాలాపంబు తాపాంధకా
రార్కద్యోతమునై ప్రమర్థఫలదంబై యందుఁదోఁచెన్ శుభో
దర్కప్రక్రియఁ దత్సతీచరిత సంధానింపు కావ్యంబుగన్. 12

క. మరణించి మరలఁ బొడమిన
పరమసతీకథకుఁ దిలకఘణితిగఁ గూర్పన్
మరణించిన నాసతి గ్రి
చ్ఛలఁ బొడమదె కీర్తిమూర్తినని మదిఁ దలఁతున్. 13

ఆ. ఎంతదాఁకఁ గీర్తి యిల నిల్చు నన్నరుం
డంతదాఁక స్వర్గ మధివసించు
నందుఁ గానఁ గృతిముఖావాప్తకీర్తి మ
ద్గృహిణి స్వర్గవాస మెనయుఁగాదె. 14

చ. అని యిటు రంగనాయికమ యాత్మను శాంతియుఁ బుణ్యలోకముల్
దనుక నిజాన్వయుల్ తనయుదారతఁగీర్తివహించి మించ నం

దనుల కిం గోధికాభ్యుదయధార్మిక బుద్ధులు సుప్రసిద్ధి గ
ల్గను దన పేర నంకితముగాఁ గృతిఁ జెప్పఁడటంచుఁ గోరుచున్.

ఉ. నూటపదాఱురూప్యములు నూతనవస్త్రయుగంబు కప్రపున్
పీటికఁ గో నొసంగి ధరణిన్ నను సుస్థిరుఁ జేయుమీారు నే
టేట ఫలించునట్టి స్థిరవృత్తి బహూకృతి సేయువాఁడ నం
చోటకుఁ జో టొసంగక 'యొహో' యనియెల్లరు మెచ్చఁగా
ననెన్. 16

ఉ. కాన మదాలసాచరితఁ గావ్యము గా రచియింపఁ బూని వి
జ్ఞానిజనంబు దీవెన లొసంగఁ బసందుగ రంగనాయకా
జాని జనిప్రభావమున సన్నుతిఁ గన్నసిరంగు వంగసం
బానసమందుఁ గూర్తుఁ దిలకాకృతి నీకృతి కింపు నింపఁగన్.

కృతిపతి వంశావతారము

సీ. గగనంబు పుట్టిల్లుగా జగత్పావని
గంగాభవానిని గనియె నెద్ది
పరమర్షిమానసాబ్జాతకర్ణికల ద్వి
రేఫమై సతము నర్తించు నెద్ది
వేదవేదాంతవీథీదూరసంచార
భరము వాటింపక మెఱయు నెద్ది
కమలా మృదులపాణికమల లాలనభాగ్య
మంది సుఖించు నన్వహము నెద్ది
యెద్ది బలిచక్రవర్తి కయ్యెను గిరీట
మెద్ది దూత్యము నడుపు ముక్కోందిరాప్తి

కమ్మహావిష్ణుపాదాంబుజమ్ముఁ దలఁప
జన్మకోటీకృతాఘముల్ సడలిపోవె ? 18

ఉ. అట్టిపవిత్రవిష్ణుచరణాబ్జమునందు మరందధారయై
పుట్టినగంగతో నకరువుల్ మొలతెంచెనొ నాఁగనాపె తోఁ
బుట్టువులై జనించి ధరఁ బొల్తురు నాలవజాతివారు చే
పట్టిననాగటన్ బసిఁడి పండఁగఁజేసి కుబేరు గేరుచున్. 19

ఆ. కాపు బలిజ వెలమ కమ్మ యొంటరి రెడ్డి
యనుచు వ్యవహృతంబు లగుతురీయ
వర్ణశాఖలందు వరలుచుండును దెల
గాఖ్యఁ గాపుకొల మనంత కీర్తి. 20

క. అలకాపురపతి నగియెడు
నలకాపులకులమునన్ ధనాఢ్యంబై ని
స్తులపెడిపాలగోత్రము
తిలక మయి సిరంగుకుల మతిఖ్యాత మగున్. 21

శా. శ్రీరంగేంద్రు 'సిరంగరా' జనుక్రియన్ శ్రీరంగనాథాంఘ్రిసే
వారంగన్మతులన్ జనుల్ వికృతిమై వాక్రువ్వ నానాఁట న
వ్వారే నేఁటి 'సిరంగు'వార లయి దేవ క్ష్మాణిదేవార్హణా
పారమ్యంబున మించు రూర్జితరమాపాంగాప్తి సామంతులై.

ఆ. ఆసిరంగువంశ మమితకరీరమై
నాంధ్రభూమి నెల్ల నంకురింపఁ
గోనసీమతొడవు గా నొప్పుభీమన
పల్లె నొక్కశాఖ ప్రబలె సిరుల. 23

క. ఆశాఖకు మూలపురుషుఁ
డై శోభిలెఁ బుణ్యచరిత యగుభాగమప్రా
ణేశుఁడు నృసింహమూర్తి ర
మేశచరణసరసిజద్వయీస్థిరభక్తిన్. 24

ఉ. ఆనరసింహమూర్తి సుకృతాతిశయంబునఁ గన్న సప్తసం
తానములో యనన్ సుచరితామణిభాగమయందుఁగాంచెసం
తానముసప్తకంబు ధనధాన్యసమృద్ధివిరాజమానమున్
దీనజనానుకంపిహృదధీనము మానితకీర్తిగానమున్. 25

ఉ. పేరమపేరిపుత్త్రికకు వెన్కన వెంకన యయ్యవాహ్వయో
దారుఁడుసుబ్బనాభిధుఁడుఁదమ్మననాముఁడుఁ బద్మనాభుఁడున్
ధీరుఁడు మల్లయాఖ్యుఁడుజనించి 'సుపుత్త్రు' లటంచులోకు ల
వ్వారి నుతింపఁగొల్చెదరు భాగమ నానరసింహమూర్తినిన్.

క. ఆసంతతి నాఱవవాఁ
డై సమమతి పద్మనాభుఁ డగ్రజుల సదా
దాసుఁ డయి కొల్చునటు తా
నై సాకును దమ్ముఁగుఱ్ఱ యగుమల్లయ్యన్. 27

సీ. ఆలమందలు మందలందుఁ బన్నుండి య
ర్ధముకుళితాక్షులై నెమరువెట్ట
వెనుపట్టి కానిపింపనియట్లు క్రొవ్విన
వృషభముల్ పొలముల విహృతిసేయఁ
బండించి పోసినపలుధాన్యముల గరి
సెలు కణంజాలు గాదెలును నిండ

మొలఁకువ మీఁఱ విత్తుల నేర్చి కట్టిన
ముడికట్ట లింట నల్గడ రహింపఁ
బాఁడిపంటల కింత లోపంబు లేక
భువి ననుభవించు దేవేంద్ర భోగ మెల్ల
నన్నదమ్ముల కవలంబమై సిరంగు
పద్మనాభుండు రేవతీపతినిభుండు. 28

శా. సత్యాలాపకలాపుఁ డుజ్ఝితధనాశాపాశుఁ డబ్జాలయా
పత్యాకారుఁడు పద్మనాభుఁడు శుభప్రారంభుఁడై రుక్మిణీ
సత్యాకాంతలఁ బోలునిద్ధర సరోజాతాక్షులన్ బెండ్లియై
ముత్యాలన్ నగుబిడ్డ లాఱుగుర నాపూఁబోండ్లయందుం
గనెన్. 29

ఆ. అల్లపద్మనాభునాద్యకళత్రమం
దాత్మజత్రయం బుదయము నొందె
నమలచరితలో మహాలక్ష్మి ముత్యాలు
నారసింహనామధారు లగుచు. 30

గీ. అవుల నప్పద్మనాభుపుణ్యమునఁ గనియె
నాత్మజుల వెంకమా ద్వితీయ ద్వితీయ
రామయాఖ్యు నారాయణస్వామినామ
తనయు లిద్ధర, భాగమ్మ యనుకొమార్తె. 31

క. తలిదండ్రు లన్నలును వ
త్సలతన్ లాలింప వినియచంద్రకళవలెన్
విలసిల్లును భాగమని
చ్చలు గోము దలిర్ప సుగుణశాలిని యగుచున్. 32

శా. ఆభాగమ్మను సత్రిసూరయవివాహంబౌటగోలెన్ గృషిన్
లాభంబుల్ పెరుఁగన్, సిరుల్ గృహమునన్ నర్తింపఁబుత్రి
త్రయీ
లాభంబొంది, శుభంబులన్ గడపుఁ గాలంబెల్లఁ జట్టాలలో
శోభిల్లెన్ దలమానికం బగుచు సంస్తుత్య స్వచారిత్రుఁడై. 33

మ. అనఘుం డౌనరసింహమూర్తికిఁ గనీయఃపుత్రుఁడై పద్మనా
భునకున్ దమ్ముఁడు నైనమల్లయ నిజాంభోజాక్షి సుబ్బమ్మకున్
దనయుల్ లేమిఁ దపించి దుస్తరపిత్రాణం బీఁగఁగా దత్తపు
త్రునిగాఁ గైకొనెఁ బద్మనాభతనుజాతున్ రామయన్ బ్రే
మమై. 34

మ. తమ సర్వస్వము నిచ్చి మల్లయయుఁ గాంతామాళి సుబ్బ
మ్మయున్
గ్రమ మేపారఁగ రామయాఖ్యుఁ గృతసంస్కారుండుగాఁ
జేసి ని
త్యముకళ్యాణము పచ్చతోరణముగా నాహ్లాదమున్ గంద్రప
త్యములే కాదె భవాబ్ధి మున్గి కొనుముత్యంబుల్ ప్రవాళం
బులున్.

శా. ఉగ్రంపశ్యుఁడు పశ్యతోహరుల, కాద్యూనుండు విశ్వంభరా
ర్యాచ్గ్రీయామృతధార, కుత్తమకృషివ్యాపృత్యలంభూష్ణుఁ, డా
త్మగ్రామీణశివంకరుండు, వసుధామర్త్యప్రియంభావుకుం
డగ్రీయుండు సిరంగురామయ నుతుం డౌ నుత్తమశ్లోకుఁడై.

సీ. ఏరామ రంబాలవారింట క్షీరాబ్ధి
తెరఁ బుట్టు శ్రీదేవికరణిఁ బుట్టెఁ
గర్షకోత్తంసు వెంకన నేసుశీల పౌ
త్త్రికయై భవాబ్ధిఁ దరింపఁ జేసె
వేంకటరెడ్డి గావించినపుణ్యా మే
యమరూపమునఁ గూఁతురై జనించెఁ
గడుపు చల్లంగ నేపడఁతుకఁ గని సత్తె
మాంబ బిడ్డలతల్లులందుఁ బ్రబలె
నట్టిసత్తెమ్మఁ దల్లిపే రంది వెలయు
సాధ్విఁ బెండ్లాడి గార్హస్థ్యసౌఖ్య మెల్లఁ
గొల్లలాడెను మల్లయ్యకొడుకు రామ
యాఖ్యుఁ డిరుదండఁ దలిదండ్రు లలరుచుండ. 37

క. రామయ విశ్రుతుఁ డయ్యె ని
రామయకమలాకృపా ధురామయుఁడై, శ్రీ
రామ యనఁ దనరుసత్తెమ
రామయసభఁ గొనినధర్మరా జనఁ దు్రటిలో. 38

శా. ఆరామయ్యకు సత్తెమాంబకును జన్మానీకసంపాదితా
పారశ్రేయము లేకరాశిగఁ బరీపాకంబు గైకొన్నటుల్
కారుణ్యాంబుధి యన్వయోద్ధరణదీక్షాకుండు లక్ష్మీస్థిరా
గారాకారుఁడు సత్తిరాజు పొడమెం గారాబపుంబుత్త్రుఁడై.

ఆ. కన్నవారు పెంచుకొన్నవా రఖిలసౌ
ఖ్యములఁ జెంది త్రిదివ మందుపిదప

నొంటిసుతుని సతిని నుర్విపై డించి రా
మయ యకాలమృతికి నగ్గమయ్యె. 40

క. జనకకుటుంబమునందుం
దన కనుజుఁ డపుత్రుఁ డైననారాయణసా
మి నితాంతాదృతినై నో
మెను రామయసుతుని సతిని మెలఁతయుఁ దానున్. 41

సీ. భూరిక్షమాగుణంబున భూమిదేవిని
బోలు నేయింతులమేలుబంతి
పరమపాతివ్రత్యపటిమాప్తి సావిత్రి
నడుగువట్టించు నేయన్నుమిన్న
పతిచరణాబ్జానపాయినీత్వమున న
రుంధతి కేవరారోహ సాటి
కష్టసహిష్ణుతాగౌరవమ్మునఁ బ్రతి
బింబమ్ము సీత కేకంబుకంఠి

యేమెలంత నారాయణస్వామిభాగ్య
లక్ష్మి యయి వాసికెక్కె నిలాతలమున
యాసతీమణి భాసిల్లు ననుపమాన
శమగుణైకావలంబ శ్రీసత్తెమాంబ. 42

శా. రామయ్యాత్మజు సత్తిరాజు నిజపుత్రప్రేమతో నోముచున్
ద్వ్యాముష్యాయణుఁగా గ్రహించి తమసర్వస్వంబునర్పించి త
త్క్షేమంబే తమసేమ మంచు మదిలోఁ జింతించునారాయణ
స్వామిన్ దత్సతిసత్తెమాంబ నుపమింపన్ లేరిలన్ దంపతుల్

సీ. తమయదృష్టవ్యత్యయమునఁ దపస్సు స
ల్పిననేని గడుపు ఫలింప కుంట
మరణ మొందుచును రామయ తనమాఱుగాఁ
బెంపు మంచును జేతఁ బెట్టియుంట
నాత్మీయదాంపత్య మనితరసామ్యమై
యైకకంఠ్యమునఁ బే రంది యుంట
నాబాల్యగత వినయాదితదీయస
ద్గుణములు తమ కర్మి గూర్చి యుంటఁ
గడుపునం గన్నకంటె నెక్కుడు ప్రియంబు,
దనర నారాయణస్వామిదంపతులు స
దా మమత్వాప్తిఁ బెంచి పెద్దగ నొనర్చి
రుత్తమగుణాబ్ధిరాజు శ్రీసత్త్రిరాజు. 44

గీ. చనుసిరంగునారాయణస్వామిఁ బొగడఁ,
బరమశివభక్తుఁ డాజన్మపావనుండు
నిర్జితేంద్రియుఁ డేకపత్నీవ్రతుండు
నన్నదానప్రియుండు ధన్యాత్ముఁ డతఁడు. 45

సీ. కట్టించెఁ జెయ్యేరుగ్రామాన శ్రీవేంక
టేశ్వరాలయమును శాశ్వతముగ
నర్పించె మాన్యంబు లనుదినధూపదీ
పాద్యర్చనలకుఁ దదర్చకులకు
దానమ్ముసేసె బీదలకు భూములు గట్టి
యిండ్లు తత్ప్రాంతమందే వసింప

సలిపె దైనందినార్చలు తనగోత్రనా
మములతో జరుగునేమమ్ము భక్తి
యేఁడి యేతాదృశోదారహృదయుఁ, డేఁడి
యిట్టిహరిభక్తుఁ డని ప్రజ లెంచ నెగడె
శ్రీసిరంగకులాబ్ధిరాకాసుధాంశుఁ
డైననారాయణస్వామి యమరజీవి. 46

మ. నరసింహాత్మజ పద్మనాభ సుతుఁ డానారాయణస్వామిసో
దరి యా శ్రీమతి సత్తిభాగమయుఁ దా దానమ్ము గావించె సు
స్థిరరీతిన్ స్థలముల్ గృహస్థులకు నాచెయ్యేరు శ్రీవేంకటే
శ్వర దేవాలయసీమయం దుభయవంశంబుల్ తరింపన్ దమిన్.

మ. తనప్రాణేశుఁడు వేంకటేశుగుడి నాస్థన్ గట్టి స్థాపించు తే
వను దా 'మొక్కలతిప్ప' గ్రామమున ద్రవ్యం బెంతో వెచ్చించి క్రొ
న్నన రామాలయనిర్మితిన్ సలుపు శ్రీనారాయణస్వామి యం
గన యాసత్తెమ నాత్మపుణ్యఁ దలఁపంగాఁ బాపముల్ రూప
ఱున్. 48

మ. విపులాలంకృతి వృద్ధగౌతమితటిన్ విఖ్యాతపుణ్యస్థలాం
కపుటూరౌ మురమళ్లలో వెలసి చక్కన్ నిత్యకళ్యాణమున్
విపులప్రీతిని గంచుఁ గోర్కు లిడు శ్రీవీరేశు కళ్యాణమం
టపిఁ గట్టించెఁ జిరంతనం బగు క్రియన్ నారాయణస్వామిదాన్

శా. క్షేమం బాశ్రితకోటికిన్ గలుగ దాక్షిణ్యంబు సూపున్ రిపు
స్తోమంబున్ నయమార్గమున్ విడక గెల్చున్ బెల్చ నారాయణ

స్వామీభ్యుం డది యేమి పుణ్యమొ! స్పృశింపన్ బంగ రౌ
మన్న నా
శ్రీమంతుండె యశఃప్రబంధమున కర్థిన్ జుట్టె శ్రీకారమున్.

క. సేద్యమున ధాన్యమటు కౌ
సీద్యమ్మున ధనము వృద్ధిఁ జెందఁగ నిచ్చల్
చోద్యముగ విభవయుతుఁడై
యాద్యుల మఱపించె రామయానుజుఁ డహహా. 51

ఉ. ఆయతశంభుభక్తి సముపాత్తసుదర్శనుఁడై, సిరిన్ సదా
పాయక, రాముతమ్ముఁ డయి, పంటవలంతిని బంట నేలునా
రాయణుఁడే వసుంధర సిరంగుకులంబునఁ బుట్టె నాఁగ నా
రాయణుఁ డొప్పు నచ్యుతపదార్థుఁడు దానవదానహేతువై

క. ఇన్నూఱెకరమ్ములపొల
ము న్నేర్మి గడించి సేద్యమును జేయు చతం
డన్నసుతు సత్తిరాజును,
గన్నుల నిడుకొంచుఁ బెంచుఁగన్నసుతుబలెన్. 53

శా. నక్షత్రేశధరాంఘ్రి దివ్యభజనన్ నారాయణస్వామి భూ
రిక్షేత్రార్జనపాత్రమై ధనము వర్ధిల్లంగ నానాఁటికిన్
లక్షాధీశ్వరుఁ డయ్యెఁ దత్కరమలోలం బౌరమాస్థానమై
సాక్షీభూతమగున్ 'శివార్చన మహైశ్వర్యప్రదం' బంటకున్.

ఆ. కరము పరసవేది కరుణామయము చూపు
మనసు శివవశంబు ధనము తనది
గా మెలంగుఁ జిత్రగతిని నారాయణ
స్వామి రాజయోగి భావ మూని. 55

మ. తనశిక్షః ధనధాన్యధేనువృష కేదార ప్రతానావలో
కనకార్యాతి సమర్థమానస లసద్గంగాకళత్రాంఘ్రి చింత
తనలోలుండగు నేదినం బెటేగెనో నారాయణస్వామి యా
దినమందే యిడెఁ దాళిపుంజెవుల నర్థిః సత్త్రరాట్ప్రేలికిః.

ఉ. ఏయుహామందుఁ బుత్రునకునిచ్చెనొ పెత్తనముః నిరీహుఁడై
యాయుహామాది'యింత వ్యయమైనది, వచ్చినదింత నేఁటికా
దాయ' మటంచుఁ దెల్పఁ జెవిఁ దార్పఁడు నిల్పఁడు బుద్ధి
నందు నా
రాయణసామి నిశ్చలవిరక్తి సమాత్త మమత్వముక్తిమై. 57

ఉ, శ్రీయుతుఁ డయ్యు సంసృతిని జెందక నిర్మముఁడై సిరంగు నా
రాయణసామి నిచ్చలు శివామలనామ జపాభిషేక త
ద్ధ్యాయితలః మునింగి మునులంద అపత్రపనొంద శంభురూ
పాయితుఁడై వెలుంగు శివభాగవతుల్ శివులౌట యబ్రమే.

సీ. కననే కనందు కన్గొనిన నేది లభించి
నను గతించిన దానఁ జొనుపఁ డాత్మ
వినవే వినం డెద్ది వినినను జెవులతో
నే కాని మదిలోని కెక్కనీఁడు
చననే చనం డెందుఁ జనిన నచ్చోట శివ
క్షేత్రమై ఖ్యాతి గాంచిననె చనును
అననే యనం డెద్ది యనినను శివనామ
మో సత్యమో యయి యుండు నద్ది
నెందు మొగమోట జంకు సుంతేనిలేక
సత్యము విరక్తి దైవతాసక్తి విడక

ఘనుఁడు నారాయణస్వామి గడపె జీవి
తము నహో! యసిధారావ్రతంబు గాఁగ. 59

శా. దివ్యుల్ సైతము సన్నుతించుక్రియ భ్రాతృవ్యుల్ స్వపు
త్రాయితుల్
భవ్యాచారుని సత్తిరాజు నెలమిన్ నారాయణస్వామి శో
భావ్యాసక్తముగా గృహస్థు నొనరింపంగాఁ ద్రివారం బదృ
ష్టవ్యత్యస్త విధాప్తి నాసకల మస్తావ్యస్త మయ్యెన్ గటా!

సీ. తండ్రిరామయ యుదాత్తతపఃఫలము, కన్న
పొలఁతి సత్తెమ్మ నోముల సుకృతము
అభిమానధనము నారాయణస్వామికిఁ
దత్సతీపుష్టమందార తరువు
పుత్రీకృతాత్మదౌహిత్రుఁ డౌవెంకట
రెడ్డి సత్తెమలు తరింప నావ
యధమర్ణులకు జీవనౌషధమ్ము సుహృత్
తులకుఁ బ్రాణము, కోవిదులకు సురభి
యగుచు శ్రీసత్తిరాజు భాగ్యప్రభావ
మునఁ బితృవ్యునిప్రా పొంది మనియె యౌవ
రాజ్యపట్టాభిషిక్తుఁ డై రాజమానుఁ
డైనయువరాజునకుఁ బ్రీతిమానుఁ డగుచు. 61

గీ. అనఘుఁ డగుసత్తిరాజు శేషమ్మ, నమ్మ
నాహ్వయను,మాచరమ్మ, బెండ్లాడి యొకతె
మ్రింద వేఱొక్కతెగ ముప్వురను దొఱంగి
యంధతమసంబునన్ బ్రాఁకులాడ నయ్యె. 62

ఉ. దైవదురాగతాహతికిఁ దప్పినజంతువు సృష్టి నెందు ను
న్నే? విభవాభిరాముఁడు ననింద్యచరిత్రుఁడు నైనసత్తిరా
జావిధి మూవు రాంద్రురు కులాంకుర మొక్కటిలేకణంగఁజిం
తావిలభావుఁడై మఱుఁగు నందఱుగల్గియు నొంటివైనటుల్.

సీ. శ్రీల పూకాపులపాలెమ్ము దనజన్మ
మునఁ బావన మ్మొనర్చిన కిశోరి
మోపూరికులు లేడుపురుషాంతరము లిటు
నటు తరింపఁగఁ దోఁచినట్టి సాధ్వి
శ్రీనివాసు పురాసుకృతమున రత్నమా
గర్భశుక్త్యుదిత ముక్తాఫలంబు
రామలింగేశ్వరరాయ సత్యాఖ్యల
కైదవతోఁబుట్టు వగు నయిదువ
యక్క సత్యవతికి, శేషమాదులకును
జెలియ, లగురంగనాయికా నలిననేత్రి
యెలమి నాలవపాణిగృహీతి యయి తో
లంచె శ్రీసత్తిరాజు కలంత లెల్ల. 64

శా. 'అక్షీణాస్మదనేకజన్మకృతపుణ్యశ్రీపరీపాకమై
సాక్షాల్లక్ష్మియొ భాగ్యదేవతయొ యాస్మాకీన వేశ్మంబునన్
నిక్షేపించెఁబదాబ్జ'మంచు వధువున్ శ్రీరంగమన్ గాంచి వం
శక్షేమంకరి గాఁగ మామ సలిపెన్ స్వశ్రేయసాశీస్సులన్.

ఉ. అద్దిర ! రంగనాయిక పదాబ్జము వెట్టిన గేహరాజమే
మిద్దెలు మేడ లౌచు నటిమెన్ దెస లెల్ల నొకబ్దమందె'సం

పద్దశ యబ్బు టబ్బుమియుఁ బైదలిభాగ్యముపైఁ దలిర్చు'నట్
పెద్దలసుద్ది వట్టిదగునే? పురుషుండు నిమిత్తమాత్రుఁడౌ.66

గీ. సత్తిభాగమ్మ యనుమేనయత్తకూఁతు
కూఁతు రగువెంకమను బెంచి కూఁతురుగను
జలిపెఁ గన్యాప్రదానమ్ము సత్తిరాజె
యల్లబండారుసత్యనారాయణునకు. 67

శా. సంతానం బిఁక రంగనాయిక కవశ్యంభావి యేచింతలన్
స్వాంతం బొందఁగనీకు మంచు ఋషి యానారాయణ
స్వామి య
శ్రాంతంబున్ వచియించుచున్న వ్యవధిన్ సైఁపంగలే కేరి నేఁ
డెంతం జేరిచి పెంచుకోఁగ మది నెంచెన్ సత్తిరాజత్తఱిన్.

ఉ. ఆదృతి మీఱఁ బెంచె ననయంబును గన్నిడి రంగనాయికా
సోదరి నందికొళ్లకులశోభనదేవత సూరమాంబ యా
మోదమెసంగఁ గాంచినసుపుత్రుని స్వపుత్రుఁగ నెంచి ప్రేమ
పెం
పూఁదఁగ సత్తిరాజు తనయుల్ జనియింప రిఁ కన్నసమ్మికన్.

సీ. వీరవెంకటసూర్యనారాయణుం డని
పేరు వెట్టిరి ప్రేమఁ జేరఁ దీసి
యర్హతఁ గల్గ విద్యాబుద్ధులను గఱ
పించి రొజ్జలను రప్పించి తనిపి
కట్టించి యొసఁగి రక్కజము దోఁప మనోజ్ఞ
మైనసౌధము విశాలావరణము

జీవిక కంచు నిచ్చిరి రత్నగర్భ నాఁ
బొలుపొందు నెనిమిదిపుట్ల భూమి
పెండ్లి సేసిరి వైభవోపేతముగను
రంగనాయికాశ్రీసత్తిరాజు లర్థిఁ
దమకు సంతతి గల్గుచందమ్ము వ్యక్త
మగు వ్యవధియందుఁ బెంచుకొన్నాత్మజునకు. 70

శా. ఆనందాన సిరంగువారిపితరుల్ నాకంబునన్ నృత్యకే
ళీనిర్మగ్నులుగాఁగ, బాంధవులు హాళిన్, మిత్రులాశ్వాసమున్
బూనన్, బుట్టినయింటివారుశ్వశురుల్ పొంగన్ విభుం డున్మన
శ్శ్రీ నింపారఁగ రంగనాయికధరించెన్ గర్భమున్ శ్రీకృపన్.

ఉ. ము న్నొకసారి తన్ను గదముక్తగఁ జేసి శరీరసౌఖ్యసం
పన్న నొనర్చు "ఏలను" సమాహ్వయ యాదొరసాని యాసువ
త్రి న్నెలవొంది సద్గ్రహనిరీక్షణవేళను లక్ష్మి మన్మథున్
గన్నటు రంగనాయిక సుఖప్రసవంబునఁ గాంచెఁ బుత్రునిన్.

గీ. అహహా! పీఠాపురిని నేలనాసుపత్రి
యెల్లఁ జందోదయపుఁ బాలవెల్లి చాయ
వడసె రంగనాయిక సుఖప్రసవ మైన
వార్త దొరసానినోట వెల్వడెనొ లేదొ. 73

శా. శ్రీనారాయణ, సత్తిరాజులకు వచ్చెన్ వార్త 'రంగాంబ సౌ
ఖ్యానన్ సూనుని గాంచె' నంచు నలపుంఖ్యానాక్షరంబుల్ సుధా

మానాసారము మించి డెందమున కెందుఁ జెందఁగా రానిపూ
ర్ణానందమ్ము నిడెన్ సిరంగుకుల భూజాజీవ జీవాతువై. 74

మ. ధనముల్ ధాన్యము లంబరంబులు విరుల్ దన్ప్రొప్ప నాస్త
వ్రజం
బున కర్పించుచు సత్రిరాజు మమతన్ బుత్రోత్సవమ్ముం బొన
ర్పను, నారాయణసామి దానును మమత్వం బూని వెండిన్
బసిం
డిని బాత్రోత్సవ మాచరించెఁ–జన నెందేఁ దోంటి వైరాగ్య
ముల్. 75

శా. అంచత్కౌతుకు సత్రిరాజు నపు డొయ్యన్ బీఠికాపత్తన
ప్రాంచ ద్విద్యావతవైద్యశాల కనిచెన్, బంగా రటన్ బంచిపె
ట్టించెన్ దత్పరివారసంహతికిఁ 'బైఁడిన్ జల్లుపెద్దాత' లన్
చంచత్కీర్తి సిరంగువారి కొదవన్ నారాయణస్వామిదాన్ 76

క. వే లొసఁగి సిరంగుకులయ
శోలక్ష్మీనివాసముగ శిశుశ్రేణికలో
మేలుగ నొకగది నవ్వై
ద్యాలయమున 'ఏల' నలరునటు కట్టించెన్. 77

సీ. చేయించె దొరసానిచేతనే పురుటిస్నా
నము భార్య కారోగ్య మమరి మెఱయఁ
బంచిపెట్టించెను బసుపుఁ గుంకుమ రంగ
నాయికచేఁ బౌరనారులకును
గట్టించె గది పీఠికాపురస్త్రైణ వై
ద్యాలయమ్మున స్వనామాంకితముగఁ

గ్రొత్తగా మోటాకు కొని యం దునిచి తెచ్చెఁ
దల్లిబిడ్డలఁ బినతండ్రియాజ్ఞ
మనుమగుఱ్ఱని వెసఁ బితృవ్యునికిఁ జూపి
జన్మచరితార్థత వహించి సత్తిరాజు
చిరముగా నింట లేనిలేఁజిఱుతపాప
యూఁకరల ధనలక్ష్మికి జోకగూర్చె. 78

ఉ. 'నిండెను సత్తిరాడ్గృహము నేఁటికి నీశ్వరుసత్కృపన్ గుమా
రుం డుదయించెనంట వినరో' యనుచున్ హితమిత్రబాంధవుల్
బందులమీఁదఁ బల్లకులపై నరుదెంచి కుమారుఁగాంచి బ్ర
హ్మాండముగా నుతింతురు తదన్వయతద్గృహతద్ధనాదులన్. 79

ఉ. పుత్రవతీజగంబునకు భూషణమై తగురంగనాయికన్
స్తోత్ర మొనర్తు పుత్రుని దనర్ గన వచ్చినయెదువల్ 'సప
త్నీత్రయ మొందజాలని యదృష్టము నీకె లభించెఁబుణ్యచా
రిత్ర' పటంచుఁ; బెల్చ నొనరింతురు దీవన లర్థి వర్థిలన్. 80

ఆ. బాంధవాప్తమిత్రపరివారయుతుఁ డౌచు
సత్తిరాజు బారసాల యుత్స
వంబు సుతున కొనరుపంగ నారాయణ
స్వామి మోదపారవశ్య మెనసె. 81

సీ. తన కనారతపూజ్యదైవతం బగుశివు
పేరు శోల్దొల్ల దీపించునట్లు
తనసహోదరునామమును రంగనాయికో
పాస్య మారాముపే రవులఁ దవుల

దనయుఁ డో సత్తిరాజునకు నిత్యారాధ్యుఁ
డగు సూర్యభగవానునాఖ్య గలియ
దనవ్యవహారాభిధాన మౌనారాయ
ణాఖ్యతోఁ బరిపూర్ణమై రహింప
నపుడు 'శివరామ సూర్యనారాయణుఁ' డని
నామకరణం బొనర్చె మన్ననికి దేవ
దుందుభులు మ్రోయ బంధుమిత్రులు మహోత్స
వంబు సేయ నారాయణస్వామి యెలమి. 82

గీ. అదిర ! శివరామసూర్యనారాయణునకుఁ
బుట్టినప్పుడ దొరసాని పెట్టిన 'దొర
బా' బనెడిముద్దుపేరె యాబాలవృద్ధ
సంతతవ్యవహారరంజకత మించె. 83

సీ. తండ్రితాతల మించి దరిలేని కేదార
ఖండసంహతి పేలగా గడించె
నానాఁట ధనసమున్నతిఁ బేర్చి లక్షాధి
కారిపట్టంబును గట్టికొనియె
భార్తీయుఁ డగుసత్తిరాజును బెంచి స
ర్వస్వ మొస్సంగి వైరాగ్య మెనసెఁ
గాశిరామేశ్వరఖ్యాతపుణ్యస్థలీ
యాత్రలఁ బరమపవిత్రుఁ డయ్యె
నభవచరణాబ్జ సంతతధ్యాన మాక
రందధారాస్రదన మదభ్రమరితాంత

రంగ విస్మృత సకలబాహ్యప్రపంచుఁ
డయ్యె నారాయణస్వామి యద్భుతముగ. 84

మ. చిరకాలాభిమతంబుగా హృదయరాజీవంబు వీడ్కొని దు
ష్కరపౌత్రాననదర్శనేచ్ఛయు నదృష్టస్ఫూర్తిఁబండన్ వసుం
ధర నన్నింట నవాప్తకాముఁడగుచున్ నారాయణస్వామి శం
కరసాన్నిధ్యముఁ జేరె నిర్మలమనస్కత్వంబు దీపింపగన్. 85

గీ. పాంచభౌతికదేహమ్ము వాసి శివుని
పదము గన్ననారాయణస్వామి యిందుఁ
గీర్తిదేహమ్ము నట దివ్యమూర్తిఁ బడసె
నొకటికిని రెండుగడియించుసుకృతి గాన. 86

సీ. తండ్రి నెఱుంగనంతటి బాల్యముననుండి
యెత్తి పెంచినకృపాళూత్తముండు
తనుఁ జూచి యనపత్యతను విస్మరించి స
ర్వస్వ మిచ్చినప్రేమరసమయుండు
వ్యవహారదాక్ష్య మన్వక్షరంబుగ దిద్ది
తను మించువానిఁ జేసినఘనుండు
పౌత్రముఖేక్షణావధిగ భీష్ముం డంప
సెజ్జ నున్నటు తపించినస్థవిరుఁడు

కంటికిని ఱెప్పవలెఁ దన్నుఁ గాచుపిన్న
తండ్రి నారాయణస్వామి ధాత్రి వీడి
శివుని జేరఁ దపించియుఁ జిత్తశాంతిఁ
గాంచె శ్రీసత్తిరాజతికష్టమునను. 87

చ. క్రమముగ రంగనాయికకుఁ గల్గిరి రెండును నాల్గు నైదువ
ర్షము లెడగా సుతత్రయ; మసారము సంసృతియంటకున్ విశు
ద్ధముగ ససారమై మదికిఁ దట్టఁ జెలంగెను సత్తిరాజు మో
దమునఁ జతుస్సుతుల్ దశరథక్షితినేతకుఁబోలెఁగల్గుటన్.

మ. తనతల్లిన్ బినతల్లి వేల్పులుగఁ జిత్తంబందు భావించి పూ
జను గావించుచు సత్తిరాజు స్వకులాచారప్రవరిష్ణువై
తనయాశ్లేషసుఖంబునన్ గరఁగుచున్ 'దన్వంగి రంగాంబ దా
ల్చెను గర్భం' బని విన్నయాక్షణము దేలించెన్ ద్విజన్
సత్కృతిన్. 89

గీ. ప్రాక్సరణిఁ బీఠపురియాసుపతిఁ గుక్కు-
టేశుకృప నీసుతుం డుదయించె ననుచు
రంగమాంబాద్వితీయగర్భమున కిడియె
సత్తిరా జల్లకుక్కుటేశ్వరుని పేరు. 90

చ. మఱియును రంగనాయిక కుమారుఁ దృతీయుని గాంచెఁ బీఠికా
పురినె సుఖాన 'రాఘవుఁడువోలెఁ బునర్వసుతారఁ బుట్టె నీ
చిఱుతఁడు వీరభద్రుకృపచే' నని వానిని సత్తిరాజు సం
బరమున 'వీరరాఘవ'సమాఖ్యనొసర్చెఁ దనర్చుప్రేమతోన్.

మ. ఒకయైదేండ్లెడగాఁగ దౌర్హృదము రామోద్యత్కృపన్ రంగనా
యిక దాఁ దాలిచి యేఁగి పీఠపురమందే యేలనాస్వత్రిఁ బు
త్రికుఁ దుర్యున్ గులధుర్యుఁ గాంచఁ బ్రియమారన్ మామపే రంచుఁ బ
ట్టికి నామంబును శ్రీనివాసుఁ డని పెట్టెన్ సత్తిరాజర్మిలిన్.

సీ. నలువంక బలసి రత్నాకరమ్ములు నాల్గు
గమిచి పట్టినరత్నగర్భ యనఁగ
ధర్మాది పూరుషార్థ చతుష్టయావాప్తి
సొగ సొల్కు వైకుంఠనగరి యనఁగ
నందకాద్యాయు ధాస్పంది చతుర్భుజ
మ్ములఁ దేజరిలు హరిమూర్తి యనఁగ
భీమాది చతురను జామేయ రక్షాప్తి
నెసఁగు ధర్మజుని రాజ్యేందిర యన
నాత్మజాతచతుష్కావృతాంకపాళి
యగుచు శ్రీసత్తిరాజునర్ధాంగలక్ష్మి
రంగనాయిక సౌధాంతరమున మోద
వార్ధి నోలాడఁ జూడఁ గన్పండు వగును. 93

క. గణితాగమమున నెంతని
పుణుఁడో శ్రీసత్తిరాడ్విభుఁడు ధనమునఁ గా
కణి యొకటి తీయ నది దశ
గుణ మగు; నది తీసివేతకును సూత్రమె గా. 94

చ. వ్యవకలనంబునం దొకటి యన్న యెడన్ బదియుండ్రుగాని యె
ట్లవును దలంప సంకలనమం దొకటే పదిసంఖ్య? యద్భుతం
బు వసుధ రెండునూర్లెకరముల్ బినతండ్రి యొసంగ రెండు వే
లవుగతి సేసె సంకలనమందు నొకట్లు పదేసి లెక్కగాన్.

శా. ఏకళ్యాణముహూర్తమం దిడెనొ కానీ పాదమా రంగమాం
బాకంజేక్షణ యత్తయింట, నదియే ప్రారంభ మాసత్తిరా

ప్రాకట్యంబునకుం యశంబునకు హర్మ్యప్రాప్తికిన్ నూతన!
శ్రీకారాప్తికి దీప్తి కౌర! గృహలక్ష్మీరూప యాలే కదా

శా. మాన్యత్వంబుడు సత్తిరాజు దొలుతన్ మాగాము ప్రొప్ర
యిటరీ
మాన్యండయ్యెను న'య్యనాతవర'నామ గ్రామరాజం బనా
మాన్యద్రవ్యం బొసంగి బీరపురసామంతేంద్రునొద్దం గొనెం
'ధన్యం' డన్నజనస్తుతుల్ విని 'జమీందా' రన్నఖ్యాతిన్
గనెం. 97

ఉ. శ్రద్ధయు రాజభక్తియు విరాజిల డెబ్బదివేలరూప్యముల్
సిద్ధముసేసి సంచులను జేతులం బెట్టెను మొన్న జర్మనీ
యుద్ధమునన్, ధనార్థ మడకొత్తునం బడ్డ బ్రిటీషువారి కా
పద్ధతిగా సిరంగుతులపద్మవనాయ్యుడు సత్తిరా జహా! 98

ఉ. ఉండగంగొంపలేక దివియున్ భువియున్ గనుంగొంచు బీదలై
యుండు సనాథసంతతుల కుప్పలగుప్తము గ్రామమందుందా
మిండులు కట్టుకో స్థలములిచ్చెను; నిచ్చలు 'సత్తిరాడ్వదా
న్యం డిడినట్టి దీప'మని యుబ్బున వారతిభక్తి మ్రొక్కుకోన్

చ. తనసహధర్మచారిణి సదాహరితత్పర రంగనాయికాం
గన జనియించి వర్ధిలిన కాపులపాలెము విష్ణునాలయం
బును శిథిలంబు నుద్ధరణమున్ బచరించెను సత్తిరాజు మున్
దను నొకయింటివానిగ నొనర్చిన యాహరికిన్ గృతజ్ఞుండై.

గీ. అత్తవారింటికాంపురం బాససేయు
క్షీరవారాశిశయును లక్ష్మీపతిం దన

యత్త్రవారూర నిల్పె జీర్ణాలయము న
వోల్లసనముగ సత్త్రిరా జుద్ధరించి. 101

శా. కట్టించెఁ గద! గౌతమీతటినిప్రాకారంబునన్ లోకస
మ్రాట్టయ్యుఁ మురమళ్లలో వెలసి ప్రేమన్ బ్రోచువీరేశుసా
ధాట్టచ్ఛాయమునన్ దదీశు నభిషేకాజస్రకళ్యాణవి
భ్రాట్టున్ జేయఁగవచ్చు భక్తులకువిశ్రాంత్యర్థమై సత్రముఁ

శా. శ్రీవీరేశ్వరపాదపద్మ సవిధోర్విన్ బెండ్లిపేరంటముల్
గావింపన్ మును మ్రొక్కుకొన్నజను లక్కార్యంబులై యిండ్లకున్
బోవన్ రా నపు డందు సత్రమునయందున్ నిల్చుచున్ భోజనం
బై విశ్రాంతిగ సత్త్రిరాజు నుతియిం, త్రానందసాంద్రాత్ములై. 103

సీ. క్షేత్ర మెన్నఁగఁ ద్రిలోకీ పావనీ కర
ణాతివిశ్రుత గౌతమీతటంబు
స్థల మెన్న భక్తమందారాయమాణ వీ
రేశ్వరాలయమున కిరుగు పొరుగు
కృత్యమో భద్రకాళీశాభిషేకార్చ
నాయాత భక్తాశ్రయ ప్రదాన
మాయామ మరయ శతాధికపరిణయా
దికశుభకార్యపూర్తిప్రవీణ
మారచన మెన్న నాప్రియావినశ్వ
రాతిమసృణ సుధాలేప నాంచితంబు

సత్తిరా జుంచుమురమళ్లసత్రమునకు,
నన్నివిధములఁ బ్రాశస్త్య మమరె నిట్లు. 104

మ. శివరాత్రీదినగోత్రనామములతోఁ జేయించుఁగళ్యాణ ము
త్సవపూర్వం బనువత్సరమ్ము ముద మొప్పన్ భద్రకాళీ యుతుం
డవు వీరేశ్వర దేవదేవునకు భక్త్యావిష్టుఁడై సత్తిరా
జవనిన్ శ్రీమురమళ్ల రాజతధరాశన్ మాన్యుఁగా శూలికిన్.

గీ. సత్తిరాట్కృత శివరాత్రిసమయ గాత
మీకలిత శీతసలి లాభిషేకమహిమ
హాలహాలపాన జనిత మహౌష్ణ్యబాధ
యిగిరి సుఖముండు వీరేశ్వరేశ్వరుండు. 106

గీ. కార్తికికవేళ నేకలక్షముగ లక్ష
బిల్వదళములు మురమళ్ల వీరశంక
రేశుఁ బూజించు సత్తిరా; జీశుకరుణ
నింకఁ గోట్లకుఁ బడగల నెత్తఁ బోలు. 107

సీ. అన్నవస్త్రము లిచ్చి యాదరించును దిక్కు
లేనివారికి దిక్కు దానె యగుచుఁ
గట్టించి యిచ్చు సుఖంపక నిండ్లు పం
చలపా లయినబీదజనులఁ బిలిచి
దోలిపెట్టును బాఁడియాలమందలఁ దల్లి
పాలు చాలనిచంటిపాపలకును,
నెలకొల్పుఁ బాఠశాలలను విద్యాపిపా
సాయుస్త ధనవిహీనార్భకులకుఁ

గాని కానిగ ధనము లక్షలుగ గడన
సేసి తగువేళ వర్షించుఁ జిత్తజల్లు
స్వాతివానగ సౌజన్యశాలి సత్తి
రాజు సతతము ప్రేరింప రంగమాంబ. 108

చ. మితము ఋతంబు నొపలు, కమేయదయామయ మానసం, బుదం
చితకులధర్మలోల మగుశీల, మనావిల మాయశం, బనా
దృతపరకీయ మాచరిత మెట్లలవడ్డవొ సత్తిరాజస
న్మతి, కవి జన్మసిద్ధము లనం దగుఁ గాకిపుడౌనె నేర్వఁగన్.

సీ. సంపూర్ణసామంతసంపత్తి గలిగియు
గర్వ మించుక యెఱుంగకయ మసలు,
జను లెల్లఁ దనవశంబున నున్నఁ బరవిత్త
పరకాంతలకు నాసపడఁ డొకింత
లక్షాధిపతి యయ్యు దాక్షిణ్య మెడయక
దీనజనావనదీక్ష విడువఁ
డఖిలపురాణగాథాభిజ్ఞుఁ డయ్యుఁ బ్రా
జ్ఞులఁ బిల్చి కొల్చు శిష్యుండువోలె
నావినయ మాజితేంద్రియతానుభావ
మావినిర్మలకృప యాసుధీవిధేయ
తామహిమ సత్తిరాడ్జమీందారొకనికె
దక్కెఁ గా కెవ్వరికి నేనిఁ జిక్కనొక్కొ. 110

ఉ. భావుకసత్తిరాట్కృత తపఃఫల మీసతి యంచుఁగొందఱున్
బావని రంగనాయిక తపఃఫలమే యితఁ డంచుఁగొందఱున్

వావిరిఁ జేయువాదములు వ్యర్థము లిర్వురుఁ బూర్వజన్మసం
భావిత తత్పరస్పర తపఃఫలరూపము లంట న్యాయ్య మా.

చ. శమనిధి సత్రిరాజనరసత్తము నుత్తమజీవిత ప్రబం
ధమునకు ముఖ్యనాయిక యనన్ దనరారినరంగనాయికా
ప్రమద చరిత్ర కిల్బిషహరం బగు టొక్కటె కా దగణ్యపు
ణ్యము నొనగూర్చుఁ గాన హృదయం బలరన్ దలపోయ
నొప్పఁగదే. 112

గీ. అవనితలగత ధనపతి ఖ్యాతుఁ డౌసి
రంగువంశాబ్ధిశశి సత్రిరాజుభాగ్య
దేవత యనంగఁ దనరె సతీవతంస
మైనశ్రీరంగనాయికాబ్జాయతాక్షి. 113

శా. ప్రాసాదోపరిసీమ నుజ్జ్వల సువర్ణస్ఫార డోలాంతరా
శాసన్న స్వపన స్తనంధయ తనూజాహ్లాద కాందోళ నో
ల్లాసోపేతము సత్రిరాడ్వ్యశము జోలల్ వాడు రంగాంబ యూ
శాసీమంతవతీతతిక్రియ వయస్యాబృందగానమ్ముతోన్. 114

శా. రామారత్నము రంగనాయిక విచిత్రప్రక్రియన్ రామస
న్నామోచ్చారణకోటిదీక్ష సలిపెన్ మానీంద్రులున్
దత్క్రియన్
సామాన్యంబుగఁ జేయలే రనిన నాశ్చర్యంబు కా, దామెకా
నామంబం దగపడ్డశక్తి యుమకైనం దోఁచెనో లేదొకో.115

సీ. రామనామ మ్ముచ్చరణముసేయుచు ముక్క
విఱుగనిబియ్య మొక్కొక్కగింజ

కుడికేలి బొట్టన నడివ్రేల్గాఁ గొని లెక్క
నవి వ్రాసి యొకకుంచెఁడైన యంత
నుత్తమబ్రాహ్మణు నొకనిఁ బూజించి యా
తండులమ్ములుదాత్తదక్షిణాక
మర్పించి యల్లబియ్యమున వండినపాయ
సము విప్రదత్త మాసక్తిఁ గొనుచు
నద్ది శ్రీరామునిప్రసాద మనుచుఁ గనుల
కద్దికొని నాఁటి కాయించుకంత దినుచు
నేకదీక్షను రంగనాయికమ నడపు
కొనె వ్రతము రామనామాత్తకోటిసంఖ్య. 116

క. ఎనుబదినాలుగు లక్షలు
మునుమిడి శ్రీరామనామపుంగణనముఁ బూ
ర్తి నొనర్చె రంగనాయిక
పెనిమిటి కెడకాలివ్రేలు బెనువ్రణ మొదవెన్. 117

ఆ. రామనామకోటివ్రతమందు లోప మే
దేని సలిపి యుంటి నేమొ యన్చు
భీత యయ్యె రంగమాంబ ధృతి నూనె
నాత్మయే ప్రమాణ మనఘులకును. 118

శా. నేనే వీరపతివ్రతామణిన యేనిన్ రామపాదాంబుజ
ధ్యానాధీనన యేని యేయఘము స్వప్నావస్థనేఁ జేయఁబో
నేనిన్ నాపతికాలిపై వ్రణము శాంతిం బొంద కెట్లుండు నం
చానిష్ఠాత్మిక రంగమాంబ గొనె రామాఖ్యావ్రతంబత్తఱిన్

క. పదియూ ర్లక్షలు లోపం
బొదవిన యారాఘవాహ్వయోచ్చారణముఙ్
దుదముట్ట రంగనాయిక
యొదవింపఁగఁ బతికి స్వాస్థ్య మొనఁగూడె నహో! 120

సీ. తనపతివత్నినుతం బౌనలోకసా
మాన్యపాతివ్రత్య మహిమముననొ
తనయుజపోచ్చారిత శ్రీలరామనా
మపారిప్తనిరుపమ మహిమముననొ
తనివారఁ బంచి పెట్టినపసుపుం గుంకు
మయు ఘటించినపుణ్యమహిమముననొ
ధనధాన్యములు నిత్యమును దరిదులకు సం
బంధుల కిడుధర్మ మహిమముననొ
రంగమాంబిక సావిత్రిభంగి భర్త
ప్రాణములు నిల్పె యమునితో రణమొనర్చి
యంచు జను లెంచ నాగండ మతకరించి
తనసువాసినీత్వము నిల్పుకొనియెఁ దుదకు. 121

సీ. ఒకపతివ్రత సూర్యుఁ డుదయింపకుండ శా
సించి ప్రాణేశు రక్షించుకొనియె
నొకసాధ్వి యముని నుఱ్ఱూఁత లూఁగించి యా
ర్జిననాథు బ్రదికించు కొనియె మరల
నొకసతి యగ్నిలో నుఱికి చల్లార్చి ది
వ్యగ్ర్భమము పుట్టించె భర్తకును గూడ

నాకసుచరిత్ర నాయకుఁ బాయ కాకస
మ్మున జ్యోతిమై ధ్రువంబుగను నిల్చె
నేఁడు రంగనాయిక వినిర్మిద్ర రామ
నామకోటీతపశ్శక్తి నాథుఁ గాచు
కొని పసుపుఁ గుంకుమము నిల్పుకొనెఁ బతివ్ర
తాశిరోమణి యను శాశ్వతప్రతిష్ఠ. 122

మ. పతి కారోగ్యము గల్గుడున్ నియమ మొప్పన్ రామనామవ్రతం
బతిభక్తిన్ బరిపూర్తి సేయుసుచరిత్రాలంక్రియన్ సత్త్రిరా
ట్సతి రంగాంబిక సన్నుతింతు ర్జనముల్ సంతృప్తిగా పడ్రి నాం
చితకాల్యన్నము లారగించి ప్రమదశ్రీ మించుచున్ దేన్చు చున్. 123

క. ఈదృశ పురంధ్రి పుణ్యమె
నాఁ దగిశివరామసూర్యనారాయణుఁ డా
పాదించె జనకులకె కా
దేదెసఁ గలబంధులకు మహీయః ప్రీతిన్. 124

సీ. వరసిరంగకులామ్రతరురాజము చిగిర్చె
నట్టి యాదిమపల్లవాంకురంబు
గారాముతోఁ దాత నారాయణస్వామి
తొడ యెక్కి మనిన ముద్దులమనుమఁడు
వంశవృద్ధికినై తపస్వి యౌసత్త్రిరా
జజమానుదాను వాంఛలఫలంబు

పతిదేవతావతంసిత రంగనాయికాం
బాకరోద్భూత హీరాంకురంబు
పేర్వడినరోళ్ల వా రింటి పెండ్లికొడుకు
కృష్ణవేణీ మనోహరుం డిద్ధగుణుఁడు
హరి శివరామసూర్యనారాయణాభి
ధానుఁ డయ్యెను 'దొరలబా' బైనవాఁడు. 125

క. శ్రీమత్సిరంగుకుల శివ
రాము పదాబ్జములు గడిగి రహిఁ గన్య నిడం
గా మెఱసె రోళ్ల సీతా
రామయనాయండు తరతరాలు తరింపన్. 126

ఉ. పాయక పాఠశాల సులభంబుగ నాంగ్లము నేర్చుకొం చుపా
ధ్యాయులు మెచ్చ 'స్కూల్ ఫయిన' లాచుఁ గలార్థిగ నై
పఠించు 'య
ఫ్యే' యనుకక్ష దీక్షఁ ద్యజియింపక యాశివరామసూర్యనా
రాయణుఁ డాత్మజాద్వితయ మంకము నెక్కి యలంకరింపఁ
గన్. 127

గీ. అమ్మ ! రూపవతీ! ర మ్మటంచుఁ బెద్ద
కూఁతు నెత్తుకో, రెండవకూఁతు రడ్డు
రాఁగ నగు చెత్తుకొను శివరాముఁ డమ్మ
గారె' యని రంగనాయికల్ గడమచంక. 128

గీ. రంగమాంబాద్వితీయపుత్రికుఁడు కుక్క
టేశ్వరుఁడు తల్లిదండ్రుల కింపు గుల్క

సేవ సలుపుచు విద్య లార్జించుకొనుచు
విదియచందురుశేవ నభ్యుదయ మొందు. 129

చ. చతురుఁడు పోలిసెట్టికులసంజనితుం డగుస్వామినాయఁ డు
న్నతవిభవుల్ సిరంగుకులనందనచందనుఁ గుక్కటేశు స
త్కృతు లిడి యల్లుఁ జేసికొనియెన్ దనమూఁడవపుత్రి లక్ష్మినా
యతశుభసంపదల్ బరిణయం బొనరించి తరింప వంశజుల్.

గీ. ఆమహాలక్ష్మి యత్తింట నడుగువెట్ట,
శ్రీమహాలక్ష్మి దినదినవృద్ధి యగుటె
కాదు శ్రీరంగనాయికాకాంక్ష దీఱ
గొడు కొదవె సత్తిరాజుపే రిడుకొనంగ. 131

చ. జనకుఁడు సత్తిరాజు మది సంబర మొందును వీరరాఘవుం
డనెడుతృతీయపుత్రుఁ డనయంబు నిజాంకము వాయ 'కద్దియే'
మని 'యిది యేమి' యంచు వినయంబున వేసెడిప్రశ్నకోటి క
ల్ల నగుచు నుత్తరం బిడఁ గలంగు 'నసాధ్యుఁడ' వంచు మెచ్చుచున్. 132

క. 'కొడుకుల ముప్వురఁ గొంచెం
బెడగాఁ గనురంగమాంబ కిటు కా న్పయి దేం
ల్లెడ మయ్యె' ననుకొనుతటిం
గడగొట్టుసుతుండు కడుపునన్ బడె సువిధిన్. 133

ఉ. కానక కన్నతుట్టతుదికా న్పగుటన్ దనతండ్రిపేరితో
మానితుఁ డౌట నాల్గవకుమారుని గారవు శ్రీనివాసు న

మ్మానిని రంగమాంబ యొకమాఱొడిడింపక తద్విముగ్ధచే
ష్టానిపుణోక్తులన్ గరఁగ నౌర! కలంగును బ్రొద్దుచాలమిన్

ఆ. కన్నసుతులు పెంచుకొన్నసుతుండు నై
దుగురు పసితనంపు దుడుకుఁదనము
చూప రంగమాంబ చూచుచు మదిఁ బొంగుఁ
గాని పలుక దింత కటువుపలుకు. 135

చ. నలుగురుపుత్రు లిట్లు జననం బయినందుల కాఁడుతోఁడుగాఁ
గలిగినచోఁ గుమారిక యొకర్తయినన్ మదిఁగోర్కెతీఱు నం
చలమినరంగనాయికహృదంతరచింత తొలంగెఁ గన్నకూఁ
తుల మఱపింపఁ జాలినవధూయుగ మింటను గాలువెట్టఁగన్

క. కోడండ్రు ముద్దుమనుమలఁ
గూడి సుతులు రంగమాంబకుం బతి కా
న్రేడింప ముదము-సంపద
తోడఁ గుటుంబమ్ము దోసఁతోఁటగఁ దనరున్. 137

సీ. ప్రాణేశునానుకూల్యము గాంచియు సభక్తి
సేవించుఁ బాదదాసీవిధాన
'గోడంట్రి' మను మాటకును దావు లేక స్ను
షాద్వయి మాతృవత్సలత నేలు
నెఱిఁగి యత్తింటి పుట్టింటి సంబంధుల
మన్నించు మర్యాద చెన్నుమీఱఁ
దన యనిదంపూర్వ్యఘనతకు గర్వింప
కనదల బిడ్డల ట్లాదరించు

సన్నవస్త్రమ్ము లిడుఁ దత్తదర్థితతికి
రామనామ ముపాస్యమంత్రముగఁ గొల్చు
నవిరతము 'భక్తవిజయ' మత్యాస్థఁ జదువుఁ
బుణ్యచారిత్ర రంగమాంభోజనేత్ర. 138

ఉ. భూరి హిరణ్యరాసులు, పరిభూత మణీ తపనీయ హారాద్యలం
కారము, లాణిపూస లనఁగాఁ దగుసంతతులున్, ససస్యకే
దారములున్,బయస్యసముదంచితగేహము,లొప్ప గొప్పసం
సారము నేలు నాథుకనుసన్నల రంగమ తాన'రాజ్ఞి'నాన్

గీ. కాంచ నన్నింట నుత్కృష్టైకతరకోటి
కెక్కిన సిరంగురంగనాయిక సమస్త
భాగ్యములు గాంచ నేమి లాభం బనంగ
రక్తపుంబోటువ్యాధి తీవ్రతకు లోఁగె. 140

ఉ. 'రక్తపుఁబోటురోగము దురంత మసాధ్య'మటం చిటన్ భిష
కర్నోక్తి నెఱింగి చెన్నపురి సుప్రథితాంగ్ల భిషక్చికిత్స కా
సక్తని జేరి యందు నుపశాంతి యొకింతయుఁ గాంచ లేక ని
ర్ముక్తతదాశయై స్వగృహమున్ వెస రంగమ చేరె వేసటన్

క. చిరముగఁ బరివారముతో
నురువిభవముతో వసించి యున్నను రోగాం
కుర ముంటఁ జెన్నపురి కాఁ
పుర మారంగాంబ కెలమి పుట్టింప దయో. 142

ఉ. ము న్నొకమాఱు మేన రుజ పుట్టఁగఁ జెన్నపురిన్ జికిత్సకై
గ్రన్ననఁ జేరి స్వస్థపడి రంగమ యింటికి వచ్చెఁ; గాలివా

న న్నరు లెండటో రయిలునం బడి యమ్మెయిలునాఁడె డింది ర
న్నన్న! యదృష్టవేళ లవ మాపద రాద, తొలంగు వచ్చినన్

గీ. అట్టులే చెన్నపురికి నేఁ డరిగి యటఁ జి
రంబు కాఁపురముండి పేర్గన్న వైద్య
తతి చికిత్సల స్వాస్థ్య మొందద రవంత
నాఁటి దైవము వక్రించె నోటు నేఁడు. 144

ఉ. అట్టియసాధ్యరోగజనితార్తి మునింగియు రంగమాంబ యి
ట్టట్టన కెప్డు 'భక్తవిజయం' బనుగ్రంథములోనిసత్కథా
ఘట్టములన్ బఠించుచు నె కాలము పుచ్చుఁ గుటుంబబంధ
ముల్
నెట్టి, పరంబునందె మది నిల్పుఁ, బరోపకృతిన్ బ్రవర్తిలున్.

శా. మంచంబందరుజన్ బరుండియుఁ బతిం భావించు జిహ్వాంచలో
దంచన్నా ముని రాముఁగాఁ; దదుపచారాదిన్ మనంబుంచి క
న్గాంచున్ లోపము రానటుల్ సుతులతోఁ గోడండ్రతోఁ
జెప్పి చే
యించున్ నేర్పుగ రంగమాంబ; యిఁక ముం దిట్లుండ నా
నన్నటుల్. 146

మ. తనయారోగ్య మనుక్షణంబు క్షయ మొందన్ 'సత్తిరా'
జంచు నా
థుని పేర్వెట్టినపౌత్రుఁ గోడలిని దోడ్తోఁ జూడ రావించి మ
న్నని 'రాజా'యనిపిల్చుచున్ నిరుపమానందాబ్ధినోలాడు నా
థునిపేర్సెప్పక చెప్పినట్లు లయి ముద్దుంగూర్పఁగా నేర్పునన్

ఉ. పౌత్రిముఖావలోకనపుభాగ్యముతో నిహలోకసౌఖ్యచా
రిత్రము పూర్తి యైనటు ధరిత్రి స్వమూర్తిని గీర్తి డించి యా
ముత్రికసౌఖ్యసంపదలఁ బొందఁజనెన్ సతి రంగమాంబ-యి
ద్ధాత్రికి క్షీణపుణ్యు, లతిధన్యులు స్వఃపురి, కేఁగ కుందురే ?

ఉ. చెన్నపురంబునుండి యిలు సేరినదాదిగ వచ్చి చూచి యె
న్నెన్నియొ మందులిచ్చి యెటులేనియు రంగమప్రాణరక్ష సే
య న్నిరతంబు కష్టపడి నట్టేఁడు డాక్టరుధర్మరా వెదన్
ఖిన్నత నొందె, నెట్లు వెలిఁగించును దైలములేని వత్తినిన్.

ఉ. ఇంచుక లోప మొందనటు లెంతయు శ్రద్ధఁ జికిత్సలెన్నొ చే
యించితి, దేవు నమ్మి భజియించితి, దృష్ట మదృష్ట మేకమై
పంచెను రంగనాయిక దివంబున కాయువు లేని దాట ఛే
దించి ఋణానుబంధ మని ధీరతఁ గాంచెను సత్త్రి రా జెటో.

సీ. వినునొక్కో నాశోకమును. ప్రాణనాయిక
దేహ మిచ్చుట డించి దివికిఁ జనియు
వినును బో వెనువెంట వెనుకకు వచ్చునే
నాయెడఁ దన కెంత కాయు వున్న
గలుగునే యుత్తమగతి నాసతి కొకింత
విడుచు నాకన్నీటి యుడుకునదులఁ
బొందఁ గల్గునె నన్ను ముందుజన్మమునందు
నైన శ్రీదేవిలో నైక్య మొంది

నాబహిఃప్రాణ మగురంగనాయిక కెటు
చూపుదుఁ గృతజ్ఞత నటంచు నాపెపేర
సంస్థ లెన్నియొ నెలకొల్పు సత్త్రిరాజు
తనకు నాపెకుఁ దరణసాధనములుగను. 151

సీ. తనవిత్త మొసఁగి భీమనపల్లిహైస్కూలు
రంగనాయికమపేర నెలకొల్పె
గొల్లవిల్లిని హయిస్కూలుంప నామెపే
రన రెండువేలు సొమ్మును నొసంగె
నాసాధ్వీచారిత్రి కద్దమ్ముగాఁ బతి
వ్రతకథఁ గృతిగొన మతిఁ దలంచె
నాత్మ సంకల్పించె నంగనావైద్యాల
యము నెలకొల్ప నాయతివపేర
వట్టిమాటలఁ గాక భావస్థిరాను
రాగ మంతయుఁ గ్రియలందుఁ బ్రకటితముగఁ
దత్స్మృతిస్మారకముగ సంస్థల ఫలాభి
సంధిరహితము స్థాపించు సత్త్రిరాజు. 152

మ. తనవంశోద్భవు లెవ్వ రొందనిజమీందారీయు శ్రీకారముల్
ధన, కైదారక, ధైను, కౌక్షక పరీత ప్రాజ్యసంపత్తి వా
వానరా జాశ్మనధాన్యకోష్ఠతతులుల్ హర్మ్యంబులుల్
గేహముల్
గని భాసిల్లును సత్త్రిరాజు భువనాలంకారసంతానుఁడై. 153

ఉ. పావనశీలుఁ డార్తజనపాలుఁడు వాఙ్మయఖేలుఁ డార్జవ
శ్రీవరణీయుఁ డుత్తమకృషిప్రవణాత్ముఁ డజస్రరంగమాం

బావరవర్ణనీసుగుణభావితచిత్తుఁడు సత్తిరాజు పు
త్రావృతుఁడై విరాజిలు నితోఽధిక వైభవకీర్తిశాలియై.

క. ఏతాదృశసుచరిత్రో
పేతునకు సిరంగువంశపృథులీకరణ
ఖ్యాతచతుస్సుతహేతుసు
జాతున కనవద్యకీర్తిసమవేతునకున్. 155

క. దక్షునకుఁ జరణపతితవి
పక్షునకున్ దీనసమితిఫాలస్థలభా
గ్యాక్షరసిస్మృక్షుసదయక
టాక్షునకున్ రంగనాయికాధ్యక్షునకున్. 156

క. ముఖ్యున కవిరళలక్ష్మీ
సఖ్యునకు జనోపయోగిశాశ్వతదానా
భిఖ్యునకు విభవశక్రప్ర
ఖ్యున కరుణార్చనాత్తఫలసౌఖ్యునకున్. 157

క. అన్యాయ్యకార్యభీరున
కన్యసతీసోదరున కనన్యాదృశసా
జన్యాగారున కరిదా
ర్జన్యాపాకరణనిపుణసంచారునకున్. 158

క. ధీరునకు సూరిజనమం
దారునకు నుదారకీర్తిధవళితదశది
గ్ద్వారున కంభోనిధిగం
భీరునకున్ సత్తిరాడ్జమీందారునకున్. 159

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నారచితం బూనినమదాలసా విలాసం బనుప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన :—

తొల్లి నిజజనకుం డగుభార్గవుం డనువిప్రునకు జడుం డని యభిహితుం డగుపరమవిజ్ఞాని సకలసృష్టిక్రమంబు దెలుపుచుఁ బ్రసంగవశంబునఁ 'దండ్రీ! విను'మని మదాలసా మహామహిమంబు నిట్లు చెప్పం దొడంగె.

కథాప్రారంభము.

క. సిరులకుఁ గాఁపురము, ధరా
తరుణీ మణిశేఖరం, బుదంచిత విద్యా
కర, మఖిల భోగనిర్జిత
సురపుర మయి రత్నపురము సొంపెసలారున్. 1

ఉ. క్రిందిరసాతలం బతకరించుచు మీఁదిద్యురాదిలోకముల్
పొందనిసర్వభోగములఁబొందు చజాండముమించి యప్పురం
బెం దుపమాన మొందక మహీపతిచంద్రుఁడు 'శత్రుజిత్తు'నాఁ
గం దనరారుతేని భుజకాండ సురక్షితమై విరాజిలున్. 2

క. మానధనుఁడు శత్రుజిదా
ఖ్యానన్నృపతి యేలుకాలమందు క్షితియె స్వ
స్థానముగ సురలు విడిసి ర
నూనాధ్వరహవ్యభుక్తి నోరూరంగన్. 3

గీ. వానినామమ్ము రిపువధూవాత్రగర్భ
పాత నారణ్యకశ్రుతి పాఠ, మాన్ప
పాలు నెదిరించి బ్రదికినపాణి లేదు
శరణ మొంది కీడొందినజనుఁడు లేఁడు. 4

ఉ. ఆనరపాలు పూర్వజననాంతర సంచిత పుణ్యరాశి నా
నూనుఁ డొకండు గల్గె నతిసుందరరూపుఁ డనాథలోకర
క్షానియమాశ్రయంబు జనసమ్మతుఁ డర్థిజనేష్టపూర్తిసం
తానమహామహీజము 'ఋతధ్వజ'నామముసన్ బ్రసిద్ధుఁడై

గీ. ఆర్త జనతావనైకదీక్షాభిరాముఁ
డమితవిక్రమవిజితాఖిలాభియాతి
వినయవిశ్రుతవిద్యావివేకశాలి
యగుచు జనకున కన్నింట నధికుఁ డయ్యె. 6

చ. మతిజితదేవతాగురుఁ డమానుషచారిమ దూరితాశ్వినీ
సుతుఁ డురువిక్రమోదితయశోహసితామరనాయకుం డుదం
చితనిగమాగమార్థ పరిశీలన ధూత చతుష్షడాననుం,
డతిగవ దానకేళి నమితామరపాదప, మాతఁ డారయన్.

తే. నగరబాహిరసుందరనందనమున
సరస జలపూరితాంబుజాకరముతటిని
నుల్లసిల్లుపైఁడిమేడయం దుండు నానృ
పాలసుతుఁ డాప్తమిత్రసహాయి యగుచు. 8

సీ. ఒకనాఁడు రత్నకందుకఖేలనమ్ములు
నొకనాడు సముచితద్యూతకేళి
యొకనాఁడు నిగమచయోక్తి వివేచన
మొకనాఁడు శాస్త్రవాదోద్యమంబు
నొకనాఁడు మధురగానకళావినోదమ్ము
లొకనాఁడు సరసకావ్యోక్తిగోష్ఠి
యొకనాఁడు జవనఘోటకసమారోహణం
బొకనాఁడు రథగజాదికవిహార
మొక్కతటిఁ జిత్రలేఖనాత్యుత్సుకత్వ
మొక్కపుడు మాలికారచనోత్సవంబు

నడపు సవయఃకుమారగణంబు గూడి
రాసుతుఁడు లోకసంబంధరహితుఁ డగుచు.

వ. అటుల కొంతకాలం బరుగ నొక్కదివసంబున నశ్వతరుం
డను నాగేంద్రుని నందను లిరువురు ధరణీసురకుమారాకా
రంబుల యదృచ్ఛావిహారులై భూలోకంబున కేఁతెంచి యా
ఋతధ్వజునివిద్యావైశారద్యం బరసి ముగ్ధులై స్నిగ్ధనివహం
బులోఁ దాము నొకళ్లై విహరింపఁ గోరి రా నారాకొమ
రుఁడు. 10

ఉ. వారలఁ బూపజవ్వనపుఁబ్రాయమువారల విప్రనందనా
కారుల దర్శనీయతనుకాంతివిహారుల గారవించి భూ
మీరమణాత్మజుండు హితమిత్రగణంబునఁ గూర్చి తేర్చు నా
హార విహార మజ్జన సుమాభరణాంబర చందనాదులన్. 11

శా. తద్వైదుష్య తదీయసూక్ష్మధిషణా తచ్చాటుహాసోక్తి సం
పద్వైదగ్ధ్య తదార్జితాఖిలకళాపారమ్య తత్సౌవర
సాద్వాలప్తి విశేషముల్ మదిఁగరంపన్ దత్ఫణీంద్రాత్మజా
తద్వంద్వమ్ము విడండు రాసుతుఁడు తాత్పర్యంబునన్
నిచ్చలున్. 12

క. పవళులు నృపసుతుఁతో క్షణ
మువలె వినోదములఁ బ్రొద్దువుచ్చి నిశ లథో
భువనమున కరిగి వత్తురు
భువి కహిపతిసుతులు ప్రొద్దుపొడువక మున్నే. 13

సీ. ఎపుడు వత్తురొ భోజనం బెపు డొనర్త్రొ
యెపుడు నిద్రింతురో తండ్రి యెఱుఁగ కటమ

టించి యొకప్పుడు కొడుకులఁ గాంచి ప్రణయ
రస మసృణ మైనకినుక మీఱంగఁ బలికె. 14

క. మిము నరయ నన్నలార ! చి
రముగ రసాతలమునన్ నిరంతరవిద్యా
శ్రమ ముడిగి స్వైరగతి గా
లము పుచ్చుట బుద్ధిమంతులకుఁ దగు నయ్యా. 15

ఆ. పదను దప్పకుండ వెదవెట్టఁ గేదార
మునను బీజ మంటు మొలచుఁ బెఱుఁగు
వయసు ముదురకుండఁ బడయువిద్యలు లేఁత
బుద్ధి హత్తి పురుషుఁ బుధు నొనర్చు. 16

గీ. అగ్నిఁ బడి కాలి కరఁగి చల్లాఱి సుత్తి
వేటులకు సాఁగి నలఁగి కాదోటు పసిఁడి
భూషణాకృతిఁ గను; నట్లె బుద్ధిమంతుఁ
డేని గురుశిక్షఁ గాదె విజ్ఞాని యౌట. 17

సీ. బహిరింద్రియస్వైరభావముల్ గుదుఁ జేరఁ
జనుముంద యరికట్టుకొనఁగ వలయు
నేకాగ్ర మగునంతరింద్రియస్థితి గురు
భయముచే నధిగమింపంగ వలయు
ద్వంద్వసహిష్ణుతాద్రఢిమమ్ము గురుకుల
వాసశ్రమమునఁ జేపట్ట వలయుఁ
దెలివి మించ గురూపదిష్ట మాలించి య
ల్లన మనన మొనర్చుకొనఁగ వలయు

ధారణయుఁ జింతన మ్మవధాన మొదవఁ
దన్మయత గల్గ వలయు విద్యల గడింప
చదు వనఁగ శారదాకటాక్షపరిసార
ఫలక మగుదుష్కరోగ్రతపంబు గాదె. 18

చ. ఈయెలప్రాయమెల్ల నటునిట్టు వినోదములన్ భ్రమించుచున్
నాయతి యెల్ల సంధతమసావృతమై చెడు, మీకు నిట్టివై
ధేయత యెట్లు కల్గె? వలదే తలిదండ్రులమాట చొప్పునన్
జేయుట పిన్నవారి? కిఁక నేనిఁ గనుంగవ విచ్చి కాంచుఁడా.

ఉ. ఎల్లపు డేరికై యెచటి కేఁగుదు రెవ్వరిసౌహృదంబు మీ
యుల్లము కొల్లలాడెఁ జదు వొల్లమి సేయుట చెల్లునే? వయ
స్సెల్ల వినోదరీతి గతియింపఁగ విద్యలు బుద్ధి కబ్బుటల్
కల్ల గదా! వృథా చనినకాల మిఁకన్ గనరానిదే కదా

క. అనునశ్వతరునిపలుకుల
కును గడగడ వడఁకెఁ బాఁపకొమరులు వినయం
బునఁ దత్పదముల కెఱఁగుచుఁ
వినిపించిరి తాము గానిపింపనిగాథన్. 21

గీ. ఔరగకులేంద్ర! విద్యావిహారబుద్ధి
భూతలమ్మున కొకనాఁడు పోయి నార
మెన్ని పురములో గనినార మెన్నఁదగిన
దందు రత్నపురం బనునట్టి దొకటె. 22

సీ. ఆకోట లరయ బ్రహ్మాండంబు గబళించి
నిలిచినపగిదిఁ గాన్పించుచుండు

నాకందకము లధోలోకవాసులకు నా
కాశగంగాఝరీకల్పము లగు
నారాజవీథు లాయామమ్ము పరిణాహ
మమర సూత్రింపట్టినట్లు దోఁచు
నావిపణుల నలభ్యం బగువస్తు వీఁ
కెందుఁ జిక్కదు వెల యెంత యిడినఁ
దమతమ కులానుగతికధర్మములు విడక
నరులు నారులు సుఖజీవనమునఁ బుత్రి
పౌత్రియుతులై దలిర్ప నప్పట్టనంబు
వరలు వాగిందిరైకాధికరణ మగుచు. 23

ఉ. ఆపురి రాజధానిగ యథార్థసమాహ్వయుఁ డైనశత్రుజి
ద్భూపతి యేలు సాగరచతుష్టయవేష్టితవిశ్వధాత్రి బా
హాపటిమోద్ధతాహితమదాంధ్య నికృంతన పూర్వక ప్రజా
గోపన జాగరూక మతిగూఢ విరాగకళా విలాసుఁడై. 24

సీ. కన్ను క న్నట్లుండఁ గనుపాపనే తీయు
నీటిలోపలిజాడ నేని దెలియు
నీచెవిఁ జెప్పిన దాచెవి నెఱుఁగనీఁ
డావులించినమాత్రఁ బ్రేవు లెన్ను
నిద్రించుఁ బగఱగుండెలలో నజస్రమ్ము
నెలమి వీఁ పొగ్గు ఱా యెగుర వైచి
గాలినేనియు నాజ్ఞఁ గదలకుండ నొనర్చుఁ
గొండనైనను బిండిగొట్ట నేర్చు

సర్వతంత్రస్వతంత్రుఁ డాశత్రుజిన్మ
హీపవరుఁ డప్రతీపప్రతాపుఁ డయి య
మాత్యమండలి నృపచిహ్నమాత్ర మొప్ప
నుర్విఁ బాలించుచుండు బ్రహ్మోత్తరముగ. 25

గీ. ఆమహారాజు భూతధాత్ర్యమరరాజు
కనె ఋతధ్వజనామనందనుని సుగుణ
ఖనిని నిజధర్మపత్నియందున పితౄణ
భరవిమోచన కరణ తత్పర మనీష. 26

క. ఆనిసుఁగు వర్ధమానక
ళానిధియై పెరిఁగి గురుకులస్థితుఁడై నా
నానిగమాగమ సకలక
ళా నిపుణతఁ గాంచె నిస్తులం బగుశ్రద్ధన్. 27

ఉ. మారునితీరు గేరుసుకుమారతనూరుచి మేలిమీఱు కౌ
మారముదాఁటునాఁటికె కుమారనృపాలుఁడు వేదశాస్త్రవి
ద్యారుచిమత్కళావళులయందుఁ బఠింపని నేర్చుకోని నీ
హారలవంబు లేదఁట యహా యతఁ డెంతటిబుద్ధిశాలియో.

సీ. వలె నన్నఁ బులిమీసముల నేని మెలివెట్టి
నుయ్యాల లూఁగఁగా నోపువాఁడు
అగ్ని నొక్కడుగు నొక్కడుగు చందనమునఁ
బెట్టి న్యాయము తీర్చునట్టివాఁడు
అస్థిలోపల మజ్జ నంటి ప్రాణం బున్న
నాజి వెన్నీని శౌర్యంబువాఁడు

కొండ విఱిఁగి మీఁదఁ గూలుచున్నఁ దొలఁగ
నట్టి యహార్యధైర్యంబువాఁడు
అర్థిజన కల్పకంబు, దయాంబురాశి
సత్యసంగరుఁ, డన్యాయకృత్య భీరుఁ
డార్జవాధారయష్టి, విద్యావ్యసనుఁడు
పరసతీ సోదరుం, డానృపతిసుతుండు. 29

చ. అమలవిహారుఁ డౌ నతనియండ వసింప దివా నిశా విభా
గ మెఱుఁగరానిమైక మెదొ క్రమ్మినయట్లగు; రేలుతద్వియో
గమున రసాతలంబు నరకం బగుఁ దత్కథోపచారవా
క్యములకు మామనంబు లవశాకృతిఁ దద్వశవర్తులై చనున్.

—♦ అశ్వతరుఁడు ఋతధ్వజుని శ్లాఘించుట. ♦—

ఉ. నాఁపుడుఁ బన్నగేంద్రుఁడు మనంబున మున్ గనునల్క యంతయున్
బోవుటె కాక కౌతుకము మోదము నుత్కటమై జనింపఁ ద
ద్భూవరసూను సద్గుణసముచ్చయ సీవన చిత్రితాంతరం
గావిలుఁడై, వచించుఁ దనయద్వయమున్ గవుఁగింటఁ గూర్చుచున్. 31

ఉ. ధన్యులు మీరు, మీకతన ధన్యుఁడ నైతిని నే నలోకసా
మాన్యగుణప్రతానమహిమప్రథమాన నరేంద్రసూను సౌ
జన్యము గన్న మిమ్ముఁ గనఁజాలుట; దీనికి నేమి గాని యా
మాన్యుని గన్న ధన్యజనమాన్యుల దెంతటిపుణ్యమో కదా!

క. మిమువంటి సుగుణులు పరో
క్షమునం దే పుణ్యశాలి సత్సుతు గుణబృం

దము నిటు కీర్తింతురో యు
త్తముఁ డగునానందనుండె ధన్యుం డరయన్. 33

గీ. శాస్త్రవిదు నెడ శీలంబు సంశయము; సు
శీలు నెడ మూర్ఖభావమ్ము సిద్ధఘట్ట
మమరు నెవనికి శాస్త్రశీలములు సమత
ధన్యతరుఁ డాతఁ డండ్రు విద్వాంసు లెల్ల. 34

క. మిత్రము లెవ్వనిచెలిమి న
మిత్రు లెవనిబలిమికలిమి మెత్తురో సత మా
పుత్రునిచేఁ గాదె వినుతి
పాత్రుఁ డగుం దండ్రి పుత్రవంతుం డనఁగన్. 35

వ. అది యట్లుండె.

చ. అనవరతోపకారి యగునాన్నృపసూతి కభీష్ట మించుకై
న నొసఁగినారె మీరలు మనంబలరన్ సుతులార! యర్థులన్
దనుపఁగ-మిత్రువాంఛితమెదన్ దలపోసి ఘటింప-వెన్ను సూ
పనియతఁడే సుజన్ముఁ డని వానిదె జీవిత మంచు నెంచుఁడా.

క. హిత మొనరించెడిసఖునకుఁ
బ్రతిరూప మొనర్ప నట్టిపాపిని జీవ
న్మృతుఁ డన-నట్టిసఖున కప
కృతిఁ దలఁచెడుదుర్మతిని స్మరింపఁగ నగునే? 37

గీ. మిత్రములయెడ నుపకృతి శత్రులయెడ
నపకృతిని సజ్జనాంబుద మరసి కురియుఁ
బ్రాజ్ఞు లాపూరుషుని యనారత మహోద
యమ్ముఁ ద్రికరణశుద్ధిమై నభిలషింతురు. 38

చ. అను జనకుఁ దనూజు లని రన్నిటఁ దాఁ గృతకృత్యుఁ డైనయా
యన కెది గూర్తు? మాతఁ డఖిలార్థులఁ దృప్తులఁ జేయ
కంపఁ డా
యినసుతు నింట నున్న మణి హేమమహాసన చేల యాన వా
హనములు లే, వహీంద్రజగమందు నె కాదు మ తేజగంబునన్.

ఆ. అతని కున్న యచ్ఛ మైన విజ్ఞానమ్ము
గాంచఁ మన్యులందుఁ; గడఁగి ప్రాజ్ఞ
జనుల కేని సర్వసందేహములు వాపి
చక్కఁ దిద్దఁ జాలు జ్ఞానశాలి. 40

చ. కల దొకదుర్లభం బయినకాంక్షిత మాన్నృపపట్టికిన్ వ్యథా
కులిత మనోఽతిజీర్ణగృహ కోణమునం, దది పూర్తి సేయఁ బో
వలఁతులు పద్మగర్భ మురవైరి గిరీశులు మాత్రమే; తద
న్యుల కది దుష్కర మ్మగుట యొక్కటె కాదు దురూహ
ముస్ జుమీ. 41

వ. అనుటయు నశ్వతరుం డి ట్లను.

గీ. అయిన విన, గోరెద నసాధ్య మగును సాధ్య
మగును గాక వచింపుఁడా యతనికోర్కి
బుద్ధియును శ్రద్ధయును గల్గుపూరుషున క
సాధ్య ముండునె పదునాల్గు జగములందు. 42

మ. అమరత్వం బమరాధిపత్య, మమరాభ్యర్చ్యత్వముస్
గాంచ లే
దె మనుష్యుల్? దృఢదీక్ష నెల్లదియుసిద్ధించున్ దురాపం,బగ

మ్యము దుర్జ్ఞాన మటంచిహమ్మున దివంబం దైనను న్నే? దృఢో
ద్యములై సంయతచిత్తవృత్తు లగుమర్త్యశ్రేణి కూహింప
నగునే. 43

చ. అరిగెడిచీమ యోజనసహస్రము వోవుఁ గ్రమక్రమంబుగా
నరుగఁడ యేని యొక్కయడుగైన ఖగేంద్రుఁడు నేఁగఁ
జాలఁ; దు
ర్వార యెట? నాకసం బెట? ధరాగతుఁ డయ్యు ధ్రువుండు
జ్యోతిరు
త్కరముల దాటి యంబరశిఖన్ ధ్రువ మాపద మొందఁడే
ధృతిన్. 44

గీ. అంచు నాచేయ నగునసాధ్యంపుఁగార్య
మెఱుక సేయుం డనిన యశ్వతరునికొడ
ముఁను ఋతధ్వజుహితులచే వినినచరిత
కొడుకు లమృతం బొలుకఁ జెప్పఁ దొడఁగి రిట్లు. 45

వ. దేవా! యవధరింపుము. రత్నపురంబున వసించి శత్రుజిత్తు సకలసద్గుణరాశియై, పుత్రవంతుండై యుండు నని చెప్పితిమి గదా! 46

—♦ గాలవమహర్షి కువలయాశ్వమును దెచ్చుట. ♦—

శా. ప్రత్యర్థిక్షితిభృత్కశత్రిగళసూత్రవ్రాత విచ్ఛేదలీ
లాత్యుత్సాహ కృపాణ భూషితభుజాయత్తారిసీమాత్త వి
త్తత్యాగాచరితాధ్వరప్రచయ నిత్యప్రీత శక్రాది కా
దిత్యస్తుత్య యశోభిరాముఁ డయి తత్పృథ్వీశుఁ డింపొందెడిన్

చ. అతఁ డొకనాఁడు నిండుకొలువై సచివుల్ బుధపుంగవుల్ నయాం
చితగతి శాస్త్రరీతుల వచింపఁ బ్రజావివిధాభియోగముల్
చతురతఁ దీర్చుచుండ; రభసంబుమెయిన్ బ్రతిహారి సేరి యా
నతుఁడయి యిట్లువల్కు జననాయకుతో భయభక్తు లేర్పడన్.

క. దేవా! గాలవముని యఁట
దేవరదర్శనమునకు నదే మొసలకున్
దా వచ్చి నిల్చినాఁడు మ
హావాజి యొకండు వెంటనంటి యరుగుదేన్. 50

శా. బాహూత్సేధము గల్గి నాల్గడుగు లెప్పన్ క్షితిన్ మోనసీ
కోహో మంగళదివ్యలక్షణచయాభ్యల్లాసియై దేవతా
వాహంబున్ హరిదశ్వు నశ్వముల నవ్వఁజాలి రంజిల్లు నా
వాహోత్తంసము గాంచితీఁజవలెఁ జెప్పన్ శక్యమే భూవరా!

ఆ. ఏడుగుఱ్ఱములను నేకాకృతి నొనర్చి
భువికి డిగిన యుదయరవి యనంగ
నమ్మహర్షి దుస్సహబ్రహ్మవర్చసుం
డగుచుఁ దోఁచె నమ్మహాశ్వయుక్తి. 52

మ. అనుడున్ బార్థివుఁ డర్ఘ్యపాద్యముల హస్తాబ్జద్వయిన్ బూని, వె
న్గొన నక్షోల్వణలంబు, శీఘ్రగతిఁ బెక్కుల్ కక్ష్యలన్ దాఁటి, య
శ్వనిగాళంబున హాస్తమూఁది యుదయత్సప్తాశ్వుఁడట్లున్న య
మ్మునిపాదంబులు మౌళి సోఁక నతుఁడై పూజించె నర్చాక్రి
యన్. 52

క. స్వారా జగస్త్వనింబలె
నారా జటు లుపచరింప; నాఋషిపాదాం
భోరుహ రాగములు పరి
వారము శిరసావహించె వరుస నెఱుఁగుచున్. 53

గీ. పూజలు యథావిధి నొనర్చి రాజపాళి
వేదసూక్తులఁ దన్ను దీవించుపానిఁ
దానె మార్గము సూపు చాస్థానచత్వ
రమ్మునకుఁ దెచ్చె నశ్వరాజమ్ము గోడ. 54

క. ఖాణము గడ్డి జలము కం
ఖాణమునకు నిడఁగఁ బనిచి క్రిచ్చుఱఁ దపసిన్
క్షోణిపతి నిలిపె సదమున
రాణించుమణీమనోహరం బగు గద్దెన్. 55

గీ. నిలిపి యటు చామరగ్రాహిణీకరంబు
నుండి వింజామరము గొని యండ నిలిచి
స్వయముగా వీచు చాసభాసదులు గూరు
చున్న యప్పాట నృపుఁ డిట్లు విన్నవించె. 56

చ. అనుకొన కుండ దేవర తమంతన నన్నుఁబవిత్రుఁ జేయఁ బ్రీ
తిని జనుదెంచు టెంచఁగ మదీయమహాసుకృతానఁగాదె! పా
వన భవదాశ్రిమస్థలికి భద్రమె ? మీతప మంతరాయమున్
గనదు గదయ్య? శిష్యులెసకంబుగ నేర్తురె వేదశాస్త్రముల్?

ఉ. సర్వసుఖంబులన్ విడిచి సంతతమాత్మము నాత్మఁజేర్చి, గం
ధర్వపురమ్ముగా జగ మెదన్ దలపోయుమహాత్ములైన మీ

కర్వ మి దెట్లు చేపడె ? నహర్నిశ మీాతగులంబుతో మనః
పూర్వక మాతపంబు చెడఁబోలు నటం చన జంకెదన్ ప్రభూ!

గీ. ఏదియో కారణములేని దే తపంబు
విడిచి యీాహయమును గొంచుఁ బ్రేమమీాఱ
మాదృశులఁ జూడరారు భవాదృశు లని
తలఁతు శాసింపుఁడేమి నావలన వలయు. 59

చ. అని కరణత్రియంబు వినయామృతసిక్తముగా వచించున
జ్జనపతిఁగూరుచుండఁ గరసంజ్ఞ నొనర్చుచు మాని యాసభా
జనము దదేకదృష్టి విన క్ష్మాపతివైపున నిల్పి చూపులన్
దనకథయున్ దురంగచరితంబునిటుల్ వినిపించె నొయ్యనన్

చ. విను మవధాన మూని పృథివీవర! యీాతురగంబుపై వయా
ళిని నొనరింతునా ? యతిమలీమసకృత్యుల దైత్యులన్ రణా
వని హయ మెక్కియేఁగి కెడపం గలనా? యదసీయలబ్ధికిన్
గనిన మహాపదం దెలుపఁగా సకలంబును నీక తెల్లమా. 61

—♦ గాలవమహాముని పాతాళకేతుని దుండగములు దెలుపుట. ♦—

క. పాతాళకేతుఁ డన నొక
దైతేయుఁడు శాంబరీవిధానమునఁ దపో
ఘాతుకుఁడై తాపస సం
ఘాతమునకుఁ గాలిముల్లు కరణిన్ మెలఁగున్. 62

సీ. ఘోరమత్తద్విపాకారుఁడై యొకపుడా
శ్రీమభూజపాళి ధ్వంసం బొనర్చు
గర్భనిర్భేదంబుగా బొబ్బరించు -చొ
క్కపుడు బెబ్బులి యయి యార్తిఁ గూర్చు

నొకనాఁడు హరిణమై యొద్దఁ జేరుతపస్వి
కన్యల గగ్గోలుగా హరించు
నలినలి సేయు వానరరూపుఁడై యొక
స్థజిన కాషాయ దండాదికములఁ
దఱచు ఘోరవరాహమై నిరతిశయ స
మాధిసుఖ నిష్ఠు లైన సంయమివతంస
ములను బీడించుఁ గామరూపుం డగుటను
వానికృత్యంబు లరిది చెప్పంగ రాజ! 63

క. తిట్టితిమా తిమ్మితిమా?
నట్టడవుల నాకు నలము నమలుచుఁ గాలం
బెట్టెటొ గడపెదుమే మా
కట్టిఁడి కేకీడు సేయఁగలమో చెప్పుమా. 64

వ. అంతియ కాదు వింటివే యీ విపరీతంబు!

మ. మద మొయ్యారము టెక్కు నీటు మురువుం బైపై విజృంభింప నె
మ్మదిగా నవ్వుచుఁ బైఁట జార్చి యుదుటుం బాలిండ్లఁ గుల్కించుచున్
బదియాఱేఁడుల నిండుజవ్వనపుఁగాంతారూపముం దాల్చి యు
న్మదముల్ పుట్టఁ గలంచు మౌనులఁ; దపో మానాదికిన్ హానిగా. 65

సీ. కులుకుచన్నుఁగడల ముంగల దోఁచి యొకమౌనిఁ
గౌఁగిలించి యలంచి కన్దొలంగు

మీలితాక్షుం డయి మెదలనియొకఋషి
మోము ముద్దిడి ధ్యానమును మరల్చు
నదటున డాసి సంయమి నొక్కని నఖక్ష
తమున నుల్కించి వెన్దవులఁ జేయు
నాటపాటలతోడ నండఁ జేరి కరంచి
యొకమునిమనసు నుఱ్ఱూఁత లూఁచు
మరుకతలఁ ద్రిప్పు, రుప్పఁ గ్రొవ్విరులచెండ్లు
గదిసినవ్వును, జివ్వును హృదయములను
మునులు గనఁబడ నసుర సంపూర్ణయావ
నాంగియై తోఁచి డాసి; యేమందు భూప! 66

చ. తపములు మాని ప్రాణములు దక్కినఁ జాలు నటంచు మానులా
త్రపడుచు స్వాశ్రమంబులు దొఱంగి నలుంగడఁ బాఱిపోవఁగా
నపు డొకసప్తతంతునియమాంతరమందునఁ జిక్కియుంట న
వ్విపినమునంద శిష్యపరివేష్టితపర్ణకుటిన్ వసించెదన్. 67

చ. అంతట రక్కసుండు వివిధాకృతులన్ బెదరింప శిష్యు లొ
క్కింత చలింప కాటవికబృందముసాయముచే నదల్ప వాఁ
డంతన మాయమై తపస్వియై చనుదెంచి నిరీశవాదనన్
స్వాంతములం గలంపఁ, బ్రతివాద మొనర్తురు బ్రహ్మచారులున్. 68

ఉ. నాస్తికవాదముల్ పెనిచి యందులఁ గొందఱుచిత్తవృత్తి వ్య
త్యస్త మొనర్చు, వైదికవిధాస్థఁ దొలంచి నిరీశతాగ్రహ

గ్రస్తుఁ జేయు, యజ్ఞియపరాయణతన్ బోరిపుచ్చి మత్తృతూ
హాస్తికి విఘ్నకారులగునట్లొనర్చు మదీయ శిష్యులన్. 69

క. తిట్టును గొందఱు, గొందఱు
గొట్టును వాదింపలేక, కొందఱు బొట్టం
బెట్టుకొను నొంటిగాఁ గను
పట్టిన, వానికి నదేమి పగయో మాపై. 70

శా. గోదావర్యమలాంబుగాహనము మాకున్ గల్గ; దాతీరమం
దేదండంబో బ్రుసీకమండలువులో యేకావియోయుంచి య
స్మాదృగ్జన్మనులు స్నానమాడి తటిఁ గాంచన్ సర్వమున్ బోవు టే
కాదాచోట్ల ముడింగి నిద్రితభుజంగశ్రేణి ప్రత్యక్షమా.

ఉ. ఇట్టుల మాయనాటకము లెన్నియొయాడుచు వాఁడు పెట్టుని
క్కట్టులు చెప్పఁబూనిన యుగంబులుపట్టు శమంబుడించి యా
కట్టిఁడి శాపపాత హతకాయు నొనర్పఁగలార; మైన మా
కెట్టుల ప్రాణమొప్పును వ్యయింపఁ దురాసద మాతపో
ర్ధమున్. 72

క. క్రామక్రోధాదులఁ గనుఁ
బ్రామి మహాక్లేశమున దివారాత్రము లు
ద్దామగతి గడించు తపం
బేమియు వ్యయపఱుతు మసుర మెంత పఱచినన్. 73

సీ. ఇంత రంధ్రము వడునంత నెంతగట్టి
శాంతిఘటినేనియును దపోజలము బిందు

మాత్రమైనను జిక్కునే ? పూనిజనుల
కరయఁ దపమెకదా ! ప్రాణ మగుధనంబు. 74

చ. 'ఇహసుఖముల్ త్యజించి పరమే పరమార్థముగాఁదలంచి యి
ట్లహరహమున్ మహర్షి ని వనాంతరవాసులమై జగచ్ఛుభా
వహముగ మాయొనర్చెడితపంబును గాచెడిదిక్కులేమి ని
ట్లిహపరదూరవృత్తి నశియింపఁగ దైనము! మిన్నకుందువే' ?

శా. అంచున్ దాపము గొంచు నాశలటు శూన్యంబైనమింటిన్ గనుం
గొంచున్ దీర్ఘమహోష్ణనిశ్వసితముం బుచ్చంగ;నింద్రాయుధ
ప్రాంచత్కాంతి దివంబునుండి డిగె నగ్రక్షోణికిన్ రోదసీ
సంచారక్షమ మైనయీహయవతంసం బయ్యెడన్ జయ్యనన్

క. సప్తతురగైకతమ కమ
లాప్తాశ్వమొ? ధరణివిహరణాగత దివిష
త్సప్తిరొయొ? యని యరుదందు చ
తృపాక్షులఁ బొనకు క్త్వ మెసఁగఁ గనుతఱిన్. 77

క. చెవి సోఁకె నొక్కయశరీ
రవాణి దివినుండి మునివరా ! రవి నీకై
కువలయ మనఁ బరఁగినయీ
జవనాశ్వము నని పె, దీన శమియించు వగల్. 78

చ. దివి భువి సర్వదిక్కుల నదీనదసాగర భూధరంబులన్
దవు లోకయింతలేక వసుధావలయం బఖిలంబు నశ్రమం
బ వడిఁ బరిభ్రమింపఁగలపాటవమున్ గనుటన్ వహించెఁదాఁ
గువలయసంజ్ఞ; దీని కొనగూడును సాటి గతిప్రవీణతన్. 79

ఉ. ఈతురగంబు నెక్కి వధియించు నహర్నిశమున్ భవత్తపో
ఘాతుకు నాతతాయి దితిగర్భసముద్భవుఁ బట్టి శత్రుజి
త్క్ష్మాతలనేతృపుత్రుఁడు ఋతధ్వజనాముఁ డవార్యశౌర్యవి
ఖ్యాతుఁడు; నాఁటితోఁ గువలయాశ్వసమాఖ్య యతండు
చేకొనున్. 80

ఆ. అనుచు గ్రీష్మభాస్కరాతపాహతి సొరు
గైన సస్యమునకు నమృతవృష్టి
కరణి, నసురపీడఁ గమరిపోయిన మదా
త్మకుఁ దదుక్తి ప్రాణదాత యయ్యె. 81

చ. అగుటయు నోత్రయీమయ! మహఃఖని! భాస్కర! ధ్వాంత
సోక్తిపా
రగు లగుమాపయిన్ ఘనతరం బగునీకృపఁజిల్కవేని యే
ది గతి? ధరిత్రి నైంద్రియిక దేవత వీవ యటంచుఁ బెద్దగాఁ
బొగడి,హయోత్తమమ్మును నభోమణినట్లు భజించి యంతటన్

చ. వెడలితి నేతదశ్వసమవేతుఁడనై వనినుండి, చిత్ర! మీ
నడగఁడు తిన్నగా ధరణినాథ! భవత్పురమార్గ మూఁది వె
న్కడుగున నేనురా క్షణమునం దిటకున్ వడిఁదోడితెచ్చె నా
యెడఁద గ్రహించి; పల్కకటియే కొదగాని యెఱుంగు
సర్వమున్. 83

క. ఇది రవిదత్తము, శ్రేయః
ప్రదలక్షణలక్షితం, బపార చతురిమా
స్పదము, భవత్తనయున క
భ్యుదయార్థ మ్మవతరించి యున్నది సుమ్మా. 84

క. కావున నీసుతు నిపుడే
నావెంబడిఁ బంపి యనుదినంబు తపోని
ష్ఠావిఘ్నకారి యగు నా
కావలుఁ గెడపించి మునులఁ గావు మితేంద్రా! 85

చ. అనుడు నృపాలుఁ డొజ్జలగృహంబున విద్యల నేర్చుచున్ననం
దనుఁబిలిపింప సంభ్రమమునన్ జనుదెంచి యతండుచంద్రికిన్
మునికి వినీతి మ్రొక్కెడును మోహనరూప వివేక విక్రమై
కనిధిఁ గుమారుఁ దండ్రి గని గాలవమౌని చరిత్ర విన్చెనన్.

శా. ఉత్సాహం బెసకొల్ప రాట్సుతుఁడు శౌర్యోద్రిక్తుఁడై నేఁడుగా
మత్సర్వాంకష చాపవిద్య ఫలియింపం గల్గె, మౌనీంద్రసం
సత్సంరక్షణపుణ్య మబ్బె, భవదాజ్ఞన్ బోయి వత్తున్ ననున్
వాత్సల్యంబున దీవనల్ సలిపి దేవా! యంపవే నావుడున్.

మ. పరిరంభం బొనరించి పుత్రకు మహీపాలుండు 'ధర్మావనం
బరయన్ తేండ్లకు యజ్ఞ'మం చెఱఁగికొమ్మా! యిమ్మనీం ద్రాజ్ఞ ని
త్తురగం బెక్కి ఋషిప్రశస్యముగ దైత్యున్ మృత్యు వొందించి చె
చ్చెర రమ్మా' యనిపేర్మి చిప్పిలఁగ నాశీర్వాదముల్ సేయుమన్. 83

గీ. మణులు కాంచన కాంచనాంబరము లోలిఁ
నాత్మజునకు సురాళించి యవుల వైచి

భద్రమని హెచ్చరించి శుభంబు పలుక
వినయధనుఁ డాబుతధ్వజుండును జెలంగి. 89

ఉ. పొంగుచు మంగళాచరణపూర్వక మర్ఘ్యము ప్రొక్కి మౌనియా
జ్ఞం గొని, తండ్రి సమ్మతి యొసంగఁగ నెక్కి, గతిప్రవీణతా
సంగతి నెల్లరుం బొగడఁ జాటుచు, నమ్మునివెంటఁ గాన కేఁ
గెం గరవాలపాణి శరకీలితతూణి ధనుష్కపాణియై. 90

సీ. రత్నకిరీట నిర్యత్ననిర్యత్కాంతి
పటలిమార్గము బరాబరులుసేయఁ
గండె గట్టినబాహుదండమ్ము లత్తుకొ
న్నంగదంబులు మొల్చినట్లు వెలయఁ
బీనవక్షస్సింహపీఠస్థ జయరమా
ప్రతినిధు లగుచు హారములు నెఱయఁ
గట్టినకాసె కంగముగ రత్నసువర్ణ
మయశృంఖలము మధ్యమమును మాట
విమత నృపవర్గ విగ్రహావృత సువర్ణ
కలిత మగుపెండెరమ్ము డాకాలఁ గ్రాలఁ
జనియె రాచూలి కువలయసాది యగుచు
మునియడుగులోన నడు గిడుకొనుచు వెనుక. 91

గీ. ఘోటకారూఢు నారాచకోడుకుఁ బెండ్లి
కొడుకునటువలె మునియుఁ దోడ్కొనుచు సరిగె
నశ్రమమున వనస్థనిజాశ్రమమున
కచటిమునులు ప్రత్యుత్థాన మాచరింప. 92

క. వారలకుఁ గువలయాశ్వకు
మారుఁడు మ్రొక్కుచును నిరుపమానధృతిశ్రీ
రారజ్యమాన శౌర్యో
దారుండై పలుకు దేవతలు మెచ్చుకొనన్. 93

ఉ. మీ రకుతోభయంబున సమీహితయజ్ఞయకర్మకాండ మిం
పార నొనర్చుకొం డని మహాభుజుఁ డానృపసూతి కౌతుకం
బారఁ దపస్వికోటి కభయంబు నొసంగి నిషంగియున్ దను
ర్ధారియునై దివానిశ మతంద్రితఁ గావఁగఁ బూనె నవ్వనిన్.

క. మును కాందిశీకు లయి పో
యినమును లాకువలయాశ్వుఁ డిచ్చినయభయ
మ్మును విని ప్రాణమ్ములు కుదు
టను బడఁ జనుదెంత్రు తమయుటజముల కల్లన్. 95

శా. ఆకర్ణింపఁగ నయ్యెఁ బూర్వమున కెచ్చె'హావ్యకవ్యంబులున్
గోకొం'డం చుటజాంతరంబుల మునీంద్రుల్ సల్పు నామ్నా యవా
చాకోలాహల మెయ్యెడం; గువలయాశ్వం బెక్కు ప్రత్యూహముల్
రాకుండన్ నృపపుత్రుఁ డాయసవువర్మంబౌచు శర్మంబిడన్.

శా. కర్ణాకర్ణిక గాలవాచరిత మాకర్ణించి, నేత్రాంచలా
కీర్ణ క్రోధశిఖిస్ఫులింగవమి దగ్ధీభూత భూతాశ్రియా
భ్యర్ణారణ్యముగా వరాహతనుఁడై పాతాళకేతుండు దాఁ
దూర్ణం బంచెలఁ దోఁచె రానుతు మునీంద్రుం ద్రుంచి భక్షింపఁగన్. 97

క. 'అదె యిదె! రక్కసి పైఁబడె
మదకరియై తాపసాశ్రమమ్ములు నేఁటన్
బద డగు' నని యదవదలై
పదటున నాక్రోశ మొనరుపన్ మునిశిష్యుల్. 98

—♦ వరాహరూపుఁడైన పాతాళకేతుని కువలయాశ్వుడు వెంబడించుట ♦—

క. చని కాంచె ఋతధ్వజుఁ డ
వ్వనిఁ గాటుకకొండ నాల్గుపాదములఁ జరిం
పను వాంఛించినదో యనఁ
దనరువరాహంబుఁ బీనతరదేహంబున్. 99

ఉ. కోలలవన్యసత్త్వములఁగూల్చుచుఁ బోత్రఖనిత్రమూఁదియు
ర్వీరుహముల్ పెకల్చుచు ధరిత్రి భయంకరఘుర్ఘురధ్వనిన్
నీ ఔనరించుచున్ గనుల నిప్పుక లుప్పతిలన్ వరాహ మా
వీరకుమారుపై దుమికె వీతిఖురాహత మయ్యు దారుసన్.

క. మాటలు నేర్చిన దౌటం
ఘోటకము భువిన్ దివిన్ గకుప్పం క్తి నిరా
ఘాటముగ దుముకు చక్కటి
కోట జనింపం జరించుచుండె జవమునన్. 101

ఉ. శంబరవిద్యఁ గట్టెదురుచక్కటిఁదోచుచు మాయపూచువా
హంబుఁ గుమారునిన్ గలఁచు చంతలపొంతల వింతవింతరూ
పంబులఁ జిక్క వెట్టెడుక్షపాచరుఁ దుంపఁగ నర్ధచంద్రబా
ణంబున నేసె నానృపతినందనుఁ డెక్కిడి పంది యక్కునన్.

క. కాఁడినబాణముతోడనె
క్రోడము శరవేగమున గిరుల్ దరులు ఝరుల్

సూడక వెఱచి పఱవ వె
న్నాడె హయారూఢుఁడై నృపాత్మజుఁడు త్వరన్. 103
మ. మృగయాక్రీడఁ బ్రవీణుఁ డౌట నతఁ డొక్కింతేని యాయాసమున్
దగయున్ లేక తదేకలక్ష్యముగ భూదారంబు వెన్వెంటఁ బాఱఁగ నాఘోణియు వేగ యోజనసహస్రం బేగి దాఁడిగ్గ జిహ్మాగలోకంబున కంధకారనిబిడం బౌభూమిరంధ్రంబునన్.
గీ. సూదితో దారమట్లు క్రవ్యాదుతోడఁ
గువలయాశ్వాధిరోహణకుశలుఁ డౌచు
రాకుమారుండు భూవివరంబు సూచి
భేద్యతిమిరచ్ఛటాపటీవృతము సొచ్చె. 105
ఉ. చొచ్చి తదంతరాళ మెటుసూచిన నాకిటి గానరానియా
పొచ్చె మొకండె కా; దెటుల పోవనుద్రోవ నొకింత గానలే
కచ్చట నట్టు నిట్టు తడవాడి యెటో సన ముందు గానఁగా
వచ్చెఁ బ్రకాశలేశ మొకవైపుననుండిఁ గలంక వాయఁగన్.
క. క్రమముగ డిగి వసుధావివ
రమునవెచనఁ జీఁకటులు దొలంగి వెలుంగుల్
దెమలనిగతిఁ బెను పొందుచు
రమణీయము లగుచు గోచరం బగునంతన్. 107
ఉ. పార్థివసూనుఁ డట్లు కనుపట్టు వెలుంగులవెంటఁబోవ న
త్యర్థపరార్ధ్యరత్నకిరణాంచిత కుట్టిమ వప్రభిత్తియై
యర్థపతి ప్రసిద్ధనగరాధిక వైభవశోభియై సమ
స్తార్థసమృద్ధమౌనొకమహాపురి గోచరమయ్యె, నొటయున్.

శా. కాంచెన్ డాసి హరిన్మణిస్ఫటికలప్రాకారంబుశృంగార, వీ
క్షించెన్ దుస్తరవారి నిమ్నపరిఖాసృష్టి ప్రకృష్టిన్, సమీ
క్షించెన్ నిస్సరణార్జవాదులఁ, బరీక్షించెన్ లసత్స్వర్ణహ
ర్మ్యాంచ చ్ఛిల్పవిచిత్రముల్ నృపసుతుం డశ్వోత్తమారూ
ఢుఁడై. 109

సీ. కుముదకోకనదాదికముల హంసాదుల
గొమరొందు కమలాకరములఁ గనుచుఁ
బల్లవఫలపుష్పభరిత శాఖల
తాంచితోద్యానవాటిక లొరసికొనుచు
స్థగితమాణిక్యోత్థిత స్థిరసాంధ్యరా
గములైన రాజమార్గములఁ జనుచు
జంద్రాశ్మరచితాశ్వశాలల నింద్రాశ్మ
విరచితగజశాల లరసికొనుచు
విపులచప్పరములు కేళిగిరులు గరిడి
సాలలును నాట్యశాల లాస్థానమంట
పాదు లరయుచు రత్నపురాధినాథు
తనయుఁ డనుపదవిభ్రాంతిఁ జనుచునుండె. 110

క. భ్రమపడుచు నిజము దెలియుచు
విమర్శమున నతఁడు వాయువేగమనోవే
గముల నగుతురగ మెక్కి పు
రము నెల్లం దిరుగుఁ గానరామి నెవండున్. 111

క. అలయిక యెట్టిదో యెఱుఁగని
యలజవనాశ్వమును సాగియు నఖిలము పురమున్

గలయఁ దిరిగి తిరిగి వెఱన్
నిలిచి యొకచతుష్పథమున నెమ్మది నెంచెన్. 112

చ. నగరము లెన్ని కాంచ నవనాగరకత్వము మూర్తమైన య
ట్లగపడునట్టి? వింతటిమహాద్భుతశిల్పము లెందు నున్నె! య
చ్చగ మఱు లే యిటుల్ మలిచి పొన్నము సున్నముగా బిగించి సొం
పుగఁబురి నిన్నిసౌధము లపూర్వగతిన్ రచియించి రెవ్వరో!

క. ఇది యేలోకమొ, దేశం
బెదియో, యీనగర మెదియొ, యెవ్వరిదో, యా
మదనూకర మేటు సనెనో
మదిఁ దలప ని దెల్ల దైత్యమాయగఁ దోఁచెన్. 114

సీ. పాడువాఱదు హర్మ్యపంక్తి కొత్తగ నవే
ముంగిళ్లఁ దీర్చినరంగవల్లు
లడుగుజాడలు మాయ వంగణమ్ముల రత్న
సోపానములఁజూడ సూక్ష్మఘణితి
ధూళి బ్రింగవు గృహాదులవేదికావిటం
కచ్ఛదివలభు లగ్గలము మెఱయుఁ
బూసినపసు పింత మాసిపోవదు దేహ
ళులఁ గాంచ నూత్నదీప్తులఁ దనర్చు
శిల్పి లీపత్త్రనంబు ననల్పపటిమ
నిన్ననో నేఁటనో కట్టి చన్నయట్టు
లున్నదియు; కాని నిద్రించుచున్నపగిది
యిటుల నిశ్శబ్దముగ నుండ హేతువేమొ? 115

ఉ. ఒట్టిడినట్టు కంటఁబడఁ డొక్కఁడు నెక్కఁడ కేఁగువాఁడ నం
చట్టిటు రాచపట్టి కలయం గనుచుండఁగ దూరమందుఁ గ
న్పట్టె వివర్ణదీనవదనంబున సంభ్రమసంభృతాంగి యై
నట్టిపడంతి యొత్తు హృదయంబున నాసలుమోసులెత్తఁగన్

చ. ప్రభుహృదయం బెఱుంగుటఁ దురంగమ మంగనప్రోల
బాణస
న్నిభముగఁబోయి ప్రాలధరణీపతిసూనుఁడు కాంతఁజేరి యే
ప్రభుపుర మిద్ది? యేల కనుపట్టఁడెవండును నీవెవర్త వి
ట్లభయముగాఁ జరింతు వనితా! యని యొంతగఁ బృచ్ఛ
సేసినన్. 117

క. వెనుదిరిగి సూడ కుత్తర
మును జెప్పక మెలఁత శీఘ్రముగఁ జని చని య
త్యనుపమ శిల్పాంచిత కాం
చనసౌధ మొకండు సొచ్చెఁ జంచలకరణిన్. 118

ఉ. కోడన వచ్చునానృపసుతుం డను దందుచు నీమెలంత నా
తోడ నొకింత పల్కక యెదో మది నెంచి కలంగుచున్నటుల్
సూడక యేఁగుచున్న దిది చొచ్చినచోట నెవండు గానఁగా
రాఁడె యటంచు వెంబడిఁ దురంగముతోఁ జని మేడపొంత
కున్. 119

మ. వరణద్వారమునొద్ద నక్కవలయాశ్వంబున్ వెసన్ డిగ్గి యో
వ్వరిప్రాసాదమొ యిద్ది? లోనికిటుపోవన్ వచ్చునో లేదో యం

త్తర మీ కచ్చెలి యేఁగె నెందో యని చిత్తం బుత్తలం
బొందఁ గొం
తరుగుఁ, నిల్చు, దెసల్ గనున్, మలఁగు, నట్టాడున్, జనున్,
గొంకుచున్. 120

సీ. మొదటి కక్ష్యాంతరమ్మున ఫలరసఝురుల్
పఱువ వర్ధిలువృక్షపాళి మసలి
యవలికక్ష్యాంతర మలరించుసురభిళ
సుమపరిష్కృతనికుంజములఁ జొచ్చి
వివిధమణిగ్రావవిరచితకృతకాద్రి
లమరుకక్ష్యాంతర మవుల నరసి
యమృతసరోంచితం బైనతురీయక
క్ష్యాంతర మ్మాశ్చర్య మంది దాఁటి
విపరీతపరసాంతరావిలము గాని
శుద్ధశృంగారరసము నచ్చునను బోసి
నట్టు లింపొందునిష్కుటంబం దొకంట
నిలిచెను వసంతుఁడో యన నృపతిసుతుఁడు. 121

క. నిలిచి తలయెత్తి యెదుటం
గలసౌధము మీఁదినిలువునన్ గనె ను
జ్వల కనకపుత్రివలెఁ జూ
పులకన్ మిఱుమిట్లు గొలుపుపొలఁతుక నొకతెన్. 122

ఉ. భావజురాణియో కుముదబాంధవునంతిపురంబొ మోహినీ
దేవతయో ప్రచేతసుసతీతిలకంబొ యనంగఁ జారిమ

శ్రీవృత యౌవనోదయవిశేషనిషేవిత కోమలాంగియా
నావనజాక్షి యెవ్వతెయొ యాత్మఁ గలంచు నటంచు నెం
చుచున్. 123

సీ. మును లే మయిరో వనమ్మున నంచుఁ బ్రతినిమి
షమ్ము డెంద మ్మెర్చునుమ్మలమ్ము
నెగచి వరాహంబు నేయుట తెఱఁపునఁ
బాఱఁ దేటెక్కనిబ్బరపువేడ్క
తిమిరనీరంధ్రధాత్రీరంధ్రమునఁ గూలు
టెంచఁ జేతన వో జనించువణఁకు
వనదమ్ము విడిచి వచ్చినమించు నుపమించు
నువిదఁ గాంచ జనించువివశవృత్తి
సంతసమొ చింతయో చెప్పఁజాలని దుర
వస్థ శబలితమైన భావంబు క్రమము
గా మరుం డేకరాగముగ్ధం బొనర్ప
రమణిఁ గా కన్య మెఱుఁగఁ డారాజసుతుఁడు. 124

క. హరిణాక్షి రామణీయక
మరసి తనివిసనక ఱెప్ప లడ్డుపడెడి నం
చురవడి నొరయు చతనిచూ
పరుగుఁ దరుణియెడకు; వలపహా! యెంతటిదో. 125

వ. అట్టియెడ.

ఉ. మేలికడాని కుందనపుమేడ విరాజిలుగాజుటోవరిన్
బాలకురంగలోచన కవాటము నోరఁగఁ ద్రోసి దృక్తటి

న్మాలికఁ గాన్కఁ జేసి నృపనందనుపైఁ జిఱునవ్వుఁగ్రొవ్విరుల్
రాల గిఱుకున్ దొలఁగి క్రచ్చఱ సోరణగండ్లలోఁ గనున్.

క. మందస్మితామృతస్ని
గ్ధేందుముఖీశితకటాక్షదృ గ్విదళితమై
డెందము దవవృతమృగమై
కందఁగ నృపసూతి తలఁపఁ గడఁగెం దనలో. 127

చ. నెలకొని మేడయంద, రమణీతిలకం బమృతంబునన్ హాలా
హాలమునఁ దోఁచి తోఁచి హృదయంబున నాటుకొనంగ
నేసెఁ జం
చలపుఁగటాక్ష మద్ది వరుసన్ సుఖదుఃఖము లీయకేక మా
నలఁతయ కూర్చెఁగాని సుఖ మక్కట! తోఁచెనె యెండ
మావులై. 128

క. అని తలఁచుచుఁ గళుకు కళు
క్కని మదిలో మెఱుముచంచలాక్షీచలకటా
క్షనిరీక్షణము నిగాఢము
గ నిఖాతం బగుట నవవికారము పొడమన్. 129

గీ. చిత్ర మగువాగతీతనిశ్చేష్టతయును
నుపశమిల్లనినూత్నతాపోద్గమంబు
పొడము చణఁగుచు మెఱపులై పొదలుకోర్కు
లలఁప నిట్లని తలఁచు భావాంబరమున. 130

సీ. చెమటచిత్తడి లలాటము నంటుభ్రమరకం
బుల నొత్తఁగా నేల కలఁగకున్న

వాతెఱ చిగురాకురీతిఁ గంపిల నేల
    లేనవ్వువెన్నెలల్ విరియకున్న
గబరీభరము నఖాగ్రమున నల్లన దువ్వ
    నేల యించుకయుఁ గైపెక్కకున్న
నెడకేలఁ గుచ్చెళుల్ కుడికేలఁ బయ్యెద
    చక్కసేయఁగ నేల జాఱకున్న
నళికి తనలోనఁ దా నోలమాసగొనుచు
నటు నిటు మొగంబు మలఁచి న న్నరయ నేల?
మఱుపడియు సోరణమునుండి తొఱఁగ కరయ
నేల నాయునిక్క లజ్జావతీలలాము? 131

ఆ. శితకటాక్షహేతిఁ జిత్తమ్ము విదళించి
యకరుణముగఁ జాటునకు నెలంత
యరిగెఁ; గుసుమకోమలాంగుళై త్రోఁచి రా
గుండె నబల లెంతకును దెగింత్రు? 132

గీ. అనుచు నాక్షణ మామేడ కరుగ నెంచి
ఘోటక మ్ముచటన డించి కొంత నడచి
యట్టె నిలుచుండి యారాచపట్టి సంది
హాన మగుమానసమున ని ట్లని తలంచు. 133

ఉ. 'ఆచిఱునవ్వు లాచలదపాంగనిరీక్షలు నామరాళయా
నోచితలీల లెల్ల వల పొందియ నాయెడ' నంచు నేఁగఁ జ
న్నే? చెలి కవ్వి నైజములయూఁ దలు పోరఁగఁజేసి వింతగాఁ
జూచుటయున్ నవీనపురుషుం డెవఁడో యనుబుద్ధినే యగున్.

మ. అటు గాకున్నఁ దప్రన్ ద్యజింపదె? వయస్యంబంపదే? వేగ స
న్నటకున్ దెమ్మని; కంతుధాటి కభయంబాసింపదే? యొంటి యే
నెటులో పజ్జకు లజ్జ డించుకొని తానే రాదె? యేతెంచి ము
చ్చటగాఁ బల్కదె? చిల్కదే ప్రణయ? మాశల్ పుట్టఁగాఁ
జేష్టలన్. 135

క. పరపురుషుఁడుఁ గన్యాంతః
పురము చొర నధర్మ, మిట్టిబుద్ధి పొడమె, దు
స్తరపాపహేతు వౌఁగద
హరహర! నాకంటెఁ జపలుఁ డన్యుం డున్నె. 136

చ. మునిజనకార్యముల్ మఱచి మోహవిదాహము నొంది
యిమ్మెలం
తనుగడియన్ వృథాభిలషితంబునఁ జిక్కుటఁ దండ్రియుఁ దపో
ధనులు నెఱుంగ మోసముగదా కికురింప ననున్ సురారి మా
యను వనితన్ సృజించెనో తదాకృతిఁ దానె ధరించెనో కదా!

క. అనుచు లలనానురక్తము
మనము తెటుక్కున విరక్తమము గన నృపనం
దనుఁ డిఁక ముందటి కరుగక
వెనుకకుఁ జన కట్టె నిలిచి వీక్షించు దెసల్. 138

— ఋతధ్వజుఁడు కుండలతో మదాలసను సమీపించుట —

చ. అయ్యోడఁ దొల్త దాఁగనిసయావరవర్ణిని ఖిన్నవక్త్రయై
చయ్యన మేడమెట్లు డిగి సన్నిధి సేరి నరేంద్రచంద్ర! మా
నెయ్యుఁడుగా నినుఁ బరిగణింతు మకారణమూర్ఛమున్గి స
ఖ్యయ్యెను మావయస్య యెటులైన సచేతనఁ జేయుమాదయన్.

క. మం దిచ్చిరొ మదికుందున్
డిందించిరొ బ్రిదుకఁ జేయుటే వలయు, రయం
బందఁ జనుదెమ్ము సంవియ
మొందక సౌధమున కనుచు నుగ్మలి వేడన్. 140

మ. భువనాధీశ్వరపుత్రుఁ డాత్రమున నాబోటింగనుంగొంచమో!
యెవ రామూర్ఛిత నీకు నే మగును? మున్నె నెంత ప్రశ్నిం
చినన్
వివరం బేమియుఁ జెప్ప కేఁగుదువు, తన్వీ! వేగ మీమీఁకతల్
వివరింపందగు నన్న నన్నెలఁత 'రావే తొత్త నావెంబడిన్.

చ. మదవతి మూర్ఛఁ దేలిన సమస్తము నీ కెఱిఁగింతు జాగొన
ర్పఁదగదు లె'మ్మటంచుఁ దనపజ్జన యజ్జనపాలుఁ దోడుకొం
చుఁ దెలివ మేడమీఁదియఱఁ జొచ్చి విచేష్టిత యైనచాన న
మ్మదనమనోజ్ఞమూర్తికి భ్రమం బుదయింపఁగఁ జూపెఁ
జూపినన్. 142

శా. దైత్యాపాదితమాయ గాదుగద! యీతన్వంగిమానోజ్ఞకం
బత్యబ్జాసనసృష్టికౌశలము నత్యాశ్చర్యధుర్యంబునై
సత్యంబున్ దెలియంగనీక విచికిత్సన్ ముంచెఁ, గానీ శరీ
రత్యాగంబుననేని యీఁడుకుయి దీర్పన్ నీతి నా కీతఱిన్.

చ. అని మది నిశ్చయించుకొని యానృపసూతి యనంగుచేయిజా
ఱినగుణవల్లి నా, మృదుపరిచ్ఛద మంజుల గంధిల ప్రసూ
ననిబిడశయ్య మోహపరిణాహ నగాహితదేహ యైనయం
గన దరిఁ జేరి 'తేఱుకొని కాంచుము చంచలనేత్ర' నన్ననన్

గీ. చిత్రముగ నమ్మృదూక్తి సంజీవన మయి
యేడుపాతాళములక్రింద నింకిపోయి
యంశమాత్రమ్ము మినుమిను కనెడుప్రాణ
మెత్తుటయుఁ గన్ను విచ్చెఁ బూర్ణేందువదన ! 145

సీ. భావజ పావకోజ్జ్వాలనార్థమువోలె
నుస్సురం చొకనిట్టూర్పు పుచ్చి
యాయాసపిశునోన్నతానతకుచపాళి
జాఱినపయ్యెద జక్కఁ జెక్కి
యాజానుసంశ్లిష్టమై జంఘ లింపొందఁ
బదములు విజ్జోడుపడఁగ నిలిపి
కొంకదీఁగ నులియ వేగఁ గపోణి యొకప్రక్క
నూఁది యించించుక యుబికి లేచి
చెలియ యనుభ్రాంతి మెడ యెత్తి చెంత మెఱసి
పోవుపున్నమచందురుఁ బోనివాని
దృష్టచరు నమ్మనోహరాకృతి నృపసుతు
నరసి స్వప్నము కాదుగదా! యటంచు. 146

క. ఉలికిపడి లేచి చేలాం
చల మెడమబుజమ్మునుండి చరమాంగగతిన్
వలకేల్ క్రమ్మఁగఁ దివుచుచుఁ
గలఁగుచుఁ గుచ్చెళులు కాళ్లఁ గ్రమ్మఁ దివియుచున్. 147

చ. అజ్జలజాక్షి యూర్పుసెక లంటి మహోష్ణములైనయశ్రువుల్
కజ్జలరేఖలన్ గరఁచి క్రమ్మఁగఁ జెక్కుల, నొయ్య డిగ్గఁబో

సెజ్జకుఁ బజ్జ నిల్చి నృపసింధురుఁ డాపవమన్మథుండు దర్
బుజ్జవ మొప్ప మాన్పినను బోయెను జాటున కిగ్గి సిగ్గునన్.

గీ. శయ్య డిగి కొంత యరిగి, యచ్చటను నిలిచి
నటుల గాకుండ నిలిచి సొం పలర నృపతిఁ
దటుకున మెడన్ మలంచి కన్దనియ నరసి
కొమ్మ వలిపంపుఁదెరమఱుంగునకు నరిగె. 149

వ. రాజనందనుండును గంధర్వగోచరుండై కొంతవడి దిగ్భ్రమ మందియుఁ జెలిమికత్తెయునికిం దెలివొంది కన్యావృత్తాంతంబు నెఱుంగం గోర నాచెలి యిటు పలుకు. 150

—♦ కుండల మదాలసావృత్తాంతము గుఱలయాశ్వునకెఱింగించుట. ♦—

క. ఇది పాతాళజగము దు
ర్మదుఁ డగుపాతాళకేతురక్షఃపతి కా
స్పద, మసురేతరులకు యమ
సదన మగు; నతండు చండశాసనుఁ డగుటన్. 151

క. ఈమెలఁతుక విశ్వావసు
నామక గంధర్వరాజనందిని, సుగుణ
శ్రీమతి మదాలసాఖ్య, మ
హామతి విజ్ఞానవతి సుమా! బాల్యాదిన్. 152

శా. తారుణ్యంబున లోకమోహనకళాధారాకృతిన్ మీఱురం
భోరూరత్నము దీని ఫుల్లకుసుమామోదాసవాసారహృ
ద్యారామాంతరకేళిలోల నొకనాఁ డాక్రూరుండీక్షించి మా
యారూపంబునఁ దెచ్చి యిం దునిచెఁ బెండ్లాడంగ నున్నాఁ
డిఁకన్. 153

ఉ. విన్నను గుండె బ్రద్ద లగు; వన్నెలకే వడగొట్టునట్టి యి
క్కన్నియ దంష్ట్రికాక్రకచ కర్కశఘోరముఖుండు నాయసా
భిన్నకళేబరుం డసుర పెండిలి యౌనఁట నేఁటిరేయి న
న్నన్న! వసంతమల్లిక దవానలకీలపరీత యయ్యెనే! 154

మ. గతరాత్రిన్ దితిజుం డొనర్పఁగల యాఘాత్యంపుఁగృత్యంబు
విం
చతిభీతిన్ మతిపోయి యియ్యతివ సౌధాగ్రంబునందుండి సం
పతనంబొంది నశింప నున్నతఱిఁ బ్రేమన్ గామధుగ్ధేను వూ
ర్జితకారుణ్యము మించఁదోఁచి వచియించెన్ వాంఛ రే
కెత్తఁగన్. 155

మ. వలదమ్మా! యిటువంటిసాహసము, లీపాతాళకేతుండు దాఁ
గలనైనన్ బతి కాఁడు నీకు, నిదినిక్కం, బుర్వికిన్ బోవ నీ
ఖిలు నేజిత్వరుఁ డేయు సత్వరము త్వత్కాంతుండు వాఁడే
యగున్
కలుగున్ శ్రేయములున్ జిరాయువును గాంతా! యూఱ
డిల్లంగదే. 156

క. నమ్ము భవత్కళ్యాణది
న మ్మసురకు మరణతిథిగ నవలా! రేపే
యమ్మంగళపర్వదివస
మమ్మా! యని దేర్చి సురభి యరిగెన్ దివికిన్ 157

క. ఉవిద తెలివొంది మరణ
వ్యవసాయ నివృత్త యయ్యె నయ్యా! యింకన్

వివరింతుఁ గరుణాభరితం
బవు నాచరితంబు వినుమి యవహితమతివై. 158

ఉ. ఈయమబోటికత్తె ననియెంచుము 'కుండల' యంద్రునన్ను న
న్నా! యలవింధ్యవంతునకు నాత్మజఁ బుష్కరశాలిభార్య;నా
నాయకుఁడాజిలో మృతిగనంగను శుంభసమాఖ్య దైత్యుచే
నాయన పుణ్యలోకములకై తిరుగాడుదు సర్వతీర్థముల్.

గీ. పత్యహము దివ్యగతిని తీర్థముల నెల్లఁ
దిరిగి యీచెలిచెలిమికై మరలివత్తు
నటులె వచ్చుచు నేఁటిమధ్యాహ్న మొక్క
యడవి వినఁగంటి నొక్కవృత్తాంత మనఘ. 160

ఆ. పందిరూపు నొంది పాతాళకేతుండు
ఋషుల మిఁగ రాఁగ నేసె నర్ధ
చంద్రసాయకమున జగదేకవీరుఁ డొ
క్కం డటంచు మదిని ముదము గదుర. 161

శా. 'ఆవాక్యామృతమీవెలందిచెవిఁ బోయన్ గల్గుచో,హృద్గతం
బై విస్ఫారితతాప మార్చి పరిశుష్యత్ప్రాణసంజీవనం
బై వేడ్కల్ గురియించు, నంచుఁ ద్వరఁ డాయన్ వచ్చుచుం
డంగ నీ
వేవో పల్కితి, వానుడుల్ మదికి రానేరావు చూడన్ నినున్

క. ఆవేగమ్మున సంతో
షావేగమ్మున నసంఖ్య మగుసోపనముల్
మై వణఁక నెక్కి హర్మ్యము
లో వేడ్కం జొచ్చి యట విలోకింతుఁగదా. 163

సీ. చెలియఁ గనఁబడ, దెలుఁగ త్తి పిలువ నెవ్వ
రేని యాలింతు రేమొ యం చీరెలుంగు
నోడ నందందుఁ బిలువ మాటాడకుండె
వణఁకిపోయితి క్షణ, మగపడదె యనుచు. 164

ఉ. అంతట నాకు నేన హృదయంబున ధైర్యము నొంది, సౌధభూ
మ్యంతరముల్ గనుంగొనుచు నాత్రముతోఁ జని, గాజుటో
వరిన్
గాంత గవాక్షమార్గగమనప్రవణేక్షణఁ గాంచి నెమ్మదిన్
సంతసమొంది పొంతకుఁజనన్ ననుఁ జూడనెచూడ; దేమనన్

క. అఱచేత వెన్ను చఱవఁగఁ
దెఱవ యెఱుఁగ కుంట కేమి? తెక తెక మనుమై
జుఱుకు మని కేలు, పులకలఁ
గిఱికొనుచిఱుచెమటఁ జెమ్మగిలి డిగఁజాఱెన్. 166

సీ. ఎట్టకేలకు నారాక యెఱిఁగి తిరిగి
చూచి సిగ్గునఁ దలవంచి చూపులందు
దైన్యము నురోజయుగపతత్కజ్జలాసి
తాశ్రుకణములుఁ దులకింప ననియె నిట్లు. 167

ఉ. 'అక్కరో! దైవదుర్లలిత మాఱద, కామగవీవరంబునే
మిక్కిలి నమ్మియుండ బలిమిన్ బెడదోవకుఁద్రిప్పినైచె! నే
చిక్కులఁ జిక్కి దిక్కఱి నశింపఁగ నుంటినొ చూడు'
మంచుఁ దాఁ
గ్రిక్కన జాలమున్ గదియఁగాఁ ననుఁ దాఁచుచు నిన్నుఁ
జూపుచున్. 168

మ. మగువా ! చూచితె యాప్రఫుల్లతరుణామ్ర క్షోణిజచ్ఛా
యసో
యగపుంతా వగుమోహనాంగు ? నతఁడే మచ్చిత్తవిత్తంబుఁ
చూ
అగొ నెఁ ఖేచరభూచరోరగ కుమారశ్రేణిలో వీని కీ
డగునాసేచనికాంగుఁ డొక్కఁడు గలండా నిక్కముఁ
జెప్పుమా. 169

ఉ. కాంతరో ! సుందరత్వపరకాష్ఠకు నెక్కినకోడెకాండ్రలోఁ
గంతువసంతులన్ వినుటెగాని, జయంతు నెఱుంగమా?నిశా
కాంతుని గాంచమా? ధనదుగాదిలిబిడ్డని జూడమా? తనూ
కాంతిని వీనిమించుటకుఁ గా; దుపమించుటకుఁ వలంతులే?

కం. ఇంతటిచారువపుః
శ్రీమంతు నుడిగి సురభిసూక్తి మత్తాసురకా
లాంతకుఁ డని వేల్పొకనికిఁ
గాంత నగుచు నెట్టుల బ్రదుకఁగలనో లలనా? 171

సీ. జనకపాదుల యంకమున నెక్కి యాడుచు
నేకొన్నినాళ్లుంటినో కదమ్మ
బ్రిదికియుండియు లేనిపగిది నైతిఁ గదమ్మ
కన్నమ్మ కడుపుశోకమునఁ బొగుల
మాయసౌందర్యసంపద నా కిదేలమ్మ
కఱకురక్కసికి నగ్గమ్మునర్చె
నాప్తబాంధవ దవీయసి నైతినిగదమ్మ
యీరహోవాస మిం కెట్లుతప్పు?

నకట ! వలచినపతిఁ జేతులార విడిచి
సురభివరలబ్ధపతికిఁ గాఁపురముసేయు
దొసఁగు విధి వ్రాసె నమ్మ నెన్నొసఁట నాకు
నెవరి నే మందు ? నాకు ది క్కేది ముందు? 172

చ. అని భరియింపరానివ్యసనానలకీలకలాప ముస్సు రం
చనుశ్వసితంబులన్ గెరల, నందపువాతెఱ కంది పేటు లె
త్త నిదురఁ గూరినట్టుల నధస్స్థలి మూర్ఛిలికూలుచుండఁ జ
య్యన నిరుగేలఁ బట్టి శయనాధిశయాన నొనర్చి చెచ్చెరన్.

క. మెల్లగఁ గౌఁగిటఁ బొదిఁగియుఁ
జల్లఁగ ఘనసారగంధసారమ్ములఁ బైఁ
జల్లియు నౌశీరవ్యజ
నోల్లస దతిశీతవాత మొలయ విసరియున్. 174

ఆ. ఫలము గాన లేక చలియించి పలవించు
చబల కుసుమకోమలాంగి యేమి
యగునో యని చికిత్సకై వెజ్జు నరయ రా
నీవు కంటఁ బడితి దేవుఁ డట్లు. 175

చ. అడిగినమాత్ర వె న్దివియ కంగనపాలిటి కశ్వినీకుమా
రుఁడ వయి తోఁచి వాక్సుధలఁ బ్రోచిననీపదసేవ యెన్ని నా
ళ్లుడుగక మావయస్య యను వొప్ప నొనర్పఁ దొఱంగు నీఋణం
బుడుగర లేమి యీఁగల మయో! బ్రదు కిట్టు లయోమయంబుగాన్. 176

శా. నీవృత్తాంతమశేషముం దెలిపి, సందేహంబులం బాపి, యీ
తీవంబోణికి దిక్కుసూపి, హృదయార్తిం మాపి, పుణ్యంబునం
బోవే; దైవమతెచ్చె నిన్నని ముదంబున్ గందు, మీపూరకా
రావాసంబు దొలంప కున్న వృథసుమ్మీ నీశ్రమం బింత
యుం. 177

క. సుర గరుడ కింపురుష కిం
నర చారణ సిద్ధసాధ్య నాయకులం దొ
క్కరుఁ డగుదు; వరయ నరులం
దరయం దరహూనె యింత యంద మ్మెందుం? 178

క. అని పలుకుకుండలకు ని
ట్లనె నృపతిసుతుండు చేడియా! శత్రుజిదా
ఖ్యను మించుధరాపరివృఢు
తనయుండ ఋతధ్వజాభిధానమువాఁడం. 179

ఉ. అంతియ కాని నీపలికినట్టిసురోరగ ఖేచరాదులం
దింతి! యెవండఁ గా, నుడుగుమీ మది సందియ, మింక
దేవతా
సంతతి నాకుఁ బూజ్య లనిశంబు; తదీయదయావిశేషసం
క్రాంత నిరంతరాయజయరాజివిరాజితకీర్తిఁ గానొకో. 180

వ. అదియట్లుండె.

ఆ. జనకునాన మూనిజనులఁ గావఁగ గాల
వాశ్రమమున నుండ నసుర యొకఁడు
పంది యగుచుఁ గంటఁ బడ నర్ధచంద్రేషు
వంది యేయ గాయ మొంది పఱచె. 181

మ. అనుచుఁ రాజసుతుండు సెప్పునిజవృత్తాంతంబునన్ దైత్యునే
సినశూరుండ నటన్నప ల్కుమృతవృష్టిఁ మించి విన్పింప జ
ల్లన మేనుల్లము పల్లవింపఁ దెరచాటై యున్నయన్నాతియా
తని గాంచెఁ బ్రితిసీరఁ ద్రోసి వదనార్థం బొయ్యనఁ గాంచె
రాఁ. 182

చ. మది శతకోటిశంప లోకమారు తళుక్కనె, నింద్రచాపముల్
పదులును వేలు చూపులను బర్వెఁ, దనూలత నారుమళ్లసం
పదగనెఁ,జన్నుదోయి దెరమాటున నూర్పులపుట్టలయ్యె, నా
సుదతిస్వరూపమిట్లు లతిచోద్యముగాఁ బరిణామము గనెఁ

గీ. కడఁక నునుసిగ్గపాంగవీక్షల మరల్చి
మగువఁ దెరఁ జొన్పుటయు రాకుమారుఁ డల్ల
లాడిపోయెడిమది నెట్లొ కూడఁగట్టి
కొని ప్రసంగానశేషమ్ము వినిచె నిట్లు. 184

వ. మగువా ! యట్లు పఱచుభూదారంబు వెంబడిఁ దురగారూ
ఢుఁడనై నేను బహుయోజనంబు లనుధావింప నయ్యది
యొక్కెడ భూవివరంబునఁ డిగ్గఁబాఱ నేనును దురంగంబు
తో నందుఁ జొచ్చి, యందుఁ బందిం గానఁ జాలక కా
ర్కొన్నయిర్లం బడి త్రోవ గానక కలగుండుపడియు దిట
వూని యెట్లో నిర్జనం బగు నిష్పురంబుం జేరి నిన్నుం గాంచి
పలుకరింతుఁ గాదె ? మీఁదియుదంతంబు నీ కవగతంబకదా
యనుటయు. 185

ఉ. కుండల పొంగిపోయి చెలికోర్కులు పండినవంచుఁ జెచ్చెరన్
గాండపటంబుద్రోసికొని కామినిఁగౌఁగిటఁ గూర్చియక్క! వే

ఖ్యాంగ దగునమ్మ యాసురభిసూక్తికి, నాతపముల్ వ్రతంబు
లున్
బండిన వంచుఁ బల్కె వరవర్ణిని సమ్మదముగ్ధచిత్తయై. 186

వ. దితిజునిమాయయా ? యిది మతిభ్రమమా ? కలయా ?
యటంచుఁ గొం
తతడవు చేష్ట దక్కి లలనాతిలకం బపరంజిబొమ్మయా
కృతిఁ గనుపట్టెఁ గాని చనుఁగ్రేవల గగ్గురుపాటుతోఁ దరం
గితశిశిరాశ్రుపూర మెఱఁగించె దదాంతరవృత్తిమర్మముల్

క. అత్తఱిఁ గుండల తెర యు
వ్వెత్తుగ నెత్తంగఁ గినుపు భీతియుఁ దిప్పయున్
గుత్తుకబంటిగఁ బైకొన
బిత్తఱి తత్తఱము నొంది వెనువెనుకకుఁ బోన్. 188

చ. కదలనిచూపు లందొకవికారపురాగము రేఁగి యాఁగి నె
మ్మది నెవియేని చిత్రముల మాటికి సృష్టియొనర్పఁగా రసా
స్పదమయి లోకమంతయు నవంబుగఁదోఁచె విలాసినీ శుభా
స్పదమగు రూపమున్ గనినపాటున రాజకుమారుదృష్టికిన్.

ఉ. నవ్వఁగఁ జూచుకాంతరదనంబులు మల్లెలఁజల్ల జల్లునన్
జివ్వునఁ నొక్కవడ్డనునుఁ జెక్కులు క్రొత్తగులాబిపువ్వులన్
రువ్వఁగ విప్పవాఱిన కనుంగవ యుత్పలపంక్తిఁ జిమ్మ న
వ్వువ్విలుకాని ముద్దునుసుముల్కలు గాఁడెఁ గుమారు
నాత్మలో. 189

వ. అయ్యవసరంబున.

చ. అరయు ముఖంబు వంచియ కటాక్షనిరీక్షలఁ జల్లఁగా మనో
హారు నొకవంక; నొక్కదరి హాస్యమొనర్చు వయస్యయాస్యముఁ
జూచుచుఁ జూచు; మాటువడఁ జూచు మృగాక్షి, ధరిత్రిఁ బడెవా
శ్చర మఱు మిట్టిమిట్టిపడు చంచలదృక్కుల నెల్లదిక్కులన్

సీ. ఏటికే మందాక్ష మిన్నినా ళ్లిందేఁగేఁ?
జలపాది యయ్యెనే సమయమునకుఁ
గంప మొందుల కే తపింపవే? యిమ్మనో
జ్ఞాకారు కే ల్వట్ట ననిమేష
మేల వైవర్ణ్య మిం దేమి క్రొత్తలె? ప్రియుల్
ప్రియులకు హృదయ మర్పించు టనదె ?
గామ ధేనూక్తి మోఘం బౌనె? యూడఁ బో
యినతీర్థమే యెదు రేఁగుదెంచె
ననుచుఁ జెలి కేలువట్టి ధైర్యంబు గొలుప
సహజలజ్జాలసత్వభీసంభ్రమములు
వాయ లేక ప్రత్యుత్తరం బీయ లేక
గండరుపువోలె బాల నిల్చుండె నంత. 191

గీ. అతిథి నిను వెదకికొంచు గృహంబు చేర
నేల యాతిథ్యమొసఁగ కి ట్లీడఁబోవ
ర మ్మని వయస్య గొనినకరమ్ము విడక
తిగిచి రాసుతుకడకుఁ దోడ్తెచ్చి నగుచు. 192

ఉ. 'భూతలనాథ! మా చెలియ పూర్తిగ నమ్మకయుండెఁ జూ
మనో
జాత సురాగ భీతిఁ, బెలుచన్ దొలఁగింతు నటంచుఁ జేతిలోఁ
జేతిని వైచి చెప్పు; మటు సిగ్గిలుదే మగవాఁడ వయ్యు' నం
చాతరుణీకరం బతనిహస్తముతోఁ గదియించి యి ట్లనున్.

క. సురభి నుడివినమహాత్ముఁడ
వరయఁగ నీ వొట నిమ్మృగాక్షి మనం బె
ట్లొరుఁ గోరు? నీవు గాకెవఁ
డటిమినపాతాళకేతు నమ్మున నేయున్. 194

క. దైవబల మిటు ఘటించెం
గావున రవి దీప్తి, చంద్రుఁ గాంతి, గుణశ్రీ
సేవధి భూతి యొనసిన
ట్లీవెలఁదుక నిన్ను నెనయ-నెనయము శుభముల్. 195

—♦ మదాలసా కువలయాశ్వుల వివాహము ♦—

గీ. ఇపుడ యీాయమపితృపురోహితునిఁ దెత్తు
నగ్నిసాక్షికముగ వివాహమున నీమె
పాణి గ్రహియించి యెలమి నీపట్టనమున
కరిగి నిత్యాభ్యుదయముల నందుమయ్య. 196

చ. అనవుడు మందహాసరుచిరాననుఁడై నృపసూనుఁ డట్ల కా
కని తలయూఁపఁ, గుండల నిజాత్మఁదలంచుకొనన్ మదాలసా
జనకపురోధ తుంబురుఁడు సన్నిధిసేసి విధిప్రకార మ
గ్నిని బ్రిణయించి మాంగళికకృత్యపురస్సర మందు వేల్పు
చున్. 197

క. ముదమునఁ 'దదేవలగ్నం
సుదిన' మ్మనునప్పురోధసునినుడిబడి న
య్యాది సుముహూర్తం బై
కుదుర నృపతికొడుకు పెండ్లికొడుకై యమరెన్. 198

క. తరుణి మదాలస పాణిం
బరిగ్రహించెను వినూతనస్పర్శసుఖాం
కురితపరస్పరచేతః
స్ఫురణముగా సురలు గురియఁ బూవులవానల్. 199

ఆ. మఱి గృహీతమైనకరము గృహీతహా
కరము నొప్పె ఘుర్మకంకణాంచి
తమ్ము లగుచుఁ గంకణమ్ములు దొల్తఁ దా
ల్చినగృహిత్వదీక్ష యినుమడింప. 200

ఉ. దాత్రు గృహీంత్ర ధర్మములు దాన వహించుటఁ దుంబురుండు మున్
దాతగనై త్రివర్గము నిదంసహాచ ర్యనతిక్రమంబుగాఁ
బ్రీతిఁ భజింపు మన్నఁ బృథివీవరసూనుఁడు నగ్నిసాక్షిగా
'నాతిచరామి' యంచుఁ బ్రతిన న్బచరించెఁ దదర్థవేత్రుతన్

సీ. అట్టు లయ్యిర్వురకు వివాహం బొనర్చి
తుంబురుం డేఁగె స్వతపోవనంబునకును
గుండలయు గుండెబరువు డిగ్గుటను దీర్ఘ
సేవకై యేఁగఁ గోరి నెచ్చెలిని జేరి. 202

క. కృతకృత్యరాల వైతివి
శతపత్రిదళాక్షి ! నీయసాధారణను

వ్రతముల పరిపాకమ్మై
పతి యనుపమ సుగుణశాలి పాలింపంగ దే. 203

సీ. అత్తమామలసపర్యల నేమఱక యింత,
తలలోనినాల్కచందమున మెలఁగు
మాఁడుబిడ్డలకు సైదోడవై యెలమిఁ బూ
సలలోనిదారమ్మువలెఁ జరింపు
మతిథివర్గముల కిష్టార్థప్రదాత్రివై
కన్నతల్లియ యనం గనుతి కెక్క
మధినాథు నానుకూల్యముఁ గాంచి పాలఁ జ
ల్లినసీ రటు లభిన్నతను దలిర్పు
జ్ఞానరత్నాకరం బనుఖ్యాతి వీర
మాతవై రాజమాతవై పూతచరిత
భూతలము పావన మొనర్పు మాతతాయు
రఖిలసుఖసంపదాఢ్యవై యలరుమమ్మ. 204

క. అనుచు మదాలస కేవో
తనియక చక్కట్లు శతవిధంబులఁ బ్రేమం
బునఁ జెప్పి చెప్పి నృపసుతుఁ
గని నతయై యిట్లు వినయగరిమం బలుకున్. 205

శా. ధర్మాధర్మవిదుండ వుత్తమకులోత్పన్నుండ వంచత్కలా
మర్మజ్ఞుండవు నీకు బోధ మొనరింపన్ బ్రాజ్ఞులే జంక నీ
నర్మాజీవలు కాంత లోపుమరె యైనన్ బోటిపైఁ గల్గునా
కూర్మిన్ సుద్దులు మీకునిర్వురకు వాకుత్తున్ గుమారాధిపా!

క. భరించువాఁడు భర్తయు
భరియింపందగినమగున భార్యయు నగు సం
చెఱఁగి యవిపన్న మగుగతి
భరియింపగ వలయుఁ బత్నిఁ బతి యత్నమునన్. 207

క. దారానుకూలతనె పతి
కారూఢిఁ ద్రివర్గసిద్ధి యగుఁ బాణిగృహీ
తీరహితున కడుగంటక
మూరునె ధర్మార్థకామముల నొకటేనిన్. 208

చ. పతి నెడఁ బాసినట్టిపతివత్నికి ధర్మము నర్థకామముల్
సతి నెడఁబాయుభర్త కటు సర్వము వ్యర్థమ యంచెఱింగి దం
పతులు పరస్పరాశ్రియ సమార్జిత తత్పురుషార్థ లబ్ధ సం
తతసుకృతాత్తమోదరస తన్మయులై విలసిల్లు టొప్పగున్.

గీ. అనుచు దాంపత్యధర్మంబు లాల్మగలకుఁ
బలికి యాయుర్యశస్సుత వైభవాదు
లంద దీవించి కుండల యరిగె దివ్య
గతిఁ దపము సల్పి తనపతిఁ గలియుకోర్కి. 210

వ. అని జడుండు మదాలసాపాణిగ్రహణంబు చెప్ప జనకుండగు
భార్గవుం డారాజు మదాలసతోనెట్లునిజపురికినరిగెననుటయు.

ఆశ్వాసాంతము.

శా. నిష్కాపట్యమనస్సరోరుహుఁడు క్షోణీదేవదేవార్హణా
విష్కారాచ్ఛయశఃప్రసూనసురభిప్రేయోఖిలాశుండు, శో

చిష్కేశప్రతిమప్రతాపవిజితాశేషప్రతిస్పర్ధిదు
ర్నిష్కర్ష్యుండును రంగమాహ్వాయసతీరత్నార్పితాంతర్యుఁ
డుఁ. 212

క. పాత్రాపాత్రవివేచన
పాత్రవితీర్ణప్రభావభాజనుఁడు సుధీ
స్తోత్రార్హోత్తమశీలప
విత్రితజగతీతలుండు విమలయశుండుఁ. 213

మాలినీవృ. ధరణీతలవతీర్ణోద్దగ్దిశానాఘుఁ డుర్వీ
భరణనిపుణమేధార్వాక్సురేజ్యుండు నేనో
హరణకరణదక్షప్రత్యక్షసేవారతుండుఁ
జరణపతితవిద్విట్చక్రుఁ డొప్పారు నెంతేఁ. 214

గద్యము. ఇది శ్రీగురుకరుణాసమాసాదితకవిత్వ 'కవితాభూషణ, విద్వత్కవిశేఖర' వెంపరాల సూర్యనారాయణ నామధేయ ప్రణీతం బయిన 'మదాలసావిలాసంబునఁ' బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమద్భాస్కర పూజా
సామాన్యమహత్త్వ లబ్ధ సతతోదయుఁ డౌ
శ్రీమంతుఁడు శ్రీకారో
ద్దాముఁడు శ్రీసత్తిరాజు ధర వర్ధిల్లున్. 1

వ. జ్ఞాననిధి యగుజడుండు జనకుఁ డగుభార్గవున కిట్లను, నట్లు మదాలసాకువలయాశ్వులం బరిణయ శ్రీభాసమానుల నొనర్చి తుంబురుండు నిర్గమించుడుం గుండలయు యథేష్టం బరిగెనని చెప్పితినిగదా! జనకా! తదుపరివృత్తాంతం బాలింపుము.

కువలయాశ్వుఁడు పాతాళకేతుని జంపుట

ఉ. అంత ఋతధ్వజుండును మదాలసతోఁ దురగంబు నెక్కి య
త్యంతధృతిన్ రసాతల మతందరితె వెల్వడుచుండ, దైత్యులం
తంతన చూచి యేచి యహహా! మన యేలిక దెచ్చికొన్నసీ
మంతిని గొంచు నొక్కనరమాత్రుఁడు పోయెడి నంచు
నార్చుచున్. 3

ఉ. పట్టుఁడు కొట్టుకొట్టుఁ డని పర్వుల నాజగజెట్టి ముట్టుచున్
బట్టిస ఖడ్గ కుంత శర పాశ గదాద్యమితాయుధంబులన్
గొట్టుచుఁ గొంద అడ్డుకొనఁ గొందఱు తొందర మీఱఁగా
జగా
జెట్టి దితిపుత్రిసూతిఁ గని చెప్పిరి యప్పటిముప్పు చొప్పడన్. 4

చ. అది విని క్రోధరక్తనయనాంచలసీమల విస్ఫులింగముల్
సెదరఁగఁ జూచుచున్ సకలసేనలఁ జీరు చుదాయుధంబులై
గొదకొని "పొండ"టంచుఁ బురికొల్పుచు దైత్యుఁడు వర్మ కార్ముక
ప్రదర నిషంగధారి యయి క్రన్నన మార్కొనె నన్నృపాత్మజున్. 5

సీ. ఎటు వోదు నిలునిలుమీ యంచు వెనుకొంచు
ముసలగదాదుల విసరువారు
కదల నిత్తుమె యొక్కపదమాత్రమే నంచుఁ
గినిసి యంపలఁ బ్రయోగించువారు
మానినీచోర ! చంపక నిన్ను విడ మంచు
శితశూలతతుల వర్షించువారు
నరమాంససంతర్పణ మ్మబ్బె నేఁ డని
పృథుఖడ్గములఁ గాఁడ నేయువారు
నగుచు యోధులు క్రుద్ధులై యఖిలదిశలఁ
గనుఁదురీఁగలు రేఁగినగతిని గవియ
విడుతో గంధర్వసుత ? మేను విడుతో ? యనుచు
వెనుకఁ బాతాళకేతుండు మొనసి దాఁకె. 6

శా. ఆరాతిన్ ద్రిదశారిసైనికులు శస్త్రాస్త్రప్రవృష్టిన్ దనున్
గారాకూర మొనర్ప; లేనగవునల్కన్ జిమ్ము నెమ్మోముతో
నారాటూన్నతి గుణధ్వనుల్ సెలఁగ శాతామోఘనానా మహా
నారాచంబుల నొక్కవ్రేల్మిడిన ఛిన్నాభిన్నముల్ జేయుచున్

ఆ. దానవప్రయుక్త దారుణద్రుఘణ కుం
తాసి పరశు తోమరాదిశస్త్ర
ఖండతతిఁ దదీయమండనధూళిఁ బా
తాళ మెల్లఁ గప్పి తనివిసనక. 8

చ. తలఁచినచోట రివ్వున నదాటుగ దాఁటు హయంబునెక్కి వే
వెలుఁగటు తేజరిల్లు, చరిపీరు లులూకములై తొలంగి పో
నలికులవేణి వేఁగనుల నారసికొంచును సాంయుగీనతా
కలనము వేలుపుల్ పొగడఁగా విహరించెఁ గుమారుఁడాజిలో

మ. వడి నొక్కమ్మడి ముట్టి కార్ముకకళావైశారదీసార మే
ర్పడఁ జూపన్ దలపోసియున్ జెలి భయభ్రాంతాత్మ యూ
నేమొ? యం
చెడఁ జింతించి 'సవాహనాయుధబలాన్వితంబు పాతాళకే
తుఁడు భస్మం బగుఁగాక' యంచు ధనువందు౯ గూర్చెఁ
ద్వాష్ట్రాస్త్రము౯. 10

శా. కంపించె౯ ధరణీతలంబు సహరిత్కం,బంబరం బూఁగె, నై
లింపశ్రేణి వణంకె, నింకె జలధుల్, దిగ్దంతు లల్లాడె, ఘో
షింపం జొచ్చెను జంతుసంతతు, లిలాభృత్వ్రాతి సింగాణిసం
ధింపన్ ద్వాష్ట్రమహాస్త్రమున్ దదుదితాగ్నిజ్వాలమాలా
హతి౯. 11

సీ. రథదారవాయుధప్రతతు లభ్రంలిహ
పవనధూతక్షారపటలి గాఁగ
దంతావళాశ్వాశ్వతరపంక్తి యొండొండు
రహించెడి భస్మమై రాశివడఁగ

రత్నసువర్ణదుర్వర్ణభూషాశ్రేణి
రవిలి ద్రవం బయి నివురుగాఁగ
పటపటధ్వనులఁ గపాలాస్థిరదనాళి
తూర్ణంబ చూర్ణమై ధూళి రేఁగఁ
గాలి బూడిదయయ్యెఁ బాతాళకేతుఁ
డనవశేషముగా స్వసైన్యంబుతోడఁ
బార్థివకుమార ముక్త తత్త్వాష్ట్రబాణ
జనిత జాజ్వల్యమాన కృశానుధాటి. 12

ఆ. కపిలతాపసేంద్రు విపులకోపాగ్నిచేఁ
గ్రాఁగి భస్మమైనసాగరులటు
భస్మరాసు లయ్యెఁ బాతాళకేతుఁ డా
దిగ సురారు లెల్లఁ ద్రిక్కుకుండ. 13

సీ. అపుడు జయలక్ష్మితోడ నర్ధాంగిలక్ష్మి
తోడఁ గూడి కుమారుఁ డామ్రేడితప్ర
భాయుతుం డౌచుఁ గువలయాశ్వంబు నెక్కి
యతలనిర్గంతయై వచ్చెఁ గుతలమునకు. 14

మదాలసాసహితంబుగ గాలవునియాశ్రమంబునకుఁ గువలయాశ్వుఁడు వచ్చుట

చ. క్రమగతిఁ గాలవాశ్రమము గానఁగరాఁ దురగంబు నంతదూ
రమునన డిగ్గి భార్యకుఁ గరం బవలంబ మొసంగి డించి సం
భ్రమము వినీతియున్ వెలయఁ, బాదగతిన్ జని, యానిపాదప
ద్మములను వ్రాలి మ్రొక్కెఁ బ్రమదంబున నమ్మునియున్
దటాలునన్. 15

గీ. తనకుశాసనమునకు నుద్దవిడిఁ దిగిచి
గాఢపరిరంభణమ్మున గారవించి
దీవనలు సల్పి మానుషీభావ మూని
వచ్చుజయలక్ష్మిఁ బోలునవ్వనితఁ గాంచి. 16

శా. వత్సా! నీ వసహాయశూరుఁడవె కావచ్చున్ 'సురారాతిమా
యోత్సేకంబున నేమి సేసెనొకదా యొంటిన్ జనెన్ రాట్సుతుం
డుత్సాహంబున' నంచుఁ గొందలముతో నుండన్ సమీపింతు వి
ద్యుత్సామ్యాంగిని దీనిఁ జేకొనుచు మత్ప్రఖ్యాతి రేకంబునన్.

చ. ఎవ్వతె తండ్రి యీసరసిజేక్షణ? యెక్కడఁ జిక్కె? రక్కసుం
డెవ్వలనన్ దొలంగె? వధియించితివో? బెదరించి యేని దా
దవ్వుగఁ దోలి వత్తొ? విశదంబుగఁ జెప్పు మనన్ ఋతధ్వజుం
డవ్వశినేతకున్ దమయుదంతము సాంతము సెప్పనయ్యెడన్.

చ. అడఁకువ సిగ్గు దొట్రిల మదాలస మౌనిపదాబ్జధూళిఁ గ్రొ
మ్ముడిఁ బడఁ జాగి మ్రొక్క మునిపుంగవుఁ డర్మిలిఁ బెక్కు దీవనల్
నొడువుచు నీకతనంబున మనుష్యజగంబు పవిత్రమయ్యెఁ జూ
పడతుక యోగిమాత వయి భాసిలుమా పరమార్థవేత్త్రివై

వ. అని దీవించి కువలయాశ్వుం గాంచి యిట్లను.

మ. పరపీడాకరుఁ బాపవర్తను వధింపన్ —సాధుసంచారత
త్పర శోకాపనుదోపకార మొనరింపన్—విప్రుఁడై నీకుఁ జే

కుఱుపుణ్యంబులపంట యేకద యిటుల్ కూర్చెన్ ద్రిలోకై
కసుం
దరి నీ వీరపతివ్రతన్ దెలియు మన్నా! కర్మవై చిత్ర్యముల్

సీ. మునిరక్షకై దానవుని జంపు బీభత్స
కృత్యమ్మునకుఁ గాద యేఁగుదెంతు
ఘోణి యాదితిజు వెన్కొని తమోనీరంధ్ర
బిలమునఁ బ్రాణార్తిఁ గలఁగఁబడవొ
బిలము వెల్వడఁ బోవఁ జెలియ దక్కదె జగ
న్మోహనాకారమ్ము మూరిఁబోవ
వెనువెంట వైరశుద్ధిని గాంతుఁగాదె ర
క్కసుల రౌద్రమ్మునఁ గసిమసంగి

యిప్పు డీస్వయంవరతోడ నేఁగుదెంచి
నాకనుంగవ కిటు విందొనర్తు వదిర!
యేటి కరుదెంతు? తుదిఫల మేమి యుబ్బెఁ
గర్మవైచిత్రి యిట్టిదిగా నెఱుంగు. 21

మ. అని కర్మంబు తెఱంగు సెప్పి-మదమోఘాశీర్వచశ్శక్తి సం
దన సంపత్పురుషాయు షానుపమవిద్యా భూరిసామ్రాజ్యరం
జనముల్ సేకుఱ మీరు దంపతివిలాసప్రథతన్ విశ్వమం
దున దృష్టాంతములై కొనుండు సతతాన్యోన్యానపాయిత్వ
ముల్. 22

క. అంచుఁ బ్రియ మార ముని దీ
వించి యనుప వెలఁదితోడ వెస హరి నధిరో

హించి నిజపురవరంబు గ
మించెఁ గుమారుఁడు జనుల్ సమీపించి కనఁగ. 23

—♦ కువలయాశ్వుండు పురమునకు వచ్చుట ♦—

గీ. మదను గెల్చి తదీయసామ్రాజ్యలక్ష్మి
నాచికొని వచ్చెనో యన రాచపట్టి
నగరివీథుల నయ్యేలనాగఁ గూడి
రాఁ గని పురీజనంబు వెఱంగుపడుచు. 24

శా. ఈలజ్జావతి, యీనవీనచపలాహృద్యాంగి, యీ యౌవన
శ్రీ లీలాస్పద, యీసుధాంబుధిచలోర్మిస్ఫూర్జమందస్మిత
వ్యాలోలేక్షణ, యీపరిప్లుల్లదరవిందానందకృత్పాణి, యీ
నాళీకానన, మాకుమారనృపపుణ్యస్ఫూర్తిగా కింతియే. 25

సీ. అది చంద్రబింబమే యగు వెన్నెల తొలంకె
మీఁద నీలాంబుదోర్మిక లెసంగె
నవి పరిఫుల్లావదాతాంభోజములె యగు
గండుఁదుమ్మెద లందుఁ గదలుచుండె
నది శంఖమే యగు నాతిరేఖలు పరిక
మావాప్తకార్శ్య మయ్యేదె తనర్చె
నవి రథాంగమ్ములే యగు మీఁదినునుచేల
నెగఁజిమ్ముకొని జంట నెగయఁజూచు

గీ. నవె కుసుమమాల. లదియె మి, న్నవియ సైక
తము, లవె యనంటు, లవియ పొందమ్ము, లనుచు
నమ్మదాలసమానోజ్ఞకమ్ము గాంచి
పొగడి రప్పౌరజనులు గుంపులుగఁ గూడి. 26

గీ. ఇటు ద్వితీయాద్వితీయుఁడై యేఁగుదెంచు
నందనునిరాక వించు నానంద మొంది
మాంగళికవాద్యములతో నమాత్యభృత్య
సహితుఁ డౌచు నెదు ర్వచ్చె జనవిభుండు. 27

వ. అంత నాఋతధ్వజుండు సకళత్రంబుగాఁ గువలయాశ్వంబు నవరోహించి వృద్ధానుపూర్వకంబుగా గురుజనంబులకు వందనం బాచరించి, వారలయాశీ రాలింగన దరహాసపరిహాస కుశలానుయోగంబుల నలరి, వివిధమంగళ మహావాద్యధ్వనుల దిక్కులు పిక్కటిల్ల నాస్థానమండపమ్ము దరియం జొచ్చి నిజవృత్తాంతశ్రవణకుతూహలచిత్తు లగుయావజ్జనంబులు వినఁ దనచరిత్రమ్ము సాంగోపాంగ మ్మెఱుంగం బల్కం బొంగి శత్రుజిన్నృపపుంగవుండు కొడుకుం గవుఁగిలించుకొని శిరంబు మూర్కొనుచు ని ట్లను. 82

—♦ శత్రుజిత్తు కొడుకుం బ్రశంసించుట ♦—

చ. మునులభయంబుదీఱఁ దితిపుత్రతతిన్ బొరిగొన్నధర్మమూర్తిని నినుఁ గాంచఁ గల్గుటఁ దరించితిఁ; బూర్వులు మత్కులుల్ గడిం
చినయశ మేను సుస్థిరము చేసితి, నప్రతిమప్రతాపపూర్తినిదదుపా త్తకీ ర్తి నొనరించి తహో బహుళీకృతంబుగన్.29

సీ. జనకుఁ డార్జించినధనయశోవీర్యముల్
మలఁప కోమెడువాఁడు మధ్యముండు
తనశక్తిఁ దండ్రికంటెను గడించిన యశో
విత్తాది గల్గువాఁ డుత్తముండు

తండ్రినాఁ డెఱుఁగని ధనవిక్రమాదు ల
  త్యూర్జహావాఁ డుత్తమోత్తముండు
పితార్జిత ఖ్యాతి విత్త శౌర్యములు రూ
  పఱఁ జేయువాఁ డధమాధముండు
తాన ప్రథ కెక్కునాతఁ డుత్తముఁడు, పిత్రుపి
తామహఖ్యాతుఁ డరయ మధ్యముఁడు, తల్లి
చేతఁ దద్బాంధవులచేత ఖ్యాతుఁ డైన
యాతఁ డధముఁ డటందురు నీతివిదులు. 30

గీ. మానిసంతాన పాతాళయాన యాతు
ధానసేనమ్ములను స న్నధఃకరించు
టను నరోత్తముఁ డా, దిట్టనినుఁ గనుటను
ధన్యుఁడను నేనుఁ బుత్రవర్ధనమునందు. 31

గీ. పుట్టుకను మర్త్యజగము, చేపట్టినట్టి
గరితకతన నమర్త్యజగంబు రిపుని
శాతనంబునఁ బాతాళజగము, కీర్తి
చంద్రికల ముంచితివె యొక్కసారి నేఁడు. 32

గీ. అనుచు నృపుఁ డన, సభ్యు లత్యద్భుత ప్ర
మోదముగ్ధాత్ములై సుఖంబుగఁ గుమార !
యిమ్మదాలసఁ గూడి వేనేండ్లు మనుమ
టంచు దీవించి యంచిరి యంతిపురికి. 33

క. రమణీయుతుఁడై శుద్ధాం
తమున జననిఁ గాంచి తత్పదద్వయికిఁ బ్రణా

మము సేసి తత్పరీరం
భమునన్ గోడలును దాను బఱసి రవశతన్. 34

వ. అప్పుడు జననియు శుద్ధాంతవర్తిను లగుము త్తైదువలును నమం
దానందమ్ము నొంది.

క. అవిరతసుఖసంపద గను
మవినాభావమున నిర్వియచ్చరతనయా
పరివరం గూడి పృథుయశో
దరివిణప్తులు సెలఁగ ధర్మతత్పరమతివై. 35

వ. అని యాశీర్వదింపఁ గువలయాశ్వుం డుపలజ్జావనతవదనుండై
యలరారె, మదాలసయు సమ్మదాలసయై యంతిపురంబున
కభినవశోభం గూర్చె మఱియు. 36

ఉ. వేకువ సత్తమామలపవిత్రపదాంబుజపాళికిన్ నమో
వాకము సౌఖశాయనికభావమునన్ బచరించి, దేవతా
నీకము సాటి భర్త కననీయపుభక్తిని మొక్కి కాని యా
కోకిలవాణి యెద్ది గనుగోఁ దలపోయ డొకప్పుడేనియున్. 37

ఉ. నీరరుహాస్య కాల్యకరణీయము లొయ్యనఁ దీర్చి, మై నలం
కారము లెల్లఁ దాల్చి, యలకల్ సరి దువ్వి, లలాటమందుఁగా
శ్మీరతమాలపత్త్రము రచించి, కనుంగవ మిన్కుఁగాటుకన్.
దీఱిచి, చూచులాడు రతిదేవి యనన్ బతిభావసేవధిన్. 38

ఉ. ఐహిక పారలౌకిక విధావసరంబు లెఱింగి యవ్వరా
రోహ దనంత భర్తకు గుణత్వము పూనియుఁ బాదదాసియై
యూహల కందనట్టిపను లోర్మి నొనర్చి యలచ్చు చాత్మలీ
-లాహసితంబునన్ మదిఁ గలంకలు వాయఁ జరించుఁజెంగటన్

శా. శుద్ధాంతవ్యవహారముం జననియుం క్షోణీమహారాజ్యముం
శశ్రద్ధాళుండయి తండ్రియుం గనుచు నుండం బ్రేయసీ విభ్రమా
బద్ధాంతఃకరణప్రవృత్తియయి భూపాలాత్మజన్ముం డనా
విద్ధప్రక్రియ నింద్రభోగముల సేవించుం సదానందుండై. 40

సీ. ధవళాతిమసృణసుధాలిప్త మణిసువ
ర్ణద్విత్రిభూమహర్మ్యములయందు
నవనవోదిత సౌమనసవాసనాసవ
మంజులోద్యాన నికుంజవీథి
నవరత్నమయదరీసువిశాలసానుర
మ్యవాప్రాంశుతరకృతకాద్రులందు
గిరిఝరీసలిలశీకరసముత్తాల్ప శీ
తలిమ లాలితసైకతములయందు
సరసమధుపాన, మృదుగానా, చాటువచన
రచన నర్మానులాప సప్రణయకలహ
లాల నోల్లాస సుమశర కేళి లోల
మతుల విహరింత్రు సతత మప్పతియు సతియు. 41

వ. అట్లమ్మదాలసాకువలయాశ్వులు తృతీయపురుషార్థనిఘ్నమానసులై యిష్టవిహారంబులం గాలమ్ము మధురాతిమధురంబుగం గడపుచుండ నొక్కనాఁడు కుమారునారసి శత్రుజన్మహీరమణుండు సానురాగంబుగ ని ట్లను. 42

—♦ మునులయాశ్రమముల రక్షింపఁ గువలయాశ్వుని దండ్రి నియోగించుట ♦—

శా. అన్నా ! నీవిననట్టిధర్మములు లే, వైనన్ వయోవృద్ధ నౌ
టన్నేఁ జెప్పకతప్ప, దీవునవి వింటన్ దప్ప, దెప్పాట న
చ్చిన్నం బోగతి సర్వధర్మములు రక్షింపన్ విధాత్రుండు రా
జు న్నిర్మించుఁ దదాత్తరక్షమయి ప్రోచున్ ధర్మమప్పార్థివున్

క. అంబుజభవాండములు సత
తంబు నిరాలంబ సురపథంబునఁ గృతసీ
మంబుగ ధరించుటన 'ధ
ర్మ'oబనఁబడుఁ గాన దాని రక్షింపఁ దగున్. 44

క. పంచమహాభూతముల ధ
రించి యథోచితముగాఁ జరించెడు నటు గా
వించెడి యాధర్మము జని
యించునిదానమ్ము శ్రుతిసుమీ యరయంగన్. 45

గీ. అట్టినిగమమ్మునకు దిక్కులై యధీతి
బోధనాచరణైధనములను దాల్చి
లగుట నామునిజనుల నిరంతరంబు
గాచుకొనవలెఁ గన్నిడి రాచవారు. 46

గీ. ప్రజలయాదాయమున షష్ఠభాగ మవని
పాలునకుఁ బాలువడునట్టిపగిది మునులు
సలుపు వివిధతపంబులఫలములందు
షష్ఠభాగంబు వసుమతీజానిఁ జెందు. 47

చ. మునులు కలంగుచో నిగమముల్ చెడు,రూపఱుధర్మ,మంతఁ బె
ల్చునఁ బరమేష్ఠిసృష్టి యఖిలంబును మేరలు మీఱిపోవుఁగా

వ్రున మహీభర్త లోకహితముం దలపోసి మునీంద్రరక్షకై
మనసిడి ధర్మసమ్మతి సమస్తజగంబు భరింపఁగాఁ దగున్. 48

ఉ. కావునఁ దత్త్రియీతను నఖండదయన్ లభియించినట్టి సం
భావిత సర్వలక్షణసమంచిత మానలతేజి నెక్కి భూ
మీవలయంబు నెల్లెడ భ్రమించుచు నిచ్చలు రాక్షసాది బా
ధావిధురంబుగా మునివితానముఁ జూచుచుఁ గాచు
చుండుమా. 49

వ. అని జనకునిచే నాజ్ఞప్తుండై, ఋతధ్వజుండు కువలయాశ్వంబు నెక్కి దివసముఖంబున యావత్కువలయంబునం బరిభ్రమించి మధ్యాహ్నము నిజనివాసంబు సేరి మజ్జన, నిర్జరపూజన, భోజనాదికంబుల నిర్వర్తించుకొని మదాలసా సహాయుండై వాసరావశేషంబును యామినులును క్షణకల్పంబుగఁ నిష్ట విహారంబులఁ బుచ్చుచుండు. 50

చ. అతఁ డనయంబటుల్ కువలయాశ్వము నెక్కి మరుజ్జవంబునన్
క్షితిఁ గలయన్ భ్రమించుచు ఋషిప్రవరాశ్రమపాళులన్
సుర
క్షితముగఁజూచు చొక్కపుడు చేరె ఖరాంశునిదీప్తికిన్ బిపా
సితుఁ డయి శీతలామలరుచిప్రచురాంబు కళిందజానదిన్. 51

—♦ కువలయాశ్వుండు కపటమునిచే వంచితుండగుట ♦—

క. చేరి హయముఁ దానును గడు
పార జలము ద్రావి కువలయాశ్వుఁ డపుడు త
త్తీరమునఁ దపోవన మొకఁ
డారసి వెఱఁగంది డెందమం దిటు లెంచెన్. 52

శా. నిచ్చల్ వచ్చుచుఁ బోవుచుందు నెప్డుఁ బ్రేక్షింప నియ్యాశ్రమం
బిచ్చో; నచ్చెరువయ్యె! నేతపసిదో యీక్షింప కే నెట్లుపో
వచ్చున్, లచ్చిధరామరో క్తిగతమై భద్రాకృతిన్ వెల్గు నం
డిచ్చున్ వారలమెచ్చుదీవనకు నీడే కామధేన్వాదులున్?

ఉ. కాన వినీతవేషమునఁ గ్రచ్చఱ నియ్యుటజంబు చేరి య
స్థానులసేమ మారసి క్రమంబుగఁ బోవుదుఁగాక యంచు భూ
జాని హయంబు డిగ్గి భయసంభ్రమయుక్తత నేఁగి కాంచె ని
ష్ఠానిధియైమఖంబెదియొసల్పుచునున్న మునీందు్రనొక్కనిన్.

వ. కాంచి యంతర్గతంబున.

క. మదిమఱపున నెంతటి త
ప్పిదమొనరిచినాఁడ సిట్టిభీకరనియమా
స్పదు నిమ్ముని నిన్నాళులు
గదిసి విచారింప నితనికష్టసుఖంబుల్. 55

చ. అనుకొనుచున్ ఋషీశ్వరు పదాబ్జములన్ గయి మ్రాలి మ్రొక్కి ని
ల్చిన నృపసూనువంక దయ చిల్కుకటాక్షనిరీక్షఁగాంచి, దీ
వన లొనరించి యర్ఘ్యమును బాద్యము నిచ్చి స్వయంబుగాఁ గుశా
సనమిడి మాని యాధరణిజాని వచించు నిమీలితాక్షుఁడై.

శా. వత్సా! శత్రుజిదాత్మజాతుఁడవుగావా? క్షేమమాయాధరా
భృత్సింహంబున? కన్వహంబును దపస్విశ్రేణిఁ గావంగ యా

వత్సర్వంసహా చుట్టివత్తువె? యహా పాతాళ కేతుఁ జగ
త్కృత్యాసపాత్రు వధించి తీవకద? నీదౌర్శ్యశక్తి కీడున్నదే ? 57

చ. తనయొనరించుదుష్క్రియకుఁ దగ్గఫలంబునువాఁడె పొందె దు
ర్జను నశుభంబుగాక శుభసంపద పొందునె? కంటినిండ ని
ద్రనుగనఁగల్గినారము, దురాత్ముఁడు వాఁడెపుడేఁగుదెంచి చం
పునొ యనుప్రాణభీతిఁ దపముఁ బొనరించుట యెట్లొ
చెప్పుమా 58

క. నీవంటిభవ్యునిల్లా
లై విశ్రుత గాఁదగినమదాలస నాఘో
రావిలమతి పెండ్లాడం
గా వాంఛించెనఁట కన్నుగానక తమిమై. 59

సీ. నవమాలికాలతాంతములమంజరి ధరి
యింప మర్కట ముత్సహించినట్లు
లభినవామృతధార నాస్వదింపఁ దలంచి
నీచుపా మువ్విళులూరు కరణి
సుకుమారమలనియానిలకుమారసమితి నా
సించెడు గంధమూషికమువోలె
ఘుసార గంధిలగంధసారస్థాస
కము గోరుగ్రామసూకరముపగిదిఁ
దరుణిమాకీర్ణ పూర్ణసౌందర్యసౌకు
మార్యసుషమావిశేషసంపన్న భువన
మోహనాకార గంధర్వపుత్రిఁ గోరె
నట్టె మాంసాశి క్రిందు మీఁ దరయకుండ. 60

ఉ. కోరుటమాత్రమే సఖులఁగూడి నెలంతుక పూఁపుదోఁట నిం
పార విహారమున్ సలుపుటారసి వంచనమించఁ గొంచు స్వా
గారము చేర్చి మన్మథవికారము చూపి నికారమొంది యా
క్రూరుఁడు దారుణంబుగ నిరుద్ధ నొనర్చి యపార్థుఁ డయ్యెనే.

క. 'ఆఁడుకోల యెంతవారికిఁ
గూడునె కులనాశనమునకున్ హేతు'వనన్
వాఁ డెటుల దక్కె నీచే
బూడిద గాకుండ సైన్యములతో నాజిన్. 62

ఆ. అనుచుఁ గువలయాశ్వు వెనుకటివృత్తంబు
పూసగ్రుచ్చినట్లు మునుము వెట్టి
పలుక మదిని సంబ్రపడుచు నారాసుతుఁ
డనియె వినయవినమితాంగుఁ డగుచు. 63

క. దేవా! మీసంటి ఋషుల
దీవనలబలంబునన కదే దితిజు మృత్యున్
గావింపఁ గల్గినాఁడ శ
చీవిభు నుఱినట్టిశౌర్యసింధు మదాంధున్. 64

ఆ. అనుచుఁ గనులు విచ్చి యనె ముని వత్స! పా
తాళకేతుతమ్ముఁ డాళకేతు
మఱచినాఁడ వకట! మాపాపమున నేమొ
పలుకఁ దరమె వాఁడు పఱచుపాట్లు. 65

ఉ. నాయొనరింపఁ బూనుసవనంబును ముమ్మఱువమ్మొనర్పఁగా
నేయెడ దిక్కుగాన కిట నేకత మొక్కఁడ నెట్లొ పూర్ణమున్

జేయఁగఁ బూనితిన్ బెదరుచిత్తముతో నెపుడేఁగుదెంచి దై
తేయుఁడు మాయసేసి మఖదీక్షఁ గలంచునొ యంచు
భూవరా ! 66

చ. ఒకతఱి నార్పు నగ్నులు, మఱొక్కపు డధ్వరశాల యెల్లని
ప్పుకలను గప్పు, నొక్కపుడు బూది యొనర్చును సుగ్రుచుస్రు
వాదులన్,
వికల మొనర్చుఁ బాత్ర, లొకవేళను బశ్వవదానముల్ హరిం
చి కలఁచు, నే మనన్ దితిజుచేష్ట లసహ్యము లెట్టివారికిన్.

క. నాపాలిదైవ మిపు డవ
నీపాలక! నిన్నుఁ దెచ్చె నేఁ డొకదినమే
కాపాడ నవభృథం బగు
నాపని యగు నీవునున్ జనన్ వచ్చుఁజుమీ. 68

చ. మఱచితి యాగదక్షిణ సమార్జనసేయుట దుష్టుఁ డొమహా
సురుకతనన్; గుమార! నినుఁజూడ స్ఫురితిన్ దవిలెన్ భవద్గళా
భరణ మొసంగుచోఁ గ్రతువుపారముచేరు, శుభంబునీకుఁజే
కుఱుఁ బృథుకీర్తితో వృథ యగుంగద దక్షిణ లేని యాగ
ముల్. 69

చ. అన ననహాయశౌర్యుఁడు మహాసుకలుండగు నాఋతధ్వజుం
డనయము నాత్మఁబొంగి ధనువంది యధిజ్యముసేసి టంక్రియా.
ఘన మొనరించి నిర్భయముగాఁ గ్రతుపూర్తి నొనర్చు
కొమ్ము కా
తును మఖమున్ నిశాచరుని దున్తుఁ దొలంతుఁ దదంత
రాయమున్. 70

క. ఇదె మణిహారము గొని స
మ్మదమున దక్షిణగ నొసఁగి మఖము సమాప్తం
బొదవించికొను మనుచు నృపుఁ
డెద వ్రేలు సనర్ఘ హార మిడె మునికేలన్. 71

వ. అప్పు డప్పరమహర్షి హర్షంబు నొందుచు నాశీర్వదించి.

ఉ. ఆరయుచుండు మాశ్రమ మిలాధిప! భూప్రజవృష్టికై నదీ
వారి మునింగి యన్వరుణు వైదికవారుణమంత్రపంక్తి నే
పార నభిష్టుతించి సరయుం బరుదెంచెడిదాఁక; నెప్డు నా
క్రూరుఁడు నాసవంబు చెడఁగొట్టఁగఁగన్నిడి యున్నవాఁడుసూ

గీ. అనుచు హారంబు గొనుచు నమ్ముని నృపాల
పుత్రిననుమతి యామునాంబువులఁ జొచ్చి
క్షణముననె వత్తు ననువాఁడు జాముసేపు
చనిన రాఁడాయె సాయాహ్నసమయమాయె. 73

ఉ. శూరుఁడు రాచపట్టి వెనుచూడ కధిజ్యశరాసుఁ డౌచు స
శ్వోరససాదియై శమథనోటజముల్ వలగొం చతంద్రుఁడై
యారయుచుండెఁ బశ్చిమదిశాంగనకై యనురాగ మూని యం
భోరుహమిత్రుఁ డాత్రమునఁ బోవుచు నున్నటు లయ్యె నయ్యెడన్. 74

క. రక్కసుఁడు గానఁబడఁ డే
దిక్కున నని తురగ మెక్కి తిరుగుచు మదిలో
నక్కవలయాశ్వుఁ డాత్రము
దక్కి యొకట నిలిచి యాత్మఁ దలపోసె నిటుల్. 75

మ. తలిదండ్రుల్ ప్రియయున్ విలంబమునకై త్రాసంబు గందేమొ? ని
చ్చలు నీపాటికి నిల్లుసేరి సురపూజాపూర్వ మృష్టాన్నభు
క్తులఁదన్పొంది మదాలసామధురసూక్తుల్ వించునానందడో
లలఁదూఁగాడుదు నేఁటిదుశ్శకునముల్ భావింపభీవుట్టెడున్.

ఉ. సవ్యభుజలోచనము లిటు
లవ్యవధిగ నదరుచున్న వక్కట యితిక
ర్తవ్యత్వవిమూఢతఁ జే
తోవ్యథ వర్ధిల్లఁ దొడఁగె దుర్భర మగుచున్. 77

చ. అలకలు నెన్నొసంట గునియన్ జనుఁగవ్వు దొఱంగ, వాతెఱన్
దొలఁగ విడెంపుజొత్తు, కనుదోయిని నిద్దురమంపు ముంపఁ గు
చ్చెళులు పదంబులన్ దవులఁజెల్వ ప్రభావమునందు సిగ్గుచే
నలయుచుఁబాన్పుడిగ్గు మధురాకృతి నాస్మృతిబింబితంబగున్.

శా. ఆజానేయుము నెక్కనున్నతటి 'నాథా'యంచు నర్ధోక్తిలో
రాజీవాక్షి స్మితద్యుతిన్ సుధలు జాఱన్ గంపమోష్ఠంబునన్
రాజిల్లన్ గనుఁగొంచుఁ బల్కకయ ద్వారప్రాంతసీమన్ మణీ
రాజీ రాజితసాలభంజికక్రియన్ రంజిల్లుటే తోఁచెడున్. 79

క. ఈపాటివిరహమున కిటు
తాపము గనుచుంటి నెట్లు తాళుదురో దీ
ర్ఘాపాయప్రియు లగుజా
యాపతులు వియోగవహ్ని కగ్గం బగుచోన్. 80

చ. అని యిట్లు ప్రేయసీ ప్రణయ మాత్మఁ గరంప జగంబ దెల్లఁ ద
ద్వనజముఖీమయంబుగ వివర్తమునొంద మనుండు ధ్యానతం
తునిబిడసీవనంబున మనోగతఁగాఁ బచరింప లోవెలిన్
వనితయ కానరా; ధరణినాథుఁడు తన్మయుఁడై కలంగుచోన్

క. తటుకున నాముని యామున
తటమున నిలువెల్ల నీరధారలు గాఁగన్
దిటవునఁ దోఁచిన రాసుతుఁ
డటుసని తోడ్తెచ్చి చూపె నాశ్రమ మెల్లన్, 82

ఉ. చూచిమునీంద్రుఁ డానృపతిసూనువచించె 'భవత్సహాయతన్
మాచిరకాలవాంఛలు సమగ్రముగా ఫలియించె, దిగ్జయ
శ్రీ చెలువార దీవనలు సేయుదు, మీపురి కేఁగి మమ్ము నీ
రాచఱికంబునన్ మఱక రమ్మెప్పుడైనను సేమ మారయన్'

క. అని మాట మాటఁ బ్రేమము
దొనఁకఁగ నాశీర్వదించి తోడిఁదోడిఁ జన నెం
చినక న్నెఱింగి త న్న
మ్ముని సెలవిడి యనుప నృపతి మ్రొక్కి వినీతిన్. 84

— కువలయాశ్వుఁడు తనపురంబునకు వచ్చుట —

ఉ. న్యాసము గొన్నయట్టిద్రవిణంబు తదీశిత కప్పగించిన
ట్లాసుగుణుండు గుండెబరువంతయు డింద, హయాధిరూఢుఁడై
వాసరనాథుఁ డస్తగిరిపై నొకజేనెఁడు దాలనుండ, ను
ల్లాసముతోఁ బురంబున కలంతమవేగయుతంబుగాఁ జనున్.

సీ. మది మదాలసకున్నై పొదలునిజానురా
గము మించు సాంధ్యరాగమ్ము గనుచు
దయిత చెంగటికి ముందరఁ బొలుతినయిచ్చ
వలె గూండ్లఁ గరుగుపక్షులను గనుచు
దుర్నిమిత్తము లెంచఁ గోడరెడుతనహృత్త
మముఁ బోలునవతమసమును గనుచు
నభినవంబుగఁ దనయాత్మ దోఁచెడుచింత
లనఁ దోఁచుతారాచయంబు గనుచు
నలసి యూఁకలిదప్పులఁ గలఁగి మనసు
చెదర శరవేగమునఁ బురిఁ జేర నరిగి
పౌరశూన్యత కాశ్చర్యపడుచు హయర
యంబు గుదియించి నృపసూతి యాత్మఁ గలఁగె. 86

ఉ. అక్కట! పాడువాఱెనకొ క్రియఁ బురిశోభ దొఱంగె, వీథియం
దొక్కఁడు తోఁపఁ డేమి కతమో ? యిరుసంజ ధ్వనించు కోటలో
ఢక్కయు మౌన మూనె, నికటంబున కేపరిచారకుండు రాఁ
డెక్కడ నెట్టిసద్దు విన, నేమి యుపద్రవ మయ్యెనో కదా?

కం. తల్లియుఁ దండ్రియుఁ బ్రియము
చెల్లినవా రింతదనుకఁ జేరని నాకై
తల్లడిలి యే మయిరో యని
యుల్లమయో ! పల్లటిల్లుచున్నది పెల్లన్. 88

ఆ. అనుచుఁ గళవళమునఁ జనుచుండఁ గొంద ఱ
డ్డెదురుపడియుఁ బలుక కేఁగుచుండ్రి

కొంద ఱరసి రాచకొడుకు పిశాచమై
వచ్చె ననుచు భీతి విచ్చి చనిరి. 89

క. కనుచీఁకటి నొక రొకరిం
గనక జనము చెదరి సూటిగాఁ గోటవలం
కునకుఁ బఱచుచు నయో! నృప
తనయుం డిదె వచ్చుచుండెఁ దారంగికుఁడై. 90

మ. అని యాక్రోశమొనర్పఁ బార్థివనిశాంతాభ్యంతరాళస్థులా
జనముల్ మంత్రులు శత్రుజిన్నృపతియుఁ సంభ్రాంతులై కోట పీ
ఠ్కాని దివ్యత్కరదీపికావళులవెల్గుల్ త్రోవ చూపింప గ్ర
బ్బున ఘంటాపథ మూని యేఁగి కని యాభూమీశసంజా
తునిఁ. 91

సీ. ఎటు బ్రదికితి తండ్రి! యేవేలుపే నడ్డు
పడెనె నీ కని చేరి యడుగువారు
ముని తపస్సును ధారవోసి జీవింపఁజే
సెనె ని న్నటంచుఁ బ్రశ్నించువారు
దితిపుత్రు నాజి వధించి వచ్చితో మిగి
ల్చితో యంచు మూఁగి పృచ్ఛించువారు
నయ్య! చిరాయుష్య మంది వర్ధిల్లుమా
యంచు నెగ్గెత్తి దీవించువారు
మాపురాకృతసుకృతసంపత్తిఁ జేసి
కనులఁ బడితివి గ్రమ్మఱ ననెడువారు

నగుచుఁ దురగముఁ గదలనీయక జనంబు
క్రిందు గాపింప యువరాజు కళవళించె. 92

చ. దరియఁగ వచ్చునజ్జనులతత్తఱ మచ్చెరు వార్తిఁగాంచి భూ
వరసుతుఁ డశ్వమ్ముఁ దిగి చివాలున మంత్రుల నొత్తగించి యు
బ్బురపడి చూచుతండ్రిపదముల్ దల మోవఁగ మ్రొక్కిఁ బార్థివుం
డిఱిగవుఁగింటఁ జేర్చి యెలుఁగెత్తి విలాప మొనర్చి మూర్ఛిలన్.

శా. ఆశ్చర్యంబున నాఋతధ్వజుఁ డమాత్యవ్రాతమున్ బల్కుఁ జే
తశ్చింతన్ జనకుండు నాకునయి సంతాపించి యీతీరునన్
నిశ్చైతన్యము గూల హేతు వెది? నానేరం బదేనున్నఁ బ్రా
యశ్చిత్తంబు విధింపుఁడీ విడిచి సాధ్యాసాధ్యతాధ్యాసమున్.

చ. ఎటు బ్రిదుకంగఁ గంటి వని యీజనముల్ వలగొంచు బ్రశ్నసే
యుట కేవరేని నేను మృతినొందినటుల్ వచియించిరా? విశం
కటభుజశక్తియుక్తి ననుఁ గర్భురుఁ డెవ్వఁ డెదిర్చె? నల్లైదు
ర్చుటయ తటస్థమైన నసురున్ వెసఁ గ్రొత్తును గాకచత్తునే?

ఉ. ఆమునియాగరక్ష కట నాఁగఁగ నెంతలు వుట్టె నిచ్చటన్?
నామరణప్రవాదము వినంబడఁగా ననుఁ గన్నతల్లి దా
నోమెనె ప్రాణ? మాపె యెట నున్నదొ చూపరె, ప్రేమవాహినీ
ధామము నామదాలస ధృతశ్వసితానిలవృత్తి నున్నదే? 96

—♦ మదాలసా మరణవార్త మంత్రులు కువలయాశ్వునకుఁ దెలుపుట ♦—

క. నావుడు మంత్రులు వెలవెలఁ
బోవఁగ జనులెల్ల డిల్లవోవ నచటు నీ
రావముగ నున్నయెడ నా
త్మావరుఁడును మూర్ఛ దేఱి కన్నులు దెఱచెన్. 97

సీ. శోధన ముఖ్యమంత్రులు చేరి నరపతిఁ
బల్లకి నెక్కించి పరిజనంబుఁ
బౌరులు శోడ రా నారూఢవాజియై
కువలయాశ్వుఁడును వెన్దవిలి రాఁగ
మాట మంతును లేక కోటకుఁ జనుచుఁ గ
న్నీరు నించెదుయామవారణంబు
లున్నమోసల దాఁటి సన్నగిల్లినదీప
కళికలలేఁజాయఁ గొలువు సొచ్చి
యచ్చటచ్చట సద్దుసేయక సమస్త
జనము గూర్చుండ, నంచితాసనములందు
నుర్విభుఁ దత్కుమారుఁ గూర్చుండఁ బెట్టి
రపు డిటు ప్రధానుఁ డనియె నృపాత్మజునకు. 98

ఆ. ఒకరిపలుకు లొకరి కొక్కింత యర్థంబు
గాక యున్న దీవు గనిన దవులఁ
దెలుప నౌను గాని తొలుత నిచ్చటివృత్త
మవహింతుఁడ వగుచు నాలకింపు. 99

క. పితృవాక్పరిపాలనరతి
సతత మటుల నేఁటిప్రత్యూషమున్న సూర్యా

ర్పితహయము నెక్కి నీ వేఁ
గితి క్రిమగతి మింటినడిమికిని రవి యెక్కన్. 100

వ. అట్టియెడ.

మ. ఒకమౌనీంద్రుఁ డిలాతలాధిగతసూర్యుండో యనన్ వెల్గువాఁ
డొక కేలన్ భవదీయకంఠమణిహారోత్తంసమున్ గొంచు రం
బకటా! యంచును మోఁదికొంచు జను 'లేమా' యంచు
వెన్కొఁగ జాం
ఘికుఁడై రోఁజుచు వచ్చె నశ్రులహరీక్లిన్నాననుండైయిటన్.

క. దద్దరిలిపోవఁ గొలు వటు
లుద్దవిడిం డాయుతాపసోత్తముఁ గని తే
డొద్దిక గద్దియ డిగి ముని
యొద్ద కరిగి 'యేమి వచ్చెనో తెలుపు' మనన్. 102

గీ. నోరు నెత్తిని గొట్టుకొం చాబుషీందుఁ
డయ్యయో! యెంతపాపి నే నైతిఁ జేటు
లార నారక్కసునకుఁ గుమారు నప్ప
గించి యవ్వార్త దెలుపఁ దెగింతు ననుచు. 103

చ. వలవల నశ్రులొర్చు చిలపైఁ బడి పెద్దగ గుద్దికొం చెదన్
విలవిలఁ దన్నుకొంచుఁ బలవించు 'చయో! నృపపుత్ర'
యంచు నూ
ర్పులు నిగుడించు నామునికి మ్రొక్కుచు 'నాసుతుఁ డేమి
యయ్యెనో
కలఁగక తెల్పి నావెతపొకాలుపుమా' యని తేఁడు వేఁడఁగన్.

ఆ. ఎట్టకేలకుఁ దేవ్యాని ఋషియుఁ జెమటఁ
దోఁగుచును నోటఁ ద్రేగుడు సాఁగ వెక్కి-
ళ్ళడుముకొనినట్టి గద్గదస్వరము మీఱ
నిలఁ గనుంగొంచు మొగ మెత్తి కిట్టు లనియె. 105

క. ఓ రాజేంద్ర వచింపఁగ
నోరాడదు నీసుతుఁడు మనోజ్ఞాకారుం
డారూఢభక్తి యమునా
తీరస్థము చేరుకొనె మదీయాశ్రమమున్. 106

క. రెండు దివసముల క్రిందట
నుండి యొకమఖం బొనర్చుచుండెడునాకున్
దండె మిడి నిలువ, నాశీ
ర్మండితుఁ గావించి మోదమానుఁడ నగుచున్. 107

ఉ. పాద్య మొసంగి యర్ఘ్యమిడి పార్థివనందన! యజ్ఞపూరుషుం
డుద్యతరక్తి ని న్ననిపి యుండఁగఁ బోలును నేటితోడ నా
యుద్యమమెల్లఁ బూర్ణమగు, నొక్క నిశాటుఁడు వేచియుండె న
స్మద్యజనంబు గూల్ప; దివసద్వయ మెట్టిటొ పుచ్చి వైచితిన్

చ. అవభృథవాసరం బిది సమాప్త మెటౌనొ యటంచు రాత్రి క
స్గన నటు మూయ నమ్ము క్రతుఘాతుకుఁ డాదితిసూతి యెప్పు వె
న్దపులునొ యంచు నుంటిని క్షణంబిట నీవు వసించి కాచినన్
సవనము నేకతాయనమనంబునఁ బూర్తియొనర్తుఁ జెచ్చెరన్.

మ. అని వేఁడన్ భవదాత్మజుండు వినయంబారన్ మునీశాన! మ
జ్జనకాజ్ఞన్ మునిరక్షకై సతతము భూచక్రపరిచారంబుఁ బూ

నిన న న్నింతగ నేఁడఁ జన్నె? యెవఁడేనిఁ ద్వన్ముఖధ్వంసనం
బునకై యెత్తునె? చూతుఁగా కని భయంబుల్ దీర్చి కా
పుండెఁ దాఁ. 110

ఉ. అంతటఁ గొంతసేపటి కనంతమునుండి సురారిరా ట్చమూ
సంతతి డిగ్గి భూస్థలికి జన్నపుసాలను గ్రమ్మ, నీసుతుం
డంతకుఁ డట్లు రేఁగి వివిధాస్త్రములన్ నిగుడించి తచ్చమూ
కాంతుఁడు దక్కఁ దక్కుబలగంబుల నన్నిటిఁ జేసె జూర్ణ
ముల్. 111

మ. అది గన్గొంచు నిశాటుఁ డుత్కటరుషావ్యాఘూర్ణితస్వాం
తుఁడై
మదిరాపాన మదోదితారుణిమసంపన్నోన్న తాక్షుండునై
కదిసెన్ నీతనయున్ గరాళశితఖడ్గప్రాసశుంభద్గదా
ప్రదరాద్యాయుధవర్ష మగ్నునొనరింపఁ బూని పెల్లార్చుచున్.

వ. ఆసమయంబున.

సీ. చొచ్చు మింట నవాయిచువ్వ నా రివ్వున
నభియాతి మబ్బుల కవుల డాఁగఁ
బగతుండు కెరలి నభంబునఁ బాఱుచో
సాళువం బన వెన్ను చఱచి పఱచు
వైరి నీట మునుంగ వైళంబ లకుముకి
వలెఁ దోన చొచ్చి వెల్వడును హేల
గుహలఁ దూఱిన మిఱుంగురుఁబుర్వువలెఁ దూఱి
కలగుండువడ నూడుకాని నలఁచుఁ

గన్నటుల మూసి విచ్చినకాలమున జ
గంబు గలయంగఁ దిరుగు రక్కసుఁడు బెదర
వదిర! నీసుతుఁ డెక్కినయశ్వరాజుఁ
గాంచవలెఁ గాక! తరమె తద్గతులఁ దెలుప? 114

ఉ. దొంగగతిన్ దొలంగుపగతున్ గెడపన్ నృపసూతియున్ శిఖా
సంగతపావకాస్త్రపటుపప్రహతిన్ దశదిక్కు లేర్పడఁగా
నింగిని నేలఁ గాల్చిలుపనేరక దానవుఁ డింగలంపుఁబె
న్మంగలమందుఁగూలి నటు మాడఁగ వేఁగినమేనితోఁ బడెన్.

క. పడి పుడమి మూర్ఛిలియు న
ప్పుడ తెప్పిఱి లేచి 'రాచపురుగా!' యెం దేఁ
గెడివాఁడ వింక నిదె నిను
మడియింతు నటంచు మరల మార్కొనునంతన్. 116

శా. క్షోణీనాథ! భవత్తనూభవుఁడు నక్షుదాస్త్రవిక్షేపణా
క్షీణక్రీడ విపక్షు మూర్ఛిలునటుల్ శిక్షింప నెట్టెట్లొ స
ప్రాణుండై సురవైరి శూలమునఁగుప్పన్ ఱొమ్ము,రక్షాదరి
ద్రాణుండై పడె నీసుతుం డశనిధారాపాతితాద్రిక్రియన్.

గీ. అట్లు తననాయకుండు రూపటినఁ దేజి
హేషితార్తారవంబుల నేడ్చుచుండఁ
బట్టి యప్పాపజాతి దైవతవిరోధి
తోలుకొనిపోయె వెసఁ దనప్రోలి కధిప! 118

ఉ. హాయచరమాంగవిచ్యుతగతాసుకుమారశరీరమున్ దయా
మయు లగుతద్వనస్థ మునిమండలి కొందఱు చేరి చిచ్చునన్

రయమున భస్మసాత్కృత మొసర్చి యథావిధిఁ బారలౌకిక
క్రియ లొనరించుచుండఁ బరికించెడిపాపము నాక చేకుఱెన్.

క. అని ముని చెప్పఁగ విని గొ
ల్లున నిందలిమంది యుమ్మలును బొమ్మలు పై
కొనఁ గూలి తేఱుకొని బో
రన వగవం దొడఁగి రంబరము దిశ లగలన్. 120

శా. ఆవృత్తాంత మెఱింగి రాణులును శుద్ధాంతమ్మునం దేడ్చు
చున్
భావంబుల్ వికలంబులై ధరణి నిశ్వాసావశేషంబుగా
ద్యోవీథీచ్యుతతారల ట్లొఱగఁగా నూరాఱుపం జొచ్చె నా
దేవీలోకము నీమదాలస యతంద్రీభూతచేతస్కయై. 121

క. పాతాళకేతుఁ జంపిన
ఖ్యాతపరాక్రముని నాదుప్రాణేశు నెవం
డో తుచ్ఛదైత్యుఁ డాజిని
పాతిత నొనరించె నను టబద్ధము గాదే. 122

క. అనునెడ రాజాజ్ఞ నటకుఁ
జను నే నది వినుచుఁ దల్లి! సంశయములు వృథా
యనృతము చెప్పదు రే చె
ప్పిన వారల కిచట నెది లభించు సరయుమా! 123

ఉ. నావుడు నాపె పల్కె 'మునినాథులె కాదు త్రిమూర్తులేని
యున్
నావిభుఁ డాజిఁగూలె ననినన్ మదిసమ్మ! నశే ఘటిల్ల, నా

జీవము పాఁడు దేహముఁద్యజింపఁదఁగో' యన మానిఁగాంతు గా
నావెనువెంట రమ్మని మనస్వినిఁ దెచ్చితి వానిచెంతకున్.

గీ. అట్లుగాని రా మదాలస యమ్మునీంద్రుఁ
గాంచి 'నాకాంతు వధియింపఁగాఁ ద్రిలోక
ముల నొకఁడు గల్గునే? నీవు మునివ యయ్యు
ననృత మెటు లాడి? తనుడు సంయమి చలించి. 125

ఉ. అమ్మ యిటాడెదే? కువలయాశ్వుని గేహినివే కదమ్మ! స
త్యమ్మనె నమ్మకుంటె, వతఁడాజినిఁ బ్రాణము వాయునప్డు హా
ర మ్మిది నీకు ని మ్మని కరంబునఁ బెట్టెను నాకిదేల? యం
చమ్మని నీగళాభరణ మందఱు చూడ ధరిత్రి వైచినన్.126

ఉ. నాలుక రాకయుండె నృపనందన! చెప్పఁగ—మృత్యుదేవతా
లోల యనన్ ధరాతలవిలుంఠిత తన్మణికంఠమాల నా
లోలతరాక్షి రెండుకనులున్ విడఁబాఱఁగఁజూచెఁ జూడదో
కూలె నిలన్ బరాసువయి గొబ్బున' నంచుఁబ్రధాని తెల్పె
నోన్. 127

గీ. హా! యనుచుఁ గేక వైచి యుప్యధిపసుతుఁడు
మొదలు నఱికినతరు వనఁ బుడమిఁ గూలఁ
జనకులును భృత్యజను లుపచారములను
సలుపఁ గొండొకతఱికిఁ గన్నులను విచ్చె. 128

చ. అటువలె నెట్టకేలకు ధరాధిపసూనుఁడు దేఱి 'నాకునై
తటుకునఁ గూలి నట్టిదయితామృతకోమలదేహమేని నె

చ్చోటఁ బడియున్నదో యకట! చూపరె'యంచు శిలల్
దవ్వింపఁగా
నటమట మొందుచుండ సచివాగ్రణి యి ట్లని గొంతు
రాల్పడన్. 129

క. ఆపాటిపుణ్య మొనరుప
నోపము నాతండ్రి! తాయి యొనరిచి డెందం
బాపయి చరిత వచింతు, వి
లాపింపక వినుము, విధి యలంఘ్య మెవరికిన్. 130

ఉ. హా! కొడుకాయటంచు భవదంబయు నబ్బయుఁ బుత్రశోకనీ
రాకరమందుఁ గూలి యడుగంటినయత్తటి గోరుచుట్టుపై
రోఁకటిపోటుగా నరిదికొత్త డిమానిక మైనకోడలున్
శోకము గూర్చుటన్ గడుపుచుమ్మలు చుట్టఁగఁ దూలి
రెంతయున్. 131

గీ. అటు మదాలస మరణించు టాలకించి;
మహితరాజన్య సౌధసీమలనె కాదు
పురము నలువంక సకలమందిరములందు
నేడుపు లెలుంగు లెసఁగె మి న్నిలను బడఁగ. 132

వ. అంతట నెంతయు సంతాపించి యాశోకం బప్రతీకారం బని
యెఱింగి యిమ్మహీకాంతుం డ్తిత్తుండై. 133

క. కరికరహతబిసినీక్రియ
స్వరుదళితమణిశలాకవలెఁ బవనహతా
మరలతగతిఁ బతిశోకా
తురయై మృతయైన యవ్వధువుఁ గనుఁగొంచున్. 184

చ. శిలవలె నిష్ఠురం బయినచిత్తము శోకమహాగ్నికీలలన్
బలుచగ నీరుగాఁ గరఁగి బాష్పమునై పరమాణురూపమై
విలయమునొందియేమొ,పృథివీపతియయ్యఖిలవ్యథల్ మదిన్
దొలఁగఁగఁద్రోచి ధీరత ననున్ బరివారముఁగాంచి యీ
గతిన్.

—♦ కువలయాశ్వుని తలిదండ్రుల వైరాగ్యము ♦—

చ. సతత మదర్చనోత్సుకుఁడు సౌమ్యుఁడు నాసుతుఁడేనుబంపఁగా
క్షితిసురరక్షకై చని నశించుశరీరము నొడ్డువెట్టి సం
తతయశ మొంది వీరశయనంబును బొందఁగఁ గుందఁజెల్లునే
యతఁడుకృతార్థుఁడయ్యెను ద్విజార్థసమర్పితదేహుఁడౌటచేన్

గీ. ఈమె సత్కులజాత పాణేశుఁ డట్టు,
లగుట కనుయాన మొనరించినట్టిధన్య
శోచ్య యగునొక్కొ? యరయ నశోచ్య గాక
సతికిఁ బతికంటె వేఱు దైవతము గలఁడె? 137

ఆ. పతివియోగ మంది సతి యీపె శోకాగ్ని
నవయుచుండెనేని నాకె కాదు
బంధుసంహతికిఁ గృపావంతులైనజ,
నావళులకు శోచ్యయగును గాదె? 138

క. పతి యహితనిహతుఁ డైనటు
శ్రుతిఁ బడుక్షణముననె వెనుకఁ జూడక యీసు
వ్రత యతని ననుగమించిన
విత మెఱిఁగియు వగవఁజనునె విద్వాంసులకున్. 139

ఆ. అకట! పతివియుక్త యై కష్ట మనుభ్రాంతి
ననుగమనపరాఙ్ముఖాత్మ యైన
చెలులు తమకుఁ జుట్టములకుఁ గులమ్మున
కును వ్యథాభరంబు గూర్చువారు. 140

చ. ఇహపరలోకలభ్యవివిధేష్ట సుఖప్రదుఁ డైననాథుదు
ర్వ్యహవిరహం బొకింత పడఁబాలక యున్నకృతఘ్న కాన ని
మ్మహిళ దొలఁగెఁ బ్రాణ మసమానధృతిన్ బతి నేసతీలలా
మ హృదయసీమఁ బంచజనమాత్రునిగాఁ దలపోయు నెం
చుఁడా. 141

ఉ. మాతపతివ్రతాత్వమును మామకవంశవిశిష్టతన్ స్వశౌ
ర్యాతిశయంబు నెంతయు బయల్పడఁ గయ్యమునన్ ద్విజవ్రజ
త్రాతగ నిల్చి, ప్రాణము లరాతి కొసంగి సుతుండు పేర్పడెన్
బైతృక దైవ తార్ష ఋణబంధ విమోచన సిద్ధహస్తుఁడై.142

ఆ. ప్రాణములు ద్విజార్థ మర్పించుసుతుఁడుఁ, ద
త్సతియు, నతనిఁ గన్నతల్లి, యేను
వగవఁ దగినవార మగుదుమే? తరియించి
నార మిందఱముఁ గుమారుకతన. 143

చ. అనుటయు నీమె నీజనని హర్షమునొందుచుఁ బుత్రశోకమున్
మనసున కంటనీయక కుమార! భవజ్జనకున్ వచించె ని
ట్లని—హృదయేశ! మానులకునై యని నీల్గినపుత్రు వించు నేఁ
గనియెడిప్రీతి నాజనని కాని సహోదరి కాని కాంచిరే! 144

క. వందురు ద్విజబృందమునా
క్రందము విని వ్యర్థులై దురామయపీడల్

క్రిందుకొన నింట డిందెడు
పందను గన్నట్టితల్లి వంధ్యయె కాదే. 145

గీ. భీరు లగుగోద్విజులఁ గావఁగోరి యాజి
శస్త్రధారల కెర యైనజనుఁడె జనుఁడు
హితుల కరుల కర్థులకు వెన్నీనివాని
పితయ యగుఁ బుత్రి, మాతయే వీరమాత. 146

క. అరి గెలుచుటో, యరిచే నని
మరణించుటో గలుగు నక్కమాటుఁ గనినయా
గరిత మును గాంచు నాదు
ర్భర గర్భక్లేశ మపుడ ఫలవంత మగున్. 147

ఉ. అంచును వీరసూత్వము బయల్పడ నీజనయిత్రిపల్కుటా
లించి, విరక్తి మించఁగఁ జలింపక, నీజనకుండు ధైర్యమున్
గంచు, మదాలసాంగలతికన్ దహనక్రియ సంస్కరించి యే
మంచు వచింతు నీకును దిలాంజలులిచ్చెను బాష్పవారితోన్

గీ. ఆసతీదేహలత చితియందుఁ బెట్టి
దాఁక వెన్నాడి యమ్ముని శోక మెసఁగ
నాస్మశానమునం దుండి యరిగె వనికి
నేము నిలు సేరుకొంటిమి యోనృపతిశోడ. 149

క. అని యిటు జరత్ప్రధానుఁడు
కనుఁగొలుకుల నశ్రు లొడికలు గట్ట వచిం
చిన రాకొమరుండు 'హాప్రియ
కనఁబడవా' యనుచు ముక్తకంఠుం డయ్యెన్. 150

—♦ మదాలసకై కువలయాశ్వుఁడు విలపించుట ♦—

క. తటుకున దలిదండ్రులు చెం
గట నుండుట గాంచి లజ్జఁ గన్నీ రురలన్
బటుశోకపరవశుం డయి
యిటు కుములును మదిని జీవితేశ్వరిఁ గనుచున్. 151

ఉ. ఆహుతి యయ్యెనే మధురమై సుమమంజుల మైననీజగ
న్మోహనరూపధేయము విధూమితవహ్నికరాళకీల? క
య్యో! హతభాగధేయుఁడఁ దలోదరి! నీగుణనామధేయ
ముల్
నాహృదయంబునందు రసనన్ మణిదీపములయ్యెఁగాల్చెడిన్

చ. చూపులఁ జేఁతలన్ మధురసూక్తితతిన్ బ్రణయంబు మూ
ర్తమై
తోఁపఁగ నామనం బమృతతుందిలమై కయిపొంది పూర్ణిమా
దీపితచంద్రికామరనదిన్ బులకింపఁగఁ గోటిస్వర్గముల్
దా పొనరించు నీకరతలప్రసవం బిఁక సోఁకదా ననున్? 153

శా. నిర్వేలం బగుప్రేమసాగరమునన్ బెల్లుబ్బుకల్లోలముల్
పర్వన్ స్వాంతము లల్లనల్లన ద్రవీభూతంబులై యేకమై
యర్వాజ్మోదసుధానుభూతి మధురంబై వెల్గ నీవిచ్చునా
సర్వాంగీణదృఢానుసంధితపరిష్వంగంబు నా కేదిఁకన్? 154

క. లే దిఁక సుఖంబు, జగమే
లే, దిదె నీలేని నేను లేన, బ్రతికినన్
బో దీవగ, నీపొడ గన
రాదు గదా! నామనోహరప్రణయమయీ! 155

క. అని తనలోఁ దా నిటు భా
వనసేసి యణంపరానివగలఁ బొగులుచున్
జనకులు విన జనములు గన
ననె సి గ్గెడపడఁగ నవనతాస్యుం డగుచున్. 156

గీ. అనృత మగునామరణవార్త యాలకించి
నిజముగా నవలా మరణింప వినియుఁ
జావ కుంటి మాయందు వాస్తవప్రేమ
మామదాలసదా? నాదియా తలంప? 157

క. నా కుపకృతిగా సుదతి య
పాకృతనిజజీవ గాఁగఁ బ్రత్యుపకృతిగా
నీకాయ మూడ్చి ప్రాణము
లీకుంట యధర్మ మగుఁ గదే గనుఁడు గురుల్. 158

మ. అట స్వర్గంబున నుంటి నన్న భ్రమ నాకై యాకలాలాప యి
చ్చట దేహంబును డించి యేఁగెనఁట, నాజాడన్ గడన్ లేక య
క్కట! యిక్కట్లవి పొందుచున్నదో? గనంగాఁ బోక నేనిందె యుం
డుట ధర్మ్యం బెటు? మీయనుజ్ఞ కయి వేడ్కొందున్ వడిం బంపుఁడీ. 159

ఉ. దూరముగాక మున్నె సతితోఁ గలియన్ బనుపుండు నన్ను, మ
ద్వీరపతివ్రతామణి ప్రతీక్ష యొనర్చుచు నుండు స్వఃపురిన్

మీ రటు పంపరేని నను మించు నృశంసుఁ గృతఘ్ను
మూర్ఖు నెం
దారయ నేర్తురే సదయులారా! విచార మనర్హ మిత్తఱిన్.

గీ. అని యెలుఁగు రాల్పఁగ నృపాలాత్మజుండు
కేలుఁగవ శేఖరమున సంకించి వేఁడ
గంటఁ దడివెట్టుకొంచు మొగంబు లెత్త
లేక గురుజను లెల్ల రవాకు లైరి. 161

క. ఆరీతిఁ గొంతతడవు స
భారంగము మౌనముద్రఁ బడి వెచ్చనిని
ట్టూరుపులఁ బుచ్చుచుండఁ గు
మారస్మృతి యిటు తలంచె మానసమందున్. 162

చ. చెలియ ననున్ దలంచియ త్యజించెను జీవితమంచు నేను న
చ్చెలువ స్మరించి ప్రాణము త్యజింతునయే నుపకారలేశ
మున్
గలుగునె నాకుఁ గాని కలకంఠికిఁ గాని? పతుల్ గతింపఁ బ
త్ను లనుగమించు టెన్న జననుత్య మగున్ విధిదృష్టమాట
చేన్. 163

క. దీనత దోఁపఁగ సారెకు
హా నాప్రియురాల! హా ప్రియా! యని యడలం
గా నది శ్లాఘ్యతమం బగు
నా? నేముం బురుషులము గదా యరయంగన్. 164

ఆ. మఱియు శోకమునను మాంద్యమ్ము దైన్యము
పొడమి నెత్తు రెల్లఁ బొడ వడంగఁ

బల మొకింత లేక ప్రాల్మాలు నను శత్రు
తతి పరాభవించుఁ దప్పకుండ. 164

క. తొఱఁగు టెట్టు? నాదుజీవిత
మరయ జనకహస్తగతమ యగుఁ గాన రిపూ
త్కరశాతనమున రాజై
పరఁగునితని కెపుడు చేయవలె శుశ్రూషల్. 165

ఉ. అంతియ కాదు 'నాకునయి ప్రాణ మొసంగినసాధ్వి మేలికై
కాంతలభోగముల్ విడిచి కాలము పుచ్చెద' నన్నమాత్ర న
క్కాంతకు నేమి మే లగును? గావున నెంతయు నానృశం
స్యముఁ
గాంతు నెలంతకద్ది యపకారియుఁగా, దుపకారి కా, దెటుల్.

చ. అని మది నిశ్చయించుకొని యప్పుడ యాదకదానికాదులన్
బనివడి సేసి యెల్లరు వినన్ బ్రతినన్ గొనె నాఋతధ్వజుం
డనితరసాధ్యసద్గుణసమంచిత, సుందరి నామదాలసాం
గన లభియింపఁ గన్నయెడఁ గల్గుత నాకు గృహస్థధర్మముల్

సీ. అమ్మదాలస లభియింప దయ్యెనేని
నాకు నీజన్మమందుఁ గాంతాసుఖంబు
లింతతో సరి, ప్రతిన వహించినాఁడ
దైవతములాన! జనకుపాదములయాన! 168

శా. అంచున్ గొంచుఁ గఠోర మాప్రతిన నాఁడాదిన్ గలా
విత్వశ్రీ
లాంచత్తుల్యవయస్సుహృత్తతియుతుండై భోగసంపర్కమున్

గించినమాత్రముఁ గాంచ నెంచకెప్పుడుఁ విద్యావివిక్తిఁ వినో
దించుఁ, దుర్గించు విరోధిసంచయము, సాధించుఁ బ్రజా
క్షేమముఁ. 169

గీ. ఇది సుమా యాఋతధ్వజువృత్త; మాల
కించితి గదయ్య! యతనికాంక్షిత మసాధ్య
మగుఁ ద్రిమూర్తులకే నని యంటె; మొరుల
కెటు సుసాధమొ యిప్పు డూహించి చెప్పుమ. 170

చ. అని యిటు పావనంబు హృదయంగమముఁ దయనీయముఁ
దులాం
చన రహితంబు బుదాత్త మగుశత్రుజిదీశ్వరుపుత్రవృత్తముఁ
దనయులు సెప్ప నశ్వతరనాగకులేంద్రుఁడు విహ్వలించి క్ర
న్ననని టు వల్కెఁదర్జనిని నాసపయిఁ గవియించివారితోఁ.

— కొడుకులు పలుకులువిని యశ్వతరుఁడు తపంబునకరుగుట —

శా. ఆహా! ఏమిపతివ్రతాత్వధృతి, యే మాయేకపత్నీవ్రతం !
బూహాతీత మహామహత్త్వనిధులై యుల్లాస, ముద్వేగ. ము
త్సాహం, బుమ్మల, ముమ్మదంబు యుగపజ్జాతంబులఁ జేసి పె
ల్లీహావల్లుల నాటుచున్నయవి నాహృద్వీథిఁబుష్పింపఁగఁ

వ. అనుచు నశ్వతరుండు హృదయావేదన భరింపంజాలక కువల
యాశ్వమనోరథంబు దలంచి కన్నుఁగవ విప్పార నందను
లతో నిట్లను. 173

ఉ. ఘోరతపంబుసేసి యిటకుఁ దోడిదెచ్చి మదాలసఁబతిఁ
గూరుప కేనిఁకఁ గుడువఁ,గూరుకుఁ గాంచఁ,దలంపనన్య, మా

సారసనేత్రి తోఁటివయసుఁ బడుచై జనియించి, నాకుఁ జే
కూరుచుఁగాక యాఁడునిసుఁగుఁ గడుపారఁగఁ గన్నమోద
ముఁ. 174

వ. అని ప్రీతినగొనఁ దత్తనయులు నివ్వెఱం గందుచు 'భస్మీభూతం బగు దేహంబు మరలఁగలుగుట యెందుం గాంచము. దైవనిర్ణయం బెవ్వండేని దొలంగింపం గలండే? పౌరుషమ్ము దుర్బలమ్ము. దైవంబు ప్రబలంబుగాదే' యనుటయు ఫణీంద్రుం డల్లన నవ్వి యిట్లను. 175

ఉ. ముందె యశక్యమంచుఁ దలపోసి నిరుద్యముఁడైన హానిఁ దాఁ
జెందును గానఁ బౌరుషము చేకొని, దైవము నమ్మి, కర్మ మ
స్పందమతిన్ నరుండు సలుపందగుఁ; దత్ఫలసిద్ధి పౌరుషం
బందును దైవమందు నరయంగ వ్యవస్థితమై తనర్చుటన్.

ఉ. దైవ మదృష్టశబ్దకథితం బగునర్థము గానఁ దద్గతుల్
భావనసేత వ్యర్థ మని పౌరుషముల్ ఫలసిద్ధిదాఁక దీ
ర్ఘావిధి వీడఁడేని దగుకాలమునం దలపౌరుషంబుతో
దైవముగూడి మానవుని ధన్యునొనర్చు నటండ్రుకోవిదుల్.

శా. 'జన్యం బెట్లగుఁ బౌరుషంబున కదృష్టం?' బంచు 'దైవానకున్
జన్యం బెట్లగుఁ బౌరుషం?' బనుచుఁ జర్చల్ చేసి విద్వజ్జనం
బన్యోన్యాశ్రయ మొప్పియున్ బురుషకారాధిక్యమే చెప్పె మూ
ర్ధన్యం బైనది దైవమేనియు వికర్మత్వప్రహాణార్థమై. 178

ఆ. అదియుఁగాక సుతులయభిలాషఁ దీర్పంగఁ
దలఁప నట్టితండ్రి తండ్రి యగునె ?

సాధ్యమగునో యది యసాధ్యమే యగునో య
త్నింపకయ వృథాకరింపఁ జనునె ? 179

క. వృత్తులకోర్కులు నిజజన
యిత్రియొ జనకుండొ తీర్ప కెడసినను వృథా
పాత్రుల వారల జగము ల
పాత్రులని మొనర్చి హాస్యపాత్రులు గాఁగన్. 180

గీ. ఎంచ నిది యశ్రుతచరం బదృష్టపూర్వ
మగున; యత్నింప కెటు సాధ్యమో యసాధ్య
మో యెఱుంగుట? పంచత్వమొంది భస్మ
మైనతను వొందు టన గగనాబ్జ సమము. 181

గీ. కాను గాక ప్రత్యక్షానుమానములకుఁ
దెలియని యుపాయమేనియుఁ దెలుపు శబ్ద
మట్టి శబ్దస్వరూప బ్రహ్మాణి మాకు
కేప్సితం బెట్టిదేని యీడేర్ప కున్నె. 182

క. అటు గాన నిపుడ పౌరుష
పటిమ విడక భారతీకృపం గని దానన్
నిటలాక్షుని దనిపి సుదు
ర్ఘట మగునాకోర్కి వడసి క్రమ్మఱి వత్తున్. 183

— సరస్వతీదేవి నుద్దేశించి యాశ్వతరుఁడు తపమొనర్చుట —

వ. అని పలికి హిమవత్పర్వతంబున కరిగి ప్లక్షావతరణం బనుతీర్థ
రాజంబున సరస్వతీదేవి నుద్దేశించి. 184

చ. ఒక నెలనీరుమాని, మఱియొక్క నెలన్ గడిగూడమాని, యిం
కొక నెల వాయువేని గొనకుండ నచంచలచిత్తవృత్తిఁ బా

యక, కరుణాంబురాశి జగదంబిక శారద సంభజించె ఘో
రకఠినదీక్ష నాభుజగరాజవరుం డమదాంద లోకముల్. 185

శా. వర్షన్ స్థండిలశాయియై హిమఋతుప్రత్యగ్రతిన్ శీతలో
త్కర్షోపప్లుతకంఠదఘ్నసలిలాంతస్సంస్థుఁడై గ్రీష్మకా
లోష్మం బెంచక,పంచవహ్నివృతిస్థేయుండై ఋషిస్తుత్యుఁడై
భీష్మప్రక్రియఁ జక్రిచక్రపతి గావించెన్ దపం బెంతయున్.

వ. అట్లు కొన్ని నెలలు తపియించి తనమనంబున నద్దేవిని సన్ని
ధానంబు సేసికొని యాఫణాధరవిభుండు సభక్తికంబుగ శిరం
బున నంజలిం గీలించి యిట్లు నుతింపం దొడంగె. 187

దండకము:—జయజయ! జగదంబ! త్రైలోక్యసంపూజ్య!మూర్తి
త్రయారాధిత శ్రీపదాంభోజ! నిన్నున్ భజింపంగ వాం
ఛించి సద్భక్తి నీశక్తిఁ గొండాడెదన్,దానవం దగ్నిపోలెన్
భువిన్ బీలువుల్ కైవడిన్ బ్రహ్మముల్ లోకముల్ గూడ
నీయంద యంతర్గతంబుల్ గదా చూడ నోదేవి! నీస్థాన
మూ నందు రోంకారవర్ణాత్మకం బైనమాత్రాత్రయంబున్
స్థిరం బైనస త్తస్థిరం బౌజగంబుల్ త్రయీవాక్చయంబున్
ద్రిమూర్తుల్ త్రివిద్యాళి త్రేతాగ్నులున్ మువ్వేలుంగున్,
ద్రిధాభూతధర్మాదివర్గంబులున్ ముత్తెఱం గౌగుణంబుల్
త్రిదోషంబులున్ ద్ర్యాశ్రమంబుల్ త్రికాలం బవస్థాత్రి
యంబున్ బితృశ్రేణి రేలున్ బవళ్లున్ మొదల్గాఁగ వెల్గొం
దుమాత్రాత్రయంబెల్ల నీరూపమే కాదె—వాణీ! పరబ్రహ్మ
భిన్నంబుగా విశ్వమున్ గాంచు నవ్వారిలో నాద్యులౌ బ్రహ్మ
వాదుల్ త్వదుచ్చారణం బూఁదియే కాదె యేడేడు భేదంబు

తానాహావిస్సోమసంస్థల్ మఱిన్ బాకసంస్థల్ సదా చేయు
చుం ద్రింబరో ! తానకం బాననిర్దేశ్యమై ధర్మమాత్రా
శ్రితంబై, పరంబై, వికారోజ్ఝితంబై, క్షయాపేతమై, దివ్య
మై,నిష్పరిణామమై వెల్గునీయద్వితీయద్వితీయాకృతిన్ దెల్పఁ
గా నాతరం బానె యోదేవి! యాస్యంబుచేఁ గాని జిహ్వో
ష్ఠతాల్వాదులన్ గాని పేర్కొఁదరం బానొకో, యింద్రివస్వ
బ్జగర్భుల్ రవీంద్వాదికజ్యోతులున్ దానయై విశ్వమున్
దాల్చుచున్, దాననే నిల్చి చవ్విశ్వమున్ బ్రోచుచున్
సాంఖ్యవేదాంతవేదోక్తమై యాదిమధ్యాంతశూన్యంబునై–
యెన్న నిత్యం బనిత్యంబు నయ్యున్ సదా నిత్యమై–జన్మభే
దంబుచే నేకమున్ నైకమున్ నైత మయ్యున్ సదా యద్వితీ
యంబయై–యాఖ్య లేకుండియున్ షడ్గుణాఖ్యంబునై, తద్గుణ
త్రియ్యుపేతంబు, నానామహాశక్తిమద్వస్తుబృందంబునం దేక
శక్తిస్వరూపంబ యై–ఘోరఖేదావృతిన్ గాంచియున్ సచ్చి
దానందహా నీపరాకార మేవేళ భావింతు మాతా ! కళా
పూర్ణమున్ నిష్కళంబౌచు నద్వైతసంస్థంబు ద్వైతవ్యవస్థంబు
నానీజగంబెల్లఁ ద్వద్వ్యాప్తమై దీప్తమౌఁగాదె-నిత్యంబనిత్యం
బుస్థూలంబు సూక్ష్మాతిసూక్ష్మంబు,భూమ్యంతరిక్షాన్యదేశా
శ్రియంబౌపదార్థౌఘమెల్లన్ భవత్సృష్టమేకాదె? మూర్తం
బమూర్తంబుగాఁ దోఁచుచున్ సర్వభూతంబులన్ గించిదా
కారితేకాంశమై సర్వలోకాశ్రియం బైనసంబంధ మెన్నం
ద్వదీయస్వరవ్యంజనశ్రేణిచేఁ గల్గుఁగా యం చవాఙ్మానసం
బైననీవైభవం జెంచి వైవశ్యముం గందుఁ గాకేమి యందున్

ద్రయీవామాళి చూడామణీ భూత పాదద్వయీ! వాఙ్మయీ!
శ్రీపరారూపిణీ! తే నమస్తే నమస్తే నమః—

ఆ. అని యనేకగతుల నహిరాజు వాగ్దేవి
వినుతిసేయ నలరి విష్ణుజిహ్వ
యగుసరస్వతీమహాదేవి ప్రత్యక్ష
మై వచించె ఫణిధరాధిపతికి. 189

క. ఉరగేశ్వర! యేకోరిక
నరు దగుతప మిటుల సల్పు దని కరుణయు నా
దర మొలుకఁ బలుక నతఁ డీ
సరణి నను వినీతి భక్తిసంభృతమతియై. 190

శా. అమ్మా! నాకును గంబళుం డనుసమాఖ్యన్ మించునాభ్రాత క
బ్రహ్మాసుస్వరగీతతాళలయపూర్ణ స్మేరసంగీతశా
స్త్రమ్మిమ్మా! సతతమ్ము నండ వయి మద్యత్నంబు సాఫల్యపూ
ర్ణమ్ముఁ జేసి నన్నుఁ గృతార్థుని నొనర్పఁ జూడు వాగ్దేవతా!

వ. అని మదాలసా పునర్జననకాంక్ష నెఱింగించి పరమేశ్వరు
గానకళచేఁ గరంగింప నెంచుతనతలంపు సూచించుటయు
దయాళువయి యద్దేవి యాక్షణంబ.

సీ. స్వరసప్తకంబు సప్తగ్రామరాగముల్
సప్తగీతములు మూర్ఛనలు నేడు
నేకోనపంచాశదాకార మానతాన
ములును గ్రామత్రితయంబు మఱియు

నాలుగువిధము తాళాళముల్ త్రిప్రకా
రంబౌ లయత్రితయంబు నాలఁ
ద్వివిధగతుల్ చతుర్విధ మైనకాలంబు
లమర సాంగోపాంగ మైనగాన
మిచ్చితిని నీకు నీభ్రాత కితరు లెఱుఁగ
నట్టిపరిపూర్తి; గానవిద్యాదిమప్ర
ణేతలుగ ముజ్జగంబున నీవుఁ గంబ
ళుండుఁ గాంతురు గాక యలోలకీర్తి. 193

క. అనుచు వర మొసఁగి భారతి
గనుచుండనె మాయ మయ్యెఁ గంబళుఁడును వ
చ్చెను విద్యాస్ఫురణంబునఁ
దను మించుట నెఱిఁగి యశ్వతరుఁ డుప్పొంగెన్. 194

వ. అంత నయ్యిరువురుఁ దదానీంతనకర్తవ్యము దెలిసికొని తత్క్ష
ణంబ కదలి. 195

—♦ కంబళాశ్వతరులు శివుని గానముచే సేవించుట ♦—

చ. తమకు స్ఫురించినట్టిపదతాళలయస్వరలక్ష్యలక్షణ
క్రమగతగానవిద్యకు నఖండముదంబునఁ దేలి, కోటిజ
న్మముల నొనర్చుపుణ్యమహిమంబునఁ గాని కనంగరాని వెం
డిమలకు నేఁగి గంగను మునింగి గణంబులఁ గొల్చి వెంబడిన్

సీ. ఉపనిషల్లలనాసముల్లసత్సీమంత
సిందూరితాంఘ్రులఁ జెలఁగువానిఁ
గృతకేతరోక్తిసన్నుతిసమాకర్ణన
సంభృతపారవశ్యంబువాని

గంధర్వకాంతావికస్వరవల్లకీ
కలనాదమగ్నుఁడై కరఁగువాని
గాఢపరిణయసూచకగాత్రపతిసుతా
కాంతనైజార్ధగాత్రంబువానిఁ
గలితగంగార్ఘ్యరోత్తమాంగంబువాని
శేఖరీకృతబాలేందురేఖవాని
నురగపతిరాయగండపెండెరమువానిఁ
గనిరి మృత్యుంజయుని బేర్మ దొనఁకువాని. 197

మ. అకలంకంబగుభక్తిఁ జేరి గని, సాష్టాంగంబుగా మ్రొక్కి, యిం
దుకళోత్తంసు మనంబులోఁ గొనఁగ సద్యోజాతముఖ్యాస్వరూపం
చకసందర్శనపూర్వగానరచనాసక్తిన్ బన్నగుల్ భోగవం
చకయుబ్జాప్తులఁ బాడఁగాఁ దొడఁగి రంచద్వల్లకీసంగతిన్.

క. వేకువ మధ్యాహ్నము సం
ధ్యాకాలద్వయిని రాత్రి నవిరతగాన
శ్రీకలితస్తుతుల భజిం
త్రీకాకృతి విడువ కష్టశిశ్వరు లభవున్. 199

సీ. పరిమథులు కృతివిస్మరణముఁ బొందుచు వెఱ
బొమ్మల ట్లుండంద పోలుతు రెలమి
నందికేశ్వరుఁడు సానందుఁడై ఱాపడి
శ్రవణముల్ అక్కించి తపిలి వినును
లంబోదరుండు శ్వాసంబేని విడువ కే
కాగ్రచిత్తంబున నాలకించు

బర్హిర్ధ్వజుఁడు పారవశ్యసంపద 'హాయి
హాయి' యంచొడల రోమాంచ మెనయు
మొదలె సగమైనగౌరి ప్రమోదజలధిఁ
గరఁగి, సగమున సగమయి తుఱఁగలించు
నై దెలుంగులుఁ దమలోన నైక్యమొంద
నేకకంఠ్యమ్మునఁ ఫణీంద్రు లాలపింప. 200

క. బహుతిథ మగుకాలం బిటు
లహిరాజులు పాడిపాడి యభవునకు ముదా
వహ మిది గాలేదో యని
బహువిధసాహితుల సంస్తవము సేసి రిటుల్. 201

శా. సంసారాంబుధిఁ బ్రుంగి యెందు దరిగాంచన్ లేక దుర్వ్యాంఛలన్
హింసన్ జెందెడిప్రాణికోట్ల కొకనీవే కాద యుద్ధర్త? వృ
త్తంసీభూతసుధామయూఖ! విలసత్కారుణ్యవార్ధీ! మఖ
ధ్వంసోల్లాస! మఖక్రియాఫలితభావా! దేవ! మృత్యుంజయా!

మ. నిగమారణ్యవిహారపంచముఖ! సందీప్తాలికస్థాన! ప
న్నగకేయూర! గిరీంద్రమందిర! వియన్నద్యంచితాపీడ! య
క్షభగవా హాబ్జభ వామకేంద్ర పరిషత్ప్రస్తూయ మానాకృతీ!
నిగృహీతేంద్రియమానిలక్షిత! భవానీనాథ! మృత్యుంజయా!

మ. తురగీభూతసమస్తవేద! ఫణభృద్భూషాధృతిహ్లాద! సం
హరణోత్పాదవినోద! జృంభితమహాహాలాహలాస్వాద! ని
ర్భరకారుణ్య పయఃపయోద! త్రిపురధ్వంసక్రియామోద! భూ
ధరభూసేవితదివ్యపాద! హితమిత్రశ్రీద! మృత్యుంజయా!.

—♦ శివుఁడశ్వతరునకుఁ బ్రత్యక్షమగుట ♦—

సీ. అనుచు సంగీతసాహితీఘనము గాఁగ
రా ల్గరంగఁగ మ్రోల్లిగుర్వఁగ ఫణీంద్రు
లన్నదమ్ములు విడువక సన్నుతింప
నభవుఁడు కరంగి యిగ్రిచి దయార్ద్రుఁడయ్యె. 205

చ. అగుటయు భోగిరాజులు ఫణాంతరదంతురరత్నదీపికా
ధగధగలన్ మహేశ్వరుపదద్వయి కర్థి నివాళిసేయుచున్
విగతసమగ్రమోహులు లయి వేడ్క-విపంచి కలస్వనాంచితం
బుగఁ బొగడం గడంగి రతిమోహనగానకళాధురీణతన్.

క. నిగ మాగమ ధని! పాపా
పగమ సమాగమ! నిధానిపా! మాగధసా
మగ! గరిమధారి! ధామా
పగాప! గరిధారి! ధామపాధాని! సమా!. 207

వ. అని మఱియును.

శా. దేవా! తావకదివ్యదర్శన మహాదృష్టంబునన్ గోటి జ
న్మావిర్భూత దురంత దుష్కృతిచయం బామూల మున్మూ
లమై

అర్థము:—నిగమములచేతను, ఆగమములచేతను ధనికుఁడా! అనఁగా వేదశా
స్త్రములనెడు ధనముగలవాఁడా అని భా. పాపములను దొలఁగించు
సమాగమముగలవాఁడా! మాగధులయిన సామవేదగాతలు గలవాఁడా!
గొప్పఁదనము దాల్చినవాఁడా! శౌర్యమునకు సముద్రమైనవాఁడా!
సర్పములను దాల్చువాఁడా! కాంతుల కధిపతియగుసూర్యుఁడు స్థాన
ముగాఁ గలవాఁడా-సూర్యమండలవర్తి-అనిభా, సమా=పరమాత్మమా.

యావద్దృశ్యము నాష్టమూర్తికమహంబై దోఁచి దిగ్దేశకా
లావచ్ఛిన్నము గాకయున్న దెటు లయ్యా! వాక్కులన్
చేరోకునన్. 208

శా. ఉద్యత్కోటిసహస్రరశ్మి నిబిడద్యోతప్రతిచ్ఛాయమై
విద్యుత్పుంజనిగీర్ణధుర్యమయి నిర్వేలోంకిర్యాసాంద్రమై
విద్యోతించు భవన్మహఃపటలి నుద్వీక్షింప శక్యంబె? వి
శ్వాద్యా! విశ్వవిలీన; విశ్వాలయ! విశ్వాతీత; విశ్వేశ్వరా!

మ. అమితం బౌకృపచే నవాఙ్మనసగమ్యం బైన తేజోమయా
త్మమునన్ సత్త్వరజస్తమోవికృతి సంధానించి బ్రహ్మాదిరూ
పములన్ దోఁచుచు మాదృశాల్పమతులన్ బాలింప భా
వించునీ
యమలాంతఃకరణప్రవృత్తికిఁ బ్రణామానంత్యముల్ గూ
ర్చెదన్. 210

మ. జగదుత్పాదన రక్షణక్షరణచేష్టాలోల యామాయ శీ
తగిరీంద్రాత్మజయై జనించి తపముద్యద్దీక్షఁ గావించి నీ
సగమై జగదంబయై జనకతాసౌభాగ్యముల్ నీకుఁగూ
ర్చెఁగదా యామమ వాయ నిష్క్రియుఁడవై చెన్నారుదా
యొంటిమై. 211

సీ. అలర మేచకధవళాంగదీధుతు లర్క
జాస్వర్ణదీపూరసంగ మట్ల
నెఱయ నిర్వంక వేణీజటాప్రభలు నీ
లాభ్రసౌదామనీ విభ్రమ మటు

గ్రాలంగ నిరుగేల లీలాబ్జశూలముల్
శృంగారవీరరసాంగము లటు
రాజిల్ల నిరుదెస రత్నకపాలమా
లలు సంజకెంపు వెన్నెలరుచులటు
కాంచనాంగదమును ఖాఁపగండపెండె
రము నమరుపాదపద్మయుగ్మము వెలుంగ
నాఁడు మగపోఁడుములు నేక మైననీమ
హాద్భుతాకృతిఁ గనఁ గంటి మంబికేశ ! 212

చ. అఱగొఱలేనిపేర్మి బహిరంగములన్ బహువిభ్రమంబులై
విరిసిన—నంతరంగము లభిన్నములౌటను స్థాయి లౌకికుఁడై
వరలురసంబులం దనుభవంబున నైక్యము నొంద, మోదసా
గరు లగు నాదిదంపతులఁగాంచి తరించితి నింక సంసృతిన్.

ఆ. సర్వశక్తి నాదిశక్తిని దేహసం
సక్తఁ జేసికొన్న జగదతీత
శక్తి వీవు శమను సమయించి బ్రదికించు
టబ్రమొకో! యుమాసహాయదేవ!. 214

మ. అని సంగీతము సాహితీకళకుఁదోడై గూడ, బాష్పమ్ము స్తం
భనరోమాంచము లాది యావివిధ భావమ్ముల్ స్ఫురింపన్
వినూ
తన మహాభక్తిరసానుభూతి నురగాధ్యక్షుల్ యథార్థోక్తులన్
వినుతింపన్ గరుణాతరంగితమతిన్ మృత్యుంజయుండిట్లనున్

ఉ. 'ఓభుజగేంద్రులార! యిటు లుగ్రతపఃక్రియ నన్నుఁగొల్వ నే
లాభము పొందఁగోరియొ తలంకక చెచ్చెరఁజెప్పుఁడన్న స్వా

మీ! భవబంధముల్ దునియుటే వర; మయ్యది చిక్కె-
ని న్ననన్
క్షోభములెల్ల మానినవి సు,మ్మొకయల్పపుఁగోర్కె-దక్కఁగన్

క. కరుణామయ! యయ్యల్పం
బెఱిఁగించుట చిన్నపుచ్చుటే యగు నిను నం
చఱమఱ గొనియెద 'మిచ్చెద
నఱసేయక యందువా బయల్పఱతు' మనన్. 217

చ. చిఱు నగ వామతిల్ల శశిశేఖరుఁ డిట్లను 'నన్నలార! యే
యఱమఱ లేక యల్పమొ యనల్పమొ కోరికసెప్పకుండఁగా
వరము నొసంగు టెట్టు! లిటువంటిదె చల్లకువచ్చి ముంతదాఁ
పరమొనరించు టంట, పొరపొచ్చెము లేకయ యిత్తు'
నావుడున్.

గీ. భయవినయసంభ్రమములలోఁ బ్రమద ముబుక
నశ్వతరుఁ డను ఫుల్లఫణాంచితుఁ డయి
'దేవ ! భూలోక మేలు పార్థివుఁడు శత్రు
జిత్తుసుతుఁడై ఋతధ్వజక్షితిపుఁ డలరు. 219

ఉ. ఆయువరాజుగేహిని మదాలస నాఁ జనుపుణ్యశీల య
న్యాయముగా నొకానొకదురాత్మకతంబున రూపుమాసె, నేఁ
డాయమ నాఁటిరూపము వయస్సునుగల్గి యథాతథంబుగా
నాయనుఁగుందనూజ యయి నాకునుదత్పతికింపు నింపుతన్.

గీ. మఱియు జాతిస్మరయు శ్రాంతిమతియుఁ బరమ
యోగినియు యోగిమాతయై యుదయ మొంద

వలయుఁ దావకవచనప్రభావమున న
టంచుఁ గోరుటయును శంభుఁ డబ్బిపడుచు. 221

శా. ఈతీరౌ వరముల్ త్రికాలములయం దేభక్తుఁడుల్ గోరరా
డేతన్మాత్రము గాని దీని నలుపం బె ట్లంటిరో? భస్మసా
ద్భూతంబై లయమైనమేను పునరుద్భూతిల్ గనల్ గంటి రే?
చాతుర్యంబున "నిత్తు" నన్న నుడి నాచాయల్ వృథా
గొంటి రే! 222

గీ. ఇది యసాధ్యాభిలషిత మెట్లీరు గంద్రా
యరసితిరె? తొల్లి చచ్చి పూర్వాంగ మెనసి
వచ్చువాని; నాయువు గల్గి చచ్చువాని?
నేల యీయభ్రసుమసౌరభేప్సితంబు? 223

క. అనుటయు గుటకలు మ్రింగుచు
ననిలాశనపరివృఢుఁడు చలాంగకుఁ డయ్యెన్
మనమున నెట్టెటొ ధృతి గొని
యనె దీనము లైన ప్రార్థనాలాపములన్. 224

చ. అకట! 'దురాపమైన దిది' యంచు "జగంబుల నీవుదక్క వే
ఱొకఁ డిది యీ నదక్షుఁ" డనియుల్ నినుఁ గాంచుట కష్ట
మేని యె
న్నక తపియించినన్, మృదుమనంబునఁ బల్కక 'పోం' డనన్
సమా
ధికరహితుం డొకం డెవఁడొ తెల్పుము వానినె యాశ్ర
యించెదన్. 225

ఉ. ఈ వఖిలజ్జమూాళివిగదే! నిను నచ్చికఁ గన్ను గప్పి యే
మేవొ యసత్యముల్ పలికి యిష్టవరంబుల నొంద సాధ్యమా
నా? విను సృష్టిసేయుదు వనారతముల్, మును చావ కున్న
యా
జీవుల నెందఱిన్ గడనసేసితొ? యల్లక చెప్పుదే దయన్. 226

క. ఈనిత్యసముద్భవ మా
నానాజంతూత్కరములు నవనవము లొకో
మానుగ మును చా వెఱుఁగక
యీనాఁ డుదయించు నేది? యీావు వినాగా. 227

ఉ. చావక జన్మమెత్తనటె జన్మము నెత్తక చావఁబోవ దే
జీవియు; చక్రవిభ్రమము సృష్టి యటంచును నేను నీకు నా
హా! వివరింపఁగా 'నరు'దటంచును నీ వవి వింటయా? మహా
దేవ! విచిత్ర మయ్యొ గఁణుతించి మదల్పవరం బొసంగవే!

చ. 'మరణము నొంది మేను బసుమం బయి పో నెటు పుట్టు'
నందు వా
మరణము, మేను, దాహము, సమస్తము తావకమాయయైన నె
కకరణి సృజింపఁజాల? వెది గావలె? నీకనుబొమ్మసన్న చేఁ
గరగత మైనతత్ప్రకృతికాంత సృజింపదె యెట్టిచిత్రముల్.

గీ. మూర్తియే లేనినీ వష్టమూర్తివగుట
కంటె నాకొర్కి దుర్ఘట మంట వింత
యఘటనాఘటనాపటువనుచు దేవ!
మున్నెఱింగియు నిన్నుండగొన్న వాఁడ. 230

సీ. నీరుసోఁకినమాత్ర నాఱిపోయెడియగ్ని
నానీటఁ బుట్టింపవా కనంగ?
నగ్నిలోఁ బడినరూపఱు జలంబు సృజింప
వా విచిత్రముగ నయ్యగ్నినుండి?
శూన్య మాయింటికి జన్యమ్ముగా గంధ
వహము నిర్మించి పోవవె జగంబు?
కందుకమ్ములలీలగా భాస్కరాదిగో
ళములఁ ద్రిప్పవె నిరాలంబస్థితిని?
నీవు లేనట్టి పరమాణు వెటుల లేదొ
యటులె నీయందు లేని యొక్కఁడువు గలదె?
కరుణ నాయెడఁ గల్గ కిక్కరణి నంటి
గాని తలపోయ నీ కశక్యంబు గలదె? 231

చ. ప్రతినయొనర్చి వచ్చితిఁ 'దపంబొనరించి మదాలసన్ వెసన్
బ్రతుకఁగ జేసి, తత్ప్రతికరగ్రహణప్రవణన్ బొనర్తు' నం
చతిధృతి; దాని కన్యమగునా విను మీతనువ్రాఁది యింటి కే
గతిఁ జనెదన్ ద్వదంఘ్రిలసకాశమునం దృజియింతుఁగా
కిదే! 232

క. అనుటయు శివుఁడు ఫణీంద్రుని
ఘనతరసుజ్ఞానమునకుఁ గడు నలరుచు ని
ట్లనె నావచనంబున నీ
మనసునఁ గలకోర్కి దీఱు మానుము చింతల్. 233

వ. నీమనశ్శక్తియు వివేకమ్మును బరిశీలింప నట్లంటి నన్యథా
భావింపవలదు. భవదీయవాంఛితంబు ఫలించునుపాయంబు

సెప్పెద సావధానమతి నాలింపుమని మదాలసాప్రశ్నవా యంబు చెప్పఁబూనె నని జడుండు వాక్రువ్వ మీఁదివృత్తాం తంబు సాంతంబు వచియింపఁ దత్పిత యగు భార్గవుం డడు గుటయు. 234

శా. లక్ష్మాధీశ్వరపట్టబంధవిమలాలంకారుఁ, డక్షయ్యసా
రక్షేత్రార్జితధాన్యకోష్ఠభృతహర్మ్యస్థానవాసుండు, వం
శక్షేమంకర సాధువర్తన తనూజప్రాజ్యసేవావిశే
షాక్షీణప్రమదప్రఫుల్లహృదయుం, డవ్యాజకారుణ్యుఁడున్

క. విందుం, డారాధితగో
విందమనోహరపదారవిందుండు, బుధా
నందుండు, శ్రీసిరంగుకు
లేందుం, డాత్మజచతుష్టయీవిందుండున్. 236

పంచచామరము. క్షమాగుణప్రధానుఁడున్ విశాలమానసక్రమా
సమానమానమానుఁడున్ గృశానుతుల్యవిక్రమ
క్రమాపరాజితాహితప్రకాండకాండుఁడున్ లస
'జ్జమీనుదారు'లాంఛనప్రశస్తకీర్తి యెంతయున్.

గ. ఇది శ్రీగురుకరుణాసమాసాదితకవిత్వ 'కవితాభూషణ'
'విద్వత్కవిశేఖర' వెంపరాల సూర్యనారాయణ నామ
ధేయ ప్రణీతం బైన మదాలసావిలాసంబున
ద్వి తీ యా శ్వా స ము.

---

*

తృతీయాశ్వాసము.

క. శ్రీరంగనాయికాచే
తోరాజీవస్రవన్మధుస్వాద కళో
దారభ్రమరిత హృదయుఁడు
రారాజ్యద్యశుఁడు సత్త్రి రాజు దనరుతన్. 1

వ. జనుండు నిజజనకుం డగు భార్గవునితో మీఁదివృత్తాంతం
బిట్లు పలుకు. తండ్రీ! శివుండు ఫణీంద్రునట్లు మెచ్చుకొని 'భక్త
శేఖరా! అవహితుండవై వినుమని యీవైఖరి వాకొనియె.

చ. అమలమతిన్ స్వవాసమున కావటఁ జేరి పితృప్రియంబుగా
నమరిచి శ్రాద్ధమున్; బరిసమాప్తిని మధ్యమపిండ మారగిం
చి మది మదాలసాజననచింతన తత్పరవృత్తి నుండ మ
ధ్యమఫణమందు నుండి యుదయంబగు నాయమ నీకుఁ గూఁ
తురై. 3

క. మరణించునాఁటిమంజిమ
తరుణిమములు మెఱయ నామె తనతండ్రిగ ని
న్నరయచు వరానుసారము
వరలును సౌభాగ్యభాగ్యవైభవములతోన్. 4

— మదాలస పూర్వవయోరూపములతోఁ బుట్టుట —

చ. అనుచుఁ దిరోహితుం డైనయంబరమౌళి కృపాతిరేకమున్
మనమున సన్నుతించుచు ఫణాధరనాథుఁడు సానుజన్ముఁడై

జని తసపీటికిఁ, నెఱపి శ్రాద్ధ మువారమనోక్త మైనరీ
తిని దిని మధ్యపిండము; నుతించె నిటుల్ పితృదేవతావళిన్.

ఉ. దైవతము ర్త్యపన్నగులుఁ దాపసకోటియు శ్రాద్ధరూపపూ
జావిధులన్ భజింప; శుభసంతతసిద్ధియు గోత్రవృద్ధియున్
దీవనచే ఘటించుపితృదేవతలన్ వినుతింతు మత్సప
ర్యావిధిఁదృప్తులై యభిమతార్థము లిచ్చికృతార్థుఁజేయఁగన్.

సీ. బ్రాహ్మణక్షత్రియోరవ్యశూద్రుల పూజ
నముల నెవ్వారు తర్పణంబు గండ్రి
కవ్యమ్ములను స్వధాకారమ్ములను దృప్తు
లగుదు రెవ్వారు పావకాననమున
వలరుదు రెవ్వారు తిలగంధసుమధూప
దీపాదులను బాలఁ దేనియలను
నెవ్వారు వాంఛింతు రింపారఁ గాలశా
కము ముద్గమాషాదికము భుజింప
మూర్తులు నమూర్తులును నై నభో మహీ ర
సాతలాఖిలదిశల భాస్వరు లగుదురో
యెవరి యాశీస్సు వంశాభివృద్ధిహేతు
వట్టి పితృదేవతలకు సహస్రనతులు. 7

గీ. అనుచు మృత్యుంజయోక్తిఫక్కిని బితరుల
మదినిలిపి కన్ను లఱమోడ్చి మలఁచి యూర్ప్వ
గగనసంఛన్నముగఁ బడగలను విప్పి
యురగపతి ధ్యాననిష్ఠఁ గూర్చున్నతఱిని. 8

చ. కురులు నొసల్ బొమల్ కనులుఁ గూర్చుము నాసిక చెక్కులోష్ఠ,కం
ధరము లురోజముల్ ముకుళితద్వికరంబు వళుల్ వలగ్న, సుం
దరజఘ,నోరు,జాను,చరణంబు లొకొక్కటి పైకి వెల్వడన్
దరుణి ఫణీంద్రమధ్యముఫణంబునఁ దోఁచెఁ బయోఽబ్ధి లక్ష్మి
నాన్. 9

వ. అటు జనియించి కొంతతడ వావిరిబోణి యొకింతయూర్పు పు
చ్చుట, కనువిచ్చు, టంగములు సుంత కదల్చుట, లేక చేతిసం
బటు పడియుండ నాగవిభుఁ డాత్రముమై నొడిఁ జేర్చి సేద దే
ర్చుటయును గొంతసేపటి కురోగతవాయువు నాసఁ జేరఁగన్.

సీ. ప్రాణంబు లున్నవార్తను దెల్ప ననినట్టు,
లుస్సు రంచొక్క నిట్టూర్పు పుచ్చెఁ
జైతన్యమునకు సూచకముగా నక్కఁబ్ర
క్కలు నొయ్య నొయ్యఁ గదలుపఁజొచ్చె
గంఠగతార్తి దిగంబడ మ్రింగుచు
న్నటు క్రమంబున నొక్కగుటక వైచె
వికసన్నవాంబుజవిధమున నించించు
కగ నశ్రుపూర్ణమౌ కనులు విచ్చె
నూతిలోఁ బడ్డరీతి గొంతుకను వెడల
లేనిహీనస్వరమున విలీనవర్ణ
ముగను 'హా! జీవితేశ!' యం చగణితక్ల
మమున నెట్టెట్టొ పలికె నమ్మంజుగాత్రి. 11

క. 'అమ్మా! బ్రిదికితివే' యని
గ్రమ్మన నిరుగేల మెత్తగాఁ బొదివి కవో
ష్ణ మ్మగుబాష్పమ్ముల ఫణి
యమ్మానినిమేను దడియ ననియె నిటువలెన్. 12

గీ. 'బ్రదికి యున్నాఁడు తల్లి! నీభర్త, యడల
కడల' కన నట్టె లేచి 'యెక్కడను సుండె?
నొక్కపఱి చూపవా తండ్రి! నిక్కమానె ?'
యనుడు 'నూఱడుమా చూపెదన' యటన్న. 13

సీ. అన్న! ని న్నెన్నండు నరయ నెవ్వరవయ్య ?
యశ్వతరుం డనునహివిభుండ
నేలోక మిది యిట కెట్లు వచ్చితినయ్య ?
యిది రసాతలము, నా కుదితన్నతి
నానాథుఁ డెటుల ప్రాణము గాంచె? రక్కసు
మాయ యయ్యది, కాని మడియలేద
నాయత్తమామ లున్నారె జీవించి? యు
న్నారమ్మ నీకై విచారపడుచు
వచ్చునా ప్రాణనాథుఁ డీవంక కనఘ ?
తెత్తు రేపటఁ జూపెదఁ దేఱుకొనుమి
యని యిటు మదాలసాపన్నగాధిపతుల
కొక్కగడె సాగెఁ దొల్తఁ బ్రశ్నోత్తరములు. 14

క. పదఁపడి జాతిస్మృతిసం
పద నాయను భూతపూర్వవర్తన మెల్లన్

మది నెఱేఁగి 'జనక' యను చా
సుదతి ఫణీంద్రునకు మ్రొక్కి సొంపానగఁ బోర్చెన్. 15

వ. అయ్యెడ నయ్యశ్వతరుం డమ్మదాలస నయ్యంతర్గేహంబున డాఁచి యుంచి యాయమకు వలయునుపచారంబు లొనరింపఁ బరిచారికల నియోగించి యాగుట్టితరులకుం దెలియకుండఁ గట్టడసేసి భూలోకంబుననుండి వచ్చి తన్నుదర్శింపఁ గుతూహలపడుచున్న నందనులఁ జేర నరిగి కువలయాశ్వునకు సేమమా? కోంటికై వడి నిచ్చలు నరసి వత్తురా? వింతలెవ్వియుం బుట్టవుగదా? యనుటయు. 16

—♦ కొడుకు లశ్వతరునితోఁ దాము తాళికేతుని జంపువార్త చెప్పుట ♦—

ఆ. తండ్రి మిత్రుఋణము దలఁగఁజాలితిమి యే
కాంశమాత్రమంద యాలకింపు
మదియు దైవఘటన మనుకొందు మస్మదు
ద్భవము మెఱసె నర్థవంత మగుచు. 17

క. ఆమెయిఁ దపమున కీ వటు
పో, మేము యథాప్రకారముగ మాసఖుఁ డో
నామహితుని గాంచఁగఁ జనఁ
గా మునివరుఁ డతనికడ నొకఁడు గనఁబడియెన్. 18

ఆ. అతఁడు గాలవాహ్వయబ్రహ్మఋషి యని
యాతుధానవిజయహేతు వనియు
నమ్మదాలసాపరాసుత్వవార్త విం
చరుగుదెంచె ననియు నెఱేఁగి వేగ. 19

మ. భయభక్తుల్ గదురన్ బ్రణామము లొనర్పన్ మమ్ము దీవించి మా
నియు నశ్రుప్లుతవక్త్రుఁ డౌనతనితస్వివిప్రయోగార్తి యం
తయు నున్మూలముగాఁగ సంసరణతత్త్వంబెల్ల వారుచ్చి ధై
ర్యయుతుం జేయుచునుండె, మాకు నెద వైరాగ్యంబు సంధి
ల్లఁగన్. 20

వ. అది యె ట్లంటేని.

ఉ. ఎచ్చటఁ బుట్టె నాసుదతి? యెచ్చట నీవు జనించి? తిర్వ రె
ప్డెచ్చట నైతి రాలుమగ ? లేయది యట్టియపూర్వయోగ
ముల్
దెచ్చిఘటించెనో యలయదృష్టమె కూర్చె వియోగమంచునీ
యిచ్చఁ దలంపు మార్త్రిఁద్యజియింపు గ్రహింపు బుణాను
బంధముల్. 21

చ. అనవుడు రాజపుత్రుఁ డనె నార్య! భవత్కృపచే లభించునిం
తిని గొని తెచ్చిచూపెడియదృష్టము గల్గక పోయెనంచు నాఁ
గనివగ మున్గినాఁడ, ధృతి గాడ్పడు నేని వయస్యరాజితో
మనఁగలనే కళానిచయ మార్మికచిత్తవినోదరీతులన్. 22

ఉ. సాధువినుత్యశీల యగుసాధ్వి మదాలస నాకునై నిరా
బాధము జీవముల్ విడుచువార్తను వించుఁ గృతఘ్నుమాళిగా
నే ధరియింతునా యసువు? లిట్టికఠాత్ముఁడనైన నాకు ను
ద్బోధక హేతువై తమరు దోఁచుట శోకము పొంగ వార్ధియై

ఉ. దీనికి నేమి గాని గురుదేవ ! కళిందసుతాతటీగతుం
డౌ నలమానిమూలమున నంగన డిందె నటం చెటింగి య

వ్యానిఁ గనంగఁ బోతి బహువారము; లాయుటజంబు గాని య
హ్మానియుఁ గాని తోఁప రతిమాయుఁ డతం డెవఁడో యె
ఱుంగుదే? 24

క. నన్నుఁ దొలుతఁ గన్నంతన
కన్నుంగవ మోడ్చి కన్నగతి నావృత్తం
బు న్నెఱి వచించి వంచిం
చె న్నా ప్రేయసిని, మునులు సేయుదురె యిటుల్? 25

వ. అనుటయు నమ్మునిలలామంబు కించిత్కాలనిమీలితలోచనుండై యుష్ణదీర్ఘనిశ్వాసపురస్సరం బి ట్లను.

—♦ గాలవమహర్షి తాళకేతునికి బ్రహ్మయిచ్చిన వరము దెలుపుట ♦—

క. నాతండ్రి! యకట! వంచితు
లైతిరె మీ రెల్ల రటుల? యాఖలుఁ డనఘా!
పాతాళకేతు భ్రాత వ
గీతచరిత్రుండు తాళకేతుఁడు సువ్వే! 27

మ. పటుదోశ్శక్తిని నీవటుల్ రణమునన్ బాతాళకేతున్ వధిం
చుటయున్, దద్ధృతయామదాలసను గొంచున్ బెండ్లియై యిల్లు సే
రుటయున్, దాపసబృందరక్షణయశోరూఢిన్, సదాసౌఖ్యమొం
దుటయున్, జారముఖంబునన్ విని దురాత్ముం డాతఁ డీర్ష్యాళుడై. 28

ఉ. ఎవ్వతెఁ బెండ్లియాడి సుఖయించెడి యేఁకట నున్న సోదరుం
జివ్వనుగూల్చి యవ్వెలఁదిఁ జేకొని పెండిలియై సుఖంబుగా
నెవ్వఁడు పొల్చు; నాఖలు, మృగేక్షణ దానిని జంపకున్న చో
నెవ్విధి సోదరఘ్నభర మీఁగుదు? దమ్ముఁడ నెట్టు లయ్యెదం?

శా. ఆజిం గెల్చుట దుష్కరంబు, పగతుం డండీరుఁ, డామీఁదశ
స్త్రాజీవుండఁట, కాని తాపసవిధేయస్వాంతుఁ డౌఁగావునం
వ్యాజంబూని పఠింతుఁ గా కనుచు మాయాహానియై వచ్చి నీ
రాజీవానన నిన్నుఁ బాపెను గుమారా! తాళకేతుం డటుల్

క. నీమృతి విని యామెయు, గృహి
ణీమృతి విని తత్క్షణంబ నీవును, మృతులై
పో మది నెంచెం గానీ
యామాయ సగంబె పండినది దైవగతిం. 31

చ. అనుడు విషణ్ణమాహృదయ మంతయుఁ గ్రోధమయంబుగా మెయిం
గనకనలాడునిప్పుకలఁ గప్పినయట్లయి కోఁప రాజనం
దనుఁడు 'మునీంద్ర! వాఁ డెచట దాఁగెనొ చెప్పఁడి యిప్పుడే వధిం
తును దదసృగ్ఝరిం సలుపుదుం బ్రియకాంతకుఁ దర్పణాంజలుల్. 32

శా. భూమ్యాకాశపయోఽగ్నివాయువుల నేభూతంబునం దాఁగినం
దమ్యుం దక్షులు మామకాప్రతిహతాస్త్రజ్వాలికామాలికా-

ధూమ్యాపూరితరోదసీకముగ దగ్ధుఁ జేయనేనిన్ మనో
గమ్యాకార మదీయపత్నిఁ గలియంగాఁ బంచతన్ గాంచె
దన్. 33

క. క్షుద్రుఁడు మదాలసా ప్రా
ణద్రోహి సజీవుఁడై మనన్ క్షణమేనిన్
నిద్రింతునె చూపు జగ
దృద్రంబుగ వాని ద్రుంచి వైచెద నిపుడే. ?4

వ. అని యసహ్యక్రోధవిఘూర్ణితహృదయుం డగుకువలయా
శ్వునిప్రతినకు మనంబు దద్దరిల్లఁ గొండొక రాపడి మాలో
నేమి ట్లనుకొంటిమి. 35

చ. బహుళతరవ్యథాగ్నిఁ బుటపాకముగన్న మనంబు మోహదు
ర్వహ మయి ప్రాణవాయు వెడఁబాపదె స్థాయి మఱొండు
గానిచో
ముహు రబలా మృతిస్మృతి సముత్థితశోకము వైరశుద్ధి స
న్నహానజకోపరూపపరిణామము గాంచె నితండు దక్కఁగా.

క. చిరముగఁ బ్రత్యుపకృతి నీ
పరమాప్తు బహూకరింప భావించెద మ
త్తఱి యిపుడు వచ్చె నీసఖు
శిరసునపూ వాడకుండఁ జెండుదమె రిపున్ 37

గీ. అని తలఁచి లోకకంటకుం డైనతాళ
కేతు నాయువుప ట్టెఱింగిన మహాత్ముఁ
డని తెలుపఁ గోర మునియుఁ బెం పతిశయిలఁగ
ఇటుల వచియించె రక్కసుకుటిలవృత్తి. 38

శా. తుచ్ఛుం డాదితిజుండు సీధురసపాథోరాశి కుంభోద్భవా
నుచ్ఛిష్టం బనిమెంచి కాఁపురముసేయున్ భూతిభోగాదికా
విచ్ఛిన్నంబయి తత్సముద్రగత మహాద్వీపంబునందొక్కటన్
దచ్ఛాయన్ గనఁజాలరెవ్వరును గన్నం బో రఘుత్రస్తులై.

శా. సేవల్ సేసి విధాతమెప్పుగొని వాంఛించెన్ వరం బంచు నా
దేవానాంప్రియుఁ డోకుమార! త్రిజగద్దివ్యద్విపాజ్జంతువుల్
ద్యావాభూముల నెందు నున్నఁదనుఁ దెగ్గల్ జేయఁగాలే
నటుల్.

దేవజ్యేష్ఠుఁడు నిచ్చె రక్షకయి యర్థించెం గదాయన్మతిన్.

క. ఆవరమునొంది యే మన
నావిష్కృతగర్వుఁడై నిశాటుఁడు రక్షో
దేవమనుష్యాదులఁ మా
యావి యగుచుఁ గలఁచు జగము లట్టిటుసేయున్. 41

క. అని తెలుపఁ గ్రుద్ధావేశం
బున నాతఁడు మండలాగ్రమును గొని, తోడన్
గొన కెవ్వని, గువలయవా
జని నెక్కి చనెన్ విరోధిఁ జెండాడుతమిన్. 42

ఉ. మేము సదృశ్యరూపమున మిత్రునిపజ్జన యేఁగుచుండ న
య్యా! మిహిరుండటుల్ గువలయాశ్వము నెక్కి ప్రతాపదుర్నిరీ
క్ష్యామితధాటితోడ లవణాంబుధి నిక్షురసాబ్ధిదాఁటి హా
లామదగంధిలోర్మిబహుళం బయి యొప్పు సురాబ్ధిఁదాఁ
నెన్. 43

సీ. అట్లు దార్కొని మధ్యమహాబ్ధి పెద్ద
దీవి యగపడఁ దురగంబు దిగి యతండు
ఆకసము దాఁకుకోటయుం దలరుసౌధ
పంక్తిఁ జెన్నారునొకపురీవరము గాంచి. 44

చ. ఇదియ యగున్ దపస్వివచియించిన తత్సురవైరి దుర్గమా
స్పద మగుపత్తనం, బెటుపొసంగును దీనఁ బ్రవేశ? మెట్లు ద్రుం
చెదను ద్విపాద్గణంబునకుఁ జెందిననే? నకటా! యుపాయ మె
య్యది యనికోరినన్ దెలుపఁడా ముని? యింతదలంపఁగినక్కమై

క. అని వెనుక కరుగుటా ముం
దున కేఁగుటయా? యటంచుఁ దొట్రిలుచును రా
ట్తనయుఁడు తురగస్కంధం
బునఁ బాణిని మోపి నిలిచి ముగ్ధుఁడగుటయున్. 46

వ. మే మిరువురమును నదృశ్యరూపంబునఁ గువలయాశ్వంబు-
ఖలీనపల్యాణంబులం దావహించి ప్రేరించుటయు.

చ. దిక్కులు పిక్కటిల్ల నతితీవ్రముగా సకిలించుచున్ జెవుల్
నిక్కఁగ నుక్కుమీఱ శరలీలఁ దదుత్తమవాజి వాఱి పెం
పెక్కినకోట దాఁటి, పురి నెందఱో యాశ్వికు లడ్డుకొన్నఁ జేఁ
జిక్కక తాళకేతుఁడు వసించుహజారము మ్రోల వ్రాలు
డున్. 48

క. చుక్క తెగిపడ్డపగిదిని
నక్కువలయతురగ మగ్రమం దగపడ; నా
రక్కసులఱేఁడు చెంతకుఁ
గ్రక్కునఁ జని దానిరూ పెగాదిగఁ గనుచున్. 49

శా. అరరే! యియ్యదియాఋతధ్వజుని వాహంబట్లకోఁ జెం నిజే
శ్వరునిం బాసి ఖలీనపల్యయన భూషాభూషితంబై యిటుల్
పఱతేరంగత మేమగుం? రిపులుచంపం గాని, దిక్కేది యి
క్కరణిం దిగ్భ్రమమొత్తి దిగ్భ్రమణముం గావించు నంచెం
చెదరం. **50**

శా. ఈగుఱ్ఱంబఁట వాసరార్ధమున నే యేడేడులోకంబులం
వేగం గ్రుమ్మరి వచ్చు నందు; రిటు దా విశ్వాసమొ
ప్పం మదీ
యాగారంబును జేరవీడుదునె? యం చాసక్తిఁ మైఁదట్టుచుం
వాగెన్ బట్టె సురారి పల్యయనబంధగ్రంథి సంధించుచుం.

క. పట్టుటయు మేము మారూ
పట్టె గని వికంకటస్ఫుటాటోపముతో
నెట్టయెదుట నిలువఁగ, దితి
పట్టి యదురుగుండె రిచ్చవడి కొంతవడిం. **52**

ఆ. ధైర్య మెనసి మమ్ముఁ దండింప నాయుధ
మ్ములకు నలువలంకు గలయఁ జూచు
చున్న కన్నెఱింగి యన్నిశాటుని పాద
హస్తనిగళయుగళ మైతి మేము. **53**

శా. మమ్ముం జంపి యెటేని తేనివిడిపింపం గ్రమ్మ తద్భృత్యలో
కమ్ముం దీవ్రవిషాగ్నికీలలను సింగాలమ్ములం జేయ, ధై
ర్యమ్ముం వీడ్కొని తక్కురక్కసులు చేరం గంపమొం
దంగ; మే
మమ్మాంసాశిని గాంచి పల్కితి మనేయామర్షవాగ్వైఖరిం.

శా. ఓరీ! పాపవిచార! క్రూరమతి! మాయోపాయధౌరేయ! సా
ధ్వీరత్నంబుమదాలసన్ గుసుమగాత్రిన్ వంచనన్ ద్రుంచిర
క్షోరూపం బచరించుదాఁకఁ జలమున్ సాధించితే? యింక నే
దారిన్ బోయెదు ప్రాణధారి వయి, తత్పాపంబ నిన్
మాపదే? 55

శా. కన్యారత్నము నాఁచి తెచ్చి హరమున్ గావించు నీయు
న్నదా
ర్జన్యం బెన్నఁగ న్యాయమున్, దురితపూర్ణస్వాంతు నా
కూర్మిని
జన్యక్షోణి వధించు టక్రమము నౌనా? యానుబో వైరిఁగా
కన్యాయంబుగఁ దత్సతిన్ గెడపి తే మాసించిరా బాలిశా?

చ. తులువను నిన్నుఁ బ్రాణములతో విడువన్ మహి కెల్లద్రో
హమున్
సలుపుట, గాన దేవుని మనంబున ధ్యాన మొనర్చుకోర! నీ
తల దెగెరా? ద్విపాత్తులకుఁ దక్కక తిక్కినవేని గూఢపా
త్కులు లగుమాకుఁ జిక్కి బ్రదుకుంజవిఁ గాంచఁగ నీతరం
బాకో. 57

క. అని కనలి దూఱి తద్గళ
మును గోటలఁ గఱచి వదనముక్తవిషమహా
గ్నిని నసుర బసుమ మొనరిచి
పనిచితిమి తదగ్రజన్మపజ్జకుఁ దండ్రీ! 58

ఆ. అట్లు నిస్సపత్న మగునట్లు గావించి
ద్విజకుమారహూపధేయుల మయి

యత్తురంగ మెక్కి యలవోక సింధుతీ
రస్థు మిత్త్రుఁ గాంచ రా నతండు. 59

ఉ. పెద్దగ బాహులెత్తుకొని ప్రేమముతో నెదురేఁగుదెంచి మ
మ్మిద్దఱఁ గౌఁగిటన్ బొదివి 'యెప్పుడువచ్చితి రన్నలార! యె
ట్లద్దితిపుత్త్రుఁ గంటిరి? మదశ్వ మిదెక్కడ మీకుఁజిక్కె? వాఁ
డెద్దియొ నర్చుచుండెఁ? దరమే ననుఁబోటికి వానిమార్కొనన్?

క. అని మారాకకు నబ్రం
బెనయుచుఁ రిపుఁ దునుమువెర వెదేఁ బనుపడునే
యని తహతహ నొందెడుమా
యనుఁగుంజెలికాని కిట్లు లంటిమి వెంటన్. 61

శా. అన్నా! నీ వటు గాలవర్షిపలుకుల్ సాంతంబు నాలింప క
స్థన్నక్రోధవశుండవై యపుడ యశ్వం బెక్కి విద్విడ్వ్యధో
త్పన్నోత్కంఠను బోవఁగాంచి 'విధిదత్త్రం బౌవరంబెంచఁ డా
యె న్నిష్కారణ మేమి యానొకద? యం' చేమొంతొ చింతిల్లు
చున్. 62

వ. నీకంటె మున్ముంద యాదైతేయునంగమచ్చ మెఱుంగ
వానివీటికిం బోయి వానిఁ గాంచఁ బ్రతీక్షించి యుండ మా
యండకు వచ్చినయీకువలయాశ్వంబుఁ బ్రేరించి ద్విపాజ్జం
తువులకు వాఁ డవధ్యుండు గావున దీనిచేతఁ జంపించితి"మని
మాగూఢపాత్త్రంబు నిగూఢం బొనరించి యథాపూర్వ
ముగాఁ బలికినట్లు పలుకుటయుఁ గువలయాధీశుండు సంతోష
పరవశుండై మాకిట్లనియె

ఉ. జాతి, వయఃకళాభిజన సంపదలం దెదిఁ గాదు మైత్రికిన్
హేతువు, ప్రాజ్ఞనుస్సు కృతమేయగుఁగాని; సఖుండుగల్గఁగాఁ
జ్ఞాతినియోజ్యబాంధవులు సైన్యములున్ ధనముల్ వృథా
గదా
చేతముఁ బ్రాణ మర్పణముసేసి విపత్తున వీరు గాతురే? 64

వ. అని మామైత్రిని శ్లాఘించి.

చ. నదు లయి చెమ్మటల్ మెయిఁ దొనంకఁగఁ గ్రోధమునుండి
'బుఱ్ఱు' మన్
రొద యుదయింప నూర్పు లనణుత్వము గాంచఁ; జలింప
దేహ, మ
య్యెదుటన నిల్చియున్న తురగేంద్రము డాసి కరంబుతోడ స
మ్మదమున మూఁపుదట్టు చనమ్రప్రియతన్ నుతియించె నీక్రియన్

శా. 'అంభోజాప్తవరప్రసాదమవు, దేవారాతి జీవానిల
స్తంభాభిజ్ఞుడ వస్మదీయసకలాశాకోటిరాజజ్జయ
స్తంభాలంబమ వద్రివార్నిధిమరుత్తారాధ్వచారక్రియా
లంభూష్ణుండవు వాజిరాజ! నినుఁబోల్పన్ గల్పకం బల్ప మా.

మ. అనిముమ్మాఱు ప్రదక్షిణించి పటుభక్త్యావిష్టుఁడై మ్రొక్కి మె
ల్లనఁ గందంబు కరంబునన్ జఱచి పల్యాణంబు కళ్యెంబు చ
క్కన గాఁగూరిచి యంకవన్నియఁబదాగ్రంబూఁదిపైనెక్కి మ
మ్మును దోడ్కొంచును 'ఢే' యనంగఁ దురగంబున్ బాఱఁ
జొచ్చెన్ దివిన్. 68

గీ. అతుల హాలాసముద్రంబు నతకరించి
యిక్షురససాగరము దరియించి యుప్పుఁ

గడలి నశ్రమమున దాఁటి పుడమి సేరి
క్రమముగా వచ్చి గాలవాశ్రమము సొచ్చి. 69

క. 'అరిఁ జంప నేను దెలిపెడి
వెరవు వినకె చనెఁ గుమారవిభుఁడే మగునో
యరిచే' నని కలఁగుచు నెను
రరసెదు గాలవున కెఱిఁగి యఖిలము వినిచెన్. 70

వ. వినుచుటయు నయ్యనఘుండు.

—♦ కువలయాశ్వునికి గాలవమహర్షి హితోపదేశము ♦—

చ. అకట! యమర్ష మంతరభియాతిగణంబునఁ గ్రూరమై, విమ
ర్శకత హరించి, గౌరవము చక్కొనరించి, విపత్పరంపరన్
వికలతఁగూర్చి, యెల్లెడల వేరిమిఁ దాటిచి, యెప్పుడెందు గె
ల్పొకలవమున్ ఘటింపదుగదోయి! యెఱుంగవె యీరహ
స్యమున్. 71

మ. తగునయ్యా! యిటువంటిసాహసము, సొంతం బేను వాక్రు
వ్వకే
పగతున్ జంపఁగఁ గ్రోధఘూర్ణితనిజస్వాంతుండవై యేఁగి, త
ప్పగిదిన్ దైవవశంబునన్ సఖులునశ్వంబున్ సహాయంబులై
పగతున్ గూల్చిరిగాక; నీవ యెదిరింపం గల్గ; నేమాడువో!

గీ. ద్విపదుఁడవు నీవు తగవు వధింప నసుర
పతిఁ; జతుష్పాత్తునో గూఢపాత్తునో ని
యోగ మొనరింప నుండ నీ వేఁగి తైనఁ
గాకతాళీయముగ గెల్పె కాంచఁ గంటి. 73

సీ. కలుగునే గెలుపుగాక మహోందు నీ కెందు
భానుప్రసాద సంపత్తిఁ జేసి
యోర్తురే యాజిఁ దిగ్మూర్తు లేనియు సర్వ
శస్త్రాస్త్రవిజ్ఞానశాలి నిన్ను
నిల్తురే విద్యల నీముందు షాణ్మాతు
రాజ్ఞాసనాధీంద్రు లైనఁగాని
కలఁతురే యప్సరోంగ లేని యేకప
త్నీవ్రతస్థితుఁడ వౌనీమనంబు
భూతభావిభవంతిభూభుజులు నిన్నుఁ
బోలఁగలరయ్య ధర్మసంపూర్ణపాల
నమున రిపుశాతనమున దుర్దమహ్యాషీక
చయవశక్రియ, సౌమనస్యమునఁ బుత్రి? 74

గీ, అరయ నన్నింటఁ బూర్ణుండ వైతి మున్న
కాని యిట్టు లనాశ్రమి గానె యుంట
యెంతయు నధర్మ మనుచు గర్హించు స్మృతుల
యరయకుందువె యని సంశయమ్ము దోఁడరె. 75

క. అనుటయు మార్వలుక కఫో
వనతాననుఁ డగుచుఁ గన్గవం బాష్పంబుల్
దొనఁక 'మదాలసఁ గోడనె
చనె నాగృహిధర్మ' మనువిశాంపతి కనియెఁ. 76

క. మీాపేర్మి మట్టిదియు, దై
వపేరణమునను దెగియె, పగపొందుచు ధ

ర్మపప్రశయ మొనర్చెదె యీ
విపార్ర్భకు లక్కొంత వెస ధీర్తి సుమీ. 77

వ. అని మావంకఁ జూచినవ్వుచుఁ బలికి, పెక్కుధర్మంబు లక్కుమారనృపతికిం జెప్పి పోనంపిన నక్కువలయాశ్వుతోఁ జనియాతనినింట డిగ్గవిడిచి యిటకువచ్చితిమి సుమా. 78

క. అని తాళకేతువధముఁ
వినుచుసుతులఁ గాంచి భోగివిభుఁడను 'నృపనం
దనున కుపకార మెదియో
నొనరుపుఁ డని యంటి; నటుల నొనరింత్రుబళీ! 79

—♦ కువలయాశ్వుని నాగకుమారులు పాతాళమునకుఁ గొనిపోవుట ♦—

చ. అదిగద! మైత్రిలక్షణ మహర్నిశముఁ మిముసోదరత్వసం
పద నటు లాదరించు గుణమండనుఁ డౌసఖుకార్యముఁ
రుచుల్
పొదల ఘటించి మీరుఋణముక్తుల రైతిరి, మీకుఁదండ్రినై
ముదితుఁడ నౌనసుఁ సయితముఁ ఋణముక్తు నొనర్పఁ
జూడరే! 80

ఉ. ఆయనఘుఁ గనుంగొన నిరంతర మువ్విళులూరుచుందు; నే
లా యఁలవోక నేని యిట కర్మిలిఁ దోడ్కొనిరా రొకప్డు? నం
చాయతహార్ద ముట్టిపడ నంటయు వెంట నె పాఁపరాసుతుల్
పోయి, ఋతధ్వజుంగదిసి, పూర్వమటులఁ విహరించు నత్త
ఱిఁ. 81

ఆ. తాళకేతువధకథల్ తుదమొదలు లే
కెలమిఁ జెప్పికొనుచు నిష్టలీల

నాటలాడుకొ నెడునంతరమ్మునన్ నిట్టు
లనిరి ఫణికుమారు లధిపసుతుని. 82

క. అన్నా! నీసన్నిధి కే
మిన్నాళ్ళుగఁ జెలిమి నెంచి యేతెంతుమొ, య
స్మన్నిలయమునకు నరుదే
వెన్నఁడు; సౌహార్దధర్మమే యిదిచెపుమీ. 82

చ. అన— నృపసూతి వల్కు హితులార,! యిటాడఁగ నేనె? నాని కే
తన మిది మీది కాదె? యెడఁదన్ నను నన్యుఁగ నెన్నఁ జన్నె? వా
హనధనధాన్య రత్నవసనాది మదర్థములందు నెవ్వియె
వ్వని కిడఁగోరుకొన్న నొసవం దగుఁ బ్రేమయె యున్న నా యెడన్. 83

గీ. పాపవిధిహతుఁడను గాన నాపగిది గృ
హమున నాయెడ మమత మీ కమరదాయె
హితము నా కూన్చుచు ననుగ్రహింతు రేని
మమతఁ గాంచుఁడు మద్గృహార్థములపట్ల. 84

క. మీసర్వస్వము నాయది,
నాసర్వము మీఁది, సఖుఁడనన్ బాహిరమై
భాసిలు ప్రాణము, కావున
నీసరణి విభేదమెంతు రే నొట్టుసుఁడీ. 85

గీ. అంచుఁ జెలిమిఁ గించిత్తు కోపించి పలుక
కువలయాశ్వుని గాంచి వ్యాకోచవారి

రుహాముఖులై మోము లలర నయ్యహిపతనయు
లిటుల పలికిరి వికసితహృదయు లగుచు. 86

ఉ. అన్న ! త్వదుక్త మంతయు యథార్థము, మేమును నట్లె చిత్తమం
దెన్నదు, మన్యథా తలఁప; కియ్యెడ 'మాయిలుసేరనీవు ర
మ్మన్న? య'టంచు వేడ జనకాజ్ఞయ హేతువు; నిన్నుఁ జూడ మా
యన్న సతంబు గోరు, భవదానయదార్థను యంపె మమ్ము ల౯. 87

చ. అనవుడుఁ 'దండ్రి రమ్మనియెనా? కృతకృత్యుఁడ ధన్యుఁడ౯ జుఁడీ"
యనుచు ఋతధ్వజుండు రయమూర వరాసన ముజ్జగించి మే
దినిఁ బడి మ్రొక్కి 'పోవుదమిఁకే! జనకాజ్ఞకు నెన్నఁడు౯ విలం
బన మొనరింప నేను"నని భక్తియు రక్తియుఁ బొంగి పొర్లి పో౯.

గీ. తలఁప మీతండ్రి యనఁగ నాతండ్రి కాఁడె
యట్టిమహితునియాన కేం డైన నాల
సింతునే? నన్నుఁ జూడ వాంఛించువార్త
యున్ననా ళ్లేల చెప్పరో యన్నలార! 89

క. ఎంత ప్రమాద మొనర్చితి
మింత దెలుప రెప్పుడుఁ దండ్రి దోఁకట మీఁదల్
సంతతము కలియుదుమె యా
వంత తలఁప జనకదర్శనార్థము నేను౯.

ఉ. ఆయన ప్రేమ చిందఁ దను నారయఁ గోరెడుదాఁకఁ బోని నై
ధేయుఁడ; నన్ను వంటి యవిధేయుఁ గృతఘ్నుని నెందుఁ గాంచినా
రే? యొకనాఁడు తత్కుశలవృత్తము ప్రశ్న మొనర్పఁ; గాంచ నే
నై యట కేఁగుదేరనకదయ్యా! పదం డిదె వత్తు వెంబడిన్.

వ. అని యాదందశూకేంద్రనందనులం గూడి ధరాధిపనందనుం డమందభక్తి నప్పుడ పురంబు వెల్వడి పాదచారియై మార్గమధ్యంబున వింత లరయుచు సుదూరం బరుగునంత.

శా. మాధుర్యప్రచురంబు శీతలిమసంపన్నంబు మానోజ్ఞక
శ్రీధుర్యంబు నభంగభంగపృషదాద్రీభూతమూలప్రతీ
రాధేయద్రుమశోభి, హంసబకచక్రాక్రీడితాంభోజషం
డాధారం బగు గౌతమీనదిప్రవాహం బడ్డ మయ్యెన్ స్ఫూర్తిన్

చ. పరమపవిత్రవారిఝరభాస్వరమైన తరంగపంక్తిన్ సమా
చరిత వగాహ సాంధ్యవిధి సప్తహయార్చనులై విలాసభా
సురగతిఁ దీరమందుఁ గనుచున్, వినుచున్ జలపక్షిసంకుల
స్వరములు; గాంచుచున్ బ్రకృతిసంపదసొంపు, లెలర్చి రాత్మజుల్

వ. అట్లు కొండొక విహరించి యన్నదీమధ్యంబునుండి సైకతంబులం బోవుచున్న యన్నాగకుమారుల ననుసరించి యేఁగుచు నాకువలయాశ్వుండు వారలనివాస మవ్వలితీరంబున నున్నది కాఁబోలునని యాత్మఁ దలంచువవసరంబున. 65

గీ. అన్న! కన్నులు మూసికొ మ్మంచుఁ గువల
యాశ్వు నిరుగేలు పట్టి నాగాత్మజులు స్వ

మూర్తులు ధరించి క్షితిబిలమ్మున రసాత
లమునకుం గొనిపోయి రబ్రింపుశక్తి. 96

ఉ. అంతటఁ గన్నువిచ్చి యరయన్ ఫణసీమలు స్వస్తికాంకనా
కాంతము రత్నకాంతమును గా ఘనులై కనిపించువారి భూ
కాంతుఁడు చూచి, విస్మయవికస్వరలోచనుఁడై 'సరోజభూ
సంతతివారె మీ' రని హాసన్ముఖుఁడై పరిపృచ్ఛసేయఁగన్

ఉ. అశ్వతరాత్మజుల్ కువలయాశ్వునితోఁ దమతండ్రిఁ పన్నగా
ధీశ్వరుఁ డంచు శాంతుఁ డని దేవసమిత్స్తవనీయకీర్తి యం
చశ్వతరాహ్వయప్రథితుఁ డంచు వచింప;ముదబ్ధిఁ దేలి భూ
మీశ్వరుపట్టి కొంతవడి యెంతయు వింతగ నెంచె నెమ్మదిన్.

వ. అట్లు విస్మితుం డయి క్రమముగా వస్తుస్థితి యెఱింగి స్వా
స్థ్యంబు నొంది.

సీ. నవరత్నమయమండన శ్రీయుతకుమార
తరుణ స్థవిర భోగిపరివృతంబు
హారకేయూరమంజీరాద్యలంకారి
తాంగక నాగకన్యాయుతంబు
వేణువీణాస్వనాన్వితగీతమర్దళా
ద్యాశోద్యహృద్యసౌధాంచితంబు
సమృతకాసారరసాభ్యుదితోత్ఫుల్ల
తరులతాసుందరోద్యానతతము
నంధతమసాద్మరమణీమహాప్రభా వి
తానపరిహృతదినకరం బైనభుజగ

జగము గని వింత యనుచు నౌరగకుమార
వరులబడి వీథిఁ జనె ఋతధ్వజుఁడు వేట. 99

చ. రతనపురాచబాటలు, సురస్వరసంకులమైనపేట, లు
న్నతమగుపైఁడిమేడలు, ననంతము ముద్దిడుకోటగోడ, లూ
ర్జితు లగుభోగిసంతతులు, జెన్నులతిన్నెలు నాగకన్నెలున్
క్షితిపతిసూతిచూపులకుఁ జిత్రములై కననైరి యెల్లెడన్.

వ. వీరలు పన్నగులౌట నీజగంబు పాతాళ, మియ్యది భోగవతీ
పురంబు నౌఁగదాయని రాకొమరుండు నిశ్చయించుకొనియె.

శా. ఆరీతిన్ బురలక్ష్మిఁ జూపులన గాఢాశ్లిష్టఁ గావించుకొం
చారాజన్యసుతుండు నెచ్చెలులచాయన్ దన్మణీధామమున్
జేరంగాఁ జని శూరపన్నగభటానీకాతిసంబాధమై
శ్రీరమ్యం బగునాగరాజుసభఁ జొచ్చెన్ మెచ్చెఁ దచ్చారి
మన్. 102

—♦ అశ్వతరుఁడు కువలయాశ్వుని గౌరవించుట ♦—

వ. అట్లు మెచ్చుచు నెచ్చెలులతో రచ్చం జొచ్చి.

సీ. ధృతదివ్యమాలికాదివ్యాంగరాగది
వ్యామూల్యసూత్రాంబరాభిరాము
లలితముక్తాఫల లతికామనోజ్ఞహా
రాలంకృతాతివిశాలవక్షు
మణిమయకుండలమకుటకేయూరకం
కణమేఖలాపదాంగదవిలాసు
వైదూర్యవిద్రుమవ్రాతాంతరితరూప్య
హాటకసింహాసనావభాసుఁ

బంచముఖ, దశరసనా, ద్విపంచనేత్ర,
మూర్తి సమవేతుఁ బాండురకీర్తిపూతు
నమృతమయమానసాంతరు నశ్వతరుని
గనె ఋతధ్వజుఁ డక్షియుగ్మంబు దనియ. 103

మ. కని యల్లంతన మేను పొంగఁగ నమస్కారంబు గావించుత
జ్జనపాలాత్మజు నాత్మజుల్ దెలుపఁ బాతాళేశ్వరుం డాసనం
బును వీడ్కొం చెదురేఁగి పెద్దగఁ గరంబుల్ సాచి గాఢోపగూ
హనముల్ సల్పఁ 'జిరాయు జీవ'యని మూర్ధాఘ్రాణముల్
జేయుచున్. 104

గీ. మఱియు నిహతవిరోధిసమాజుఁ డయి
శుద్ధమతిఁ దోడ జనకసుతూర్ణమ్ము
సలుపుదువు గాక యంచు నాశాసనంబు
సేసి యాసీనుఁ జేసె సర్వాసనమున. 105

వ. అంత.

సీ. పళ్లెరం బొకఁ డంఘ్రిపాళికిక్రిందుగఁ బట్ట
నొకరుండు గడిగెఁ బాద్యోదకముల
నునుఁజేల నందీయఁగ నొకండు, వేఱొకం
డది గొని తడి వోవ నల్ల నొత్తెఁ
బానీయ మొకఁడు దేఁ బో, నొకరుం డేఁగి
చెచ్చెరఁ దెచ్చి యందిచ్చెఁ దాని
నదుటిలేఁజెమ్మటల్ గదిసి యొక్కం డొత్త,
విసరె నొక్కండు క్రొవ్విరిసురంటి

నగరొకం, దత్త రొకఁడు, పీఠ్య మ్మొకండు,
చందన మొకండు నొసఁగె నీసరణి నుపచ
రించి రారాజపుత్రు దర్వీకరేంద్రు
కన్నుబొమసన్నలనె యూడిగములగములు. 106

క. అన్యోన్యకుశలపృచ్ఛా
మాన్యు లగునసంతరము కుమారనృపుఁ డసా
మాన్యమహిము నహిమహిరా
జన్యుఁ బలుకు నిటలఘటితచటులాంజలియై. 107

ఉ. ఈయెడఁ జూడఁ గోరి తని యీసుహృముల్ వచియించు దాఁక సు
శ్రీయుతుఁ దండ్రి నిన్ను దరిసింప నొకప్పుడు నేని రాని యా
నాయపరాధకోటి కరుణన్ క్షమియించితి వంచుఁ దొల్త నా
ర్యా! యనవేని యెట్లు భవదగ్రమహిన్ నిలువంగఁ జాలు
దున్. 108

క. నీదుతనయులకు నాకు న
భేదాధ్యవసాయ మాట వినియుఁ బృథక్త్వా
పాదనసూచక మగు పూ
జాదిక మీ విటు లొనర్చు టరయఁగ సిగ్గా. 109

శా. భక్తిన్ నీపదపద్మధూళిఁ దలఁదాల్పన్ వచ్చు నాచే మహా
రక్తిన్ సేవలుగొంచు దీవనలు మాత్రన్ గూర్చి పోనంప, శా
సక్తిన్ దేవునిగాఁదలంచి యిటుపూజల్ సేయఁ దండ్రీ! భవా
దృక్తేజస్వుల కర్హమే? సుతుఁడఁ గానా నీకుభావింపఁగన్.

చ. అని భయముఁ నయంబు వినయం బనయం బగునానతోఁ బేనం
గొనఁ దలవంచి యంజలిని గూర్చి వచించు ఋతధ్వజుఁ గనుం
గొని భుజగేంద్రుఁ డిట్లు పలుకుఁ బులకల్ మొలకెత్త మేన నం
దన! యభినందనీయము గుణంబొ వయస్సొ వచింపు మేర్పడ న్. 111

ఉ. ధన్యుఁడ వైననీగుణవితానము నీదుపరోక్షమందు సౌ
జన్యధనుల్ మదాత్మజు లజస్రము గాన మొనర్పుచుందుఁ, ద
న్మాన్యగుణంబులన్ ద్రికరణంబులఁ బాయ కుదారశౌర్య మూ
ర్ధన్యుఁడవై యొసంగము చిరంబు ప్రసూజనయత్రిధీనతన్

సీ. శ్లాఘ్యంబు సద్గుణశాలి జీవితము వి
వర్జితగుణుఁడ జీవచ్ఛవంబు
తల్లిదండ్రుల కనంతసుఖంబు, రిపులకు
హృదయజ్వరం, బాత్మహితము, పూజ్య
జనులకు విశ్వాసమును ఘటియిల్ల వ
ర్తించెడు సుగుణగరిష్ఠు నెపుడు
దేవపితృద్విజార్థిస్నిగ్ధ బాంధవుల్
దీవించెదరు 'చిరం జీవ' యనుచుఁ
బరుల దూఱక, పేదలఁ గరుణఁగాచు
చాపదల మున్గువారి కుద్ధర్తయగుచు

వెలయు సుగుణైకధనుని జీవితమె జీవి
తమ్ము గా కన్యునిది జీవితమ్మె తలఁప ? 113

వ. అని యశ్వతరుండు శ్లాఘాగర్భితంబుగను బ్రేమనిర్భరంబు
గను నాశీర్వదించె నంత.

క. వినవచ్చె మధ్యమాహం
బును దెలుపఁగ శంఖనినదములు మోసలపై
నను వొప్పెడు గడియారం
బుననుండి పయోదఘోషమున కెన యగుచున్. 114

గీ. కొలువు సాలించి యహికులతిలకుఁడంత
స్నానమందిరమున కాత్మజాతు లధిప
సూనుఁడును దాను నేఁగి యచ్చో నియోజ్య
సమితి దీర్ప నభ్యంజనస్నాన మాడె. 115

సీ. అగరునూనియఁ దలయంటెఁ బన్నగి యొర్తు
కొనగోళ్లఁ గురులచిక్కును సడల్చె,
యొకనాగకన్యక యుద్వర్తన మొనర్చెఁ
బరిమళ ద్రవ్యలిప్తముగ మేన
మృగనాభిఘనసారమిళితపటీరపం
కమునఁ గూరిచె నటకలి యొకర్తు
ఫణితలోదరి యొర్తు మణికలశావర్జి
తంబైన పన్నీటఁ దడియఁ జిలికె
జలకమార్చె నొకర్తు, గొజ్జంగి నీట
నొత్తె మైతడి నునుఁజేల నొకభుజంగి

సురభిభూషాప్తి నీటార్చెఁ గురు లోక ర్త
రాకుమారుని కపుడు పరాకు లేక. 116

మ. జలతా రంచుల మేల్బుట్టా పనివిలాసం బొప్పుకౌశేయవున్
వలిపంబుల్ మెయిఁగట్టఁబెట్టి పటుగంధద్రవ్యమిశ్రంపుఁబూఁ
తలఁ గైసేసియుఁ గస్తురిన్ దిలకమున్ దాల్పంగ నందిచ్చి ని
స్తులభూషాళి నలంకరించి రహిం పుత్రుల్ మిత్రుఁ బితాజ్ఞచే

ఉ. అయ్యెడఁ బానసీల్ పచనమయ్యెఁ బదార్థములంచుఁ దెల్పఁగా
నొయ్యన బాంధవాతిథి సముత్కరసాంద్రము భుక్తిశాల క
క్షయ్యముదాప్తిఁ జేరి సరసన్ సుతులున్ నృపసూతియుండున
ట్లయ్యురగేంద్రుఁ డొక్కరుచిరాయతపీఠికఁ గూరుచుండి
దాన్. 118

క. ఇష్టాలాపమ్ములందో
మృష్టాన్నము వారిబంతినే ఫణివిభుఁడున్
దుష్టి యొదవ సాపడి యుప
విష్టుఁడయి వినోదమునకు వెస రాఁ బనుపన్. 119

—♦ అశ్వతరుఁడు కువలయాశ్వుని మనస్సును పరీక్షించుట ♦—

చ. సురుచిరహావభావ చటుసూక్తిచమత్కృతులై త్రిలోక సుం
దరు లగు నాగకన్యలు సుధామయ సుస్వరగీతికా విక
స్వరనటనాభినీతుల రసంబులు చిందఁగ నాడ, రాట్సుతుం
డరయును మానియై, విను ననాదరుఁడై, ద్రవియింప లేఁడెదన్.

క. అది యెఱిఁగి భోగివిభుఁ డ
మ్మదవతులను బోవ నంపి మహీపతిసుతునిన్

హృదయంగమ మగుకథలఁ
ముదమునఁ దేలించి ప్రేమమున నిటు వల్కెన్. 121

సీ. అయ్యా! నేఁ డీవు మాకు నభ్యాగతుఁడవు
గాన సూనుండు జనకు శంకను దొఱంగి
యడిగినటు నన్ను నీ కిష్ట మడుగఁదగున
యంబర సువర్ణ ధన వాహనాది నెదియు. 122

ఆ. అనుడుఁ గువలయాశ్వుఁ డను దేవ! నీప్రసా
దమునఁ గలవు సుమ్మె తండ్రియింట
స్వర్ణరత్నవిత్తవస్త్రాదికము లెల్ల
నేల నాకు? నేన యిత్తుఁ బ్రజకు. 122

సీ. సర్వసర్వంసహాచక్రశాస్త నాదు
తండ్రి గలవేయియేండ్ల కింతయుఁ గొఱంత
నా కెటుల గల్గుఁ? బాతాళలోక మేలు
నీకరుణఁ గంటి, నిం కేల నాకు యాచ్న. 123

క. ఇచ్చ పొడము యాచ్నకు ని
ప్పచ్చర మగుతఱిని నెట్టివానికి, నటుగా
కుచ్చైర్విధమున సంపద
లచ్చుపడిన నారసజ్ఞ యాచన కగునే? 124

క. పితృబాహుతరుచ్ఛాయా
శ్రితులై 'నాస్త్యస్తి' చింతఁ జెందనితనయుల్
కృతపుణ్యులు; శిశుతనె గత
పితృకు లగుకుటుంబు లెంత విధివంచితులో. 125

చ. జనకుప్రసాద మొందుట నజస్రము నర్థులు వేఁడినంత యీ
ప్పన మొనరింతు మున్ను పితృభక్తుఁడనై ధనకాంచనాది; ని
న్గని తలఁ దాల్చి నీచరణకంజపరాగము, తావకోపగూ
హన మిపు డొందఁ గాంచుట మహాత్మ! కొఱంతలు దీఱె
సర్వముల్ 126

క. జనకుదయఁ దృణప్రాయము
ధనములు నా; కర్థులకు సతంబు నొసంగన్
దినఁ గట్టఁ గొఱఁత గన, యీ
వన మారోగ్యమును గలవు ప్రార్థ్య మిఁ కున్నే? 127

చ. అనుచు వినీతిమైఁ బలుకునానృపనందను నందనోపక
ర్తను గని కుండలీంద్రుఁ డనురక్తిని నావలనన్ గొనంగ మం
డనవసనాదికంబులయెడన్ మది పుట్టదయేని; యెట్టిదై
నను ఘటియింతు నీమనమునం గలకోర్కి వచింపు నావుడున్

మ. ధరణీంద్రాత్మజుఁ డిట్లువల్కు భుజగేంద్రా! తప్పదం లేని భా
స్వరకార్తస్వరభూషణాసనమణిస్రక్చందనస్త్రీసుతాం
బర సౌధావ సధాన్నపాన ముఖసమ్యగ్భోగముల్ గల్గు ని
ర్భరధర్మంబునఁ; గాన వర్తిలుత మత్ప్రాంతంబుధర్మంబునన్

క. ఈదృగనన్యాదృశభో
గాదులు ధర్మద్రుఫలము లగుటఁ దడుప నౌఁ
గాదే! తత్తరుమూలము
లాదృతధర్మున కలభ్య మని మహి నున్నే? 301

గీ. అనుడు ఫణిపతి పల్కు నీ వనినయట్ల
ధర్మతత్పర మగుతఁ ద్వత్ప్రాంతమెప్పుడు

సంపదలు నీవు పలికినసరణి ధర్మ
తరుఫలములన్న నుడియు వాస్తవమె కాని. 131

క. మాయింటి కతిథి వగునీ
కీయెడ నరలోకమందు నెట దుర్లభ మౌ
నేయదియొ యిచ్చి యంపుట
న్యాయ మనుచు నెంతుఁ గోరుమా యెదియేనిన్. 132

క. అని ప్రేమైకాయత్తమనం
బున నిర్బంధింప, రాజపుత్త్రుఁడు మా తా
డను మోమోడి గనుంగొని
యెను దత్పుత్త్రికులమోము నిగ్గించినలజ్జన్. 133

ఉ. అంతఁ దదాశయజ్ఞు లగునాయహిరాజతనూజు లయ్య క
త్యంతవినీతి దోఁప 'సదయా! యదనీయ మభీష్టమున్ బ్రసా
దింతు నటందువా? వినఁగదే! ఖలబుద్ధి విరోధి యామను
ష్యాంతకమాయ నీతనికులాంగనఁ బ్రమందెఁ స్మరించు చీతనిన్

మ. తనకై ప్రాణము లిచ్చి చన్నసతి, గంధర్వాధిభూపుత్త్రి; స
జ్జనసంస్తుత్యచరిత్ర నెంచుచుఁ గృతజ్ఞత్వంబు మించన్ బ్రతి
జ్ఞనుగావించె 'మదాలసన్ దొఱఁగి యీజన్మంబునం దన్యభా
మిని నిల్లాలుగ స్వీకరింప' నని మామిత్త్రుం డితం డత్తఱిన్.

ఆ. కాన నమ్మదాలసానలినేక్షణఁ
గనఁ దపించు నితనికాంక్షఁ దీర్ప
శక్యమే నొనర్పఁ జను నీకుఁ దండ్రి! య
న్యము సమస్తమును నిరర్థకంబ. 136

క. నా విని యశ్వతరుం డా
భూవరసుతు ననియెఁ బంచభూతవిలీనం
బౌ వపువుఁ గనుట యెటు? మా
యావిలసనమున నొ స్వప్నమందొ దలఁపన్. 137

చ. చదివితి వెల్లవేదములు శాస్త్రము, లారసి తన్నివిద్యలన్
విదిత మొనర్చుకొంటి పృథివిం గలసృష్టిరహోవిశేష మిం
తదనుకఁ జూచితయ్య మరణం బయి పాసి క్రను వొందు
పాణి? నీ
మదిఁ గలమోహ మీకిసియ భ్రమంబుల ముంచెడిఁగాక
పుత్రకా. 138

క. అని కొంచె మాశ గలుగఁగ
మును పలికి, వెసన్ నిరాశముగఁ బలుకుఫణీం
ద్రుని నుడువుల నృపనందను
మనసు కలఁగ సిగ్గొకింత మలఁగఁగఁ బలుకున్, 139

శా. తండ్రీ! ప్రమందినపాంచభౌతికతనూధారుల్ గనన్ రామి నే
వ్వండ్రున్ జెప్పకె యేనెఱుంగుదు, భవద్వాగ్రీతి నేఁ డాశ దాఁ
దీండ్రించెన్ మది; నీతరం బయిన నింతిన్ మాయచేనైననీ
వేండ్రం బింత శమింపఁ జూపు; మొద నువ్విళ్లూరుదున్ గాం
చఁగా. 140

వ. అనుటయు నశ్వతరుం డిట్లను—

శా. పుత్రా! శంబరమంత్రశక్తి నెటొయంభోజాస్యఁ గాన్పింతుఁగా
కాత్రం బొందక దాలనుండి కనఁగానౌఁగాని, స్వర్చ్ఛ యే

మాత్రిం బూనిన నామె మాయమగు, నామంత్రింబు నిర్వీర్యమై
యేత్రాసం బొనఁగూర్చునో యెఱుఁగలే, మీ పల్కేఁదఱ్ దాల్పుమీ. 141

వ. అనుడు ఋతధ్వజుండు భుజగాధిపుఁ గన్గొని "తండ్రి! నీవు చెప్పినటె యొనర్తుఁ జూపఁగదవే! యెటులేనియు నామదాలసన్ గని యొకతేప, తాప ముడుగన్ దలిదండ్రుల పాదసేవయుం దనయము మున్గి తక్కఁగలయాయువుఁ బుత్తు"నన్ ఫణీంద్రుఁడున్. 142

గీ. అటులె చూపెద నీరాత్రి ననుచు సుతులఁ
గూడి విహరింపు మని పంచి కువలయాశ్వుఁ
దిన్నగా నమ్మదాలస యున్న యెడకు
నరిగి యాళీపరీత సయ్యాతివఁ గాంచ. 143

—♦ అశ్వతరుఁడు మదాలసను బ్రతిమాకారంబునఁ గూర్చుండఁగోరుట. ♦—

సీ. గ్రీష్మభీష్మాతపమ్మృదితవల్లి రీతి
పసివాళ్లు వాడి వివర్ణ యగుచు
బహుళపక్షక్షీణతుహినాంశు రేఖ నాఁ
గళ దప్పి కృశిమాత్తగాత్రి యగుచుఁ
బాలార్కకిరణసంపర్క నీరుచితార
పగిది నిర్ధూతలావణ్య యగుచు
మంత్రబద్ధభుజంగమప్రమదాకృతి
మానాధికోచ్ఛ్వాసమాత్ర యగుచుఁ

గన్నుఁగవమోడ్చి; చెదరియంగకము లచల
భావమునఁ గల్యకాడలై వాడి యుండ,
భర్తృవిరహకృశాను సంజ్వరవినిహత
యయి మదాలస గోచరమయ్యె శయ్య. 144

గీ. సఖులు గుము లౌచు శిశిరోపచార లాల
నానులాపమ్ములం దేర్ప ననువుగామిఁ
గలఁగు టరసి భుజంగపుంగవుఁడు కరప
దంబు కంపింప దరిఁ జేరి తల్లి! యనుచు. 145

క. ఇరుగేలఁ బొదివి యల్లన
నురమున నిడుకొని కుమారి! యొకపఱి కన్నుల్
దెఱచి నను నరయు మని పరి
పరి గతులం బలుకరించి పలుకమి కగ్గడై. 146

వ. స్వేదబిందుబృందసంసిక్త ఫాలతలవికీర్ణచూర్ణకుంతల సంతతి
నఖాంకురంబులఁ జక్క దిద్దుచు, నుత్తరీయాంచలమ్మున వీ
చుచు, సఖీజనంబువలనఁ బ్రాణేశ్వర విరహానలతప్తచిత్తయై
వివశ యగుట నెఱింగి. 147

శా. 'అమ్మా! వచ్చెను నీమనోహరుఁ' డటం చన్నాఁడొ లేదో విశా
ల మ్మాకన్గవ విచ్చి యశ్రులు కపోలద్వంద్వముల్ గ్రమ్మఁగా
నెమ్మో మెత్తి ఫణీంద్రుమో మరసి 'తండ్రీ! చూపవా నాథుఁ, బ్రా
ణమ్ముల్ నిల్వవు జాల మైన' నని వంతన్ బల్క డగ్గుత్తికన్

క. కొనగోట నశ్రువులు మె
త్తనఁ జిమ్ముచు, నలకలొత్తి, తళుకుం జెక్కుల్
నునుఁజేలఁదుడిచి, యంక
మ్మున నిడుకొని, యశ్వతరుఁడు ముద్దియ కనియెన్. 149

ఉ. తల్లి! ధృతిం దొఱంగి పరితాపమునన్ దనువల్లి వేఁపఁగాఁ
జెల్లునె? సొమ్మసిల్లి గతచేష్టిత వౌనిసుఁ గాంచ గుండియల్
జల్లు మనెన్; గుదుర్కొనుము, చల్లఁగ వల్లభుఁ గంటఁ
గాంచి రం
జిల్లుశుభక్షణం బిదిగొ! చేరువ యయ్యె నొకింతతాళుమా.

చ. పతిమృతి విన్నపాటునసె ప్రాణము వాసితి వీవు సాధ్వి, నీ
మృతి విని డిందకున్నఁ దపియించుచు జీవితమెల్ల నీక యం
కిత మొనరించె భర్త, పరికింపఁగ నీదృశ మైనప్రేమ మ
శ్రుతచర మౌటఁ గన్గనియుఁ జూడఁ గుతూహలమయ్యెఁ
బుత్రికా!. 151

క. ఊరేఁ దప్పక నీపతిఁ
గూరుతు, నొకగడియసేపు కొమ్మరొ; ప్రతిమా
కారమునఁ గూరుచుండం
గోరుదుఁ దమిగొని ప్రియుండు గోచరుఁ డైనన్ 152

చ. అనుటయు నప్పతివ్రత మహాత్మ! మదాత్మవిభుం డనామయం
బున మునుపోలె నుండెనె? వియోగతఁ బ్రాణము వాసి
యమ్మహా
త్ముని నెడఁ దెవ్వనట్టివెత ముంచితి, నాసురబుద్ధినై కటా!
కను టెటులా కృతజ్ఞునిముఖంబు కృతఘ్నత నంచుఁగొంకెదన్.

క. కాంతాప్రత్యక్షమ్మునఁ
గాంతుఁ డెవఁడు సూపకుండు గాటపుఁబ్రేమన్
గాంతాపరోక్షమున నా
కాంతుఁడటు తపించుజనుఁడు గలఁడె త్రిజగతిన్. 154

ఆ. 'గరిత లచంచలప్రణయగాఢమనస్కలు గాని యారయన్
పురుషులు చంచలాత్ములు, ప్రభుల్ మఱియున్ జలచిత్తు
లెందు' నం
దురె యది తాఱుమాఱుగ మనోహరుఁ డియ్యెడ సర్వ
భోగముల్
సురుఁగ మదాప్తికై యెదురుచూచున టే, కన నెంత ధన్యనో!

వ. అని యొక్కింత స్వాంతంబునఁ జింతించి యయ్యింతి యి
ట్లను.

క. నీ వనినటు ప్రతిమపగిదిఁ
గావలె నని యే యతింతు గట్టిగఁ, గానీ
నావిభు మొగ మగపడ నెటు
దైవము నడుపునో వచింపఁ దరమే నాకున్. 156

ఉ. ప్రేమరసైకమూర్తి గుణబృందనిదానము మత్సమాగమే
చ్ఛామృదితాంతరంగుఁడు విశాంపతి నాపతి దర్శనంబునన్
నామది కింపు నింపుతరుణంబునఁ గల్గురసానుభూతిలో
నేమెయి నుందునో తెలుపు టెట్టుల? తండ్రి! దురూహ
మియ్యెడన్. 157

మ. అనఁ గాకోదరచక్రవర్తియును 'బిడ్డా! శక్య మైనంతలో
మనమం దే నని నట్టిమాట ధరియింపం జూడు' మంచున్ సఖీ

జనముఁ బిల్చి విభూషణాంబరసమంచద్గాత్రిగా నాసెలం
తను గైసేయఁగఁ బన్ని యోఁగుటయు, నాత్రిం బొప్ప నాబో
టులుఁ. 158

—♦ నాగాంగనలు మదాలస నలంకరించుట ♦—

క. పన్నీట జలక మార్చి, వె
స న్నెఱికురు లలరఁ దువ్వి, జడ యల్లి, జగా
సన్న సరిగంచు చెంగా
వి న్నెఱికలు దేరఁ గట్టఁబెట్టిరి మెఱయఁ. 159

గీ. చిలుకప ట్టంచుగుత్తంపు జిలుఁగురైక
దొడిగి, తిలకంబు నొసటఁ గస్తురిని దిద్ది
మినుకుఁగాటుక కనుఱెప్పలను ఘటించి
యంగరాగ మలంది రయ్యంగనకును. 160

చ. మణిమయమండనావళుల మౌక్తికహారములఁ నితంబినీ
మణిఁ గయిసేసి చూచుకొనుమా చెలి! సోయగ మంచు రత్నద
ర్పణమునఁ జూపి 'నీపతి గరంప నెటుల్ గయిసేయనో నో నై
పుణమున నల్లె దిద్దికొను ముద్దియ' యంచు హసించు
నయ్యెడఁ. 161

క. వనిత! పునస్సంధాన
మ్మును దైవ మ్మింతకాలమున కొడఁగూర్చె నె మీ,
కని నర్మంబున నొకచెలి
యన నందఱుఁ గెరలి నవ్వి 'రౌనౌ' ననుచుఁ. 162

గీ. ఇటుల రాత్రిరి యగుదాఁక నింతిఁ జుట్టు
వాఱి పరిహాసవచనశృంగార మొలుక
ఫణిపురంధ్రిలు కాలయాపన మొనర్చు
చుండి; రహరావసాన మొయ్యెయ్య నయ్యె. 163

వ. అయ్యెడ నయ్యురగేంద్రుసభామంటపమున.

—♦ మాంత్రికవేషముతాల్చి యశ్వతరుఁడు మదాలసను
కువలయాశ్వునకుఁ జూపుట. ♦—

సీ. స్వర్ణకుట్టిమ కుడ్యజాలముల్ దుడిచి యా
శీరశోధనులఁ; బన్నీరు చిలికి
రత్నదీపములఁ బరాగశూన్యముగఁ గో
మలదుకూలాంచలంబులను దులిపి
హాటక మణి మహార్హాసన శ్రేణుల
మర్యాద కనువగుమాడ్కి నిలిపి
పాద్యపానార్థ మంభఃపూర్ణ సౌవర్ణ
కుంభముల్ పరిపాటిఁ గుదురుకొలిపి

మరకతస్తంభపంక్తికి మెఱుఁగు దిద్ది
తెలివలిపచేల నడుమఁ బెన్దర ఘటించి
నిలిచియుండిరి చంకఁ జేతుల ధరించి
యెపుడు పిలుచునో ప్రభు వం చహీంద్రభటులు. 164

క. వరుస నొకరొకరుగ నుర
స్సరవరు లరుదెంచి, భృత్యసందర్శితవి
ష్టరములఁ గూర్చుండిరి యె

గీ. దండశూకేంద్రసుతులు కైదండ యొసఁగు
చాభరణవస్త్రమాల్యగంధాభిరాముఁ
గువలయాశ్వుని దోడ్కొని కొలువు సేరి
సింహపీఠంబులను సమాసీను లైరి. 166

వ. అనంతరంబ భేరీమృదంగశంఖకాహళాదివాద్యరవంబులు నిబిడంబు గాఁగ.

సీ. తోరంపుగంగసిందూరమ్ముపంకానఁ
దిలకమ్ము పెద్దగాఁ దిద్ది నుదుటఁ
గలయంగ మెదిచినకలికికాటుక కంటి
కొలుకులు దాఁట తెప్పలను దీర్చి
యంతరీయోత్తరీయములుగాఁ బసుపు మిం
చినకావికుప్పసంబును ధరించి
బర్హిపింఛమ్ము డాపలికేల, వలకేలఁ
దళుకొత్తు నాగబెత్తమును బూని
'యంబ! పలుకవె! యోజగదంబ! పలుకు'
మనుచు నాడంబరముగ వాకొనుచు నపుడు
యవనికకు ముందు ప్రత్యక్షమయ్యె మాంత్రి
కాకృతి భయంకరముగ నయ్యశ్వతరుఁడు. 168

ఉ. మాయలమంత్రముల్ భుజగమండలనాయకుఁ డుచ్చరించు, చం
బా! యరుదెమ్ము! చూపు మహిమం బని పింఛము ద్రిప్పు చున్, గనుల్

మోయుచు విచ్చుచున్ దెరకు ముందర నిల్చి 'పరాకు లేక
యుం
ద్రే?'యని యట్టహాసమున హెచ్చరికన్ బచరించిచెచ్చెరన్

క. నరవర! కనుఁగొనుమా యని
తెర యించుక యెత్తి, మరలఁ దివిచి, భవత్సుం
దరి యగునో కాదో లెస్సఁగ
నరయుమ యని యొత్తగించె యవనిక యల్లన్. 170

ఆ. ఒత్తగించి యీపయోజాస్య నీమదా
లసయ యగునొకో యిలాకళత్రి!
యనుచుఁ బలుక దిగ్భ్రమాక్రాంతమానసుం
డశ్రుపూర్ణనయనుఁ డయ్యె నతఁడు. 171

వ. మఱియు.

సీ. సుమమంజరులమంజిమము లెల్లఁ జెలువఁగా
మీనకేతనుఁడు నిర్మించినట్లు
పల్లవంబులమార్దవములు చైత్రుండు గ
డించి భామినిగ సృష్టించినట్లు
పదియాఱుకళలశోభయు నేర్చి రమణిగా
శీతాంశుఁ డెలమి సృజించినట్లు
మలయానిలుఁడు సౌకుమార్యసర్వస్వమ్ము
నించి కాంతగ విరచించినట్లు
లలితసకలాంగలావణ్యకలితమూర్తి
మెఱయఁ, జూపులు వెన్నెలఁ జఱచి కాయ

మేలిరుచులఁ దటిల్లతల్ మెఱవ, నమ్మ
దాలస తళుక్కు మని యగ్రమంద మెఱయ. 172

ఉ. తా నెట నున్నవాఁడొ? యిరుతట్టునఁ గాని పిఱిందిఁగాని ముం
దే నెవ రున్నవారొ? తను నెంచి యెటాడుచునుండిరో వినం
గాన, నెఱుంగఁ జాలక ముఖంబఖిలంబును గన్నుఁగాఁగ నా
చాన నత్ప్రచిత్తుఁ డయి సాంద్రతరప్రణయంబునన్ గనెన్

—♦ మదాలసంగాంచి కువలయాశ్వుఁడు తహతహపడుట ♦—

క. కని హా ప్రియా! యనుచు రి
వ్వునఁ బీఠమునుండి లేవఁబో నెంచ ఫణీం
ద్రునిసుతు లిరువురు 'మిత్రమ
జనకునివచనంబు మఱువఁ జనునే' యనుచున్. 174

శా. పాణిద్వంద్వముఁ బట్టి యాసనమునన్ బల్మిన్ సమాసీనుఁగా
క్షోణీంద్రాత్మజుఁ జేయ గాసిపడు, టక్షుల్ విచ్చి తెప్పార్ప క
వ్వేణీలోచన చూచుచున్ గరపదం బిట్టట్టు కంపింప 'హా
ప్రాణేశా! యనఁ బోయి క్రేటుకొని దీర్ఘశ్వాసమున్ బుచ్చుచోన్. 175

క. మంత్రించినట్లు ఫణిపతి
యంత్రించిన మాట మాని యబల యధృతిమై
జంత్రంపుబొమ్మగతిఁ బర
తంత్రయగుటఁ జెమటఁ దనువు దడియ వడంకున్. 176

చ. అది గని 'నన్నుఁ బాయఁ దగవా? మగువా!' యని యా నృపాలుఁ డు
మ్మ్రద మెదఁ గ్రమ్మ నప్పొకుమారులఁ జిమ్మి తటాన లేచి యు
మ్మదవతి డాయ నేఁగ 'నిది మాయ సుమీ! చెయిసోఁక మాయ మా
నోదవు దోసంగు' లంచు భుజగోత్తముఁ డాఁపగ, ని ట్లనుఁ వెతఁ. 177

క. పిమ్మట మాయం బైనం
బిమ్మిటిఁ గొన; నొక్కమాఱ పేర్మియసిఁ బరిరం
భ మ్మొనరిచి, తత్పదనిక
టమ్మున మరణమ్ము నొందుటకు సెల విమ్మా? 178

వ. అని విలపించుచుఁ, దనవంకఁ గాంచుచు ననురాగజనితబాష్ప పూర్ణవిలోచనయుఁ, గంపమానసుకుమారాంగలతికయు, నారంజితకపోలయుగళయు, వెల్లద్దశనచ్ఛదయు నగుప్రాణేశ్వరివంక గుండియలు దిగ్గురన నవలోకించి. 179

ఉ. మాయ యటందు వేమి? యదె! మామకభాగ్యఫలైకరూప మా
చాయ వెలుంగఁగాఁ? దనువిసర్జనకాలమునాఁటిమూర్తితో
నాయమృతంపుబావి నయనంబులకుఁ గనిపింపఁ; జేరఁగా
నీయక త్రోయఁ దండ్రి! తగునే? పగనే? వగ నేఁచనీఁగతిఁ

క. పోనీవా? నీవాఁడం
గానా? నాప్రాణనాయికను గలియం

గానీవా? చెలి మాయము
గానీ యొకమాఱు సోఁకఁగానే నీవా? 181

క. అంచు శిలలుం గరఁగ వా
కొంచు విలాపించు చురగ కులపతిమౌ్ళిలన్
వంచినతల యెత్తకె శపి
యుంచినయటు గూలె నిల నపేతస్మృతియై. 182

—♦ మదాలస మూర్ఛిలినపతిని సమీపించి విలపించుట ♦—

సీ. 'అకట! నే నెంతకఠినుఁడ నైతి' ననుచు
నశ్వతరుఁ డాకుమారు రయంబు మీఱ
లేవ నెత్తి యురస్తటి మోవఁ బూన్చి
తఱి మదాలస బిఱబిఱ నరుగుదెంచి. 183

ఉ. 'హా ప్రియ' యంచుఁ బై నొఱఁగి హస్తమునన్ బతిమేను రాయుచున్
గ్రపమటుల్ హరించినదె గాత్రము సారమువోయి శుష్కమై
యప్రతిమానమద్విరహయాతన; నెంతటి పాపజాతినో
విప్రతిపత్తిఁ బూని యిటు వేఁచితిఁ; బాచిత మున్నె నాకిఁకన్

వ. అనుచు నయ్యశ్వతరునియంకమ్మున నుండినజీవితేశ్వరు సంచిటం బొదివి నిజాంకపాళికి రాఁ దివిచికొనుచు శోకభారంబున వివేకంబున కొంకింత దూరంబై యి ట్లను. 185

క. అమితార్తిఁ బడి దప మపా
రముగ సలిపి శంభుదయ వరం బొంది దయన్

మము బ్రిదికించియు నిటు శో
కమునఁ గలఁప నీకుఁ గ్రీడగాఁ దోఁచినదే? 186

సీ. గంధర్వసమ్రాట్ప్రకాండుఁ డౌవిశ్వావ
సునకు దనూజనై జనన మొంది
యవులఁ బుణ్యశ్లోకుఁ డగుశత్రుజిన్మహా
క్షోణీంద్రునకు ముద్దుఁగోడల నయి
శౌర్యధైర్యాతిగాంభీర్యాది గుణరాశి
యగునిమహాత్ము నర్ధాంగి నగుచుఁ
బరమపాతివ్రత్యపరమావధియ మదాలస
యనుసజ్జనస్తుతులను గడించి
విధివశంబునఁ దొలిమేను విడిచినను బ
వి త్రిచారిత్రునకు నీకుఁ బుత్రి నయ్యుఁ
గాంతుఁ గనులారఁ గాంచియుఁ గలసి మెలఁగు
భాగ్యమును గాంచనట్టినిర్భాగ్య నైతి. 187

క. మరణించిననాకై పతి
దురటిల్లుటఁ గంటి, తద్వ్యధురనై వెత నే
నొరలఁ గనఁ గోరి తేమో
హరహర! సుత వగవఁ దండ్రి కానంద మెటుల్. 188

—• అశ్వతరుని పశ్చాత్తాపము •—

క. అనుటయు ఫణిపతి యనియెఁ
దనయా! నను నెంత దూఱినను దూఱఁగ నౌ
ననితర మగుమీపేర్మము
కననెంతును గాని యిట్లు కావుట యెంచన్. 189

మ. అని యాపాదశిరోంత మంగము సమీరాఘాత వేల్లద్ద్రుమం
బనఁ గంపింపఁగ నొచ్చుకొంచు మది, దాసానీకముం బంచి, చం
దననీహారజలాదిశీతలపదార్థశ్రేణిఁ దెప్పించి తా
నునుబుత్రుల్ పరిచర్యసల్పి నృపసూనుం దేర్చె నత్యార్తిమై.

—♦ మదాలసా కువలయాశ్వు లొండొరులం గలియుట ♦—

సీ. తనమోమువంకఁ గన్గొను చెలిమోముఁ ద
        మ్మినె చూచెఁ దొలుదొల్తఁ గనులు విచ్చి
తనశిరంబు ప్రియాంకముననుండి యువ్వెత్తు
        గా నెత్తి పుచ్చె దీర్ఘముగ నూర్పు
తనకరాబ్జమ్ము కాంతాకరంబులనుండి
        దివిచి తద్గళము నుద్దవిడిఁ జుట్టె
దనపల్కు వినఁగ సోత్కంఠ యా కలకంఠిఁ
        గని 'ప్రియా! బ్రదికితే' యనుచుఁ బనవె
నెదుట నివ్వెఱ నరయు నహీంద్రుఁ గాంచి
మ్రొక్కి 'క్షమియింపు తప్పిదమ్ముల' నటంచుఁ
గౌఁగిలించె సుహృద్భుజంగమతనూజ
యుగము నారాసుతుఁడు మూర్ఛనుండి తేఱి. 191

గీ. అహిజగంబునవా రెల్ల రరయుచుండఁ
గాంతుఁ గౌఁగిటఁ గూర్చి యంకమునఁ జేర్చి
నపుడు తొలఁగినలజ్జ స్వాస్థ్యమునఁ బ్రియుఁడు
మోము గనునంత నయ్యింతి ముంచి వైచె. 192

ఉ. సిగ్గున మోము వంచి పతిచెంగట నుండిన యమ్మదాలసన్
బిగ్గఁ గవుంగిలించి ఫణభృత్పతిదేవి యలంత దీర్చి స

మృగ్గతి నాబుతధ్వజునమంబుగ నిల్పి నివాళులిచ్చి పే
రగ్గలికన్ మహాభ్యుదయ మందుఁ డటంచు నొనర్చె దీవనల్

వ. అనంతరంబ యందఱు నాసభామధ్యంబునం దందందుఁ గూరు చుండ నయ్యశ్వతరుం డక్కువలయాశ్వున కభిముఖుండై నా తనయులవలన మదాలసాతనూత్యాగ, భవదీయభోగా నుభవవిరాగములాలించి, శారదాదేవి నుపాసించి, తదీయ కారుణ్యంబున సోదర ద్వితీయుండనై, పరిపూర్ణగానవిద్యా మహిమం బుపార్జించి, దానిచే మహాదేవు మృత్యుంజయు సేవించి, తదీయవరప్రభావంబునఁ బితృదేవతాకరుణను జాతి స్మరగా మదాలసను బుత్రికగాఁ గాంచితినని యావద్వృత్తాం తంబు దెలుపుటయు విని పరమాద్భుతరసాక్రాంతనిజస్వాం తుండై కువలయాశ్వుండు పన్నగేంద్రునకు సాష్టాంగంబుగా మ్రొక్కి యి ట్లను :— 194

ఉ. నా కయి ప్రాణ మిచ్చులలనామణిపట్లఁ గృతజ్ఞతన్ సుఖ
స్వీకృతి దక్కియుంట యొకపెద్దయె? మ్రందినవారి తోంటి
యా
యాకృతితోడఁ దెచ్చిన మహాత్ములఁ గందుమె నిన్నుఁ
దక్క? నే
లోకములోఁ ద్రికాలములలో కననౌనొకొ యిట్టిచోద్య
ముల్. 195

వ. అనుటయు మదాలస యి ట్లను.

చ. పతులు మృతిన్ గనన్ బరమపావనశీలలు సాధ్వులెంద ఱం
చితగతిఁ బ్రాణముల్ దొఱఁగి చేరరు నాథుల? నట్లె నేను నా

పతికయి ప్రాణ మిచ్చు టొకపాటిద యౌ, నటు బూది యైనమే
నతికరినార్తి కోర్చి పడయం గలవా రెవ రీవు దక్కఁగన్?

వ. అనుటయు నశ్వతరుం డి ట్లను.

ఉ. పాయక నన్నుఁబోలెఁ గొలువన్ శివుఁ డీయఁడె నిన్ను వీనిక
ష్టా! యిది దొడ్డ? డిందెఁ బ్రియుఁడంచును వించున్రెమంది తీవు నీ
తోయముకాంత యున్నె? సతిత్రోగతియింపన నెంచి, తండ్రికై
కాయము వాయ కైహికసుఖంబుల వీడె నితండు బాపురే!

క. మిముఁ బోలుదంపతులు లో
కమునఁ ద్రికాలములఁ గనము; గార్హస్థ్యము ప్రే
మమయాఽద్వైత మని చరి
త్రమున ధ్రువంపఱచినట్టిధన్యులు మీరల్. 198

వ. అనిన నురగరాజకుమారులు రాజకుమారునకు ని ట్లనిరి.

చ. త్రికరణశుద్ధి మమ్ముల సుహృద్వరు లంచును నమ్మి, గుట్టొకిం
చుకయును లేక యెందు, మనసున్ లవమేనియు నొవ్వనీక, మొ
ల్లకళల దిద్దుచున్ సుఖములన్ దనియించెడుమిత్రు నిన్న మా
యికుఁ గపటప్రవర్తనమెయిన్ గలఁగింతు మయో! క్షమిం
పుమా. 199

సీ. ఉరగవంశజుల మయ్యును విప్రనందనా
కృతుల నీసౌహార్ద మెనయు టొకటి
తాళకేతుని మేమ తూలించియు హయాహ
తునిగఁ గల్లల నాడఁ దొడరు టొకటి

మైత్రినే యగుఁగాక మాయచేసియ నిన్ను, ని
చ్చ్వల్వజగతికిఁ దెచ్చు టొకటి
తండ్రి పన్నాగ మంతయో యింతయో యెఱిం
గియుఁ గిమ్మనక నిరీక్షించు టొకటి
యిన్ని యపరాధములు చేసియున్న; మైత్రి
నాత్మ ధరియింప నట్టియుదారమతివి
యగుటచేఁ గాని క్షమియింప నైనపనులె?
తలఁపుమా మమ్ము నీ సహోదరుల మంచు. 200

వ. అని తమకపటనటనంబునకు క్షమాపణంబు గోరుకొని మ
ఱియు ని ట్లనిరి.

క. భోగత్యాగమ్మున నీ,
వీగరిత తనూవియుక్తి, నిరువుర నిటు సం
యోగము సేఁతం జనకుఁడు,
మాగురు నయినారు నిరుపములు నిఖిలమునన్. 201

వ. అనిన నయ్యహిరాజసుతుల నుద్దేశించి సభ్యు లిట్లనిరి.

ఉ. మీరలు తండ్రి కన్నెఱఁగి మేదినికిన్ జని యానృపాలుమై
త్రీరస మాస్వదించి యెఱుదేరక యుండిన వీరు మావురే
కా, రిట నున్న మేమును సుఖప్రచురాద్భుతసాగరోర్మికో
దారవిహార మొందఁ గలమా? సుదినాహము నేఁడుచూడఁ
గన్. 202

మ. అని యి ట్లందఱుఁ జారితార్థ్యమున బ్రహ్మానందముం జెం
ది మె
చ్చ్వ నెడన్ దారసమేతుఁడై కువలయాశ్వుం డల్లనన్ గుండలీ

శునకుఁ మొక్కి సన్నపాముఖాంబుజదిదృక్షుల్ తల్లియుఁ దండ్రి యం
చును, నీరాకకు వారెలర్చెదరటంచుఁ గోరసోత్కంఠుఁడై

వ. అశ్వతరుండు దానును భూలోకంబున కాత్మజులతో నేఁతెం
చుట కంగీకరించి.

సీ. అనుపమ శిల్పచీనాంబర నికురుంబ
మాసంజితమణికూర్పాసరాశి
మాణిక్యకాంచనమయమండన శ్రేణి
మణికలశాదికామత్రవితతి
బహుళసువర్ణఖట్వాహంసతూలికా
తల్పకౌశేయోపధానచయము
కలితచిత్రాంచలోపలదర్పణగణంబుఁ
గరిదంతకంకతికాశతంబు
రత్నఖచితకుంకుమ హరిద్రాకరండ
తతి యమరఁ గూర్చి జీవరత్నములు మౌక్తి
కములు దోసిళ్ళఁ గొలఁది హస్తములఁబోసి
యమ్మదాలస కిడె సారె యశ్వతరుఁడు. 204

ఉ. అత్తఱిఁ గత్తలాని మది యందుఁ దలంచుటె జాగుగాఁగభూ
భృత్తనయాగ్రభూమి దివిజేంద్రధనూరుచిరాంగకాంతిసం
పత్తిని దోఁచె నశ్వము; సుపర్ణుఁ డపర్ణకుఁ డౌచు వచ్చె నం
చెత్తినభీతి సర్వజగ మెల్లను దత్తఱ మెత్తి పాఱఁగన్. 205

గీ. అపుడు భుజగేంద్రుపత్ని మదాలసనొ
సంటఁ గుంకుమబొట్టిడి చక్కఁ దోయి

చలకలను 'దల్లి! తలఁతె మమ్ములఁ నటంచుఁ
బలుకరించి దీవించె సంపదల మించ. 206

చ. ప్రమదను జేటికల్ పసిఁడిపల్లకిలోఁపలఁ గూరుచుండఁ బె
ట్టి ముదము మీఱఁ గన్గొనఁగ; డెందమునన్ వెత మాటి యున్ భుజం
గమపతిదేవి యాజ్ఞ యిడెఁ గన్నులు చెమ్మగిలంగ; నేమిచి
త్రమొ! సుత నంపునత్తఱిఁగరంగనితల్లియుఁ దండ్రియుందు రే?

సీ. కేలుదోయి నొసంటఁ గీలుకొల్పి మదాల
సా దేవి పెద్ద లౌసర్పపతుల,
కనుఁగుఁగత్తెలు కాన్కలను గొని తమి మీఱఁ
బ్రియము సెప్పుచు వెనువెనుక కరిగి
రిరువంక వచ్చుచుండిరి ఫణీశ్వరునాత్మ
జాతు లిర్వురుఁ బాదచారు లగుచుఁ
గువలయాశ్వారోహకుం డయి యరుగఁ జొ
చ్చెను ఋతధ్వజుఁ డగ్రమునను తీవి
సపరివారుం డగుచు ఫణిచక్రవర్తి
యందల మ్మెక్కి వెంబడి నరుగుదేర
మహీభుజిష్యలు చతురంతయానధారు
లగుచుఁ బయనింపఁ జొచ్చి రయ్యవసరమున. 208

వ. ఇట్లు భోగవతీపురసీమంబుదాఁక వచ్చి పురంబునవా రెల్ల
మరలి నిజనివాసంబుల కరుగుటయు, భోగిరాజన్య, తత్పు
త్ర, నిజకళత్రయుతుండై, మహావైభవంబుతోఁ గువలయా
శ్వుండు క్రమంబుగ గౌతమీతరంగిణీ ప్రవాహాంతర్భిల

ద్వారంబునఁ గువలయంబునకు వచ్చి యప్పుణ్యనదియందు
నశ్వతరానుమతి ధర్మపత్నీసమేతంబు స్నానం బాచరించి
గంధపుష్పకుంకుమఫలాదులఁ బూజించి యందఱు విన ని
ట్లని యన్నదిని స్తుతించె. 209

శా. అమ్మా! శాంకరజాటజూటలలితోద్యానద్యుశాఖప్రవా
శమ్మా! స్వర్వసుధారసాతలగళాప్లానతిప్రధాభూతమా
ల్యమ్మా! గౌతమమహాని శేఖరతపోనంతప్రభావప్రవా
హమ్మా! ప్రోవు తలంచి మమ్ముఁ ద్వపత్యమ్మంచు
గోదావరీ. 210

శా. ఉత్సంగంబున ముజ్జగంబు నిడుకొం చుద్యత్తరంగావళిన్
వాత్సల్యంబునఁ దాఁకుచున్ లలితగానస్ఫూర్తి జోకొట్టుచున్
క్షుత్సంశాంతిగ మాధురీచణపయస్సున్ గ్రోల్చుచున్ సౌఖ్యసం
పత్సంపన్న మొనర్చి ప్రోతువు జగన్మాతా! మహాగౌతమీ!

చ. మధుమధురాంబుపూరగరిమంబున సర్వమహీజసస్యసే
వధిగ వసుంధరన్ మనిచి, ప్రాణుల కెల్లను క్షుత్పిపాస లే
విధి నొదవంగ నీక, కని పెంచెదు చల్లనితల్లి! జన్మకో
ట్యధిగతపాపతూలనిచయాగ్ని శిఖాయితా! మాత! గౌతమీ!

గీ. అనుచు నగ్గౌతమీగంగ నమితభక్తిఁ
గొలిచి ఫణినేతయును గొడుకులు మదాల
సయును దనతోడ రా నిజాశ్వమ్ము నెక్కి
తనపురము చేరుకొనియె ఋతధ్వజుండు. 213

శా. చేరన్ రాఁ బురివార లానృపసుతున్ సీమంతినీమాళ్యలం
కారం బైనమదాలసన్ విపులభోగస్ఫూర్తి మద్భోగిరా
డ్వీరానీకముఁ దత్సమర్పిత మణీవిశ్రోల్లస చ్ఛృంగ్యాలం
కారాపూర్ణసుదాయ ధూర్వహభుజంగవ్రాతమున్ జూచుచున్

వ. అత్యాశ్చర్యనిమగ్నులై యయ్యారే! యంచు నెంతయు మెచ్చిరి.

సీ. తరుణిరో! మన ఋతధ్వజయువరా జెక్కి
నట్టియక్కువలం బదిగో కంటె
యతని దేవేరి మదాలసవలె నంద
లమున నున్నది యేకరీతిమున బ్రిదికె!
చానరో! కడ లేనిసారెకావళ్లసం
దడి గంటె యీపదార్థములు వింత
లజ్జాక్షి! యవ్వాహనాధిష్ఠితవినూత్న
పురుషు లెవ్వరె తొల్లి యరసియుండ
మక్కరో! చుక్కలందుఁ బూర్ణామృతాంశుఁ
డట్లు యువరాజు చూచితే యెట్లు మెఱసి
పోవుచున్నాఁడో యనుచు నప్పురపురంధ్రు
లాడుకొనఁ జొచ్చి రపుడు సౌధాళిఁ నిలిచి. 215

వ. ఆవార్త విని సామంతపురోహితమంత్రి దండనాథ, సేనానీ సహితుండై శత్రుజిద్భూపాలుండు బిఱబిఱ కక్ష్యాంతరంబులం దాఁటి మొగసాల కెదురుగా వచ్చి. 216

సీ. కువలయాశ్వారోహకుం డయి హృష్టుఁడై
వచ్చుచుండెడు ఋతధ్వజకుమారు
వెనుక మదాలసాంగనఁ బైఁడిపల్లకి
మెఱయించు మెఱుఁగు నెమ్మేనిదానిఁ
బల్లకి కిరుగ్రేవఁ బసిఁడిబెత్తము లూని
యరుదెంచు నాగేంద్రునాత్మజులను
నద్భుతామూల్యపదార్థముల్ వహియించి
వచ్చెడి సారెకావళ్లవారి
వెనుక రత్నమయాందోళికను బరిజన
పటల సంసేవ్యమానుఁడై వచ్చునశ్వ
తరుని భుజగేంద్రు నరసి యాదరము మీఱఁ
మన్నన యొనర్చె శత్రుజిన్మహివిభుండు. 217

వ. అంతఁ గువలయాశ్వంబుడిగ్గి, ఋతధ్వజుండు జనకునిచరణార
విందములకు వందనం బాచరించి, నాగేంద్రుని, నాగకుమా
రులను, మదాలసను వరుసగా నెఱింగించి యందఱుంగూడి
యాస్థానమంటపంబు సేరి మదాలస నంతిపురంబున కనిపి
వ్యాళమండలేంద్రుఁ దత్పుత్రుల నర్హాసనంబుల సమాసీను
లం జేసి తత్పరివారంబు యథార్హస్థానంబుల విడియించి,
యావజ్జనంబులకు నాతిథ్యంబు సమకూర్చి తనిపి సేదదేఱిన
యనంతరంబు నిండుకొలువు తీర్చి యుండు నెడ. 218

ఉ. హెచ్చినవేడ్కఁ బౌరజను లెల్లరుమూఁగి మనంబులందుఁ బే
రచ్చెరు వొందిʻ యాయమ మదాలసయే! . యెటు తొంటి

మేనితో

వచ్చెఁ? బరాసువయ్యెనని వందురుచున్ దహనంబొనర్చఁగా
నచ్చుగఁ గాంచమే? యని రహస్యముగా ననుకొంచు
నున్నెడన్. 219

ఆ. శత్రుజిన్మహీకళత్రుఁడు సుతుఁ గాంచి
వీర లెవరొ తెలిపి వేఱువేఱ
నాయదృష్టఫల మనందగు కోడ లీ
సాధ్వి యెట్లు బ్రదుకఁ జాలెఁ జెపుమ. 220

చ. అని జనకుండు పంచుటయు నానృపపుత్రుఁడు తత్సభాసదుల్
వినఁగ ఫణీంద్రనందనులవృత్తము తొల్త వచించి వారికిన్
దనకుఁ గలట్టిస్నేహకథంబున నశ్వతరుం డుదారహా
మనమునఁ జేసినట్టియసమం బగుమేలు వచించె నీక్రియన్.

శా. కన్నారా ప్రజలార! యీదృశు, మహాకారుణ్యవారాశి న
చ్ఛిన్నైశ్వర్యుఁ, బరోపకారకృతిలక్ష్మీభూతచారిత్రు, వా
ణి న్నాగాభరణున్ దపోబలమునన్ మెప్పించి పీతాసువున్
ము న్నున్నట్లుగఁ దెచ్చి యిచ్చినమహాత్మున్ మూఁడులోకం
బులన్? 222

ఉ. శారద సంభజించి, నగజాపతి గానకళన్ గరంచి, స్వా
గారము చేరి, తత్పితృనికాయము గొల్చి, మదాలసన్ సుతా
కారగఁ గాంచి, నాకొసఁగి, గాని, కనుంగవమూయనట్టి
యీ
కారుణికాత్ముఁ బోలినయకారణబంధు వెవండు నా కిఁకన్?

మ. జనకా! యీమహనీయుఁ డశ్వతరసంజ్ఞాకోరగేంద్రుఁడు; నం
దనవక్త్రంబున నాయవస్థ విని సంతాపించి, నాకాంతఁ దె,

చ్చినలోకోత్తరసత్త్వుఁ డూర్జితదయాసింధుండు, జామాతగా
నను మన్నించినవాఁడు, వియ్యమున నిన్మన్నింపఁ వచ్చెన్
జుమీ. 224

వ. అనుటయు సభాసదులయందఱచూపు లొక్కమ్మడి నయ్యా
హిరాజచూడామణిపై వ్రాలుటయు నాతండు నిజాసనోత్థి
తుండై యావద్వృత్తాంతంబును వివరించి మదాలసాజన
కత్వంబునఁ దమబంధుత్వంబు మెఱయించి మదాలసాకువల
యాశ్వులం బ్రేమనిర్భరం బగువాక్కుల 'సమానులం దుత్త
మశ్లోకు లగుదురుగాక' యని యాశీర్వదించి, గంధర్వరా
ట్సుతకతంబునఁ ద్రిలోకంబులకుం గల్గిన సంబంధబాంధవ్య
మ్ము లుగ్గడించుటయు సయ్యాస్థానం బెల్ల క్షణకాల మాశ్చ
ర్యచకితం బయ్యె ననంతరంబ. 225

ఉ. శాంతికపౌష్టికక్రియల శామ్యదరిష్టులఁ జేసి, పుత్త్రుఁ ద
త్కాంతను దీవనల్ సలిపి, తత్క్షణమే మహిరాజ్యభారసం
క్రాంతులఁ జేసి వార్ధకభరంబునఁ గ్రుస్సినశత్రుజిన్మహీ
కాంతుఁడు భార్యతోడఁ గడఁకం జనెఁ గానలకున్ దపో
ర్థమై. 226

సీ. దండశూకేంద్రుఁడును మహానందమొనసి
నందనులఁ గూడి నిజభవనమున కరిగె
నమ్మదాలస కొయ్యఁ బ్రియంబు సెప్పి
కువలయాశ్వునియనుమతిఁ గూడఁ బడసి. 227

వ. అట్లుక్రమక్రమంబుగ బంధువులందఱుఁ దత్తద్వాసంబులకు
సముదితులై యేఁగుటయు, కువలయాశ్వుం డను నామంబున

విశ్రుతి కెక్కె యాఋతధ్వజుండు మదాలసాద్వితీయుండై
సుఖంబులనెల్లఁ జూఱగొనుచు.

సీ. అరి యప్పనమ్ముల నర్పించు చఖిలరా
జన్యులు సామంతసమితి గాఁగ
వైరిచోరార్తినివర్తనంబునఁ బ్రజా
తతిఁ దండ్రిపగిది సంతత మరయుచు
హవ్యతర్పితదైవతాళివృష్టసకాల
వృష్టిఁ బంటలనెల్లఁ బృథివి పిదుక
ధర్మంబు నాల్గుపాదములఁ బ్రవర్తింప
నోము చేమఱక బ్రహ్మోత్తరముగఁ
బితృఋణము దీఱఁ బుత్రసంతతులఁ బడసి
యాధరాతలేంద్రుండు మదాలసాస
మేతుఁడై సింహపీఠంబు నెక్కి పెద్ద
తడవు పాలించె నిల శుభోదర్కముగను. 228

చ. "అమృతముకంటెఁ దివ్య నయి యాగమధర్మనిధానమై త్రికా
లముల గృహస్థకోటి కమలం బగుదర్పణమై మదాలసావిలా
సము జగతీత్రయంబునఁ బ్రశంసఁ దనర్చుత" మంచుఁ బుష్పవ
ర్షము గురియించి పల్కిరి సురల్ దివినుండి ప్రమోదపూర్ణులై

వ. అనిమఱియు:—

సీ. పరమపాతివ్రత్యపరత కాకర, మేక
పత్నీవ్రతప్రభావమున కొజ్జ

పితృభక్తికల్పకవ్రతతికి నందనం
బనఘమైత్రీలత కాలవాల
మభవకారుణ్యమహత్త్వమ్మునకు నిధి
ముకురమ్ము వాణీపరిభూతకృపకు
త్రిజగతీబాంధవ్యసృష్టికి దృష్టాంత
మాత్మవిద్యాప్తికి కధ్యాపకంబు
చారుసింహాసనము ధర్మవీరమునకు
నర్థకామమ్ములకు విహారాంగణంబు
సజ్జనపాత్ర్యము మదాలసావిలాస
మఖిలదురితక్షయంబు పుణ్యప్రదంబు. 230

క. మంగళములు సంధించు న
భంగురవిజ్ఞానమొసఁగి పరమార్థము దె
ల్పుం గడలేనిభవవ్యథ
లం గెడపు మదాలసావిలాసము వినినన్. 231

గీ. అని జడుం డను పేరిమహావివేక
ఖని తనకుఁ దండ్రి యైనభార్గవసమాఖ్య
విప్రునకుఁ జెప్పె సంమదావిష్టుఁ డగుచు
సకలజగదుద్ధరణధీవిశాలవృత్తి. 232

ఆశ్వాసాంతము.

శా. శ్రద్ధాభక్తిపురస్సరానవరతార్చాపీనితాహస్కరుం,
డిద్ధాత్మీయమహామహోముషితదుర్వృద్గర్వసర్వస్వుఁ, డా
బద్ధశ్రీయుతరంగమాసుగుణసంపన్నానసుం, డాజను
స్సిద్ధోదారరమాక్షమామితకృపాజేగీయమానుం డిలన్.

క. ప్రత్నాచారాభిరతుఁడు
నూత్నయశశ్శ్రీవధూమనోహరుఁడుఁ జతూ
రత్నాకరోపమాత్మజ
రత్నచతుష్కల్లసత్సిరంగుకులుండుర్.

మత్తకోకిల.

విత్తనాథహాసన్మహార్థుఁడు వీరసూమణిరంగమా
చిత్తశాంతికృతిప్రవీణవిశిష్టధర్మధురీణుఁడుర్
సత్తిరాజజమీనుదారు, ప్రజాస్థిరోపకృతిక్షమా
నూత్తమామితకార్యకర్త శుభోదయుం డయి శోభిలుర్.

గ. ఇది శ్రీగురుకరుణాసమాసాదితకవిత్వ 'కవితాభూషణ' 'విద్వత్కవిశేఖర' వెంపరాల సూర్యనారాయణ నామ

ధేయ ప్రణీతం బైన మదాలసావిలాసంబున
తృతీయాశ్వాసము.
సర్వము సంపూర్ణము.

తప్పొప్పుల పట్టిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	20	త్రైశ్వరుఁడయి	త్రైశ్వర్యుఁడయి
2	11	వాంచిత	వాంఛిత
,,	16	నుషనిషల్లనల	నుపనిషల్లలనల
3	3	ముపాసవం	సముపాసనం
4	12	ప్రమర్థ	పుమర్థ
26	6	ద్రవ్యంబొసంగి	ద్రవ్యమొసంగి
42	2	రచితం	రచింపం
47	6	భ్రమించుచుఁ	భ్రమించుచోఁ
55	4	రాగములు	పరాగములు
64	6	యజ్ఞయ	యజ్ఞియ
68	12	హర్య	హర్మ్య
85	16	కుమారుదృష్టికిఁ	కుమారమాళికిఁ
107	14	మీనంటి	మీవంటి
140	10	త్వమునఁ	త్మమునఁ
144	13	నీవవి	నీవది
147	6	రారాజ్య	రారాజ
157	16	చెపుల్	చెవుల్
164	19	మటులఁ	మటుల్
196	13	శోపల	వోపల